29-12Pg1exHMNWJQE.qxd:29-12Pg1exHMNWJQE.qxd 1/1/02 7:27 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం
: fb.com/vaartha Digital
Published from Srikakulam, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,
29-12-2025 సోమవారం సంపుటి: 31 సంచిక: 328 పేజీలు: 16 వెల: 6.50

నేటి మీ కపిల్‌చిట్స్ తో సభ్యత్వం ఓ మంచి ఆర్థిక నేస్తంతో బంధుత్వం
KAPIL GROUP
కపిల్ చిట్స్
Visit Us: www.kapilchits.com
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం

# నరసాపురం 'అల్లిక' జిగిబిగి



**న్యూఢిల్లీ, డిసెంబరు 28:** ప్రధాని మోడీ ఆదివారం మన్‌కీ బాత్ ప్రసంగంలో ఏపీలోని నరసాపురం ప్రస్తావన తీసుకొచ్చారు. దేశంలోని సంప్రదాయ కళల అంశంపై మాట్లాడుతూ లేస్(అల్లికలు) గురించి ప్రస్తావించారు. ఈ కళ తరతరాలుగా మహిళల చేతుల్లో ఉందని చెప్పారు. నరసాపురం లేస్‌కు జీఐ ట్యాగ్ ఉందని తెలిపారు.కాగా సుమారు 500 రకాల ఉత్పత్తుల తయారీలో లక్షమంది మహిళలు భాగమవుతున్నారు. హ్యాంగింగ్స్, డోర్ కర్టెన్లు, సోఫా కవర్లు, కిడ్స్‌వేర్‌లో ఈ లేస్‌ను వినియోగిస్తారు. ప్రధాని తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ 'మన సాంప్రదాయ కళలు సమాజాన్ని బలోపేతం చేస్తున్నాయి. ప్రజల ఆర్థిక ప్రగతికి ఒక ప్రధాన సాధనంగా మారుతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లోని నరసాపురం జిల్లాకు చెందిన లేస్(అల్లికలు) కళ దేశ వ్యాప్తంగా ప్రాచుర్యం పొందుతోంది. ఈ లేస్‌కళ తరతరాలుగా మహిళలచేతుల్లోనే ఉంది. దేశంలోని మహిళలు >>2



జిఐ ట్యాగ్ ఉన్న లేస్ అది..
తయారీలో లక్షమంది మహిళలు నిమగ్నం
మన్‌కీ బాత్‌లో ప్రధాని మోడీ

## పట్టణాల తరహాలో గ్రామాల అభివృద్ధి
### కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

**శ్రీకాకుళం, డిసెంబరు 28 ప్రభాతవార్త:** పట్టణాలకు ధీటుగా ప్రతీ గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని, చేసి చూపిస్తున్నామని, ప్రతీ గ్రామం 'సుందరగ్రామమే' కూటమి ధ్యేయమని కేంద్ర పౌరవిమానయాన శాఖా మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. నియోజకవర్గ గార మండలం బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్ 15 ఫైనాన్స్ కమీషన్ నుండి 50 లక్షల విలువ గల వైద్యశాలను, శ్రీకూర్మం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కేపిహెచ్‌విబి నుండి 260 లక్షల విలువ గల బాలికల హాస్టల్, శ్రీకాకుళం స్థానిక ఎల్‌బిఎస్ కాలనీ, పద్మావతినగర్‌లో, హెచ్‌ఎంసియే, మున్సిపల్ కార్పొరేషన్ నుండి సుమారు 19 లక్షల సిసి రోడ్డు, ఎంపిడివో కార్యాలయం సుమారు 34 లక్షల సిసి రోడ్‌లను, నియోజకవర్గ శాసనసభ్యులు గొండు శంకర్‌తో కలిసి ప్రారంభించి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ బాబు సహకారాలతో రాష్ట్రాన్ని >>2



2లో

ఆదివారం కర్ణాటకలోని కార్వార్ నావల్ హార్బర్‌లో జలాంతర్గామి ఎక్కిన రాష్ట్రపతి ముర్ము

## నేవీ ఏ సవాళ్లకైనా రెడీ

ఐఎన్‌ఎస్ వాఘ్‌షీర్‌లో రాష్ట్రపతి ముర్ము
జలాంతర్గామిలో ప్రయాణించిన రెండో రాష్ట్రపతిగా రికార్డు

## పెదమైనవాని లంక
# డ్రోన్ శిక్షణలో టాప్

**నరసాపురం, డిసెంబరు 28, ప్రభాతవార్త:** కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ జిల్లా పర్యటన సందర్భంగా ఆదివారం పెదమైనవాని లంక గ్రామంలో డిజిటల్ భవన్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కేంద్ర ఆర్థికమంత్రితో పాటు కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డా.నిమ్మల రామానాయుడు, జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి, ఎస్పీ అద్నాన్ నయీం అస్మి, శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్, ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ, తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ, తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, ఏపీ కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు, కూటమి నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు ప్రశంశా పత్రాలు, మెమ్మొంటోలు కేంద్ర ఆర్థిక శాఖా మంత్రి నిర్మలా సీతారామన్ అందజేసి, అభినందించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ పిఎం లంక గ్రామం అభివృద్ధి గ్రామ మహిళల మద్దతుతోనే సాధ్యమైంది అన్నారు. ఆంధ్ర కోడలు పెదమైనవానలంక కూతురిగా ఇక్కడ వారికి ఎప్పుడు సుపరిచితమేనన్నారు. పీఎం లంకలో నిర్మించిన సైక్లోన్ భవనం అన్ని విధాలుగా ఉపయోగపడడం సంతోషకరమన్నారు. పియం లంక మహిళల మద్దతు వల్లే సైక్లోన్ భవనం డిజిటల్ భవనంగా మారిందని, డ్రోన్లు నడిపేవారు ఉన్నారన్నారు. కానీ వాటిని ఎలా తయారు చేయాలి, మరమత్తు వస్తే ఏం చేయాలి అసలు డ్రోన్ అంటే ఏంటి ఎలా ఉపయోగించాలి దానిపై ఆంధ్రాలో మొట్ట మొదటిసారిగా పిఎం లంకలో శిక్షణ ఇవ్వడం జరుగుతోందన్నారు. శిక్షణ >>2



ఏఐ టెక్నాలజీలో
దూసుకుపోతున్న గ్రామం
నేను దత్తత తీసుకోవడం కాదు..
ఈ గ్రామ ప్రజలే నన్ను దత్తత తీసుకొన్నారు: కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్



ఆదివారం అయోధ్య రాముయ్యను సందర్శించి ప్రణమిల్లుతున్న సిఎం చంద్రబాబు

### సుపరిపాలనకు కొలమానం
# రామరాజ్యమే

దేశ సంస్కృతి, సంప్రదాయాలకు అయోధ్య ప్రతిబింబం
అయోధ్యరాముని దర్శించిన సిఎం చంద్రబాబు

**విజయవాడ, డిసెంబరు 28,ప్రభాతవార్తప్రతినిధి:** సుపరిపాలనకు రామరాజ్యమే బెంచ్ మార్క్ అని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. మంచి పరిపాలనను రామరాజ్యంతోనే పోల్చుకుంటామని అన్నారు. ఆదివారం అయోధ్యలో శ్రీరాముడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పురోహిత్‌లు ఏపీ సీఎం చంద్రబాబునాయుడు సింధూరం దిద్ది. సంప్రదాయక పద్దతుల్లో ఆయనను సత్కరించారు.ఆలయ మర్యాదలను అనుసరించి రామ మాలతో చంద్రబాబును అలంకరించి స్వస్తి పలికారు. దర్శనం అనంతరం ఆలయ నిర్వాహకులు చంద్రబాబుకు ఆలయ నిర్మాణ శైలి, ఇతర విశేషాలను వివరించారు. ఆయన ఆసక్తిగా ఆలయ విశేషాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం మీడియాతో మాట్లాడారు. ఈ పర్యటన తనకు ఎంతో ప్రశాంతమైన, ఆధ్యాత్మిక అనుభూతిని ఇచ్చిందని చంద్రబాబు పేర్కొన్నారు. అత్యుత్తమ పాలనకు రాముడి పాలనే కొలమానంగా తీసుకుంటామని అన్నారు. అయోధ్యలో నిర్మించిన రామమందిరం మన సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలు స్తుందన్నారు. ఎన్నో వివాదాల అనంతరం ఆలయం నిర్మితమై దేశప్రజల కల సాకార >>2

# పూర్తి సాయం చేస్తాం

సిఎం చంద్రబాబుకు కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ హామీ
బ్యాంకుల నిర్మాణ పురోగతిని వివరించిన సిఎం

**విజయవాడ, డిసెంబరు 28,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ అనుహ్యంగా అభివృద్ధి సాధిస్తుంది.మరింత ప్రగతిని సాధించడానికి కేంద్రం అండగా ఉంటుంది అని సెంట్రల్ ఫైనాన్ మినిష్టర్ నిర్మలా సీతారామన్ అన్నారు.ఆదివారం రాష్ట్రానికి వచ్చిన కేంద్ర ఆర్థిక మంత్రితో విజయవాడ(గన్నవరం) విమానాశ్రయంలో మర్యాద పూర్వకంగా సమావేశం అయిన సీఎం చంద్రబాబు పశ్చిమ గోదావరి జిల్లా పర్యటన ముగించుకుని వచ్చిన కేంద్ర మంత్రితో కొద్దిసేపు సమావేశం సీఎం మయ్యారు. సీఎం చంద్రబాబు ఉత్తర ప్రదేశ్‌లోని అయోధ్య రామాలయంలో శ్రీబాలరాముని దర్శించి పూజలు నిర్వహించారు. ఈ సాయంత్రం ఆయన విజయవాడ తిరిగి వచ్చిన సందర్భంలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బేటీ అయ్యారు.ఆమెకు చంద్రబాబు రాష్ట్రాభివృద్ధికి అన్ని విధాలుగా సహకరించాలని కోరారు.



కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో సిఎం చంద్రబాబు భేటీ

అమరావతి రాజధాని అభివృద్ధిని గురించి నిధులు కోరారు.ఇటీవల నిర్మలా సీతారామన్ శంకుస్థాపన చేసిన జాతీయ సంస్థలు,బ్యాంకులు నిర్మాణ పనుల పురోగతిని సీఎం వివరించారు.ఏపీ నిర్దిష్ట కాలంలో మీ నాయకత్వం అతివేగంగా వృద్ధి చెందుతుందనే ధీమాను నిర్మలా సీతారామన్ వ్యక్తం చేసారు.అంతకు ముందు నిర్మలా సీతారామన్ దత్తత గ్రామమైన పెదమైనవాని >>2

## ఇక రాష్ట్రంలో రెవెన్యూ క్లినిక్‌లు

**విజయవాడ,డిసెంబరు28,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో భూ సంబంధిత సమస్యల పరిష్కారంలో పారదర్శకత, జవాబుదారీతనం పెంచే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ఒక కీలక నిర్ణయం తీసుకుంది. పార్వతీపురం మన్యం జిల్లాలో ప్రయోగాత్మకంగా అమలు చేసి సత్ఫలితాలనిచ్చిన రెవెన్యూ క్లినిక్ విధానాన్ని రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు విస్తరించాలని ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఈ మేరకు భూ పరిపాలన ప్రధాన కమిషనర్ (సీసీఎల్‌ఏ) ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి. జయలక్ష్మి అధి కారిక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కొత్త విధానం ప్రకారం, రాష్ట్రంలోని ప్రతి జిల్లా కలెక్టరేట్‌లో ఖిప్రత్యేక రెవెన్యూ డెస్క్ఖి (రెవెన్యూ క్లినిక్) ఏర్పాటు చేస్తారు. ఇకపై భూ సమస్యలపై అర్జీ ఇవ్వడానికి వచ్చే పౌరులకు కేవలం రసీదు మాత్రమే కాకుం డా, వారి సమస్యను ఎవరు, ఎప్పటిలోగా పరిష్కరిస్తారో స్పష్టంగా పేర్కొంటూ ఒక ఖిసర్టిఫైడ్ యాక్షన్ ప్లాన్ఖి (కార్యాచరణ పత్రం) అందిస్తారు. ఈ పత్రంపై డిప్యూటీ కలెక్టర్ స్థాయి అధికారి సంతకం ఉం టుంది. దీంతో తమ పని పురోగతి గు రించి తెలుసుకునేందుకు ప్రజలు పదేపదే ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగా ల్సిన అవసరం ఉండదు. ఇటీవల జరిగిన జిల్లా కలెక్టర్ల సమావేశంలో పార్వతీపురం మన్యంజిల్లా కలెక్టర్ ఎన్.ప్రభాకర్ రెడ్డి తమ జిల్లాలో అమలు చేస్తున్న ఖిరెవెన్యూ క్లినిక్ఖి విధానం విజయవంతమైన తీరును ముఖ్యమంత్రికి వివరించారు. ఈ విధానం ద్వారా అర్జీల పునరావృతం తగ్గడం, ప్రజల్లో నమ్మకం పెరగడం గమనిం >>2

### రేషన్ దుకాణాలలో
# రూ.20కే కిలో గోధుమ పిండి

సంక్రాంతి నుంచి అమలు

**విజయవాడ,డిసెంబరు 28,ప్రభాతవార్తప్రతినిధి:** నూతన సంవత్సరంలో,సంక్రాంతి పండుగ సందర్భంగా జనవరి నుంచి రేషన్ కార్డుదారులకు బియ్యం, పంచదార, జొన్నలతో పాటు గోధుమ పిండి(హోల్ వీట్ ఆటా) పంపిణీ చేసేందుకు ఏపీ పౌరసరఫరాల శాఖ ఏర్పాట్లు చేస్తోంది. బహిరంగ మార్కెట్లో హోల్ వీట్ ఆటా కిలో ధర రూ.40కి పైగా ఉంది. దీనిని సగం ధర రూ.20కే కిలో చొప్పున ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలో గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాలకు సంబంధించి స్టాక్ కేటాయింపులు జరిగాయి. గుంటూరు జిల్లాలో గోధుమపిండి వినియోగం ఎక్కువగా ఉంటుంది. దీనిని >>2

### మార్చిలోగా కోటి మందికి స్వమిత్వ
# యాజమాన్య హక్కు పత్రాలు



డిసిఎం పవన్ కళ్యాణ్

**విజయవాడ,డిసెంబరు 28,ప్రభాతవార్తప్రతినిధి:** గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల ఆస్తులకు యాజమాన్య హక్కులు కల్పించే స్వమిత్వ పథకం ద్వారా వచ్చే మార్చి నాటికి రాష్ట్రవ్యాప్తంగా కోటి మందికి ప్రాపర్టీ కార్డులు అందజేసే విధంగా ముందుకు అడుగులు వేస్తున్నట్లు ఏపీ డీసీఎం పవన్ కల్యాణ్ వెల్లడించారు.ఈ మేరకు డీసీఎంవో ఓ ప్రకటన విడుదల చేసింది.స్వమిత్వ మొదటి విడత కార్యక్రమంలో భాగంగా ఇప్పటికే 613 గ్రామాల్లో సర్వే పూర్తి చేసి 5.18 లక్షల మందికి యాజమాన్య పత్రాలు అందించేందుకు సిద్ధం చేసినట్టు అధికారులు తెలిపారు. రెండో విడత మరో 5,847 గ్రామాల్లో సర్వే ప్రక్రియ పూర్తి చేసి ఈ నెలాఖరుకి మరో 45.66 లక్షల మందికి వారి యాజమాన్య హక్కు పత్రాలు సిద్ధం చేస్తాం. డిసెంబర్ నుంచి మూడో విడత ప్రారంభించి మిగిలిన గ్రామాల్లో సర్వే పూర్తి చేసేలా ప్రణాళికలు రూపొందించాలని అధికా రులకు నిర్దేశించాం. అందుకోసం సర్వే విభాగం గ్రామ సర్వేయర్ల సేవలను >>2

# ప్రైవేట్ పిఆర్‌ఒలదే 'కొండ' పెత్తనం!

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** తిరుమలకొండపై ప్రైవేట్ పిఆర్‌ఒలదే అంతటా పెత్తనంగా మారింది. వసతి కల్పించే ముఖ్యమైన విచారణ కార్యాలయాల నుండి దర్శనాలు చేయించడం వరకు సర్వం వాళ్ళ కనుసైగల్లోనే టిటిడి యంత్రాంగంనడుస్తోందంటే ఆశ్చర్యపోవలసిన విషయం లేదు.అసలు వీళ్ళంతా ఎవరు, పలుచోట్ల పెత్తనం చేస్తున్నా ఎందుకు కట్టడిచేయలేకపోతురన్నారు ,వీరిని ఎవరు నియమించారనే సమాచారం కూడా టిటిడి అధికారుల వద్ద ఉండకపోవడం విస్మయం కలిగిస్తుంది. చిన్నాచితకా విషయాలకు సామాన్యభక్తులను భయభ్రాంతులకు గురిచేసే టిటిడి విజిలెన్స్‌అధికారులు ప్రైవేట్ పిఆర్‌ఒ వ్యక్తులు చేస్తున్న అజమాయిషీ పెత్తనంపై నిఘా పెట్టలేకపోతుండటం వెనుక అసలు విషయం దేవుడికే ఎరుక అని పలువురు టిటిడి సిబ్బంది బాహాటంగా ఆరోపణలు. పిఆర్‌ఒల పేరుతో చలామణి అవుతున్న వ్యక్తులకు పద్మావతి విచారణ కార్యాలయం,ఎంబిసి విచారణ కార్యాలయాల వద్ద కొందరు అధికారులు,క్రిందిస్థాయి ఆఫీస్ సబార్డినేట్‌లు వారికి గేట్లు తెరిచి రాచమర్యాదలు చేయడంలో ఆంతర్యమేమిటనేది ప్రశ్నార్థకమే. మరీ ఏకంగా వాళ్ళు అడిగిన చోట గదులు కేటాయించడం వెనుక కూడా ఉన్న మతలబు ఏంటనేది టిటిడి విజిలెన్స్‌వర్గాలకు తెలిసిన సత్యమే. అయినా కట్టడిచేయడంలో పూర్తిగా విఫలమయ్యారనే విమర్శలు గుప్పుమం టున్నాయి. రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉన్నా ఆ పార్టీలకు సంబంధించి ఎంపిలు, ఎమ్మెల్సీలు, మంత్రులు,ఎమ్మెల్యేలు తిరుమలలో వసతి, దర్శనాలకు సంబంధించి సేవలకు తమకు అనుకూలురైన వారిని కొంతమందిని నియమించుకుని పనిచే యించుకుంటున్నారు. మంత్రులు వారికి సంబంధించి శాఖల ప్రోటోకాల్ చూడటానికి తిరు పతి, చిత్తూరుజిల్లాల్లో ఆయాశాఖలకు చెందిన >>2



రేపు ఆగమోక్తంగా తెరచుకోనున్న వైకుంఠ ద్వారాలు 3లో

వసతి నుంచి దర్శనాల దాకా వారిదే హవా
డయల్ యువర్ ఇఒకు ఫిర్యాదు అందినా ప్రయోజనం శూన్యం
పట్టించుకోని విజిలెన్స్ యంత్రాంగం

29-12pg2exHMNWJQE.qxd:29-12pg2exHMNWJQE.qxd 1/1/02 7:02 AM Page 1





ఆదివారం ఐఎన్ఎస్ వాఘ్‌షీర్ జలాంతర్గామి సిబ్బందితో రాష్ట్రపతి ముర్ము

# నేవీ ఏ సవాళ్లకైనా రెడీ

**బెంగళూరు, డిసెంబరు 28:** భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పశ్చిమ సముద్ర తీరంలో ఐఎన్ఎస్ వాఘ్‌షీర్ జలాంతర్గామిలో ప్రయాణించారు. నావికాదళ ప్రధానాధికారి అడ్మిరల్ దినేష్ కె.త్రిపాఠి కూడా ప్రయాణించారు. ఆదివారం కర్ణాటకలోని కార్వార్ నావల్ హార్బర్‌లో జలాంతర్గామిని ఎక్కారు. రెండు గంటలకు పైగా ఐఎన్ఎస్ వాఘ్‌షీర్‌లో ప్రయాణించారు. కల్వరి-క్లాస్ సబ్‌మెరైన్ అయిన ఐఎన్ఎస్ వాఘ్‌షీర్‌లో జలాంతర్గామి సిబ్బందితో సంభాషించారు. నావికాదళ కార్యాచరణ ప్రదర్శనలను వీక్షించారు. స్వదేశీ కల్వరి-క్లాస్ జలాంతర్గామిలో ఈ తొలి ఎంబార్కింగ్ సుప్రీం కమాండర్ సాయుధ దళాలతో కార్యాచరణ సెట్టింగ్‌లలో నిరంతరం అప్రమత్తత ప్రతిబింబిస్తున్నదని రాష్ట్రపతి ముర్ము పేర్కొన్నారు. 2024 నవంబర్ ప్రారంభంలో స్వదేశీ విమాన వాహక నౌక ఐఎన్ఎస్ విక్రాంత్‌లో భారత నావికాదళం చేసిన ఆపరేషనల్ డెమానిస్ట్రేషన్‌ను రాష్ట్రపతి వీక్షించారు. తరువాత సందర్శకుల పుస్తకంలో రాష్ట్రపతి తన అనుభవాలను వ్యక్తం చేస్తూ సంక్షిప్తంగా రాశారు. "ఐఎన్ఎస్ వాఘ్‌షీర్‌లో మా నావికులు, అధికారులతో ప్రయాణించడం, డైవ్ చేయడం, సమయం గడపడం నాకు చాలా ప్రత్యేకమైన అనుభవం. ఐఎన్ఎస్ వాఘ్‌షీర్ నిర్వహించిన బహుళ విజయవంతమైన కాల్పులు, సవాలుతో కూడిన కార్యకలాపాలు 'వీర్య వర్యస్య విజయం' అనే దాని నినాదానికి అనుగుణంగా సిబ్బంది అసాధారణ సంసిద్ధత, అంకితభావాన్ని ప్రదర్శిస్తాయి. వాఘ్‌షీర్ సిబ్బంది క్రమశిక్షణ, విశ్వాసం ఉత్సాహాన్ని చూడటంవల్ల మన జలాంతర్గాములు, భారత నావికాదళం ఏదైనా ముప్పును, అన్ని పరిస్థితులలోనూ పోరాటానికి సిద్ధంగా ఉన్నాయని నా ఇష్టం" అని సందర్శకుల పుస్తకంలో రాష్ట్రపతి రాసుకొచ్చారు. జలాంతర్గామిలో సముద్రంలోకి వెళ్లిన రెండో రాష్ట్రపతిగా ద్రౌపది ముర్ము చరిత్ర సృష్టించారు. అంతకు ముందు 2006లో జలాంతర్గామిలో ప్రయాణించిన తొలి రాష్ట్రపతిగా ఏపీజే అబ్దుల్ కలాం నిలిచారు.

**చరిత్ర సృష్టించిన రాష్ట్రపతి:** భారత సాయుధ దళాల సుప్రీం కమాండర్ అయిన రాష్ట్రపతి నావికాదళ యూని ఫాం ధరించి, సబ్‌మెరైన్‌లోకి ప్రవేశించారు. "కార్వార్ నావల్ బేస్‌లో ఇండియన్ నేవీ స్వదేశీ కల్వరి క్లాస్ జలాంతర్గామి ఐఎన్ఎస్ వాఘ్‌షీర్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రయాణించారు" అని రాష్ట్రపతి కార్యాలయం సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. పి75 స్కార్పీన్ ప్రాజెక్ట్‌లో చివరిదైన ఆరో జలాంతర్గామి అయిన ఐఎన్ఎస్ వాఘ్‌షీర్‌ను జనవరిలో భారత నావికాదళంలోకి ప్రవేశపెట్టారు. నేవీ అధికారులు దీనిని ప్రపంచంలోనే అత్యంత నిశ్శబ్దమైన డీజిల్- ఎలక్ట్రిక్ జలాంతర్గాములలో ఒకటిగా అభివర్ణిస్తున్నారు. ఈ జలాంతర్గామిని అనేక రకాల మిషన్‌లను నిర్వహించడానికి రూపకల్పన చేశారు. శత్రువుల ఉపరితలనౌకలు (యాంటీ-సర్ఫేస్ వార్‌ఫేర్), శత్రు జలాంతర్గాములపై పోరాటం (యాంటీ-సబ్‌మెరైన్ వార్‌ఫేర్), గూఢచార సమాచారసేకరణ, ప్రత్యేక ఆపరేషన్లు, నిఘాకు ఉపయోగపడుతుంది. ఇదివైర్-గైడెడ్‌టార్పెడోలు, యాంటీ-షిప్‌క్షిపణులు, ఆధునిక సోనార్ వ్యవస్థలతో ఆయుధీకరించబడింది.

# స్వమిత్వ యాజమాన్య హక్కు పత్రాలు

>> పంచాయతీరాజ్ శాఖకు కేటాయించే ఏర్పాటు చేయాలి. పంచాయతీరాజ్ శాఖ, సర్వే శాఖతో సమన్వయం చేసుకుంటూ ఈ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలి. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి, కమిషనర్లు స్వమిత్వ సర్వేను నిరంతరం పర్యవేక్షించాలి. క్షేత్ర స్థాయి పర్యటనల్లో భాగంగా స్వమిత్వ పథకం కింద నిర్వహిస్తున్న సర్వేలో ప్రత్యక్షంగా పాల్గొని ప్రజల అభిప్రాయం సేకరిస్తాం. గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన రీ సర్వే, గత ముఖ్యమంత్రి ఫోటోతో కూడిన పాసు పుస్తకాల కారణంగా ప్రజలు తీవ్ర భయభ్రాంతులకు గురయ్యారు. మన ప్రభుత్వంలో అలాంటి తప్పులకు తావుండదు. రీ సర్వే తర్వాత ఎవరి భూములు వారికి అప్పగిస్తూ ప్రాపర్టీ కార్డులు ఇస్తాం. రాజ ముద్రతో కూడిన కార్డులు అందిస్తాం. ఈ ప్రాపర్టీ కార్డులు వచ్చిన తర్వాత ఆయా స్థలాలు అమ్ముకునేందుకు, ఇతర ఆర్థిక ప్రయోజనాల కోసం వినియోగించుకునేందుకు అవకాశం లభిస్తుంద"న్నారు. గిరిజన గ్రామాల్లో చేపట్టిన అడవి తల్లిబాట పనుల్లో ఆశించిన స్థాయిలో పురోగతి కనబడడం లేదు. ఏజెన్సీ ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణానికి సవాళ్లు ఎదుర్కోవాల్సి ఉంటుంది. పక్కా ప్రణాళికతో అన్నింటినీ అధిగమించాలి. కేంద్ర ప్రభుత్వం నుంచి పీఎం జన్మన్ పథకం కింద వచ్చే నిధులతోపాటు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు, రాష్ట్ర ప్రభుత్వం సాయం మొత్తం కలిపి రూ.1,158 కోట్లు అందుబాటులో ఉన్నాయి. మొత్తం 761 గిరిజన గ్రామాలను అనుసంధానిస్తూ 662 రహదారులు నిర్మించాలన్న సంకల్పంతో పనులు ప్రారంభించాం. అడవి తల్లిబాట పనులను వేగవంతం చేయండి. ఎక్కడైనా అటవీ శాఖతోగాని, ఇంకా ఏదైనా సమస్యలు ఉంటే వాటిని తక్షణం పరిష్కరించుకునేలా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకోండి. అధికారులు ఎప్పటికప్పుడు క్షేత్ర స్థాయికి వెళ్లి పనుల పురోగతిని పరిశీలించాలి. ముఖ్యంగా అల్లూరి సీతారామరాజు జిల్లా, మన్యం జిల్లాల కలెక్టర్లు ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ ఏదైనా సమస్య ఉంటే దాన్ని తక్షణం పరిష్కరించి పనులు ముందుకు తీసుకువెళ్లేలా చర్యలు తీసుకోవాలి. పండగ 2.0ని విజయవంతంగా ముందుకు తీసుకుని వెళ్లాలన్నారు. రూ.2,123 కోట్ల సాస్కి నిధులతో పల్లెల్లో 4007 కిలోమీటర్ల మేర రహదారులు, గోకులాలు, మ్యాజిక్ డ్రైన్ల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయి. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి, కమిషనర్లు ఈ ప్రక్రియను పర్యవేక్షించాలన్నారు. పల్లెల్లో ప్రతి ఇంటికీ తాగునీరు అందించాలన్న గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్రంలో జల్ జీవన్ మిషన్ పనులు ముందుకు తీసుకువెళ్తున్నాం. ప్రస్తుతం చిత్తూరు, ప్రకాశం, పల్నాడు, ఉభయ గోదావరి జిల్లాల్లో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టుల్లో నాణ్యతా ప్రమాణాలు పక్కాగా అమలు చేయాలి. నీటి నాణ్యత పక్కాగా ఉండాలి. అదే అందరి ప్రథమ బాధ్యత కావాలన్నారు.ఇప్పటికే ప్రజలకు అందుబాటులో ఉన్న మంచి నీటి సరఫరా వ్యవస్థల వద్ద నీటి నాణ్యతను స్వయంగా పరిశీలన చేస్తాను. గ్రామీణ ప్రజలకు అందించే మౌలిక వసతుల్లో రోడ్లు, మంచి నీటికే అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించామన్నారు.



పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభిస్తున్న కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు

# పట్టణాల తరహాలో గ్రామాల అభివృద్ధి

>> సుపరిపాలన దిశగా, రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు చొరవతో నియోజకవర్గ శాసనసభ్యులు గొండు శంకర్ శ్రీకాకుళాన్ని ఎన్నడూ లేని రీతిలో అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు. నియోజకవర్గ శాసనసభ్యులు గొండు శంకర్ ప్రజాసేవకునిగా నిరంతరం శ్రమిస్తూ నగర ప్రజలకే పరిమితం కాకుండా, జిల్లా వ్యాప్తంగా కుటుంబ సభ్యునిగా మారిపోయారని, ఆయన చేస్తున్న సేవలు, అభివృద్ధితోనే ఈ స్థాయికి చేరుకున్నారన్నారు. అనంతరం శాసనసభ్యులు గొండు శంకర్ మాట్లాడుతూ ఈ రోజు రాష్ట్రం అభివృద్ధి దిశలో పయనిస్తుందంటే ముఖ్య కారకులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, రాష్ట్ర మంత్రి లోకేష్ బాబు, మంత్రి అచ్చెన్నాయుడు, కేంద్ర మంత్రి, శ్రీకాకుళం ముద్దు బిడ్డ కింజరాపు రామ్మోహన్ నాయుడుల సహకారాలని, కార్యకర్తలకు, బడుగు, బలహీన వర్గాలని తేడా లేకుండా, ప్రతీ ఒక్కరినీ కలుపుకుంటూ, అభివృద్దే ధ్యేయంగా ముందుకు సాగుతున్న పార్టీ టీడీపీ అని, అందరినీ సమన్వయం చేసుకుంటూ, అందరికీ అందుబాటులో ఉంటూ, ప్రతీ సమస్యకు సత్వర పరిస్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తానన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా వైద్యాశాఖాధికారి అనిత, మండల, నగర టీడీపీ నాయకులు, గ్రామ పెద్దలు, మండల, నగర పరిధి ప్రజలు, మహిళా నాయకులు, వైద్య, సచివాలయ, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రామరాజ్యమే

>> మైందన్నారు. భారత్‌లో ఆధ్యాత్మిక కేంద్రంగా అయోధ్య రామాలయం మారిందని అన్నారు. ఆలయ నిర్మాణంతో పాటు యూపీలో సుపరిపాలన అందిస్తున్న యోగీ ఆదిత్య నాథ్ ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశంసించారు. దేశంలోని ఇతర దేవాలయాలకు అయోధ్య రామాలయం మార్గదర్శకంగా నిలవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షించారు. సాంకేతికంగా ముందడుగు వేస్తున్న భారత్‌ను ఎవరూ నిలువరించలేరని స్పష్టం చేశారు. 2047 వికసిత్ భారత్ లక్ష్యంలో యూపీ, బీహార్‌లు కూడా కీలక పాత్ర పోషించాలని అన్నారు. ఈరోజు అయోధ్యలోని దివ్యమైన, అద్భుతమైన శ్రీరామ జన్మభూమి మందిరంలో స్వామివారిని దర్శించుకుని పూజలు చేసుకునే భాగ్యం కలిగింది. మరోసారి ఇక్కడికి రావడం ఎంతో శాంతియుతంగా, ఆధ్యాత్మికంగా అనిపించింది. శ్రీరాముడి విలువలు, ఆదర్శాలు మనందరికీ శాశ్వతమైన పాఠాలు. అవి మనకు ఎల్లప్పుడూ మార్గనిర్దేశం చేస్తూ, స్ఫూర్తినివ్వాలని ఆకాంక్షిస్తున్నాను" అని తెలిపారు. అంతకుముందు, బాలరాముడి దర్శనార్థం అయోధ్య చేరుకున్న చంద్రబాబుకు దేవాలయ అధికారులు, ఉత్తరప్రదేశ్ ఎన్డీఏ నాయకులు ఘన స్వాగతం పలికారు.శ్రీరాముడి దర్శనం అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు ఎక్స్ సామాజిక మాధ్య మం వేదికగాను స్పందించారు. శ్రీరాముడు పాటించిన విలువలు కాలానికి అతీతంగా ఎప్పుడూ స్ఫూర్తి నిస్తుంటాయి. రాముడు పాటించిన విలువలు సుపరిపాలనకు నిరంతరం మార్గదర్శంగా నిలుస్తాయి. అయోధ్యలో శ్రీరామ దర్శనం నాకు నూతన శక్తిని ఇచ్చింద్ధి అని ఎక్స్‌లో పేర్కొన్నారు.

# ప్రైవేట్ పిఆర్‌ఒలదే 'కొండ' పెత్తనం!

>> కొందరు మాటతీరు, చక్కటి వ్యవహారశైలి కలిగిన ఉద్యో గులు ప్రోటోకాల్ చూసేందుకు ప్రత్యేకంగా కేటాయించబడుతారు. ఆయా మంత్రుల నుండి సిఫార్సు లేఖలు వీరికి అందితే ప్రోటోకాల్‌కు నియమించబడ్డ ఉద్యోగులు ఆ లేఖలను తిరుమలలో అదనపు ఇఒ కార్యాలయంలోసమర్పిస్తుంటారు. అక్కడ కొందరు ఉద్యోగులు తగిన విధంగా దర్శనాలు, వసతి సౌకర్యం మంజూ రుచేస్తారు. ఇక ప్రముఖంగా న్యాయశాఖ, జిల్లా కలెక్టర్ కార్యాల యం, రెవెన్యూ విభాగం, మున్సిపల్ కార్పొరేషన్, కొన్ని ప్రభుత్వశాఖల్లో ఐఎఎస్, ఐపిఎస్ హోదాల అధికారుల ప్రోటోకాల్ చూడటానికి ఆయా శాఖల నుండి తగిన గుర్తింపుకార్డులతో సిఫా ర్సు లేఖలు తీసుకువస్తుంటారు.కానీ ఎటువంటి గుర్తింపు కార్డుగానీ, అధికారికంగా తగిన ఆధారాలు లేకపోయినా ప్రైవేట్ పిఆర్‌ఒలు పెత్తనం మాత్రం తిరుమలలో పెరిగిపోయింది. దాదాపు యాభైఅరవైమంది వరకు ప్రైవేట్ పిఆర్‌ఒల పేరుతో పెత్తనం చేస్తున్నా విజిలెన్స్ కంటికి మాత్రం కనిపించరా అనేది ఇప్పుడు విమర్శలకు తావిస్తోంది. రెండునెలల క్రిందట నవంబర్‌నెలలో జరిగిన డయల్ యువర్ ఇఒ కార్యక్రమంలో కూడా ఓ భక్తుడు ప్రైవేట్ పిఆర్‌ఒ పేరుతో జరిగిన దందాపై ఫిర్యాదు చేయడం ఇందుకు నిదర్శనం.అయితే ఇఒ కూడా తనదైన శైలిలో వసతి,దర్శనాలకు కొండపై భక్తులు దళారులను ఆశ్రయించవద్దని,మాయమాటలు వినవద్దని,సామాన్యభక్తులకు సకల సౌకర్యాలు కల్పిస్తున్నామని వెల్లడించారు. అయినా అలా ప్రైవేట్ పిఆర్‌ఒల పేరుతో చలామణి అవుతున్న వ్యక్తులు ఎవరనేది ఇప్పటివరకు విజిలెన్స్ ఆరా తీయకపోవడం కొసమెరుపు.

**ప్రైవేటు పిఆర్‌వోల కట్టడి ఏదీ?:** రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత తిరుమలలో బిఆర్‌నాయుడుబోర్డు ఛైర్మన్‌గా ప్రమాణస్వీకారం చేసి టిటిడి ఇఒ , అదనపు ఇఒ అధికారులు పారదర్శకంగా సామాన్యభక్తులకు వసతి, దర్శనం చేయించేలా మార్పులు తీసుకువచ్చారు. గదులు దొరకని సామాన్యభక్తులకు యాత్రికుల వసతి సముదాయాల్లో సౌకర్యాలు అందుతూన్నాయి. కొంతకాలం క్రిందట సామాన్య భక్తుడు కనీసం గదిని కూడా పొందలేకపోయాడంటే ఆశ్చర్యం లేదు. ఆ విధానంలో ప్రస్తుత అధికారులు పూర్తిమార్పులు తీసుకువచ్చారు. అయినా అడపాదడపా పలు రకాలుగా సామాన్యభక్తులను మోసంచేయడానికి దళారులు ప్రయత్నాలు చేస్తున్నారనేది టిటిడికి ఫిర్యాదులు అందుతున్నాయి. తిరుమలలో ప్రైవేటు పిఆర్‌ఒల పేరుతో కొనసాగిస్తున్న పెత్తనాలకు మాత్రం బ్రేక్ వేయలేకపోతున్నారంటే ఏమిటనేది అర్థం చేసుకోవచ్చు. మూడునాలుగునెలల క్రిందట తిరుమలలో వైకుంఠం క్యూకాంప్లెక్స్‌లో చేపట్టిన తనిఖీలు కొంతవరకు ఫలితాన్నిచ్చినా ఎక్కువగా ప్రజాప్రతినిధుల లేఖలతో ఉన్న వారెవరనేది మాత్రం సైలెంట్.



సముద్రపు కోతకు గురి కాకుండా నిర్మిస్తున్న కరకట్టను పరిశీలిస్తున్న కేంద్రమంత్రి నిర్మల

# పెదమైనవాని లంక డ్రోన్ శిక్షణలో టాప్

>> పొందిన యువత దేశ విదేశాల్లో మంచి స్థానంలో ఉన్నారని , వారంతా తమ అభిప్రాయాలను పంచుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. విశ్వకర్మ దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లోనూ జరిగిందని, శిక్షణ ఎలా ఉంది, ఎలా జరిగింది అని దేశవ్యా ప్తంగా సర్వే చేయగా జమ్మూ కాశ్మీర్ మొదటి స్థానంలో ఉండగా రెండో స్థానంలో పిఎం లంక ఉండడం ఎంతో ఆశ్చర్యానికి గురిచేసిందన్నారు. రైతులు, మహిళలు డ్రోన్లు వినియోగించే స్థాయికి చేరుకోవాలన్నారు. పదేళ్ల కిందట ఇదే ప్రాంతంలో పెద్ద కొబ్బరి తోట ఉండేదని, అది సముద్రపు అలల కోతకు సముద్రంలో కలిసి పోయింద న్నారు. అలల తాకిడిని ఆపేందుకు అధునాతన టెక్నాలజీతో అడ్డుకట్ట నిర్మాణాన్ని చేపట్టడం జరిగిందన్నారు. పదేళ్ల తర్వాత ఇక్కడ ఎంతో మార్పు వచ్చిందని సైక్లోన్ వస్తే ఈ ప్రాంతాన్ని ఎలా రక్షించాలని ఆలోచన నుంచి ఏఐ శిక్షణ వరకు అభివృద్ధి చెందిందన్నారు. పీఎం లంక వాసులకు పీఎం ఆవాస్ యోజన కింద 146 మందికి ఇళ్ళు నిర్మించి ఇవ్వాలని, అవి రాబోయే 12 నెలలలో పూర్తి చేయాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు. మత్స్యకారులకు బోట్లు అందించేందుకు ధరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని అవి కూడా ఇచ్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలని నిర్మలా సీతారామన్ సూచించారు. కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ మాట్లాడుతూ దేశ ప్రగతికి, ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ క్రియాశీలక పాత్ర నిర్వహిస్తున్నారన్నారు. 11వ స్థానంలో ఉన్న భారత ఆర్థిక వ్యవస్థ నాలుగో స్థానానికి తీసుకురావడంలో కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ ఆర్థిక మంత్రిగా తీసుకున్న సంస్కరణలతో సాధ్యమైందన్నారు. పీఎం లంక, తూర్పు తాళ్ల గ్రామాలలో ఇంటింటా మరుగుదొడ్లు, స్కూలు భవనాల నిర్మాణాలు, వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారన్నారు. పీఎం లంక సముద్రపు కోతకు గురి కాకుండా రక్షణ గోడకు 13.50 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మాణం త్వరలో పూర్తికానున్నట్లు తెలిపారు. పెదవైనవాని లంకలో డిజిటల్ భవనం నిర్మాణం పూర్తి చేసుకోవడం, వృత్తి నైపుణ్య శిక్షణ ఇవ్వడం ద్వారా విద్యావంతులకు ఉపాధి కలుగుతుంది అన్నారు. రాష్ట్ర ఆర్థిక శాఖా మంత్రి పయ్యావుల కేశవ్, రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి డా.నిమ్మల రామానాయుడు, జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి, నరసాపురం ఎమ్మెల్యే, ప్రభుత్వ విఫ్ బొమ్మిడి నాయకర్, ఆచంట శాసనసభ్యులు పితాని సత్యనారాయణ తదితరులు ప్రంగించారు. అనంతరం పీఎం లంక సముద్ర తీరాన సముద్రపు కోతకు గురి కాకుండా సిఎస్ ఆర్ నిధులు రూ.13.50 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న అడ్డుకట్ట నిర్మాణం పనులను కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి, కేంద్ర, రాష్ట్ర మంత్రులతో కలిసి స్వయంగా పరిశీలించి, ప్రాజెక్ట్ చేపట్టిన ఎలైట్ కంపెనీ ప్రతినిధులతో మాట్లాడి వివరాలను తెలుసుకుని, పనుల నిర్మాణం ప్రజెంటేషన్ ఫోటో ఎగ్జిబిషన్‌ను పరిశీలించారు. అంతకుముందు అక్కడే ఉన్న శివాలయాన్ని దర్శించుకుని వేదపండితుల ఆశీర్వచనాలను తీసుకున్నారు.

# పూర్తి సాయం చేస్తాం

>> లంకలో పర్యటించారు.ఈ గ్రామంలో నిర్మించిన సైక్లోన్ భవనం అనేక విధాలుగా ఉపయోగపడటం సంతోషాన్నిస్తోందని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ సీఎం చంద్రబాబుకు తెలిపారు. ఇక పెదమైనవానిలంకల గ్రామ పర్యటనలో భాగంగా అక్కడ ఆమె మాట్లాడుతూ తాను గ్రామాన్ని దత్తత తీసుకోవడం కాదు, గ్రామమే తనను దత్తత తీసుకుందని ఉద్వేగానికి లోనయ్యారు. గ్రామ మహిళల మద్దతులో సైక్లోన్ భవనం డిజిటల్ భవనంగా మారిందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కేంద్రంలో శిక్షణ పొందిన అనేక మంది దేశ, విదేశాల్లో మంచి స్థానంలో ఉన్నారని గుర్తుచేశారు. శిక్షణపై సర్వేలో పెదవానిలంక దేశంలోనే రెండో స్థానంలో నిలిచిందని సంతోషం వ్యక్తం చేశారు. డ్రోన్ల వినియోగంపై ఏపీలో తొలిసారి పీఎం (పెదమైనవానిలంక)లో శిక్షణ ఇస్తున్నారని నిర్మల అన్నారు. కార్యక్రమంలో కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, మంత్రులు పయ్యావుల కేశవ్, నిమ్మల రామానాయుడు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, స్థానిక ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. అంతకుముందు పెదవానిలంకలో నిర్వహించిన మన్ కీ బాత్ కార్యక్రమంలో నిర్మల పాల్గొన్నారు. అనంతరం గ్రామంలోని డిజిటల్ భవన్‌ను సందర్శించారు.శిక్షణ కేంద్రాలకు సంబంధించిన వివరాలను అధికారులు ఆమెకు వివరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ, తీరప్రాంత యువత ఉన్నత చదువులు చదివి దేశానికి, రాష్ట్రానికి మంచి సేవలు అందించాలని కోరారు.




# 'అల్లిక'జిగిబిగి

>> దీనిని ఎంతో ఓపికతో, నిశితమైన శ్రద్ధతో పరిరక్షించారు. నేడు ఈ సంప్రదాయం ఒక కొత్త కోణంలో ముందుకు తీసుకెళ్లబడుతోంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, నాబార్డ్ సంయుక్తంగా కళాకారులకు కొత్త డిజైన్లను నేర్పిస్తూ, మెరుగైన నైపుణ్య శిక్షణను అందిస్తూ, వారిని కొత్త మార్కెట్లతో అనుసంధానం చేస్తున్నాయి.నరసాపురం లేస్‌కు జిఐ ట్యాగ్ కూడా లభించింది. నేడు, దీని నుండి 500 కంటే ఎక్కువ ఉత్పత్తులు తయారు చేయబడుతున్నాయి. 250కి పైగా గ్రామాలలో సుమారు లక్ష మంది మహిళలు దీని ద్వారా ఉపాధి పొందుతున్నారు' అని మోడీ ఈ సందర్భంగా వివరించారు.

# ఇక రాష్ట్రంలో రెవెన్యూ క్లినిక్‌లు

>> చిన సీఎం చంద్రబాబు, దీనిని తక్షణమే రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని సీసీఎల్‌ఏను ఆదేశించారు. ఈ నిర్ణయంపై కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. "జిల్లాలో మేం ప్రవేశపెట్టిన విధానాన్ని ప్రభుత్వం గుర్తించి రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తుండటం చాలా సంతోషంగా ఉంది. ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు" అని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రక్రియ కోసం ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను కూడా వినియోగిస్తున్నారు. అర్జీ నమోదు చేసిన వెంటనే, సమస్య పరిష్కారానికి పట్టే సమయం, బాధ్యతగల అధికారి వివరాలతో యాక్షన్ ప్లాన్ జనరేట్ అవుతుంది. అంతేకాకుండా, గడువు ముగిశాక ఐవీఆర్ఎస్ (।జుళిళీ) ద్వారా అర్జీదారునికి ఆటోమేటెడ్ కాల్ వెళ్లి, సమస్య పరిష్కారమైందో లేదో ఫీడ్‌బ్యాక్ తీసుకుంటారు. ఈ నూతన విధానంతో రెవెన్యూ యంత్రాంగంలో జవాబుదారీతనం పెరిగి, ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయని ప్రభుత్వం భావిస్తోంది.

# రూ.20కే కిలో గోధుమ పిండి

>> పరిగణనలోకి తీసుకున్న ప్రభుత్వం.. 2,68,709 కేజీల ప్యాకెట్లను సివిల్ సప్లైస్ గోదాములలో నిల్వ ఉంచుతుంది.బాపట్ల జిల్లాకు 58,718 కేజీ ప్యాకెట్లు, పల్నాడు జిల్లాకు 1,19,677 ప్యాకెట్లను కేటాయించింది. గోధుమ పిండికి డీలర్ల నుంచి ముందుగానే నగదు చెల్లించుకుని సరఫరా చేసేందుకు సిద్ధమైంది. ఎంఎల్ఎస్ పాయింట్ల నుంచి గోధుమపిండి ప్యాకెట్లను నెలాఖరులోగా రేషన్ దుకాణాలకు సరఫరా చేస్తున్నారు. వచ్చే నెల ఒకటో తేదీ నుంచి డీలర్లు రేషన్ సరుకుల్లో గోధుమ పిండి పంపిణీకి శ్రీకారం చుట్టనున్నారు. డీలర్లకు ఇచ్చే రూ.1 కమీషన్‌నూ రూ.20 ధరలోనే చేర్చారు. దీని వల్ల అదనంగా ఎలాంటి ఛార్జీలు వసూలు చేయరాదని రేషన్ డీలర్లకు పౌరసరఫరాల శాఖ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో కార్డుదారులు జనవరి నెల రేషన్ సరకుల కోసం డిపోలకు వెళ్లినప్పుడు డీలర్లను అడిగి బియ్యం, చక్కెర, జొన్నలు, గోధుమపిండి ప్యాకెట్ తీసుకోవచ్చని అధికార వర్గాలు తెలిపాయి. ప్రభుత్వం సబ్సిడీలను భరించి కార్డుదారుల కోసం ప్రత్యేకంగా జొన్నలు, గోధుమ పిండి కొనుగోలు చేసింది. వీటిని కార్డుదారులు సొంతానికి వినియోగించుకోవాలి. ఆయా సరకులను ఇతరులకు అమ్మడం నేరం. కార్డు దారులు ఎవరైనా అమ్మినా, కొనుగోలు చేసినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని గుంటూరు డీఎస్ఓ కోమలి పద్మ హెచ్చరించారు. గత నెలలో రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు ప్రభుత్వం బియ్యంతో పాటు జొన్నల పంపిణీని ప్రారంభించిన విషయం తెలిసిందే. ఇందుకోసం గుంటూరు జిల్లాకు 17,70,982 కిలోలు, పల్నాడుకు 18,99,399 కిలోలను కేటాయిస్తోంది. ఒక్కో కార్డుదారులు 3 కేజీల వరకు జొన్నల్ని తీసుకునే వెసులుబాటు కల్పించింది ప్రభుత్వం. అయితే.. అంతకు సమానంగా బియ్యం కోటాను తగ్గిస్తారు.

# త్రివిధ లక్ష్యాలతో సుపరిపాలన

## రియల్ టైమ్ గవర్నెన్స్ ద్వారానే నిర్ణయాలు: సిఎం చంద్రబాబు

**విజయవాడ,డిసెంబరు 28,ప్రభాతవార్తప్రతినిధి:** "దీర్ఘ, మధ్య, స్వల్పకాలిక లక్ష్యాలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించుకుని పౌరులకు సుపరిపాలన అందించాలని సీఎం నారా చంద్రబాబు నాయుడు అన్నారు. అదే కూటమి ప్రభుత్వ లక్ష్యం. దానికి అనుగుణంగానే విజన్ ప్రణాళికలను రూపొందించామన్నారు. 2047 విజన్ డాక్యుమెంట్ లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు పనిచేయాలని సీఎం చంద్రబాబునాయుడు అన్ని ప్రభుత్వరంగ కీలకశాఖలకు ఆదేశాలను జారీ చేసారు. ప్రభుత్వ పనితీరు అత్యంత ప్రయోజనాత్మకంగా ఉందనే సంతృప్తి ప్రజలకు కలగచేయాలన్నారు.సీఎంవో కార్యాలయం ద్వారా ఈ సమాచారం వెల్ల నెలవారీ, త్రైమాసికాల వారీగా లక్ష్యాలను ఏర్పాటు చేసుకుని ఫలితాలను సాధించాలి. నిర్దిష్ట ప్రమాణాలకు అనుగుణంగానే ప్రభుత్వం పౌరసేవలు అందించాల్సి ఉంది. ప్రతీ నియోజకవర్గానికీ ఓ సీనియర్ అధికారి నేతృత్వంలో టాస్క్ ఫోర్సు ఏర్పాటు చేసి విజన్ ప్లాన్ అమలు చేస్తాం. ఆర్టీజీఎస్ ద్వారా సేకరించిన సమాచారాన్ని విశ్లేషించి ఆయా శాఖలకు అప్పగిస్తున్నాం. దానికి అనుగుణంగానే నిర్ణయాలు వేగంగా తీసుకోవాల్సి ఉంటుంది. ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే అధికారులు, ప్రజా ప్రతినిధులకు ప్రాధాన్యత కావాలి. గ్రామ సచివాలయాన్ని విజన్ యూనిట్‌గా మార్చుకుని సమర్థవంతంగా ఆ విభాగాన్ని వినియోగించుకోవాలి. ఇటీవల వచ్చిన తుఫాన్ సమయంలో టెక్నాలజీ వినియోగించుకుని అంతా కలిసి కట్టుగా పని చేశాం. రాష్ట్రస్థాయి నుంచి క్షేత్రస్థాయి వరకూ ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేసి ప్రాణ, ఆస్తి నష్టాన్ని నివారించగలిగాం. డేటా ఆధారిత పాలన అనేది ఇప్పుడు అత్యంత కీలకమైన అంశంగా మారింది. గత ప్రభుత్వం చేసిన విధ్వంసాన్ని చక్కదిద్దుతూ ఉన్న సమస్యల్ని ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నాం."అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. వన్ విజన్‌వన్ డైరెక్షన్ ఇదే ప్రభుత్వ విధానమని.. దీనికి అనుగుణంగా ప్రభుత్వ యంత్రాంగం పని చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దిశా నిర్దేశం చేశారు. స్వర్ణాంధ్ర 2047 విజన్ దిశగా ప్రభుత్వ యంత్రాంగం పని చేయాలని సీఎం స్పష్టం చేశారు. సత్వర నిర్ణయాలు ఏ విధంగా తీసుకోవచ్చు...? డేటా ఆధారిత గవర్నెన్స్ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు ఏ విధంగా అందించవచ్చనే అంశాలపై సీఎం చంద్రబాబు అధికారులకు పలు సూచనలు చంద్రబాబు చేసారు. ప్రస్తుతం రియల్ టైమ్ గవర్నెన్స్ కాలం నడుస్తోంది. సిటిజెన్ డేటా అంతా క్రోడీకరించామన్నారు.

## వారం - వర్జ్యం

29-12-2025, సోమవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
పుష్యమాసం, దక్షిణాయణం
హేమంత ఋతువు, శుక్లపక్షం
నవమి ఉ.10.10, పూర్వాషాఢ కార్తె
అశ్వని ఉ.6.04
వర్జ్యం : రా.2.20-రా.3.50
దు.ము.12.33-1.18
2) మ.2.46-3.32
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** ప్రజలతో సంబంధాలు మెరుగు పరచుకోవడానికి అవిరళ కృషి చేస్తారు. కీళ్ళ బాధలు ఇబ్బంది పెడతాయి.

**వృషభం:** స్త్రీల వలన చిక్కు సమస్యలు ఏర్పడతాయి. ఫలితాలు మాత్రం వెను వెంటనే రావు.క్రయ విక్రయాలకు దూరంగా వుండండి.

**మిథునం:** శత్రువర్గంలోని అనైక్యతను గుర్తించి వారితో ముఖాముఖి పోరాడి లాభపడతారు. ఆకస్మిక ప్రయాణాలు.

**కర్కాటకం:**ఎవ్వరినీ నమ్మకుండా మీ పనిని మీరే స్వయంగా చేసుకోవడం చెప్పదగినది. దైవానుగ్రహాన్ని ఎంతగానో నమ్ముకుంటారు.

**సింహం:**పని వత్తిడి అధికమవటం వలన క్షణం తీరికలేకుండా శ్రమిస్తారు. స్త్రీలతో విభేదాలు రాకుండా జాగ్రత్తలు పాటించండి.

**కన్య :** పోటీ పరీక్షలలో అతికష్టం మీద విజయం సాధిస్తారు. ఉద్యోగంలో అదనపు బాధ్యతలు పెరుగుతాయి.

**తుల :** పై అధికారులతో మెలుకవగా వ్యవహరించండి. అకాల భోజనం, వాహనాల విషయంలో నిర్లక్ష్యం తగదు.

**వృశ్చికం:**బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారదశకు చేరుకుంటాయి. కళారంగంలోని వారికి విదేశీ పర్యటనలు.

**ధనుస్సు:** కుటుంబసభ్యులతో కలిసి దేవాలయ సందర్శనం చేసుకుంటారు. సోదర, సోదరీ వర్గంతో కలిసి ఇష్టాగోష్టి సాగిస్తారు.

**మకరం:** సానుకూలంగా ఆలోచించి గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని నిర్ణయాలు తీసుకోండి. వాహన సౌఖ్యం.

**కుంభం:** మధ్యవర్తిత్వాలు, పంచాయితీలు లాభించవు. స్పెక్యులేషన్‌కు దూరంగా ఉండటమే శ్రేయోదాయకం.

**మీనం :** సంఘంలో ఉన్నతమైన వారు మీకు అనుకూలంగా వ్యవహరించడం కొంత ఊరట కలిగించే అంశమవుతుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోలి, హైదరాబాద్

29-12P□g3exHMNWJQEKCTPL.qxd:29-12P□g3exHMNWJQEKCTPL.qxd 1/1/02 5:54 AM Page 1



# రేపు ఆగమోక్తంగా తెరచుకోనున్న వైకుంఠద్వారాలు!




## తెల్లవారుజామున 5 గంటల నుండి టోకెన్ భక్తులకు దర్శనం

తిరుమల, డిసెంబరు 28 ప్రభాతవార్త ప్రతినిధి: సాక్షాత్తు వైకుంఠంలో శ్రీమహా విష్ణువే కలియుగంలో శ్రీవేంకటేశ్వరస్వామికి ఆవిర్భవించి భక్తులకు దర్శనం ఇస్తున్నాడనేది పురాణాల కథనం. కలియుగవైకుంఠం తిరుమల ఆలయంలో పవిత్రమైన ధనుర్మాసంలో వైకుంఠ ఏకాదశి(రేపు), ద్వాదశి (ఎల్లుండి) ఘడియల సందర్భంగా వైకుంఠవాకిలి ద్వారాలు మంగళవారం వేకువజామున (రేపు) 1.35-1.40 గంటలకు తెరచుకోనున్నాయి. వైఖానస ఆగమోక్తంగా విశేష పూజాదికార్యక్రమాలు, కైంకర్యాలు నిర్వహించిన అనంతరం శ్రీవారి ఆలయ అర్చకులు, అధికారులు తెల్లవారుజామున బంగారువాకిలికి సమీపంలో ఉన్న వైకుంఠద్వారాలను తెరవనున్నారు. ఆ తరువాత ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామికి కైంకర్యాలు ముగించిన తరువాత రేపు తెల్లవారుజామున 2గంటల నుండి తిరుమలకు చేరుకున్న సుప్రీం కోర్టు న్యాయమూర్తులు, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తులు, కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఇతర రాష్ట్రాలకు చెందిన ప్రముఖులు, ఐఎఎస్, ఐపిఎస్‌లు, టిటిడి బోర్డు సభ్యులు వారివారి కుటుంబాలతో వైకుంఠ ద్వార దర్శనం చేసుకోనున్నారు. ముందుగా నిర్ణయించిన ప్రకారం హారతి లేని లఘుదర్శనం కల్పిస్తారు. 3గంటల్లోపే ప్రముఖుల దర్శనాలు ముగించి ఉదయం 5గంటలకు ఇడిప్‌లో ఆన్‌లైన్ టోకెన్లు కలిగిన భక్తులను క్యూలైన్‌లలో వదలి లోపలకు అనుమతించనున్నారు. ఇప్పటికే తిరుమలలో ఆలయం పరిసరాలు సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఆలయం ముందు రంగనాథ మండపం సెట్టింగ్ ఈ ఏడాది ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. నేటి సాయంత్రానికి తిరుమలకు చేరుకునే ప్రముఖులకు పద్మావతి విచారణ కార్యాలయం సమీపంలోని వెంకటకళానిలయం వద్ద న్యాయమూర్తులు, కేంద్ర మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలకు వసతి, దర్శన టిక్కెట్లు మంజూరు కౌంటర్లు ఏర్పాటుచేశారు. వీరికి పద్మావతి ఏరియాలోనే గదులను కేటాయిస్తారు. ఇతరరాష్ట్రాల ప్రజాప్రతినిధులకు, సిఎం కార్యాలయం లేఖలకు నారాయణగిరి విశ్రాంతి గృహాల్లో వసతి కల్పిస్తారు. ఐఎఎస్, ఐపిఎస్ లేఖలకు నందకం, వకుళమాత విశ్రాంతి గృహాల వద్ద ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటుచేశారు. టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి పర్యవేక్షణలో డిప్యూటీ ఇఒలు లోకనాథం, భాస్కర్, రాజేంద్ర, సోమన్నారాయణ, సత్రానాయక్, సూపరింటెండెంట్‌లకు బాధ్యతలు అప్పగించారు.

**రేపు స్వర్ణరథం:** వైకుంఠ ఏకాదశి పర్వదినాన మంగళవారం ఉదయం 9గంటల నుంచి 11గంటల వరకు స్వర్ణరథం ఆలయ మాఢవీధుల్లో జరగనుంది. విశేష అలంకరణలో మలయప్పస్వామి స్వర్ణరధాన్ని అధిరోహించి మాఢవీదుల్లో భక్తులను కటాక్షించనున్నారు. ఆలయ మాఢవీధుల్లో భక్తులకు దర్శన భాగ్యం కల్పిస్తారు.

## విద్యుత్ సమస్యలపై నేడు డయల్ యువర్ ఎస్పీడిసిఎల్ సిఎండి



తిరుపతి, డిసెంబరు 28 ప్రభాత వార్త ప్రతినిధి: ఎస్‌పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయం పరిదిలోని తొమ్మిది జిల్లాల్లో వినియోగదారుల సమస్యలు తెలుసుకుని పరిష్కరిం చేందుకు నేటి ఉదయం "డయల్ యువర్ ఎస్‌పి డిసిఎల్ సిఎండి" కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పిఆర్‌ఓ మధుసూదన తెలిపారు. తొమ్మిది జిల్లాల్లోని విద్యుత్ వినియోగదారులు తమ సమస్యలను సిఎండి శివశంకర్ లోతేటికి నేరుగా ఫోన్ ద్వారా 89777 16661నంబర్‌కు తెలియ జేయాలని తెలిపారు. విని యోగదారులు తమ విద్యుత్ సర్వీస్ నంబర్‌ను అందుబాటులో ఉంచుకోవాలని టి.మధుసూదన తెలిపారు. విద్యుత్ సమస్యలను విన్నవించాలని కోరారు. నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామని మధుసూదన వివరించారు.

### టోకెన్ కలిగిన భక్తులకు అసౌకర్యం లేకుండా

# వైకుంఠ దర్శనాలు

### పార్కింగ్ ఏర్పాట్లు, క్యూలైన్ల నిర్వహణకు పటిష్ట ప్రణాళికలు

తిరుమల, డిసెంబరు 28 ప్రభాతవార్త ప్రతినిధి: తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ధనుర్మాసంలో రేపటి నుండి జనవరి 8వరకు పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలను భక్తులకు సౌకర్యవంతంగా కల్పించేలా అన్ని ఏర్పాట్లు చేపట్టామని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి తెలిపారు. ముఖ్యంగా తొలి మూడు రోజులు (30, 31, జనవరి 1)రేపు, ఎల్లుండి, గురువారం వరకు ఆన్‌లైన్‌లో టోకెన్లు అందుకున్న భక్తులను మాత్రమే ఆయా రోజుల్లో స్లాట్ సమయానికి ముందు క్యూలైన్లలోకి ప్రవేశించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇందుకు అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది సిద్దంగా ఉన్నారన్నారు. ఇప్పటికే పదిరోజుల వైకుంఠ ద్వార దర్శనాల్లో తొలి మూడురోజులు టోకెన్లు పొందిన 1.75లక్షల మంది భక్తులకు అవసరమైన ఏర్పాట్లు, అదనపు సౌకర్యాలు కల్పించడంలో టిటిడి విజిలెన్స్, టిటిడి ఉద్యోగులు, పోలీసులతో సమన్వయం చేసుకున్నామన్నారు. ఈ ఏడాది భక్తులకు అదనంగా వాహనాలకు పార్కింగ్ సౌకర్యం కల్పించేలా స్థలాలను సిద్దంచేయడం జరిగిందన్నారు. ఈ మూడురోజులు టోకెన్ కలిగిన భక్తులను క్యూలైన్లలోనికి నిర్ధేశిత సమయం ప్రకారం ఆయా రోజుల్లోనే అనుమతించేలా ఆదేశాలిచ్చామన్నారు. జనవరి 2నుండి 8వరకు ముక్తిద్వారం కోసం తరలివచ్చే భక్తులకు సురక్షిత దర్శనం, ప్రశాంత వాతావరణం కల్పించడంలో పోలీసులు, విజిలెన్స్ కీలక పాత్ర పోషిస్తారని అదనపు ఇఒ చౌదరి పేర్కొన్నారు. భక్తులకు ఎక్కడా ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకున్నామన్నారు. టోకెన్లుతో మూడురోజులు దర్శనం కోసం వచ్చిన భక్తులకు సాఫీగా క్యూలైన్ల నిర్వహణ, రద్దీ ప్రాంతాల్లో భక్తుల భద్రతకు అదనపు సిబ్బంది నియామకం, భక్తుల రద్దీ చేరినా తగినట్లు సామరస్యంగా వ్యవహరించి నియంత్రించడం జరుగుతుందన్నారు. టోకెన్ లేని భక్తులను తిరుమలపైకి అనుమతించినా ఆలయం ముందు వరకే, అఖిలాండం వరకే పరిమితం చేయడం వంటి వాటిపై దృష్టి పెట్టామన్నారు. ఈ పదిరోజులు ప్రతి అధికారి, ఉద్యోగి, సిబ్బంది అంకితభావంతో నిబ్ధదతో సేవలందిస్తారని ఆయన తెలిపారు. ఆలయంలో భక్తులకు మహాలఘు దర్శనంలో వైకుంఠవాకిలి దర్శనం చేయించేలా ప్రణాళికలు సిద్దం చేశామని చెప్పారు.

ఆన్‌లైన్‌లో సామాన్యభక్తులకు వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనం 1.20లక్షలు టిక్కెట్లు, శ్రీవాణి విఐపి బ్రేక్ దర్శనాలను వారంరోజులకు ఏడువేల టిక్కెట్లు ఆన్‌లైన్‌లో విడుదల చేయడం జరిగిందన్నారు.

వైకుంఠద్వారం తెరచి ఉంచే పదిరోజులు సిఫార్సు లేఖలు స్వీకరించడం లేదని టిటిడి ప్రకటించింది. తదనుగుణంగా సామాన్యభక్తులకు దర్శనాలు చేయించేలా చూస్తారు.

## తిరుమల సమాచారం





### జనవరి 3న మొగలిచెర్ల

## దత్తమందిరంలో సుదర్శనహోమం

తిరుపతి, డిసెంబరు 28 ప్రభాతవార్త ప్రతినిధి: వేదశాస్త్రాల ప్రకారం పుష్యమాసంలో నిర్వహించే సుదర్శనహోమం ద్వారా శ్రీమహావిష్ణువు సుదర్శనచక్ర శక్తి సక్రియమై, గ్రహదోషాలు, శత్రుబాధలు నివృత్తి అవుతాయని వేదపండితుల వాక్కు. జనవరి 3వ తేదీ పుష్యమాస పౌర్ణమి ఘడియల్లో నెల్లూరు జిల్లా లింగసముద్రం మొగలిచెర్ల గ్రామంలోని దత్తాత్రేయ మందిరంలో సుదర్శన హోమం నిర్వహిస్తున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త పవని నాగేంద్రప్రసాద్, కన్వీనర్ పవని విష్ణుకౌశిక్ తెలిపారు. ఈ హోమంలో ప్రత్యక్షంగా పాల్గొనే భక్తులు 3వ తేదీ ఉదయం 8గంటలకు మందిరం వద్దకు చేరుకోవాలని కోరారు. పరోక్షంగా పాల్గొనే భక్తులు గోత్రనామాలతో 99089 73699, 91828 82632 నంబర్లకు సంప్రదించాలని కోరారు.





## శ్రీవారి మెట్లమార్గంలో ప్రాథమిక చికిత్స కేంద్రం

తిరుమల, డిసెంబరు 28 ప్రభాతవార్త ప్రతినిధి: ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనానికి గోవింద నామస్మరణతో భక్తితో తిరుమలకు నడచుకుని వచ్చే యాత్రికుల సౌకర్యార్థం అలిపిరి నడకమార్గంలో ఏడోమైలు వద్ద ప్రాథమిక చికిత్సా కేంద్రాన్ని టిటిడి ఏర్పాటుచేసింది. అత్యాధునిక సౌకర్యాలతో నిర్మించిన ఈ కేంద్రాన్ని ఆదివారం ఉదయం టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, టిటిడి ఇఒ అనిల్‌కుమార్ సింఘాల్, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ప్రారంభించారు. నడకదారి భక్తుల సౌకర్యార్థం ఇక్కడ ప్రాథమిక చికిత్సా కేంద్రం నెలకొల్పడంతో అత్యవసర పరిస్థితుల్లో భక్తులు ఈ కేంద్రం వద్ద వైద్యసేవలను వినియోగించుకోవచ్చన్నారు. ఇప్పటికే శ్రీవారి మెట్టు మార్గంలో కూడా ప్రాథమిక చికిత్సా కేంద్రాన్ని ఏర్పాటుచేసినట్లు తెలిపారు.

టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి మాట్లాడుతూ తిరుమలలో వైద్యసౌకర్యాలను విస్తృతం చేయడంలో భాగంగా అలిపిరి నడకమార్గంలో ఆధునిక సౌకర్యాలతో ప్రాథమిక చికిత్సా కేంద్రం భక్తులకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ప్రతిరోజూ ఈ మార్గంలో 30వేల వరకు భక్తులు నడుచుకుంటూ వస్తారని తెలిపారు. వారికి ఏదేని అనారోగ్య సమస్యలు తలెత్తితే ఈ కేంద్రంలో వైద్యసహాయం పొందవచ్చని చౌదరి చెప్పారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యుడు జ్యోతుల నెహ్రూ, టిటిడి సిఎంఒ డాక్టర్ బి.కుసుమకుమారి, మెడికల్ అధికారిణి డాక్టర్ ఎస్.కుసుమకుమారి తదితరులు పాల్గొన్నారు.

### పిపిపి పేరిట ప్రైవేటు వ్యక్తులకు

## ప్రభుత్వ ఆస్తులు

### సిఎంకు సిపిఐ రామకృష్ణ బహిరంగ లేఖ

విజయవాడ,డిసెంబరు 27,ప్రభాతవార్తప్రతినిధి: మెడికల్ కాలేజీల పీపీపీ విధానాన్ని విరమించుకోవాలంటూ ముఖ్యమంత్రి చంద్రబాబుకు సీపీఐ జాతీయ కార్యదర్శి కె. రామకృష్ణ లేఖ రాశారు. ఈ లేఖలో పలు అంశాలను ప్రస్తావించారు. పీపీపీ పేరుతో ఏపీలో మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరించే యోచనను విరమించుకోవాలని సూచించారు. మెడికల్ కళాశాలను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించేందుకు ముఖ్యమంత్రి అత్యుత్సాహం చూపిస్తూ, మొండిగా వ్యవహరించడం సరికాదని పేర్కొన్నారు. ఏపీలో ఉన్న అన్ని రాజకీయ పార్టీలు, విద్యార్థి, యువజన సంఘాలు, ప్రజాసంఘాలు, మేధావులు అందరూ ముక్తకంఠంతో రాష్ట్ర ప్రభుత్వ పీపీపీ విధానాన్ని వ్యతిరేకిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ నిధులతో ఏర్పాటైన వైద్య కళాశాలలను పీపీపీ విధానంలో ప్రైవేటుకు అప్పగించడంతోపాటు, రెండేళ్ల పాటు సిబ్బందికి జీతాలు చెల్లించేందుకు ప్రభుత్వం సిద్ధమవటం తగదని అన్నారు. విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేసుకునేందుకు మాత్రమే ప్రైవేటుకు అవకాశం కల్పించడం విచారకరమని తెలిపారు.

## తిరుపతి జిల్లా గంజాయి, డ్రగ్స్ రహితమే లక్ష్యం



# భద్రతకే తొలి ప్రాధాన్యత

### - వార్షిక నివేదికలో తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు

తిరుపతి, డిసెంబరు 28 ప్రభాతవార్త ప్రతినిధి: యాత్రాస్థలం, ప్రసిద్ధపుణ్యక్షేత్రంకు నిలయమైన తిరుపతి జిల్లాను గంజాయి, డ్రగ్స్ రహితంగా తీర్చిదిద్దడమే ముందున్న లక్ష్యమని తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు ఉద్ఘాటించారు. జిల్లా ప్రజలకు, నిత్యం ప్రపంచంనలుమూలల నుండి విచ్చేస్తున్న భక్తులకు భద్రత కల్పించడం తొలి ప్రాధాన్యత అన్నారు. ఈ ఏడాది ఇప్పటివరకు పలు రకాలుగా నేరాలకు పాల్పడిన పలువురు నేరస్తులపై పిడియాక్టు నమోదు చేశామన్నారు. మొత్తం 16మందిపై నమోదు చేసి కేంద్ర కర్మాగారానికి తరలించామన్నారు. ఆదివారం మధ్యాహ్నం తిరుపతి జిల్లా నూతన పోలీస్ కార్యాలయంలో 2025 వార్షిక నివేదిక వెల్లడించారు. తిరుపతి జిల్లా అదనపు ఎస్పీలు రవిమనోహరచారి, శ్రీనివాసులు, నాగభూషణం, ఎస్‌బి డిఎస్పీ జె.వెంకటనారాయణ, సిఐ విక్రమ్‌తో కలసి వివరాలు తెలిపారు. పుణ్యక్షేత్రాలకు నిలయమైన తిరుపతి జిల్లాను ప్రశాంత వాతారణంలో చూడటమే ముఖ్యమన్నారు. సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాలతో డిజిపి హరీశ్‌కుమార్ గుప్త సూచనలతో తిరుపతి జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవడంతో పాటు తిరుమలకు వచ్చే ప్రముఖులకు భద్రతలో రాజీపడకుండా విధులు నిర్వహిస్తున్నామన్నారు. అధునాతక సాంకేతికతను వినియోగించుకుని పలు రకాల నేరాలను నియంత్రించడం చేస్తున్నామన్నారు. సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కల్పించడం జరిగిందన్నారు. 2024లో జిల్లాలో 9,118 కేసులు నమోదు కాగా ఈ ఏడాది 9,253 కేసులు నమోదయ్యాయన్నారు. 0.71శాతం కేసులు స్వల్పంగా పెరిగాయి. 2025లో సైబర్ కేసుల్లో 14,45,13,864 రూపాయలు నగదును సైబర్ నేరస్తులు దోచుకోగా 3,53,01,114 రూపాయలు తిరిగి స్వాధీనం చేసుకోవడం, బాధితులకు నేరుగా రీఫండ్ చేయించారు. 2,485 మొబైల్‌ఫోన్లను రికవరీ చేశారు. పటిష్టమైన కోర్టు మానిటరింగ్ వ్యవస్థతో నేరాల పై విచారణలను ప్రత్యక్షంగా పర్యవేక్షించి ముద్దాయిలకు శిక్షపడేలా చూశారు. జిల్లాలో 10వరకు ఫోక్సో కేసులు నమోదయ్యాయి. 9 హత్య కేసులు, హత్యాయత్నం 3కేసులు నమోదుచేశారు. గంజాయి నిర్మూలనకు, మహిళలు, బాలికల రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. 258 మందిపై వివిధ రకాల షీట్లు తెరిచారు. సాంకేతికతను వినియోగించి సంచలన కేసులను శోధించామని ఎస్పీ వివరించారు.



హోంమంత్రి అనితను సన్మానిస్తున్న పోలీసు అధికారులు

## నేర నియంత్రణలో మరింత పట్టుదలతో వ్యవహరించాలి

### - పోలీసులకు హోంమంత్రి అనిత ఆదేశం

విజయవాడ, డిసెంబరు 28 ప్రభాతవార్త ప్రతినిధి: నేర నియంత్రణలో పోలీసు మరింత పట్టుదలతో వ్యవహరించాలని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. గత 18 నెలల కూటమి పాలన క్రైమ్ నేరాలను అదుపుచేసిన పోలీసుకు ఆమె అభినందనలు తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో సైబర్ నేరస్తులను గుర్తించి. అరెస్ట్ చేస్తున్న క్రైమ్ విభాగాన్ని ప్రశంసించారు. తాడేపల్లిలో రాష్ట్ర స్థాయి క్రైమ్ రివ్యూ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో ప్రస్తుత ఏడాదిలో నమోదైన నేరాలు, వాటిపై విధించిన శిక్షలు, కేసుల పురోగతిపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. నేరాల నియంత్రణ, కేసుల త్వరిత పరిష్కారం దిశగా తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. సైబర్ క్రైమ్, క్రిప్టో కరెన్సీ దుర్వినియోగం, బ్లాక్ చైన్ టెక్నాలజీ, డీప్ ఫేక్ టెక్నాలజీ వంటి ఆధునిక సవాళ్లను ఎదుర్కొనేందుకు చేపట్టాల్సిన నివారణ చర్యలపై మంత్రి అనిత అధికారులతో చర్చించారు. సమావేశంలో భాగంగా నేర పరిశోధనలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన 12 మంది అధికారులను సన్మానించారు. వారి సేవలను ప్రశంసిస్తూ, ఇతరులకు ప్రేరణగా నిలవాలని సూచించారు. నూతన సంవత్సరంలో కేసుల పరిష్కారానికి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింత విస్తృతంగా వినియోగించి, నిందితులకు త్వరగా శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి అనిత ఆదేశించారు. మంత్రి అనితను పోలీసు అధికారులు సన్మానించారు. ఈ సమావేశంలో ఆల్ ఇండియా సర్వీసెస్ అధికారులు, నిపుణులైన ప్రొఫెసర్లు పాల్గొని తమ సూచనలు, అభిప్రాయాలను వెల్లడించారు. రాష్ట్రంలో నేరాల నియంత్రణకు సమన్వయంతో కూడిన కార్యాచరణ అవసరమని స్పష్టం చేశారు. సిఐడి డిజి డాక్టర్ రవిశంకర్, లీగల్ అడ్వైజర్ లక్ష్మణరావు, సిఐడి ఎస్పీలు పాల్గొన్నారు.




## పిపిపిపై తీవ్ర ప్రజా వ్యతిరేకత

విజయవాడ, డిసెంబరు 28 ప్రభాతవార్త ప్రతినిధి: ప్రభుత్వ మెడికల్ కాలేజీల నిర్మాణాన్ని పీపీపీ విధానంలో చేపట్టాలన్న ప్రభుత్వ నిర్ణయంపై తొలి నుంచి వైఎస్సార్ కాంగ్రెస్ వ్యతిరేకిస్తున్న విషయం తెలిసిందే. అయితే తాజాగా అధికార పార్టీ, వైఎస్సార్ కాంగ్రెస్ నేతల మధ్య మాటల యుద్ధం మరింత పెరిగింది. పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీలకు ప్రభుత్వం నిర్వహించిన టెండర్లకు మిశ్రమ స్పందన రావడానికి వైసీపీ నేతలే కారణమని అధికార పార్టీ నాయకులు విమర్శిస్తుంటే వారికి వైసీపీ శ్రేణులు అదే స్థాయిలో స్ట్రాంగ్ కౌంటర్లు ఇస్తున్నారు. అంతేకాదు మెడికల్ కాలేజీలను ప్రవేటీకరణ చేయొద్దని, ప్రభుత్వమే నిర్మించి పేదలకు ఉచిత వైద్యం అందించాలని డిమాండ్ చేస్తున్నారు. మాజీ మంత్రి పేర్ని నాని ఇప్పటికే పలుమార్లు ప్రభుత్వంపై విమర్శలు కురిపించారు. తాజాగా సైతం విరుచుకుపడ్డారు. వైద్యాన్ని ప్రైవేట్‌పరం చేయాలని సర్కార్ చూస్తోందని ఆయన ఆరోపించారు. ప్రైవేట్ వ్యక్తులు వాయపారం మాత్రమే చేస్తారని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను చంద్రబాబుకు పట్టడం లేదని విమర్శించారు. 'పీపీపీ, పీ4తో ఎవరు బాగుపడ్డారో వారికే తెలియాలి. 90 పైపలకే 50 కోట్ల విలువైన భూములు కట్టబెడుతున్నారు. గూగుల్, టిసిఎస్ ఇంత చౌకగా ఎక్కడైనా భూములు తీసుకుందా? పెద్దోళ్ళ పేరుతో భూములు దోచుకుంటున్నారు. రాజధాని రైతులను సిఆర్డీఏ పట్టించుకోవడం లేదు' అని పేర్ని నాని ఆరోపించారు.

### ధార్మిక కేంద్రాలను రాజకీయాలకు

# వాడుకోవద్దు

### రాష్ట్ర ప్రభుత్వంపై వైసిపి నేతల మండిపాటు

విజయవాడ, డిసెంబరు 28 ప్రభాతవార్త ప్రతినిధి: కూటమి ప్రభుత్వ పాలనలో ధార్మిక సంస్థలపై దాడులు జరుగుతున్నాయని వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు ఆరోపించారు. హిందువుల మనోభావాలతో ప్రస్తుత ప్రభుత్వం ఆటలాడుతోందని విమరి ్శంచారు. లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వినియోగం, పరకామణిలో చోరీ కేసులతో టీటీడీ ప్రతిష్టను దిగజార్చే ప్రయత్నం జరుగు తోందన్నారు. కేవలం వైసిపిపై బురదజల్లేందుకు ప్రభుత్వంలోని కొందరు పనిగట్టు కుని దేవాలయాలను మాధ్యమాలుగా వాడుకోవడాన్ని తప్పుబట్టారు. ధార్మిక కేంద్రాలను రాజకీయాలకు ఆయుధాలుగా వాడుకోవద్దన్నారు. ప్రఖ్యాతి గాంచిన విజయవాడ కనకదుర్గమ్మ గుడిలో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంపై ఆశ్చర్యం వ్యక్తం చేశారు. దేవాలయానికి ఆదాయం వస్తున్నా ఇటువంటి పరిస్థితి నెలకొనడం పట్ల విస్మయానికి గురయ్యారు. హిందువులకు అన్యాయం చేస్తున్నవారు హిందూ ధర్మ పరిరక్షణ విషయంపై వైసీపీ విమర్శించే అర్హత కల్గిఉండరని స్పష్టం చేశారు. పేదల ఇళ్ళపై సిఎం చంద్రబాబు నాయుడు దుష్ప్రచారం చేస్తున్నారని వైసీపీ కీకల నేత మాజీ మంత్రి కాకాని గోవర్దన్ రెడ్డి ఆరోపించారు. వైసీపీ హయాంలో కట్టిన ఇళ్ళను కూటమి ప్రభుత్వ హయాంలో నిర్మించామని కూటమి ప్రభుత్వం ప్రచారం చేసుకుంటోందన్నారు. అమరావతిలో ప్యాలెస్ కట్టుకునే ఆలోచన తప్ప పేదల ఇళ్ళపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు. ఇళ్ళ నిర్మాణంలో అవినీతి జరిగిందనే అనుమానాలున్నాయని, వాటిపై సిబిఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. వైసీపీ కార్యకర్తలు రప్పా రప్పా అంటే జైలుకు పంపిస్తున్నారని టిడిపి శ్రేణులు చేసిన దాడులపై చర్యలెందుకు లేవని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. జైళ్ళు, కేసులకు వైసిపి శ్రేణులు భయపడే ప్రసక్తే లేదని స్పష్టంచేశారు.



## సోషల్ మీడియాలో ప్రకాష్‌రాజ్ వర్సెస్ విష్ణువర్ధన్‌రెడ్డి

విజయవాడ, డిసెంబరు 28 ప్రభాతవార్త ప్రతినిధి: సామాజిక మాధ్యమం వేదికగా సినీ నటుడు ప్రకాష్‌రాజ్, బిజెపి నేత విష్ణువర్ధన్‌రెడ్డి నడుమ ఆరోపణలు, ప్రత్యారోపణలు కొనసాగుతున్నాయి ఈ మధ్యన ఓ మీడియా సమావేశంలో ప్రకాష్‌రాజ్ మాట్లాడుతూ కేంద్రం మావోయిస్టులను హతమార్చడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏం పాపం చేశారని అలా చంపేస్తున్నారని ప్రశ్నించారు. వాళ్లు కూడ ప్రజలే కదా... జనజీవన స్రవంతిలో కలిసిపోవాలని అడగాలి కానీ చంపడం ఏంటి అని ప్రశ్నించారు. కాగా ఆ వీడియోను విష్ణువర్ధన్‌రెడ్డి షేర్ చేస్తూ ప్రకాష్ రాజ్‌కు కౌంటర్ ఇచ్చారు. మావోయిస్టులు ఎంతో మంది అమాయకులను చంపారు. అందులో ఎక్కువ మంది గిరిజనులు కూడా ఉన్నారని పోలీసులు, రాజకీయ నేతలు కూడా ఉన్నారని పేర్కొన్నారు. ఏ కారణంతో చంపినా అసలు చంపే హక్కు ఉందని ఎప్పుడైనా మీరు ప్రశ్నించారా? అని అడిగారు. నేడు జనజీవన స్రవంతిలోకి వచ్చిన మావోయిస్టు నేతలే అడవిలో ఉన్న తోటివారి తుపాకులు హింసను ఆపమంటున్నారని పేర్కొన్నారు. ఇక తాజాగా విష్ణువర్ధన్‌రెడ్డి ట్వీట్‌పై ప్రకాష్‌రాజ్ స్పందించారు. వెంటనే రియాక్ట్ అయ్యారు కాలిందా? జస్ట్ ఆస్కింగ్ అంటూ ట్వీట్ చేశారు. దీంతో విష్ణువర్దన్‌రాజు ఎలాంటి రిప్లై ఇస్తారన్నది ఆసక్తికరంగా మారింది.

## సుంకిలో ఏనుగులు విధ్వంసం

గరుగుబిల్లి (పార్వతీపురం మన్యం జిల్లా), డిసెంబరు 28, ప్రభాతవార్త: పార్వతీపురం మన్యం జిల్లా గరుగుబిల్లి మండల పరిధిలోని సుంకి గ్రామపంచాయతీలో చెత్త నుండి సంపద తయారీ కేంద్రం సంబంధిం చిన పోల్సున్ని శుక్రవారం ఏనుగులు ధ్వంసం చేశాయి. సుంకి గ్రామ పరిసరాల్లోకి ప్రవేశించిన ఏనుగులు గుంపు గ్రామ సమీపంలోని చెత్త నుండి సంపద తయారీ కేంద్రం చుట్టూ ఏర్పాటుచేసిన స్తంభాలను ధ్వంసం చేశాయని పంచాయతీ సర్పంచ్ కరణం రవీంద్ర తెలిపారు.

కురుపాం, జియ్యమ్మవలస, కొమరాడ మండలాల్లో సంచరిస్తున్న గజరాజులు సుంకి గ్రామ పరిసరాల్లోకి ప్రవేశించాయి. దీంతో సుంకి గ్రామస్తులతో పాటు పరిసర గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సుంకి గ్రామ పరిసరాల్లో ఏనుగులు సంచరి స్తుండటంతో పంట పొలాలకు వెళ్లేందుకు రైతులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఈ ప్రాంతం నుంచి ఏనుగులు గుంపును తరలించేం దుకు చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

లోకంలో నిన్ను గురించి భూషిస్తున్నారా? దూషిస్తున్నారా? అనేది ముఖ్యం కాదు. చర్చిస్తున్నారా? లేదా అనేది ముఖ్యం.

-చర్చిల్

# ఆరావళీ! ఇదేమి కేళి!

రేపోమాపో మాయమవుతాయనుకున్న ఆరావళీ పర్వత పంక్తులకు ఇప్పుడు బోలెడంత రక్షణ దొరుకుతోంది. గుట్టలు తవ్వడమంటే మామూలే. పర్వతాలను కూడా తవ్వేసుకునే తిమింగళాలున్నాయంటే కాస్త సరిపెట్టుకోవచ్చు. అవి చదునైతే జీవ జాతులు బతుకుతాయనీ సర్దేసుకోవచ్చు. గుట్టలు మింగే బకాసురుల వలన ప్రభుత్వ ఖజానాకు ఎంతో నష్టం వాటిల్లుతుంది. వాటిని ఏలిన వారు చూసుకుంటారులే అని సరిపెట్టుకునేలా విషయం లేదు. ఇప్పుడా ఏలిన వారి నుంచే చరిత్ర ప్రసిద్ధి కలిగిన ఆరావళీ పర్వతాలకు ముప్పు ఏర్పడింది. గగ్గోలు పెట్టాక కేంద్రమే కాస్త తగ్గి ఇకపై ఆరావళీ పర్వతాలు తవ్వుకునేందుకు అనుమతించబోమని గద్గద స్వరంతో ప్రజలకు ఓవిజ్ఞప్తిని జారీచేశారు. గతంలోనే వాటిని యధేచ్ఛగా కాకపోయినా కొంత ప్రాంతాన్ని మైనింగ్‌కిచ్చేసింది. ఇది మునుపటి మాట. చరిత్ర ప్రసిద్ధిగాంచిన ఆరావళీ పర్వతాలు ఢిల్లీ నుంచి గుజరాత్ వరకు దాదాపు 700 కిలోమీటర్ల మేర వ్యాపించి ఉంది. వాటికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం తొలుత కొత్త నిర్వచనాన్ని చెప్పగా విపక్షాలు వ్యతిరేకించాయి. కేవలంవంద మీటర్ల ఎత్తు ఉన్నవి మాత్రమే ఆరావళీ పర్వతపంక్తుల లోకి వస్తాయని కేంద్రం ప్రకటించింది. దేశవ్యాప్తంగా కేంద్రం ఇచ్చిన ఈ నిర్వచనాన్ని జనం ఎండగట్టారు. నిజానికి అక్కడ విచ్చలవిడిగా జరుగుతున్న మైనింగ్, రియాల్టీ కార్యకలాపాల కారణంగా ఆ పర్వతాల ఉనికికే భంగం వాటిల్లింది. ఈ తరుణంలో కేంద్ర ప్రభుత్వం ఏ విధంగా ఆ ప్రాచీన పర్వతాల శ్రేణులను విశ్లేషించి నిర్వచించిందో కానీ దాదాపు ఆ పర్వతశ్రేణులు ఎప్పటికైనా కనుమరుగవుతాయని, వాటివల్ల పర్యావరణం బాగా దెబ్బ తింటుందని పర్యావరణ వేత్తలు ఆందోళన వ్యక్తంచేశారు. మైనింగ్ అక్రమాలను అడ్డుకోవాల్సిన కేంద్రప్రభుత్వం తన బాధ్యతను మరచిపోయిందో ఏమోకానీ ఆరావళీ పర్వతాల భౌగోళిక స్వరూపాన్నే మార్చుచూసింది. దాంతో పర్యావరణవేత్తలు, కాంగ్రెస్ సీనియర్ నేత సోనియా గాంధీ ఆఖరికి కేంద్ర మాజీ మంత్రి శశిథరూర్ కూడా ప్రభుత్వం అలా చేయకుండా ఉండాల్సిందంటూ నిరసన వ్యక్తంచేశారు. ఆరావళీ నిలువునా అడవులు, నీటివనరులు ప్రఖ్యాతి చెందిన రాజస్థాన్‌ల శిధిలాలు, చారిత్రక ప్రదేశాలు, దేవాలయాలున్నాయి. అంతే ప్రాధాన్యత ఉన్న అరుదైన ఖనిజాలు కూడా ఈ పర్వతాల మాటున దాగి ఉన్నాయి. రాగి, జింక్, జిప్సమ్, క్వార్జ్, పాలరాయి, రాక్‌సల్ఫేట్ వంటి వన్నీ ఇందులో దాగిఉన్నాయి. దీన్ని హస్తగతం చేసుకోవాలని ఎదురు చూస్తున్న మైనింగ్ మాఫియాను ఎదుర్కొనేందుకు అధికార యంత్రాంగం కదిలిరాలేదు. పైగా ఆరావళీ పర్వతాలను పరిధిని కుదిస్తూ కేంద్ర పర్యావరణ శాఖ సుప్రీంకోర్టుకు ఓ నివేదిక సమర్పించింది. దాని ప్రకారం 100 మీటర్లకంటే లోపు ఎత్తు ఉన్న పర్వతాలను ఆరావళీ పరిధి నుంచి మినహాయింపు కోరింది. ఈ లేఖ సారాంశంపైసుప్రీంకోర్టు సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీ ఈ ప్రతిపాదన ఆమోదించలేదు. ఇదే నిర్ణయాన్ని నివేదిక రూపంలో సుప్రీంకోర్టుకు దాఖలుపరచగా దాదాపు ఆమోదించింది. అయితే సైంటిఫిక్ మ్యాపింగ్ పూర్తయ్యేదాక ఎటువంటి కొత్త లీజులు ఇవ్వరాదని షరతుపెట్టింది. ఫారెస్టుసర్వే ఆఫ్ ఇండియా అధ్యయనం ప్రకారం ఆరావళిలోని మొత్తం 12,081 పర్వతాల్లో 1,048 పర్వతాలు మాత్రమే 100 మీటర్ల కంటే ఎక్కువ ఎత్తులోఉన్నాయి. కేంద్రం రూపొందించిన ప్రతిపాదనలను బట్టి ఆరావళీ పర్వతశ్రేణుల్లో 90 శాతం మైనింగ్‌కు అనుకూల పరిధిలోకి మారతాయి. దాంతో ఆ పర్వతాలు పిండవుతాయి. బోలెడంత ఖనిస సంపద దళారుల పాలవుతుంది. ఈవిధమైన అంచనాలతో పర్వతాలలో పది శాతం మాత్రమే పర్వతాలుగా పనికివస్తాయి. గతంలో 1975-2019 వరకు జరిగిన అక్రమ మైనింగ్ వలన ఇప్పటికే 8శాతం మేరకు ఆరావళీ మైనింగ్ తరలి వెళ్లిపోయింది. దాదాపు కనుమరుగైనట్లే. తాజాగా కేంద్రం ఇచ్చిన ప్రతిపాదనలలో ఆరావళీ మరింత కుదించుకుపోతాయి. అంతేకాదు ఈ పర్వతశ్రేణుల వైశాల్యం తగ్గిపోయే కొద్దీ ఢిల్లీ, తదితర మహానగరాలకు నష్టం కలుగుతుందనే ఆందోళన వ్యక్తం చేశారు. ఒకపక్క థార్ ఎడారి నుంచి వచ్చే ఇసుక తుఫానులు ఢిల్లీ, హర్యానా, ఉత్తరప్రదేశ్‌ల వైపు పయనించకుండా ఆరావళీ పర్వతాలే రక్షణ గోడలుగా కాపాడుతున్నాయి. అందుకే ఢిల్లీ (ఎన్‌సిఆర్) వంటి జనాభా ఎక్కువగా ఉన్న నగరాలకు ఇసుక రేణువులు తోడైతే అక్కడ ఆప్రాంతంలో బతికే పరిస్థితి మృగ్యమవుతోంది. ఈ పర్వతాలను స్వచ్ఛమైన గాలిని అందించే ఊపిరితిత్తులుగా 'గ్రీన్ లంగ్స్'గా పిలవడం కద్దు. ఈ పర్వతాలపై ఉండే దట్టమైన అడవులు రాళ్లు, భూగర్భ జలాల పెంపుతోపాటు వరదలను ఆపగలుగుతున్నాయి. ఈ కారణం గురుగ్రామ్, ఫరీదాబాద్, దక్షిణ ఢిల్లీ, అల్వార్ జైపూర్‌లకు ఇంతదాకా వరద తాకిడి లేదు. ఆరావళీ అనగానే అరుదైన వృక్ష జంతు జాతులకునెలవు. కాగాకేంద్రం ఇటీవల తీసుకున్న నిర్ణయం పర్యావరణ సమతుల్యతను దెబ్బ తీస్తుందన్న భయాందోళనలు తలెత్తాయి. భౌగోళిక పరిస్థితులు, వాటికి ప్రయోజనాలు కలిగించే అంశాలపై అధ్యయనం చేయకుండానే కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం, దానిని దేశ అత్యున్నత ధర్మాసనం కాకతాళీ యంగా ఆమోదించడమూ జరిగిపోయాయి. ఆందోళనలను ఎదుర్కొనే క్రమంలో మళ్లీ ఇప్పుడు కేంద్రం నాలిక్కరుచుకుని కొత్త మైనింగ్ అనుమతులేవీ ఇవ్వరాదని నిర్ణయించింది. స్థానిక నైసర్గిక స్వరూపం, జీవవైవిధ్యత, పర్యావరణ సున్నిత త్వాన్ని దృష్టిలో ఉంచుకుని తమ తాజా ఆదేశాలను ఆరావళీలోని మరికొన్నిగుట్టలు మైనింగ్ నుంచి రక్షణ పొందడం ఆహ్వానించదగిన నిర్ణయమే!

విజయం మేధావిని వినయవంతుణ్ని చేస్తుంది. సామాన్యుడిని ఆశ్చర్యపరుస్తుంది. అవివేకిని అహంభావిగా మారుస్తుంది.



స్వామి వివేకానంద

అధర్మంగా ఆర్జించిన సంపాదనతో ఆచరించిన సత్కర్మలు సత్ఫలితాలనివ్వవు.



ఆస్కార్‌వైల్డ్

# బంగ్లా వైఖరి బయటపడేది ఎన్నికల తర్వాతే!

**ప్రస్తుతం తారిఖ్ రెహ్మాన్ ఎన్నికలలో గెలవటానికి తగ్గట్టుగా మాట్లాడుతున్నట్లు అనిపిస్తున్నది. భారత్ పట్ల ఇంతవరకూ వ్యతిరేకంగా మాట్లాడలేదు కానీ షేక్ హసీనాకు భారత్ ఆశ్రయం ఇచ్చిన నేపథ్యంలో పూర్తిగా భారత్‌తో స్నేహాన్ని అభిలషిస్తాడని చెప్పడం కష్టమే. 1971లో బంగ్లాదేశ్ విముక్తికి షేక్ ముజిబుర్ రహ్మాన్‌కు కానీ, ఇందిరా గాంధీకి కాని 'క్రెడిట్' ఇవ్వకుండా 'జియా'కు ఇవ్వడం రాజకీయం చేసే నాయకుడు మాట్లాడే విధంగానే ఉంది. అందుచేతనే భారత్ పట్ల రహమాన్ ధోరణిలో స్పష్టత లేదు. నిప్పుల కొలిమిలా ఉన్న బంగ్లా ఎన్నికల తర్వాతనే భారత్ పట్ల స్పష్టమైన వైఖరితో బయటపడగలదు. అంతవరకూ బంగ్లాదేశ్ మనకు ప్రశ్నార్థకమే!**



రావులపాటి సీతారాం రావు

పొరుగు దేశం బంగ్లాదేశ్, పాకిస్థాన్ మాదిరే భారత్‌కు మరో తలనొప్పిగా మారే సూచనలు ప్రగాఢంగా కనిపిస్తున్నాయి. ఇప్పటి నుంచే భారత దేశ దౌత్య నిపుణులూ విదేశాంగ శాఖ నిర్వహణలో ఆరితేరిన వారు తగు జాగ్రత్త చర్యలు తీసుకొని సముచిత రీతిలో రెండు దేశాల సంబంధాలను గాడిన పడేయకపోతే అభివృద్ధి పథంలో ముందుకు సాగేందుకు ఆటంకాలు ఏర్పడతాయి. బంగ్లాదేశ్ నేషలిస్టు పార్టీ (బి.యస్‌పి) ఛైర్మెన్ ఒకప్పటి ప్రధాన మంత్రి ఖలీదా జియా, కుమారుడు తారిక్ రెహ్మాన్ (18 సంవత్సరాలు లండన్‌లో అజ్ఞాత వాసంలో ఉన్న నాయకుడు) స్వదేశానికి ఈ నెల వచ్చిన సందర్భంగా తాత్కాలిక నాయకుడుగా వ్యవహరిస్తున్న మహమ్మద్ యూనస్ అట్టహాసంగా స్వాగత ఏర్పాట్లు చేసినట్లు వార్తలు వస్తున్నాయి. ఢాకాలో అతని రాకను ప్రతిపక్షాలు హిందూ నాయకులతో సహా తీవ్రంగా వ్యతిరేకిస్తున్న నేపథ్యంలో ఎలాంటి ఉపద్రవాలూ, అలజడులూ జరగబోతాయో అని ఆ దేశ ప్రజలు భయపడుతున్నారు. ప్రస్తుతం ప్రభుత్వాన్ని నడుపుతున్న యూనస్‌కు చట్టపరంగా బంగ్లాదేశ్‌కు సారధ్యం వహించటానికి ఎలాంటి హక్కూ లేదు. కొన్ని రోజుల క్రితం షరీఫ్ ఉస్మాన్‌హదీ అనే యువ నాయకుడును చంపేసిన సందర్భంగా మరో సారి దేశంలో అలజడులు చెలరేగాయి. హాదీ ప్రధాన మంత్రి షేక్ హసీనా ప్రభుత్వానికి (ప్రస్తుతం పదవీచ్యుతురాలై భారత్‌లో తలదాచుకుంటున్నది) వ్యతిరేకంగా ఉద్యమం నడిపిన వాడు! ప్రస్తుతం మరింత మార్పును రాజకీయ పార్టీలకు (జమల్ ఇస్లామీ పార్టీ లాంటి వాటికి) వెసులుబాటు కల్పించే విధంగా ఉండాలని లిబరేషన్ మూమెంట్ తర్వాత ఆలోచించిన నాయకుడు దారుణంగా డిసెంబరు 12 నాడు ఒక గన్‌మన్ కాల్పులకు గురై చంపబడ్డాడు. ఈ సందర్భంగా మీడియా సంస్థలపై అల్లరిమూకలు దాడులు కూడా చేశాయి. అవామీ లీగ్ ఆఫీసులు, కల్చరల్‌సెంటర్స్, మాజీ మంత్రుల గృహాలు ఇలా చాలా ఆస్తులపై దాడులు జరిగాయి. బంగ్లాదేశ్‌కు స్వాతంత్ర్యం తెచ్చిన ముజిబూర్ రెహ్మాన్ ఇంటిని కాల్చి వేశారు. అంతేకాదు ఒకహిందువును (25 సంవత్సరాల యువకుడ్ని) కూడా కిరాతకంగా చంపటాన్ని, దహనం చేయటాన్ని దారుణానికి పాల్పడ్డవారు ఫిల్మ్ తీశారు. షేక్ హసీనా నిష్క్రమణ జరిగి 15 నెలలు అవుతున్నది. అయినా బంగ్లాదేశ్‌లో అల్లరిమూకల దాడులు నిరాఘాటంగా సాగుతూనే ఉన్నాయి. ఒక విధంగా హసీనా నిష్క్రమణ, బంగ్లాదేశ్‌లో ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని నిర్మించుకోటానికి అవకాశాన్ని కల్పించినా అక్కడి అల్లరిమూకలు సాగన్వికుండా అలజడుల్లో మునిగితేలుతూనే ఉన్నారు. అవామీలీగ్ కార్యకర్తల మీద, హిందువుల మీద, మైనార్టీ వారి మీద ఇంకా అప్రతిహతంగా దాడులు జరుగుతూనే ఉన్నాయి. అవామీ లీగ్ మీద, స్టూడెంట్ ఆర్గనైజేషన్స్ మీద నిషేధం విధించి జమ్మత్- ఇ- ఇస్లామ్ మీద నిషేధం ఎత్తివేయడం గమనార్హం. బియన్‌పి లీడర్ రావడంతో రాజకీయాలు బంగ్లాదేశ్‌లో ఎలాంటి మార్పు తీసుకురాబోతాయో ఊహించటం కష్టం. ఎన్నికలు నిర్వహిస్తే కొంతలో కొంత ప్రజాస్వామ్యయుతంగా ఏర్పడిన ప్రభుత్వం సాధారణ పరిస్థితులు ఈ దేశంలో నెలకొల్పే అవకాశం ఉంది. బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వంలోని ఆర్థిక సలహాదారు సలీహుద్దీన్ అహ్మద్ మాత్రం భారత్‌తో సత్సంబంధాలు ఏర్పరుచుకొనే దిశగా ఆలోచిస్తున్నామని ఢాకాలో ఈ తరుణంలో ప్రకటించడం ఆలోచించదగ్గ విషయంగానే మారింది. మహమ్మద్ యూనస్ ఆ దిశగా ప్రయత్నిస్తున్నారని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధు



లు యూనస్, భారత ప్రభుత్వ ప్రతినిధులతో ప్రత్యక్షంగా మాట్లాడారా అని అడిగితే లేదనిచెబుతూ, ఇతర స్టేక్‌హోల్డర్స్‌తో చర్చలు జరుపుతున్నట్లు చెప్పారు. ఎంతవరకు నమ్మాలో కానీ భారత్‌తో స్నేహసంబంధాలు పునరుద్ధరించుకోవాలనే ప్రయత్నాలు చేయాలని అనుకోవటం కూడా ఆహ్వానించదగ్గ పరిణామమే. పొరుగుదేశమైన బంగ్లాదేశ్ అనిశ్చిత పరిస్థితులలో ఉండటం భారత్‌కు మంచిది కానే కాదు. బంగ్లాదేశ్, భారత్‌కు తలనొప్పిగా మారుతున్నదని ఎందుకు విశ్లేషించాల్సి వస్తున్నదంటే అమెరికా ప్రభుత్వంలోనిన్యాయ నిపుణులు బంగ్లా తాత్కాలిక ప్రభుత్వ నాయకులతో దేశంలో ఎన్నికలు ఏవిధంగా జరుపుతే బాగుంటుందన్న విషయంలో సలహాలు, సూచనలు ఇచ్చిన సందర్భంలో ఢాకాలోని ప్రభుత్వ నాయకులు షేక్‌హసీనా పార్టీ అవామీ లీక్ మీద నిషేధం ఎత్తివేశారు. 2026 ఎన్నికల్లో ఆపార్టీ పాల్గొనే ప్రసక్తే లేదని ఖండితంగా చెప్పటంతో అక్కడ రాబోయే ఎన్నికలను ఒక తంతుగా మార్చే సూచనలు బహిర్గతమవుతున్నాయి. అదే జరిగితే 1971లో ఏర్పడిన అవామీలీగ్ పార్టీ ఎన్నికల్లో పాల్గొనకుండా ఉండటం మొదటిసారి అని భావించాలి. హసీనా మీద మరణశిక్ష విధించడం కూడా బంగ్లాదేశ్ ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రిబ్యునల్ నవంబరు 17 నాడు చేసింది. ఫిబ్రవరి 12, 2026 నాడు జరిగే ఎన్నికలలో దేశ బహిష్కృతులు, వలస పోయినవారు పాల్గొనే అవకాశం లేదని కూడా ప్రభుత్వ సలహాదారులు చెబుతున్నారు. ఈ సందర్భంగా హసీనా రాతపూర్వకంగా ఇచ్చిన ఇంటర్వ్యూలలో అవామీలీగ్‌ను సపోర్టు చేసే ఎవరూ ఈ జరగబోయే ఎన్నికలలో (తమ పార్టీపై నిషేధం అమలులో ఉన్న పక్షంలో) ఓటువేయరని చెప్పటం కూడా ఈఎన్నికలు ఏ విధంగా జరగబోతున్నాయనే అంశాన్ని పరిగణనలోకి తీసుకోక తప్పదు. బంగ్లాదేశ్ నేషనలిస్టు పార్టీ నాయకుడు తారిఖ్ రహమాన్ ఢాకా రాగానే బ్రహ్మాండమైన ర్యాలీనుద్దేశించి ప్రసంగించాడు. ముఖ్యంగా వాక్ స్వాతంత్రం ఉండాలని ప్రజలనుద్దేశించి చెప్పటాన్ని చాలామంది మెచ్చుకుంటున్నారు. అంతేకాకుండా బంగ్లాదేశ్ అన్ని జాతుల వారు నివసించడానికి భద్రత ఉండాలని ప్రత్యేకంగా చెప్పటం విశేషం. దేశంలో శాంతి భద్రతలను పునరుద్ధరించాల్సిన అవసరాన్ని గురించి ప్రత్యేకంగా ఆయన ప్రస్తావించారు. కొండల్లో ఉండేవారు, మైదాన ప్రాంతాల్లో ఉండేవారు, ఎవరైనా ఈ దేశంలో నివాసయోగ్యులే అని చెప్పారు. అన్ని మతాల వారు హిందువులతోసహా ఉండటానికి సురక్షిత బంగ్లాదేశ్ నిర్మించుకోవాలని కూడా చెప్పారు. అయితే షేక్ హసీనాను మాత్రం బాగా ఈ ర్యాలీలో విమర్శించారు. 2024లో దేశస్వాతంత్ర్యాన్ని కాపాడుకోవటానికి ప్రజలందరూ సమాయత్తమై, 1971లో మాదిరి పోరాడారని రెండు సంఘటనలను పోల్చటంతోపాటు జనరల్ జియాకు బంగ్లాదేశ్ స్వాతంత్ర్యాన్ని మార్చి 26,1971 నాడు ప్రకటించారని ఆ ఘనత ఆయనకు ఆపాదించారు. అంతేకాదు 'ఆపరేషన్ సెర్చ్ లైట్' పేరిట స్వాతంత్ర్యయోధులను సంహరించడానికి పాకిస్థాన్ బలగాలు సిద్ధపడినప్పుడు స్వాతంత్ర్యాన్ని ప్రకటించి, బంగ్లా స్వాతంత్ర్య సమరయోధులను కాపాడారని చెప్పారు. ఏదిఏమైనా 2026లో బంగ్లాలో జరగబోయే ఎన్నికలు ఏ ఫలితాలతో బయటకు వస్తాయో ఊహించటం ఎవరికీ సాధ్యంకాని పరిస్థితి ప్రస్తుతం ఉన్నది. షేక్‌హసీనా గెలిచిన సీటులో ఒక హిందూ నాయకుడు పోటీకి దిగుతున్నాడని వార్తలు వస్తున్న నేపథ్యంలో ఎన్నికల్లో మైనార్టీలు ముఖ్యంగా హిందూ మతస్తులు కూడా పాల్గొనటానికి సిద్ధంగా ఉండటం ప్రజాస్వామ్యానికి శుభసూచకంగా పరిగణించాలి. అయితే ప్రస్తుతం తారిఖ్ రెహ్మాన్ ఎన్నికలలో గెలవటానికి తగ్గట్టుగా మాట్లాడుతున్నట్లు అనిపిస్తున్నది. భారత్ పట్ల ఇంతవరకూ వ్యతిరేకంగా మాట్లాడలేదు కానీ షేక్ హసీనాకు భారత్ ఆశ్రయం ఇచ్చిన నేపథ్యంలో పూర్తిగా భారత్‌తో స్నేహాన్ని అభిలషిస్తాడని చెప్పడం కష్టమే. 1971లో బంగ్లాదేశ్ విముక్తికి షేక్ ముజిబుర్ రహ్మాన్‌కు కానీ, ఇందిరా గాంధీకి కాని 'క్రెడిట్' ఇవ్వకుండా 'జియా'కు ఇవ్వడం రాజకీయం చేసే నాయకుడు మాట్లాడే విధంగానే ఉంది. అందుచేతనే భారత్ పట్ల రహమాన్ ధోరణిలో స్పష్టత లేదు. నిప్పుల కొలిమిలా ఉన్న బంగ్లా ఎన్నికల తర్వాతనే భారత్ పట్ల స్పష్టమైన వైఖరితో బయటపడగలదు. అంతవరకూ బంగ్లాదేశ్ మనకు ప్రశ్నార్థకమే! ●

# ప్రజావాక్కు



## వార్తా పత్రికలను చదవాలి

**చరవాణి** చేతులలోకి విస్తృతంగా వచ్చి చేరిన తరువాత చాలామంది పిల్లలు, పెద్దలు వాటిఉచ్చులో పడి పుస్తకాలను, వార్తా పత్రికలను చదవడం తగ్గించారని అనాలో లేక మానేశారని అనాలో. ఇప్పటి విద్యార్థులు ముఖ్యంగా టెక్నికల్ కోర్సులు చదివేవారికి దేశ కాల, మాన పరిస్థితులు తెలుసుకోవాలనే జిజ్ఞాస కూడాలేదు. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వంఅన్ని గవర్నమెంట్ స్కూళ్లలో ప్రతిరోజూ విద్యార్థులచే వార్తా పత్రికలలో వచ్చిన ముఖ్యమైనవి చదివి తీరాలనే నిర్ణయం కొన్ని రోజుల క్రితం తీసుకున్నది. మన తెలుగు రాష్ట్రాలలో కూడా ఈ నిర్ణయాన్ని అమలు పరచాలి. ఇంజినీరింగ్ క్యాంపస్ ఇంటర్వ్యూలలో వారి సబ్జెక్ట్ మీద పూర్తి అవగాహన ఉన్నా జనరల్ నాలెడ్జ్ దాదాపు సున్నా. చరవాణిలో చదవడం కంటి, ఒంటి ఆరోగ్యానికి మంచిది కాదని వైద్యులు చెబుతున్నారు.

- ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## సర్దుబాటు ముఖ్యం

**బంగ్లా** సంక్షోభం తారా స్థాయికి చేరింది. దానికి ప్రధాన కారణం యూనిస్‌అంటే అతిశయోక్తికాదేమో. శాంతి దూత కష్ట కాలంలో దేశాన్ని నడపడంలో విఫలం అయ్యారు. చైనా, పాకిస్థాన్ చెంతన చేరి బలమైన మూలాలు కలిగిన భారత్‌తో బంధాలు ఇరుకున పెట్టుకున్నారు. 4096 కిలో మీటర్ల సరిహద్దుకలిగిన మనదేశంతో చారిత్రక జాతీయ వాదాస్నేహం కలిగిఉన్న ఆ దేశంపాకిస్థాన్ నుండి విముక్తి పొందడంలో భారత్ చేసిన సహాయాన్ని కూడా మరిచి నట్టు ఉంది. అస్సాం, బెంగాల్ లాంటి రాష్ట్రాలలో మళ్ళీ వలసలు పెరిగే అవకాశం ఉంది. భారత్ కూడా బంగ్లాలో ఎవరు అధికారంలో ఉన్నవాళ్లతో సర్దుబాటు చేసుకోవాలి.

- భారత అవినాష్, జనగామ

## వికలాంగులకు న్యాయం చేయాలి

**వికలాంగులు** కష్టపడి సంపాదించిన డబ్బులు పొదుపు చేసుకుంటే అవసరానికి అప్పుతీసుకొన్నవారు, సకలాంగులు తిరిగిఇవ్వాడంలో చాలా ఇబ్బందులు పెడుతున్నారు. వికలాంగుల నుండి అప్పులు తీసుకొన్నవారు కూడా అడిగితేదాడులు, దౌర్జన్యాలు చేస్తున్నారు. వికలాంగులు చాలా కష్టపడి సంపాదించిన డబ్బులు అప్పుగా తీసుకున్నవారు తిరిగి ఇవ్వడంలో వివక్షత చూపుతున్నారు.

-రాపాక రవీందర్, జనగాం

## రైల్వేలు ప్రజాసేవా వ్యవస్థలు

**భారతీయ** రైల్వేలు ఒకప్పుడు సామాన్యుడి జీవనరేఖగా వెలుగొందాయి. కానీ ప్రస్తుత పరిణామాలు ఆ ప్రజాస్వామ్య స్వరూపాన్ని మసకబారుస్తున్నాయి. గత జూలైనుంచి రాబోయే మార్చి వరకు విడతల వారీగా పెంచిన చార్జీల వల్ల ప్రయాణికులపై దాదాపు రూ.1,300కోట్ల అదనపు భారం పడనుంది. ప్రభుత్వానికి ఇది ఆదాయ వనరుగా కనిపించినా, సామాన్యుడి జేబుకు ఇది పెద్ద చిల్లు. ఆధునికీకరణ పేరుతో సాధారణ రైళ్లను తగ్గించి, ఖరీదైన వేగవంతమైన రైళ్లను పెంచడం వల్ల పేద, మధ్యతరగతి వర్గాలకు ప్రయాణం భారంగా మారుతోంది. చార్జీలు పెరుగుతున్నా రైళ్ల జాప్యం, శుభ్రతలోపం, రద్దీ వంటి సమస్యలు మాత్రం పరిష్కారం కావడం లేదు. దీనికి తోడు రైల్వే సేవల్లో ప్రైవేటు భాగస్వామ్యం పెరగడం వల్ల నిర్వహణ వ్యయం పెరిగి, ఆభారం చివరకు ప్రయాణికులపైనే పడుతోంది. రైల్వేలు కేవలం లాభనష్టాల కోసం నడిచే వాణిజ్య సంస్థలు కావు, అవి ప్రజాసేవా వ్యవస్థలు.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## పరిశ్రమ విద్యాసంస్థల అనుసంధానం

**ప్రస్తుతం** ఉన్న డిగ్రీ, పీజీ సిలబస్‌లో కాలానికి అనుగుణమైన మార్పులు అత్యవసరమయ్యాయి. ఉద్యోగమార్కెట్ పెద్దఎత్తున మారిపోయింది. పరిశ్రమలు నైపుణ్యాలు, ప్రాక్టికల్ పరిజ్ఞానం, సమస్య పరిష్కార సామర్థ్యాన్ని కోరుతున్నాయి. కానీ మన సిలబస్‌లో ఇంకా పాతసిద్ధాంతాలు, కాలంచెల్లిన మాడ్యూల్స్, ప్రయోగాత్మక శిక్షణకు తక్కువ అవకాశాలు ఉన్నాయి. విద్యార్థి పుస్తక జ్ఞానంతో బయటకు వస్తున్నాడు. కానీపరిశ్రమ అవసరాలకు సిద్ధంగా ఉండటంలేదు. ఫలితంగా చదువుకున్న నిరుద్యోగం పెరుగుతోంది. ప్రభుత్వంముందుగా పరిశ్రమ-విద్యాసంస్థల అనుసంధాన విధానాన్ని బలోపేతం చేయాలి.

- కె.రామారావు, నల్గొండజిల్లా

## సీట్ల కొరత

భారత దేశంలో డిమాండ్ ఉన్న కోర్సులు చదువుకునేందుకు సీట్ల కొరత అలాగే చదివిన చదువులకు ఉద్యోగాల కొరత ఉంది. ఎంబీబీఎస్ , ఇంజనీరింగ్ , ఎంబీఏ, తదితర ఉన్నత చదువులు విదేశాల్లో చదవలసిన పరిస్థితి ఉంది. డిమాండ్ ఉన్న కోర్సుల సీట్‌లను భారత్‌లో పెంచితే విదేశాలకు వెళ్లే అవకాశం ఉండదు. చదివిన చదువులకు తగ్గట్టుగా ప్రభుత్వం ఉపాధి అవకాశాలు కల్పించాలి.

-డి చాంద్ బాషా, కర్నూలు

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# యాసంగికి సన్నద్ధమవుతున్న రైతన్న


బైరబోయిన వెంకటేశ్వర్లు

రాష్ట్రంలో యాసంగి సాగు ఉపందుకుంది. వానాకాలం పంటకు మొంథా తుఫాన్ చేసిన బీభత్సం నుండి తేరుకుంటూ యాసంగి పంటకు రైతులందరూ సన్నద్ధమవుతున్నారు. సాధారణంగా తుఫానులు జూలై, ఆగస్టు నెలలో ఎక్కువగా సంభవిస్తాయి. అప్పుడు పంటవయసు పెట్టిన పెట్టుబడి తక్కువ ఉంటుంది. కానీ ఈసంవత్సరం మొంథా తుఫాన్‌మాత్రం అక్టోబర్ నెల చివరన వచ్చి రైతు చేతికందే పంటను నేలపాలు చేసింది. రైతు ఆరు నెలల కష్టాన్ని బూడిద పాలు చేసింది. ఈ తుఫాన్ రాష్ట్రంలో దాదాపుగా ఆరులక్షల ఎకరాలకు పైగా పంట నష్టం చేసింది. అందులో వరి మూడులక్షల ఎకరాలు, పత్తి లక్షన్నర ఎకరాలు, మొక్కజొన్న, మిగతా పంటలు అన్నికలసి 50 వేలా ఎకరాల వరకు నష్టం చేసింది. ఒక వరంగల్ జిల్లాలోనే రెండు లక్షల ఎకరాలకు పైగా పంట నష్టం చేసిందని అంచనా వేశారు. వానాకాలం పంట కాలంలో యూరియా కోసం రైతులు పడ్డ తిప్పలు అందరికీ తెలిసేఉంటుంది. ఎరుపెక్కిన పంటను తిరిగి పచ్చగా మార్చి నేలలో నత్రజని శాతాన్ని పెంచడానికి కావాల్సిన యూరియా కోసం పడినపాట్లు అన్నీ ఇన్నీకావు. ఇంతటి కష్టాన్ని గట్టెకి యూరియా సంపాదించి పంటను కాపాడుకుంటే తీరా చేతికొచ్చేసరికి తుఫాన్ ప్రభావానికి లోనయ్యాయి. ఈ పంట నష్టానికి రైతులకు ప్రభుత్వాల నుండి వచ్చే పరిహారం అంతంత మాత్రమే అని చెప్పాలి. సూర్యుడు అస్తమించిన తిరిగి ఉదయించినట్టుగానే భూమినే నమ్ముకునే రైతులు సాగు చేయాడం ఆపరు. రైతులకు ప్రత్యామ్నాయం లేకనే ఎంత నష్టం జరిగిన మళ్ళీ భూమినే నమ్ముకుంటాడు. వానాకాలం పంటల సాగు వర్షాలపై ఆధారపడిన యాసంగి సాగుకు మాత్రం బోర్లు, బావులు, చెరువులు, రిజర్వాయర్ల ద్వారా వచ్చే నీటి పారకం పైన ఆధారపడుతుంది. వ్యవసాయ శాఖ లెక్కల ప్రకారం ఈ సంవత్సరం సగటు సాధారణ వర్షపాతం 850 మీ.మీగా పడాల్సి ఉంటే ఇప్పటివరకు 1178 మి.మి వర్షపాతం పడింది. ఇది సాధారణం కన్నా 39శాతం ఎక్కువగా నమోదైంది. గత సంవత్సరంతో పోలిస్తే 1045మి.మి కన్నా ఎక్కువ. రాష్ట్రవ్యాప్తంగా 4జిల్లాలో సాధారణ వర్షపాతం నమోదైతే 29 జిల్లాలో అధిక వర్షపాతం నమోదైంది. ఈ అధిక వర్షపాతం వల్ల భూగర్భ జలాల నీటిమట్టంకూడా పెరిగింది. ప్రస్తుతం బావులు, చెరువులు, రిజర్వాయర్లు నీటితో కలకలలాడుతున్నాయి. అలగే రిజర్వాయర్లలో నీటి నిల్వ సామర్థ్యం గత ఏడాది డిసెంబర్ చివరి నాటికి 790 టీఎంసీలు ఉంటే అది ప్రస్తుతానికి 840 టీఎంసీలుగా ఉంది. రాష్ట్రంలో సరాసరి భూగర్భ జలలా నీటి మట్టం నవంబర్ చివరి నాటికి అత్యల్పంగా నాగర్ కర్నూల్ జిల్లాలో గ్రౌండ్ లెవల్ నుండి 1.89 మీటర్ లోతులో ఉంటే అత్యధికంగా భూపాలపల్లి జిల్లాలో 7.71 మీటర్ లోతులో ఉన్నాయి. రాష్ట్ర సరాసరి భూగర్భ జలాల నీటి మట్టం 4.41 మీటర్‌గా ఉంది. ఇది గతడేది నవంబరు చివరినాటికి 6.05 మీటర్‌గా ఉండేది. ఈ గణాంకలన్నీ యాసంగి సాగుకు కావాల్సిన నీటిలభ్యత పుష్కలంగా ఉంది అనే చెబుతున్నాయి. ఒకప్పుడు పత్తి ఏడాది పంటగా ఉండేది ఇప్పుడు ఆరు నెలల పంటగా మారింది. గత పది సంవత్సరాలుగా వర్షాలు పుష్టిగా పడటంతో పత్తి పంట వానాకాలానికే పరిమితమై యాసంగిలో మొక్కజొన్న పంటను వేస్తున్నారు. ఇప్పుడు యాసంగిలో వరి, మొక్కజొన్న ప్రధాన పంటలుగా సాగవుతున్నాయి. యాసంగిలో సాధారణ సాగు భూమి 68.67 లక్షలుగా అంచనా వేస్తే డిసెంబరు మూడోవారానికి 8.20 ఎకరాలలో పంట సాగు మొదలైంది. వరి పంట 51 లక్షల ఎకరాలకు గాను లక్ష ఎకరాలు, మొక్కజొన్న ఆరున్నర లక్షల ఎకరాలకు గాను నాలుగులక్షల ఎకరాలలో సాగు మొదలైంది. లక్షన్నర ఎకరాలు శనగ సాగు ఐతే మిగిలినవి పప్పుధాన్యాలు సాగు అవుతున్నాయి. ఇప్పటివరకు 26 జిల్లాలో 25 శాతం లోపు 6 జిల్లాలో 25 శాతం పైగా సాగు జరుగుతుంది. పంట చేతికందే వరకు రైతు ముందున్నవి ప్రకృతి విపత్తులు ఒక సమస్య ఐతే మానవ విపత్తులు మరో సమస్య. యాసంగి పంట చేతికొచ్చే వేసవికాలంలోనే ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వడగండ్ల వానలు కురుస్తాయి. ఇవి వరి మొక్కజొన్న పంటలతో పాటు మామిడి తోటలకు తీవ్ర నష్టం చేస్తాయి. స్వార్థం లేని పుడమి పంటనివ్వడానికి సిద్ధంగా ఉన్న ధన దాహానికి మానవ స్వార్థపూరితమైన ఆలోచనలు రైతులకు ఎక్కువ నష్టం చేస్తున్నాయి. పంట ప్రారంభంలోనే నకిలీ విత్తనాలు, కల్తీ ఎరువుల సమస్య ఒక వైపు ఐతే దిగుబడి అయిన పంటకు గిట్టుబాటు ధర లేక దళారుల మధ్య మోసపోవడం మరోసమస్య. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వాలు పెట్టుబడి సాయం క్రింద రైతు భరోసా అందిస్తున్న, ప్రధానంగా నకిలీ విత్తనాల తయారీని నిర్మూలిస్తు యాసంగిపంటకు కావాల్సిన ఎరువులు, యూరియా, విద్యుత్‌ను అందుబాటులో ఉంచడంపై దృష్టిపెట్టాలి. అలాగే వానాకాలంలాగా యూరియా కొరత లేకుండా చూస్తూ అవసరానికి కావాల్సిన యూరియా సరఫరాచేస్తూ పరిమితికి మించి వాడితే భూమిలో ఆమ్లశాతం పెరుగుతుందని, దాని పర్యవసానాల పైఅలాగే పంటకు తగ్గట్టుగా నేలలోపోషకాలు వృద్ధిపై రైతులకు అవగాహన కల్పించాల్సిన అవసరంఉంది. ●

# గ్రామీణాభివృద్ధికి అడుగులు పడేనా?

తిప్పర్తి శ్రీనివాస్

తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల కొలువుదీరిన 12,702 మంది సర్పంచులు, 1,11,803 మంది వార్డు సభ్యులు గ్రామ పాలనలో కీలక బాధ్యతలు చేపట్టారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో గ్రామ పంచాయతీ అనేది పునాదివంటిది. గ్రామ పంచాయతీ బలంగా ఉంటేనే రాష్ట్రం అభివృద్ధిబాటలో నడు స్తుంది. అలాంటి గ్రామ పంచాయతీలకు నాయకత్వం వహించే సర్పంచుల పాత్ర అత్యంత కీలకం. అయితేగ్రామాభివృద్ధి అనేది మాటల్లో కాకుండా కార్యరూపంలోకి రావాలంటే సర్పంచులు అనేక సవాళ్లను ఎదుర్కొని, అవగాహనతో, నిబద్ధతతో పని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. గ్రామ సర్పంచుల ముందు నిలిచే మొదటి పెద్ద సవాలు అభివృద్ధి పట్ల సరైన అవగాహన లేకపోవడం. చాలా మంది సర్పంచులు ప్రజాభిమానంతో ఎన్నికైనా, పాలనా విధానాలు, ప్రభుత్వ పథకాలు, నిధుల వినియోగం, చట్టపరమైన అంశాలపై పూర్తిస్థాయి అవగాహన లేకపోవడం కనిపిస్తోంది. ఫలితంగా గ్రామానికి రావాల్సిన నిధులను సద్వినియోగం చేయలేకపోవడం, లేదా పథకాలను పూర్తిగా అమలు చేయలేకపోవడం జరుగుతోంది. కాబట్టి గ్రామాభివృద్ధి కోసం ముందు సర్పంచులే శిక్షణపొందాల్సిన అవసరంఉంది. నిధుల కొరత మరో ప్రధాన సమస్య. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల నుంచి గ్రామ పంచాయతీలకు నిధులు వస్తున్నా అవి చాలవు. రోడ్లు, తాగునీరు, పారిశుధ్యం, వీధిదీపాలు, పాఠశాలలు, ఆరోగ్య సదుపాయాలు వంటి అనేక అవసరాలకు ఒకేసారి నిధులు అవసరం అవుతాయి. కానీ పరిమిత నిధులతో అన్ని పనులు చేయడం సర్పంచులకు పెద్ద సవాలుగా మారుతోంది. అంతేకాకుండా, కొన్నిసార్లు నిధులు ఆలస్యంగా రావడం వల్ల అభివృద్ధి పనులు నిలిచిపోతున్నాయి. నిధులు వచ్చినా వాటి సరైన వినియోగం కూడా ఒక పెద్దసమస్యే. సాంకేతిక పరిజ్ఞానం లేకపోవడం, అధికారులపై ఆధారపడాల్సిరావడం వల్ల కొన్ని చోట్ల అవినీతి, అక్రమాలు చోటు చేసుకుంటున్నాయి. ఇది గ్రామాభివృద్ధికి పెద్దఅడ్డంకిగా మారుతోంది. సర్పంచులు నిజాయితీగా ఉన్నా, వ్యవస్థలోని లోపాలవల్ల ప్రజల్లో వారి మీదనమ్మకం తగ్గేపరిస్థితి ఏర్పడుతోంది. గ్రామాభివృద్ధిలో మరోసవాలు ప్రజల భాగస్వామ్యం లేకపోవడం. అభివృద్ధిఅనేది కేవలం సర్పంచి బాధ్యత మాత్రమే కాదు. గ్రామ ప్రజలందరూ భాగస్వాములు కావాలి. కానీ చాలా గ్రామాల్లో ప్రజలు సమావేశాలకు రాకపోవడం, గ్రామసభలను పట్టించుకోకపోవడం కనిపిస్తోంది. ఫలితంగా సర్పంచులు తీసుకునే నిర్ణయాలకు పూర్తిమద్దతు లభించడంలేదు. ప్రజల సహకారం లేకుండా అభివృద్ధి సాధ్యం కాదు. రాజకీయ జోక్యం కూడా సర్పంచుల పనితీరును ప్రభావితం చేసే అంశం. గ్రామస్థాయిలోనే వర్గపోరులు, రాజకీయ విభేదాలు సర్పంచుల ముందున్న పెద్ద సమస్య. అభివృద్ధి పనులను రాజకీయ కోణంలో చూసి అడ్డుకోవడం, వ్యక్తిగత లాభనష్టాల కోసం పనులను నిలిపివేయడం జరుగుతోంది. దీనివల్ల గ్రామానికి మేలు చేసే పనులు కూడా ఆలస్యమవుతున్నాయి. ఇక అధికారులతో సమన్వయం లోపించడం కూడా ఒక సవాలే. గ్రామ పంచాయతీకి సంబంధించిన పనుల్లో పంచాయతీ కార్యదర్శులు, ఇంజినీర్లు, ఇతర శాఖల అధికారులు కీలక పాత్ర పోషిస్తారు. వీరితో సమన్వయం సరిగా లేకపోతే పనులు ముందుకు సాగవు. కొన్నిసార్లు అధికారుల నిర్లక్ష్యం, ఆలస్యంవల్ల సర్పంచులు ప్రజల విమర్శలకు గురవుతున్నారు. అయితే ఈ సవాళ్ల మధ్య సర్పంచులు చేయాల్సిన బాధ్యతలు మరింత పెరుగుతున్నాయి. కేవలంప్రభుత్వ నిధులపై ఆధారపడకుండా స్థానికంగా నిధులు సృష్టించుకోవడం నేటి అవసరం. గ్రామపంచాయతీ పరిధిలోని మార్కెట్లు, వారపుసంతలు, దుకాణాలు, ప్రకటనల ద్వారా ఆదాయం పెంచుకోవచ్చు. ఆస్తిపన్ను, నీటి పన్నువంటి వాటిని సమర్థవంతంగా వసూలు చేయడంద్వారా కూడా గ్రామానికి ఆదాయం సమకూర్చుకోవచ్చు. ఈ విషయంలో సర్పంచులు ధైర్యంగా, పారదర్శకంగా వ్యవహరించాలి. అలాగే సాంకేతిక పరిజ్ఞానం వినియోగం కూడా ఎంతో అవసరం. డిజిటల్ పాలన, ఆన్‌లైన్ దరఖాస్తులు, పారదర్శక లెక్కల నిర్వహణ ద్వారా గ్రామపాలన మరింత సమర్థవంతంగా మారుతుంది. యువతను గ్రామాభివృద్ధిలో భాగస్వాములుగా చేయడం ద్వారా కొత్త ఆలోచనలు, కొత్తమార్గాలు ముందుకువస్తాయి. మొత్తంగా చూస్తే, తెలంగాణ గ్రామ సర్పంచుల ముందు ఉన్న సవాళ్లు అనేకమైనా, అవి అధిగమించలేనివి కావు. సరైన అవగాహన, నిజాయితీ, ప్రజల భాగస్వామ్యం, అధికారులతో సమన్వయం, స్థానిక నిధుల సృష్టివంటి అంశాలపై దృష్టి సారిస్తే గ్రామాభివృద్ధిసాధ్యమే. గ్రామం అభివృద్ధిచెందితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. ఆ అభివృద్ధికి పునాది వేయాల్సిన బాధ్యత గ్రామ సర్పంచులదే. ●



# దేశ భద్రతలో రాజీ లేదు



## 'ఆపరేషన్ సిందూర్'తో ప్రపంచానికి చాటిచెప్పాం

ప్రగతి సంవత్సరంగా నిలిచిన 2025

దేశ భవిష్యత్తుకు యువతే ప్రధాన బలం

యువశక్తితోనే వికసిత్ భారత్ లక్ష్యం సాధ్యం

మన్‌కీ బాత్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ

నరసాపురం అల్లికలు ప్రత్యేకంగా ప్రస్తావన



**న్యూఢిల్లీ, డిసెంబరు 28:** దేశ భద్రత విషయంలో ఎలాంటి రాజీపడబోమని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పునరుద్ఘాటించారు. 'మన్‌కీ బాత్'129వ ఎసిపోడ్‌లో ప్రధాని ప్రసంగించారు. ఇందులో భాగంగా 2025లో భారతదేశం సాధించిన విజయాలను గుర్తు చేసుకున్నారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత్ ప్రపంచ దేశాలకు తన బలాన్ని చూపించిందని చెప్పారు. దేశంలోని ప్రతిపౌరుడికి ఈ ఆపరేషన్ గర్వకారణంగా మారిందన్నారు. ముఖ్యంగా ఆపరేషన్ సిందూర్‌ను మారుతున్న భారతావనిగా అభివర్ణించి, సైనిక విజయాన్ని దేశవ్యాప్త దేశభక్తిని పెంచిన ఘటనగా ప్రధాని ప్రశంసించారు. ఈ ఏడాది భారత్.. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా చూపిన ధైర్యం, స్వదేశీ ఆయుధాలు, టెక్నాలజీ ఉపయోగం ద్వారా సాధించిన విజయాలను మోడీ ప్రశంసించారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా దేశం ఉగ్రవాదాన్ని రూపుమాపే నిర్ణయాన్ని చాటిందని, ఇది కేవలం సైనిక చర్య కాదు.. మారుతున్న భారత్ బలాన్ని ప్రతిబింబిస్తుందని అన్నారు. నేటి భారత్ భద్రత విషయంలో ఎలాంటి రాజీ పడబోదని ప్రపంచానికి స్పష్టమైన సంకేతాన్ని ఇచ్చిందని అన్నారు. అంతేకాకుండా, గిర్ అడవుల్లో ఆసియాటిక్ సింహాల సంఖ్య పెరుగుదల, మావోయిస్ట్ ప్రభావిత ప్రాంతాల్లో అభివృద్ధి, మహిళా సాధికారత వంటి అంశాలను కూడా ప్రధాని ప్రస్తావించారు.

2025 సంవత్సరం అన్ని రంగాల్లో భారత్ గణనీయమైన ప్రగతిని సాధించిన సంవత్సరంగా నిలిచిందని ప్రధాని తెలిపారు. దేశ భవిష్యత్తుకు యువతే ప్రధాన బలమని, యువశక్తితోనే వికసిత్ భారత్ లక్ష్యం సాధ్యమని పేర్కొన్నారు. స్టార్టప్‌లు, వ్యవసాయం, ఫిట్‌నెస్ వంటి రంగాల్లో యువత వినూత్న ఆవిష్కరణలతో ముందుకు వస్తోందని, ప్రపంచవ్యాప్తంగా వస్తున్న సరికొత్త టెక్నాలజీ, ఆవిష్కరణలను అందిపుచ్చుకోవాలని సూచించారు. క్రీడల్లో కూడా ఈ ఏడాది భారత్ చరిత్రాత్మక విజయాలు సాధించిందని తెలిపారు. నూతన సంకల్పాలు, స్పష్టమైన లక్ష్యాలతో 2026లోకి అడుగుపెడుతున్నట్లు ప్రధాని పేర్కొన్నారు. వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్:2026 జనవరి 12న వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ రెండో ఎడిషన్ జరగనున్నదని ప్రధాని తెలిపారు. యువత తమ ఆలోచనలు, అభిప్రాయాలను ఎలా పంచుకోవాలో సూచించేందుకు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని, ఇందులో ప్రధాన మంత్రి స్వయంగా పాల్గొనున్నట్లు వివరించారు. స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ వంటి కార్యక్రమాలు యువత ఆలోచనలు ఆచరణలోకి తేవడానికి దోహదపడుతున్నాయని తెలిపారు. ఐఐఎస్‌సీకి చెందిన గీతాంజలి, దుబాయ్‌లోని కన్నడ పాఠశాల, జమ్మూ-కాశ్మీర్ సాంస్కృతిక వారసత్వంవంటి అనేక ప్రేరణాత్మక ఉదాహరణలను ప్రధాని ప్రస్తావించారు. వందేమాతరం గేయం 150 ఏళ్ల పూర్తి చేసుకున్నప్పుడు కూడా దేశ ప్రజల్లో ఇదే స్ఫూర్తి కనిపించిందని ప్రధాని చెప్పారు. క్రీడలపరంగా కూడా ఈ ఏడాది చిరస్మరణీయమని మోడీ అన్నారు. 12 ఏళ్ల తర్వాత టీమిండియా పురుషుల క్రికెట్ జట్టు ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీని సొంతం చేసుకుందని, మహిళల క్రికెట్ జట్టు మొదటిసారి వన్డే ప్రపంచకప్ గెలుచుకుందని తెలిపారు. మహిళల అంధుల జట్టు టీ20 ప్రపంచ కప్పు గెలుచుకొని చరిత్ర సృష్టించిందని గుర్తుచేశారు. అంతరిక్ష రంగంలోనూ ఈ ఏడాది భారత్ తన ప్రతిభను చాటుకుందని ప్రధాని అన్నారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి చేరుకున్న తొలి భారతీయుడిగా చరిత్ర సృష్టించిన శుభాన్షు శుక్లాను ఆయన ప్రశంసించారు. మహా కుంభమేళాకు కోట్లాదిమంది తరలివచ్చారని, ఆ సంఖ్యను చూసి ప్రపంచం ఆశ్చర్యపోయిందని ప్రధాని తెలిపారు. అయోధ్య రామాలయంలో జరిగిన ధ్వజారోహణ కార్యక్రమం ప్రతి హిందువు గర్వపడేలా చేసిందని చెప్పారు.

ఈ ఏడాదిలో ప్రభుత్వం చేపట్టిన అనేక పథకాలను గుర్తుచేశారు. దేశ ప్రజలు స్వదేశీ ఉత్పత్తుల పట్ల గొప్ప ఉత్సాహాన్ని చూపిస్తున్నారని, వోకల్ ఫర్ లోకల్‌ను మరింత బలోపేతం చేయాలని, దేశీయ ఉత్పత్తులను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. అంతర్జాతీయ రంగంలో శుభాంశు శుక్లా సాధించిన విజయాలతో దేశకీర్తి మరింత పెరిగిందని కొనియాడారు. భారతీయ భాషల ప్రోత్సాహానికి ప్రత్యేకంగా తమిళ భాషకు కాశీ తమిళ సంగమం వంటి కార్యక్రమాల ద్వారా జరుగుతున్న కృషిని ప్రధాని ప్రశంసించారు. స్వాతంత్ర్య సమరయోధురాలు పార్వతి గిరి జీ నివాళి అర్పించారు. యాంటీబయాటిక్స్ దుర్వినియోగంపై ప్రజలను అప్రమత్తం చేస్తూ, ఆరోగ్యంపై జాగ్రత్త అవసరమని సూచించారు. ఆంధ్రప్రదేశ్‌లోని నరసాపురం లేస్ కళాకారులను అభినందించారు, కచ్ వైట్ రణ్ భారతదేశ సహజ సౌందర్యానికి ప్రతీకగా పేర్కొన్నారు. ప్రజలశక్తి, ప్రేరణాత్మక కథలతో భారత్ 2026 లోకి మరింత ఉత్సాహంగా అడుగుపెడుతుందని ప్రధాని నరేంద్ర మోడీ విశ్వాసం వ్యక్తం చేశారు. 2025లో దేశ ప్రజలు ఏ విధంగా ఐక్యతతో సామరస్యంగా ఉన్నారో అదేవిధంగా కొత్త సంవత్సరంలోకి అడుగుపెట్టాలని పిలుపునిచ్చారు. నూతన సంవత్సరంలో దేశాభివృద్ధి కోసం తమ ప్రభుత్వం మరిన్ని చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు.



## దౌత్యం విఫలమైతే ఇక ఉక్రెయిన్‌పై సైనిక చర్యలే..

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ హెచ్చరిక

**మాస్కో, డిసెంబరు 28:** ఉక్రెయిన్‌పాలకులకు శాంతియుత మార్గంలో వివాదాన్ని పరిష్కరించుకోవడం ఇష్టం లేదని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ విమర్శించారు. ఉక్రెయిన్‌తో కొనసాగుతున్న యుద్ధంపై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఒకవేళ దౌత్యం విఫలమైతే ప్రత్యేక సైనిక చర్య తప్పదని, లక్ష్యాలన్నింటినీ బలప్రయోగం ద్వారానే సాధిస్తామని హెచ్చరించారు. పుతిన్ ఈ వ్యాఖ్యలు చేస్తున్న సమయంలోనే రష్యా దళాలు ఉక్రెయిన్‌పై కనీవినీ ఎరుగని రీతిలో దాడులకు తెగబడ్డాయి. రాత్రంతా జరిగిన ఈ దాడుల్లో సుమారు 500 డ్రోన్లు, 40 క్షిపణులను రష్యా ప్రయోగించింది. ఈ భీకర దాడిలో ఒకరు మృతి చెందగా, 27 మంది గాయపడ్డారు. రష్యాకు యుద్ధం ఆపే ఉద్దేశంలేదనడానికి ఈ 10 గంటల విధ్వంసమే నిదర్శనమని ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లాదిమిర్ జెలెన్స్కీ ఆగ్రహం వ్యక్తం చేశారు. దాదాపు నాలుగేళ్లుగా సాగుతున్న ఈ యుద్ధానికి ముగింపు పలికే మార్గాలను వెతకడానికి జెలెన్స్కీ నేడు అమెరికాలో డొనాల్డ్ ట్రంప్‌తో భేటీ కానున్నారు. ఫ్లోరిడాలో జరగనున్న ఈ సమావేశంలో భద్రతా హామీలు, వివాదాస్పద ప్రాంతాలపై చర్చించనున్నారు. ట్రంప్‌తో భేటీకి ముందు కెనడా చేరుకున్న జెలెన్స్కీ శాంతి స్థాపన కోసం తాము చేస్తున్న ప్రయత్నాలకు రష్యా అడ్డు తగులుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉక్రెయిన్‌పై రష్యా జరుపుతున్న దాడులను కెనడా ప్రధాని మార్క్ కార్నీ తీవ్రంగా ఖండించారు. ఈ దాడులను ఆయన అమానవీయమైనవిగా అభివర్ణించారు. శాంతి స్థాపన జరగాలంటే రష్యా సహకారం అవసరమని ఆయన పేర్కొన్నారు. అదే సమయంలో ఉక్రెయిన్ పునర్నిర్మాణం కోసం కెనడా ప్రభుత్వం 2.5 బిలియన్ కెనడియన్ డాలర్ల సుమారు 1.82 బిలియన్ యూఎస్ డాలర్లు భారీ ఆర్థిక సాయాన్ని ప్రకటించింది.


## పాక్‌తో అమెరికా 'ఖనిజ' బంధం

యుఎస్ లోకోమోటివ్‌లను కొనుగోలు చేయనున్న పాక్



**ఇస్లామాబాద్, డిసెంబరు 28:** అమెరికా-పాకిస్థాన్ వాణిజ్య బంధం మరింత బలపడుతోంది. ఈ క్రమంలో అమెరికా తన లోకోమోటివ్ రైళ్లను పాక్‌కు విక్రయించేందుకు సన్నాహాలు చేపట్టినట్లు తెలుస్తోంది. దీంతోపాటు పాకిస్థాన్‌లో అరుదైన ఖనిజాల అన్వేషణకు కూడా సమష్టిగా కృషి చేసేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని పాక్ పత్రిక ఎక్స్‌ప్రెస్ ట్రిబ్యూన్ తన కథనంలో పేర్కొంది. ఈ యేడాది అక్టోబరులో పాక్ ఆర్థికమంత్రిమహమ్మద్ ఔరంగజేబు వాషింగ్టన్‌ను సందర్శించినప్పుడు వీటిపై చర్చలు మొదలయ్యాయి. ఆ తర్వాత నుంచి అమెరికాక ప్రయోజనాలు కల్పించేలా పాక్ అధికారులు చర్చలు చేపట్టారు. అధ్యక్షుడు ట్రంప్‌నకు సలహాదారు అయిన రేమాండ్ ఎమోరి కాక్స్, అంతర్జాతీయ ఆర్థిక సంబంధాల విషయంలో సలహాదారు అయిన రికీ గిల్ స్వయంగా పాక్‌తో చర్చలు చేపట్టినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో అమెరికా తయారీ లోకోమోటివ్‌లను పాక్ కొనుగోలు చేయాలని గిల్ కోరినట్లు తెలుస్తోంది. ఇప్పటికే పాక్ ఆ దేశం తయారీ 55 లోకోమోటివ్‌లను వాడుతోంది. కాకపోతే ప్రస్తుతం పాక్ రైల్వే వద్ద తగినంత నగదు లేదు. స్టార్‌లింక్ ఇంటర్నెట్ అనుమతలను కూడా సానుకూలంగా పరిశీలించాలని కూడా రికీ గిల్ కోరినట్లు సమాచారం. ఈ క్రమంలో అమెరికన్ కంపెనీలపై పాకిస్థాన్ 5 శాతం డిజిల్ పన్నును కూడా తొలగించింది. ఖనిజాల రంగంలో పెట్టుబడి పెట్టేందుకు అమరికా 135 బిలియన్ డాలర్లను సిద్ధం చేసింది. ఈ క్రమంలో బలోచిస్థాన్‌లోని రెకో డిక్ మైనింగ్ కంపెనీకి 1.25 బిలియన్ డాలర్లను తమ దేశ ఎగ్జిమ్ బ్యాంక్ ద్వారా అమెరికా మంజూరు చేయించింది. ఇక పాకిస్థాన్ ఖనిజాల నిల్వలను గుర్తించే విషయంలో, కృత్రిమ మేధ అభివృద్ధిలో అమెరికా-పాక్ కలిపి పనిచేయాలని నిర్ణయించాయి. ఈ యేడాది పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్ అమెరికా పర్యటనతో ఇరు దేశాల సంబంధాల్లో భారీ మార్పులు చోటుచేసుకొన్నాయి.

## ప్రపంచంలోనే అత్యంత పొడవైన చేతిరాత బైబిల్



**తిరువనంతపురం, డిసెంబరు 28:**ప్రపంచంలోనే అత్యంత పొడవైన, చేతితో రాసిన బైబిల్ ఆవిష్కరణకు సిద్ధమైంది. ఏకంగా 100కిలోమీటర్ల పొడవున్న ఈ బృహత్తర బైబిల్‌ను కేరళలోని త్రిసూర్‌లో ఆది వారం కార్డినల్ మార్ జార్జ్ కూవక్కాడ్ ఆవిష్కరించనున్నారు. ఈ చారిత్రక ఘట్టానికి సేక్రెడ్ హార్ట్ ఆఫ్అవర్ లేడీ ఆఫ్ సారోస్ బసిలికా ప్రాంగణం వేదిక కానుంది. 2025 జూబ్లీ ఇయర్ వేడుకలు, త్రిసూర్ బసిలికా శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.మొత్తం 2,025 మంది భక్తులు, ప్రతినిధులు కలిసి ఈ బైబిల్‌ను చేతితో రాయడం విశేషం.

## సంక్షిప్తంగా..

### 'సిందూర్' వేళ బంకర్‌లో దాక్కోమన్నారు: పాకిస్థాన్ అధ్యక్షుడు




**ఇస్లామాబాద్, డిసెంబరు 28:** పహల్గాం ఉగ్రదాడికి వ్యతిరేకంగా పాకిస్థాన్‌పై భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టిన విషయం తెలిసిందే ఈ క్రమంలోనే అక్కడ అగ్ర నాయకత్వానికి వణుకుపట్టినట్లు తెలిసింది. భారత్ ఆపరేషన్ నేపథ్యంలో బంకర్‌లోకి వెళ్లిపోవాలని తమ సైన్యం సూచించిన మాట వాస్తవమేనని పాక్ అధ్యక్షుడు ఆసిఫ్ అలీ జర్దారీ అంగీకరించారు. ఇటీవల ఓ బహిరంగ సభలో ఈ విషయాన్ని స్వయంగా వెల్లడించారు. 'మిలటరీ సెక్రటర నా దగ్గరకు వచ్చి ఆపరేషన్ సిందూరు పేరుతో బారత్ డాదులు చాస్తోంది. యుద్ధం ప్రారంభమైంది. బంకర్లోకి వెళ్దాం' అని తనను అప్రమత్తం చేసినట్టు జర్దారీ వెల్లడించారు. అయితే, ఆయన సలహాను తాను తిరస్కరించానని చెప్పారు. పాక్, పిఓకెలలోని సైనిక, ఉగ్ర శిబిరాలను లక్ష్యంగా చేసుకొని భారత్ సైన్యం మే7న ఆపరేషన్ చేపట్టింది. పలు ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసింది.

### ఆధ్యాత్మిక యాత్రను పూర్తిచేసిన ఎంపి కంగనా రనౌత్



**సిమ్లా, డిసెంబరు 28:** ప్రముఖ నటి, బీజేపీ ఎంపీ కంగనా రనౌత్ తన దశాబ్దకాల ఆధ్యాత్మిక యాత్ర ను విజయవంతంగా పూర్తి చేసుకున్నారు. దేశవ్యాప్తంగా ఉన్న 12 జ్యోతిర్లింగాలను ఆమె దర్శించుకున్నారు. భీమశంకర జ్యోతిర్లింగాన్ని దర్శించుకోవడంతో తన యాత్ర పూర్తయిందని ఆదివారం సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. కంగనా తన సంతోషాన్ని వ్యక్తం చేస్తూ కొన్ని ఫొటోలను పోస్ట్ చేశారు. సంప్రదాయ దుస్తుల్లో శివలింగానికి పాలాభిషేకం చేస్తూ, పూజల్లో పాల్గొన్న చిత్రాలను పంచుకున్నారు. మహాదేవుడి దయ, నా పూర్వీకుల పుణ్య కర్మల వల్ల ఈరోజు నేను 12 జ్యోతి ర్లింగాల దర్శనాన్ని పూర్తి చేశాను. పదేళ్లకు పైగా సాగిన నా యాత్ర భీమశంకర దర్శనంతో ముగిసింది. మొదట్లో ప్రయాణాల్లో యాదృచ్ఛికంగా దర్శనాలు జరిగాయి. కానీ ఇటీవల గట్టి నిర్ణయం తీసుకుని అన్నింటినీ పూర్తి చేయాలనుకున్నానని కంగనా తన పోస్ట్‌లో పేర్కొన్నారు.

### హిందువుల నిరసనను అడ్డుకున్న ఖలిస్థానీలు



**లండన్,డిసెంబరు 28:** లండన్ లోని బంగ్లాదేశ్ రాయబార కార్యాలయం వద్ద తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. బంగ్లాదేశ్‌లో ఇటీవల మైనారిటీ హిందువులపై మూకదాడులు, హత్యలు జరుగుతున్న విషయం తెలిసిందే. హిందువులను లక్ష్యంగా చేసుకుని జరుగుతున్న ఈ దాడులను నిరసిస్తూ లండన్‌లోని హిందువులు బంగ్లాదేశ్ రాయబార కార్యాలయం ముందు నిరసన ప్రదర్శన చేపట్టారు. బంగ్లాదేశ్ లోని మైనా రిటీలకు రక్షణ కల్పించాలంటూ నినాదాలు చేశారు. బంగ్లాదేశ్‌కు చెందిన హిందువులు ఈ నిరసన కార్యక్రమం చేపట్టగా ఖలిస్థానీ వేర్పాటువాదులు దీనిని అడ్డుకున్నారు. పెద్ద సంఖ్యలో బంగ్లాదేశ్ రాయబార కార్యాలయం వద్దకు చేరుకుని భారత వ్యతిరేక నినాదాలు చేస్తూ భయాందోళనలు సృష్టించారు. ఖలిస్థానీ జెండాలు ఎగురవేస్తూ నినాదాలు చేశారు. రెండు గ్రూపులు పోటాపోటీగా నినాదాలు చేస్తుండడంతో అక్కడ తీవ్ర ఉద్రిక్తత నెలకొంది.

### మంచు తుపానుతో అమెరికాలో ఎమర్జెన్సీ విధింపు



**న్యూయార్కు, డిసెంబరు 28:** అమెరికాలోని ఈశాన్య ప్రాంతం, గ్రేట్ లేక్స్ పరిసరాల్లో మంచుతుపాను బీభత్సం సృష్టిస్తోంది. శుక్రవారం సాయంత్రం నుంచి మొదలైన మంచువర్షం తీవ్ర రూపందాల్చింది. దీనితో ఈశాన్యప్రాంతాల్లోతుపాను అత్యవసరపరిస్థితిని ప్రకటించారు. మధ్యాహ్న సమయానికి అమెరికావ్యాప్తంగా దాదాపు5,580 విమానాలు ఆలస్యంగా నడవగా, కనీసం 860విమానాలు పూర్తిగా రద్దయ్యాయి. ముఖ్యంగా న్యూయార్క్ మెట్రోపాలిటన్ పరిధిలోని మూడుప్రధాన విమానాశ్రయాలపై దీనిప్రభావం తీవ్రంగా పడింది.పరిస్థితి తీవ్రతను గమనించిన న్యూయార్క్, న్యూజెర్సీ గవర్నర్లు ఆయా రాష్ట్రాల్లో ఎమర్జెన్సీ (అత్యవసర స్థితి) ప్రకటించారు.

### కొడుకు కావాలన్న కోరికతో కూతుర్ని హత్యచేసిన తల్లి

**నవీముంబయి, డిసెంబరు 28:** నవీ ముంబైలో అత్యంత దారుణమైన ఘటన చోటుచేసుకుంది. కొడుకు కావాలన్న బలమైన కోరికతో ఓ తల్లి తన ఆరేళ్ల కన్నకూతురిని కిరాతకంగా హత్య చేసింది. సైన్స్ గ్రాడ్యుయేట్ అయిన ఆమెను కళంబోలి పోలీసులు అరెస్ట్‌చేశారు.గురుసంకల్ప్ సొసైటీలో నివసించే సుప్రియా మహాముస్కర్ (30)ఈ నెల 23న తన కుమార్తె మాన్సి(6) అనారోగ్యంతో చనిపోయిందని పోలీసులకు తెలిపింది.పాప మృతిపై అనుమానం వచ్చిన పోలీసులు పోస్టుమార్టం నిర్వహించారు. ఊపిరాడకుండా చేయడంవల్లే చిన్నారి చనిపోయినట్లు పోస్టుమార్టం నివేదికలో తేలడంతో పోలీసులు హత్య కేసునమోదు చేశారు.అనంతరం సుప్రియను అదుపులోకి తీసుకుని విచారించగా నేరం అంగీకరించింది. కొడుకు పుట్టాలనే కోరికతోనే ఈ దారుణానికి పాల్పడినట్లు ఆమె ఒప్పుకుంది.

## ఖాప్ పంచాయతీ కఠిన నిర్ణయాలు

18యేళ్లలోపు వారికి స్మార్ట్‌ఫోన్ నిషేధం

యువతీయువకులు బయటకు వస్తే షార్టులు, హాఫ్ పాంట్లు నిషేధం

సామాజిక బాధ్యతలు గుర్తుచేస్తున్న గ్రామపెద్దలు



**భాగ్‌పట్,(యుపి), డిసెంబరు 28:** సామాజిక విలువల పరిరక్షణ పేరుతో ఉత్తరప్రదేశ్‌లోని బాగ్‌పత్ జిల్లాకు చెందిన థాంబా పట్టి మెహర్ దేశ్ ఖాప్ పంచాయతీ పలు సంచలన నిర్ణయాలు తీసుకుంది. యువత దారి తప్పుతోందని, క్రమశిక్షణ లోపిస్తోందని భావించిన ఖాప్ నేతలు విద్యార్థులు, యువత జీవనశైలిపై కఠిన ఆంక్షలు విధించారు. 18 ఏళ్ల లోపు పిల్లలు స్మార్ట్‌ఫోన్లు వాడటం వల్ల చదువుపై శ్రద్ధ తగ్గడమే కాకుండా పెద్దల పట్ల అవిధేయత పెరుగుతోందని ఖాప్ నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. టీనేజర్లకు మొబైల్ ఫోన్లను నిషేధించారు. బహిరంగ ప్రదేశాల్లో అబ్బాయిలు హాఫ్ ప్యాంట్లు, అమ్మాయిలు షార్ట్స్ ధరించకూడదని ఆదేశించారు. అబ్బాయిలు కుర్తాపైజమా, అమ్మాయిలు సల్వార్‌కమీజ్ వంటి సంప్రదాయ దుస్తులే ధరించాలని సూచించారు. ఇంట్లో ఎలాంటి దుస్తులైనా వేసుకోవచ్చని, కానీ బయటకు వచ్చేటప్పుడు మాత్రం సామాజిక నిబంధనలు పాటించాలని హుకుం జారీ చేశారు. కేవలం యువతపైనే కాకుండా వివాహ వేడుకల విషయంలోనూ ఖాప్ పంచాయతీ కీలక మార్పులు సూచించింది. వివాహాలు మ్యారేజ్ హాళ్లలో కాకుండా గ్రామాల్లో లేదా సొంత నివాసాల్లోనే జరుపుకోవాలని పేర్కొంది. మ్యారేజ్ హాల్ కల్చర్ వల్ల కుటుంబ బంధాలు బలహీనపడుతున్నాయని వారు అభిప్రాయపడ్డారు. పెళ్లి పత్రికల ముద్రణ ఖర్చును తగ్గించేందుకు వాట్సాప్ ద్వారా ఆహ్వానాలు పంపడం ఉత్తమమని స్పష్టం చేశారు. ఖాప్ పంచాయతీ తీసుకున్న ఈ నిర్ణయాలకు రాజకీయ నాయకుల నుంచి కూడా మద్దతు లభిస్తోంది. కాంగ్రెస్ సీనియర్ నేత చౌదరి యశ్‌పాల్ సింగ్, ఆర్ఎల్‌డీ ఎంపీ రాజ్‌కుమార్ సాంగ్వాన్ ఈ నిర్ణయాలను సమర్థించారు. సంస్కృతిని, సంప్రదాయాలను కాపాడేందుకు ఇటువంటి నిర్ణయాలు అవసరమని వారు అభిప్రాయపడ్డారు. ఈ నియమాలను ఉత్తరప్రదేశ్ అంతటా అమలు చేసేందుకు ఇతర ఖాప్ కౌన్సిళ్లతో కూడా చర్చలు జరుపుతామని ఖాప్ ప్రతినిధులు తెలిపారు.

## పెళ్లికాకుండానే గర్భం దాలిస్తే రూ.38 వేలు జరిమానా

చైనాలోని యునాన్ గ్రామపెద్దల కఠిన కార్యాచరణ



**యునాన్(చైనా)డిసెంబరు 28:** నగరాలలో నాగరికత పేరుతో సహజీవనం, వివాహానికి ముందే గర్భం దాల్చడం, ప్రేమ పెళ్లిళ్లు సాధారణంగా మారిపోయాయి. ఇలాంటి వ్యవహారాలను తమ గ్రామంలోకి అడుగుపెట్టకుండా చేసేందుకు చైనాలోని యునాన్ రాష్ట్రం లిన్ కాంగ్ జిల్లాలో ఓ గ్రామస్థులు కఠినమైన నిబంధనలను పెట్టుకున్నారు. సామాజిక బాధ్యతలను గుర్తుచేస్తూ గ్రామపెద్దలు కఠిన కార్యాచరణ అమలుచేసేందుకు నడుం బిగించారు. ఈమేరకు గ్రామ పెద్దలు ఓ తీర్మానం చేసి కొన్ని రూల్స్ నిర్ణయించారు. గ్రామంలో ఎవరైనా వివాహం కాకుండా కలిసి ఉంటే ఏటా 500 యువాన్లు భారత కరెన్సీలో సుమారు రూ.6 వేలు జరిమానాగా చెల్లించాలని నిర్ణయించారు. అదేవిధంగా, పెళ్లి కాకుండానే గర్భం దాల్చిన యువతి 3,000 యువాన్లు అంటే రూ.38,472, పెళ్లి అయిన తర్వాత 10 నెలల లోపే బిడ్డకు జన్మనిచ్చినా ఇంతే మొత్తం ఫైన్ కట్టాలని పేర్కొన్నారు. ఇతర ప్రాంతానికి చెందిన వ్యక్తిని వివాహం చేసుకుంటే 1,500 యువాన్లు మన కరెన్సీలో సుమారు రూ.19 వేలు, దంపతులు గొడవపడి గ్రామ పెద్దల వద్దకు వస్తే ఇద్దరూ చెరో 500 యువాన్లు సుమారు రూ.6 వేలు, మద్యం సేవించి గ్రామంలో గొడవ చేస్తే 3 వేల నుంచి 5వేలయువాన్లు రూ.8,472 నుంచి రూ.64,120, నిరాధార ఆరోపణలు, పుకార్లు సృష్టిస్తే 500 నుంచి 1,000 యువాన్లు రూ.6,412 నుంచి రూ.12,824 జరిమానా చెల్లించాలని నిర్ణయించారు. ఈ మేరకు ఓబోర్డును తయారు చేసి గ్రామంలోని కార్యాలయం ముందు ఏర్పాటు చేశారు. సంప్రదాయ కుటుంబ విలువలు, నైతికతను కాపాడాలనే ఉద్దేశంతో ఈ నియమాలు అమలు చేస్తున్నట్లు తెలిపింది. ఇందుకు సంబంధించిన ఫొటో సోషల్ మీడియాలో వైరల్‌గా మారడంతో వెంటనే ఆ బోర్డును తొలగించారు.

## వేధిస్తున్న బిజెపి నేతకు పోలీసులు చెక్



**భోపాల్, డిసెంబరు 28:** అత్యాచారానికి పాల్పడటమే కాకుండా, బాధితురాలిని బెదిరించాడో నాయకుడు. ఫిర్యాదు చేసినా తనను ఎవరూ ఏమీ చేయలేరని ధీమా వ్యక్తం చేశాడు. మధ్యప్రదేశ్ లోని సత్నా జిల్లాలో ఈ దారుణం చోటుచేసుకుంది. అత్యాచారం చేస్తూ వీడియోలు తీసి నెలల తరబడి వేధింపులకు గురిచేశాడంటూ బాధితురాలు కన్నీళ్లతో న్యాయం చేయాలని వేడుకుంటోంది. తనను ఎవరూ ఏమీ చేయలేరంటూ నిందితుడు విర్రవీగుతున్న వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. సత్నా జిల్లా రాంపూర్ బాఘేలన్ నగర్ పరిషత్ కౌన్సిలర్ భర్త అశోక్ సింగ్ అధికార బిజెపికి చెందిన స్థానిక నాయకుడు. ఆరు నెలల క్రితం అశోక్ సింగ్ ఓ మహిళ ఇంట్లోకి చొరబడి, కత్తితో బెదిరించి ఆమెపై అత్యాచారం చేశాడు. ఆ దృశ్యాలను తన మొబైల్‌లో రికార్డు చేశాడు. అత్యాచారం చేసిన విషయాన్ని బయటకు చెబితే వీడియోను సోషల్ మీడియాలో పెడతానని బెదిరించాడు. ఆమెతో పాటు ఆమె కుటుంబం మొత్తాన్నీ అంతమొందిస్తానని హెచ్చరించాడు. భయంతో బాధితురాలు మౌనంగా ఉండడాన్ని అలుసుగా తీసుకున్న అశోక్ సింగ్ ఆ తర్వాత కూడా వేధింపులకు గురిచేశాడు. ఈ నెల 20న మరోసారి బాధితురాలిని వేధిస్తూ తాను చెప్పినట్లు వినకపోతే వీడియోను సోషల్ మీడియాలో పెడతానని బెదిరించాడు. దీంతో అశోక్ సింగ్‌ను బాధితురాలు నిలదీసింది. వీడియో రికార్డు చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేస్తానని చెప్పగా అశోక్ సింగ్ అహంకారంతో మాట్లాడాడు. ఎవరికి ఫిర్యాదు చేసినా తనకేమీ కాదని ధీమా వ్యక్తంచేశాడు. తనను అడిగే వారు లేరని విర్రవీగడం వీడియోలో కనిపిస్తోంది. నీ ఇష్టం వచ్చిన చోట ఫిర్యాదు చేసుకో పోలీసులే కాదు ఎవరూ నన్నేమీ చేయలేరు. నాకేం కాదు అంటూ బాధితురాలిని హేళన చేశాడు. బాధిత మహిళ ఈ వీడియోను సోషల్ మీడియాలో పోస్టు చేస్తూ అశోక్ సింగ్ నుంచి తనను కాపాడాలని, అతడికి తగిన శిక్ష పడాలని విజ్ఞప్తి చేసింది. ఈ వీడియో చూసిన స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అశోక్ సింగ్‌కు నేరచరిత్ర ఉందని, అయినా అధికార పార్టీ అండతో అతడు యథేచ్ఛగా తిరుగుతున్నాడని ఆరోపించింది. ఐదు రోజుల క్రితమే పోలీసులకు ఫిర్యాదు చేసినా సరైన చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేసింది. నిందితుడి నుంచి తనకు, తన కుటుంబానికి ప్రాణాపాయం ఉందని తమకు ఏమైనా జరిగితే పోలీసులదే బాధ్యతని ఆమె హెచ్చరించింది. బాధితురాలి వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారడంతో పోలీసులు సీరియస్‌గా స్పందించారు. నిందితుడు అశోక్ సింగ్ పై కేసు నమోదు చేశారు. దీనిపై సత్నా ఎస్పీ హంసరాజ్ సింగ్ స్పందిస్తూ డిప్యూటీ ఎస్పీ మనోజ్ త్రివేది ఆధ్వర్యంలో ఈ కేసు విచారణ జరుపుతున్నట్లు తెలిపారు. నిందితుడిని న్యాయస్థానం ముందు నిలబెడతామని, చట్టప్రకారం కఠిన శిక్ష పడేలా చూస్తామని చెప్పారు.

## పుణే మున్సిపల్‌ఎన్నికల్లో గ్యాంగ్‌స్టర్


పోలీస్ బందోబస్తుతో వచ్చి నామినేషన్



**పూణె, డిసెంబరు 28:** పుణెలో జరగనున్న మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు చర్చనీయాంశంగా మారాయి. స్థానిక గ్యాంగ్‌స్టర్, మనవడి హత్య కేసులో ప్రధాన నిందితుడైన బందు అందేకర్ శనివారం నామినేషన్ దాఖలు చేశాడు. ప్రస్తుతం ఎరవాడ సెంట్రల్ జైల్లో శిక్ష అనుభవిస్తున్న అతడు భారీ పోలీసు భద్రత నడుమ ప్రభుత్వ కార్యాలయానికి చేరుకున్నాడు. పోలీసు వ్యాన్‌లో వచ్చిన బందు అందేకర్ చేతులకు తాళ్లు కట్టి ఉండగా, ముఖానికి నల్లటి గుడ్డ కప్పి ఉంది. భవానీ పేటలోని నామినేషన్ కేంద్రానికి తీసుకురాగానే పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ లోపలికి వెళ్లాడు. మనవడు ఆయుష్ కోమ్కర్ హత్య కేసులో అందేకర్ ప్రస్తుతం జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నాడు. ఎన్నికల్లో పోటీ చేసేందుకు ప్రత్యేక కోర్టు అనుమతి ఇవ్వడంతో స్వతంత్ర అభ్యర్థిగా రంగంలోకి దిగాడు. అందేకర్ మాత్రమే కాకుండా, ఇదే కేసులో నిందితులుగా ఉన్న అతడి సోదరుడి భార్య లక్ష్మి అందేకర్, కోడలు సోనాలి అందేకర్ కూడా కోర్టు అనుమతితో నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. పుణె మున్సిపల్ కార్పొరేషన్‌తో పాటు మరో 28 సంస్థలకు జనవరి 15న ఎన్నికలు జరగనున్నాయి. మాజీ కార్పొరేటర్, బందు అందేకర్ కుమారుడు వనరాజ్ అందేకర్ గతంలో హత్యకు గురయ్యాడు. దీనికి ప్రతీకారంగానే మనవడు ఆయుష్ కోమ్కర్‌ను సెప్టెంబర్ 5న కాల్చి చంపినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. ఈ దారుణ హత్య వెనుక అందేకర్ గ్యాంగ్ ప్రమేయం ఉందని ఆరోపణలు ఉన్నాయి.

## హమాస్ నిరాయుధీకరణను ఒప్పుకోం

అమెరికా ప్రణాళికలో పాక్ మెలిక



**ఇస్లామాబాద్, డిసెంబరు 28:** గాజాలో ఇంటర్నేషనల్ స్టెబిలైజేషన్ ఫోర్స్‌లో భాగంగా తమ దళాలను పంపించడానికి సానుకూలంగా స్పందించిన పాక్ ఇందుకు ఓ మెలిక పెట్టింది. అమెరికా ప్రతిపాదిత 20 అంశాల ప్లాన్‌లో హమాస్‌ను నిరాయుధీకరించాలన్న పాయింట్‌ను తొలగించినప్పుడే తాము భాగమవుతామంది. ఈ మేరకు పాక్ ఉప ప్రధాని ఇషాక్ దార్ మాట్లాడుతూ ఇంటర్నేషనల్ స్టెబిలైజేషన్ ఫోర్స్ (ఐఎస్ఎఫ్)లో తమ దేశం భాగం కావడం చాలా సున్నితమైన అంశంగా అభివర్ణించారు. శాంతిని పరిరక్షించే దళంగానే పాకిస్థాన్ కొనసాగుతుందన్నారు. 'మమ్మల్ని శాంతి నెలకొల్పే చర్యలు లేదా హమాస్ నిరాయుధీకరణలో భాగంగా చేయకుండా కేవలం శాంతి పరిరక్షణ చేసేందుకు అయితే ఆ దళంలో సంతోషంగా భాగం అవుతాం. శాంతిని కొనసాగించడంలో మా పాత్ర చాలా పరిమితం' అని పేర్కొన్నారు. అమెరికా ప్రతిపాదిత శాంతి ప్రణాళిక రెండో దశలో హమాస్‌ను నిరాయుధీకర చేయడమే ప్రధాన అంశంగా ఉంది. గాజాలో శాంతి స్థాపించడంలో ఇదే ముఖ్యమైన దశగా అమెరికా విశ్వసిస్తోంది. ఇటీవల అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో మాట్లాడుతూ గాజాకు బలగాలు పంపుతామని పాకిస్థాన్ ఆఫర్ చేసినట్లు పేర్కొన్నారు దీంతోపాటు పలు దేశాలు కూడా దీనిలో భాగం అయ్యేందుకు ఆసక్తిగా ఉన్నట్లు చెప్పారు.

## 1 నుంచి గుజరాత్‌లో అంతర్జాతీయ పుష్పప్రదర్శన



**అహ్మదాబాద్, డిసెంబరు 28:** కొత్తసంవత్సరం జనవరి మొదటితేదీనుంచీ గుజరాత్‌లోని అహ్మదాబాద్ రివర్‌ఫ్రంట్ వెంబడి అంతర్జాతీయ పుష్పాల ప్రదర్శనను నిర్వహిస్తున్నారు. రకరకాల పూలతో ఈ నెలరోజులు సందర్శకులను ఆకర్షించేదిశగా గుజరాత్‌లో ప్రతి ఏటా ఈ ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నారు. ఉదయంనుంచి సాయంత్రంవరకూ ఈ ప్రదర్శననిర్వహిస్తారు. అహ్మదాబాద్ మున్సిపల్‌కార్పొరేషన్ ఈ ఎగ్జిబిషన్ నిర్వహణను పర్యవేక్షిస్తోంది. సబర్మతి రివర్‌ఫ్రంట్‌వద్ద ఎల్లిస్‌బ్రిడ్జ్, సర్దార్ బ్రిడ్జిల మధ్యలో ఈ పూల ఎగ్జిబిషన్ నిర్వహిస్తారు. ఆటో, క్యాబ్, సిటీబస్సులకు సైతం ఈ ప్రాంతం అనువుగా ఉంటుంది. ప్రపంచంలోని వివిధ రకాల పూలమొక్కలు, పుష్పాలతోపాటు వివిధ జంతువులు, పక్షుల రూపంలో అలంకరించిన పుష్పాలు, గార్డెనింగ్ వంటివి సందర్శకులను కనువిందుచేస్తాయి. ప్రకృతి ప్రేమి కులకు ఈ ఫ్లవర్‌షో వీనుల విందుచేస్తుందని నిర్వాహకులు చెపుతున్నారు.

# ఆత్మకూరులో రూ.144.5 కోట్ల అభివృద్ధి పనులు

## - రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



ఆత్మకూరు (నెల్లూరు), డిసెంబరు 28 ప్రభాతవార్త: ఆత్మకూరు నియోజకవర్గంలో పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా శాఖాల ద్వారా సుమారు 144.5కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టామని రాష్ట్ర దేవాదాయ-ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఆత్మకూరు మండలంలోని వాసిలి గ్రామంలో జాతీయ రహదారి నుంచి వాసిలి గ్రామం వరకు సుమారు 49లక్షల రూపాయలతో పంచాయతీ రాజ్ శాఖ ద్వారా నిర్మించనున్న సిసిరోడ్లకు మంత్రి ఆనం శంఖు స్థాపన చేశారు. అనంతరం పూర్తయిన రోడ్లను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జలజీవన్ మిషన్ ద్వారా ఆత్మకూరు మండలంలో 19కోట్ల రూపాయలతో 76పనులను ప్రారంభించామన్నారు. కొన్ని టెండరు ప్రక్రియ సాగుతుందన్నారు. ఆత్మకూరు నియోజకవర్గ పరిధిలో 336 పనులకు 65కోట్ల రూపాయలు నిధులు మంజూరయ్యాయని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో 1.4కోట్ల రూపాయల నిధుల కొరత ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం వడ్డీలు చెల్లిస్తూ అభివృద్ధి, సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టిందన్నారు. నియోజకవర్గ పరిధిలో సుమారు 5లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలను మరమ్మత్తులు చేయడం జరుగుతుందన్నారు. లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలద్వారా చివరి ఆయకట్టు భూములు కూడా వ్యవసాయ ఆమోదయోగ్యం పొందడం హర్షణీయమన్నారు. రాష్ట్రంలో అనేక లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలకు నిధులు మంజూరు చేశారన్నారు. లిఫ్ట్ ఇరిగేషన్ వ్యవసాయంలో అంతర్భాగమన్నారు. మరికొన్ని నూతన పథకాలను కూడా ప్రారంభిస్తామన్నారు. ఎన్‌డిఎ చేసిన వాగ్దానాల మేరకు అభివృద్ధి పనులు చేపడతామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సూపర్‌సిక్స్ పథకంలో భాగంగా ఎన్‌టిఆర్ భరోసా సామాజిక పెన్షన్లు అందజేస్తుందన్నారు. ఈనెల 31వ తేదీనే పెన్షన్ పంపిణీ చేస్తామన్నారు. ఇంటింటికి మూడు గ్యాస్ కనెక్షన్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. అదనంగా నూతన గ్యాస్ కనెక్షన్ ఇవ్వడం జరుగుతుందని, అదనంగా నూతన గ్యాస్ కనెక్షన్ 200 ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిందన్నారు. నియోజకవర్గ పరిధిలో 761 పనులకు 50కోట్ల 72లక్షల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులకు నియోజకవర్గ ప్రజల శ్రీకారం చుట్టి పనులు పురోగతి లో ఉన్నాయన్నారు. 9బిటి రోడ్లు 47కిలోమీటర్ల మేర ఏర్పాటు చేసేందుకు 26.9 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేశారన్నారు. వాసిలి ఎస్సీ కాలనీలో 69.3లక్షల రూపాయలతో తాగునీటి పథకాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. మండల పరిధిలో జలజీవన్ మిషన్‌కింద 76.19కోట్ల రూపాయలతో టెండర్ల ప్రక్రియ పూర్తయిందని నియోజకవర్గ పరిధిలో 336 పనులకు 6588 లక్షల రూపాయలతో శ్రీకారం చుట్టామన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి బి.పావని, మండల రెవెన్యూ అధికారి పద్మజ, మండల అభివృద్ధి అధికారి, పంచాయతీరాజ్ శాఖఅధికారులు, స్థానిక అధికారులు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఎఐ కళ్ల జోళ్లు పంపిణి

చేజర్ల (నెల్లూరు), డిసెంబరు 28 ప్రభాతవార్త: నెల్లూరు జిల్లా చేజర్ల మండలం మామూడూరు గ్రామంలోని అబ్బూరి మహాలక్ష్మి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో కిమ్స్ పౌండేషన్ అండ్ రీసర్చ్ సెంటర్, అచల గ్రూప్ ఆదివారం సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ కళ్ళ జోళ్ళను మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పంపిణి చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కళ్ళ జోళ్ళు నిర్వహణలో కిమ్స్ ప్రతినిదులు ఆచల గ్రూప్ ప్రతినిధులు సంయుక్తంగా కొన్ని రోజులు శిక్షణ ఇస్తారని తెలిపారు. అంగవైకల్యం కలిగిన వారు మరొకరి సహాయంతో వారి పనులు చేసుకుంటారని అన్నారు. అయితే నేడు అంధత్వం కలిగిన వారికి ఎలాంటి సహాయకులు లేకుండా నేరుగా వారి పనులు చేసుకోవడానికి ఏఐ గ్లాసులు ఎంతో ఉపయోగ పడుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అచల గ్రూప్ వైస్ ప్రెసిడెంట్ రవితేజా, నేషనల్ పెడిరేషన్ ఆప్ బ్లైండ్ సంస్థ నుండి వెంకటరావు నేషనల్ పెడరేషన్ ఆప్ బ్లైండ్ జిల్లా సెక్రటరీ కోటేశ్వరరావు, ఆత్మకూరు ఆర్‌డిఓ బి.పావనీ, ప్రముఖ వైద్యనిపుణులు బొల్లినేని భాస్కరరావు, బొల్లినేని శ్రీనివాసులు, ఆత్మకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తాళ్ళూరి గిరినాయుడు, బొల్లినేని ఆసుపత్రి సిబ్బంది, ఆచలా గ్రూప్ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.



# చెట్టును ఢీకొన్న కారు

## విశాఖ వాసులు ఇద్దరు దుర్మరణం

## గజపతినగరం రైల్వే జంక్షన్ వద్ద ఘటన

గజపతినగరం (విజయనగరం జిల్లా), డిసెంబరు 28 ప్రభాతవార్త: విజయనగరం జిల్లాలోని గజపతినగరం రైల్వే స్టేషన్ జంక్షన్ సమీపంలో 26వ నెంబర్ జాతీయ రహదారి వద్ద ఆదివారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కారు అదుపుతప్పి చింత చెట్టును బలంగా ఢీకొనడంతో, కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు యువకులు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. మృతులిద్దరూ విశాఖపట్నంలోని కంచరపాలెం ప్రాంతానికి చెందిన వారుగా పోలీసులు గుర్తించారు. ఈ సంఘటనకు సంబంధించి ఎస్ఐ కిరణ్ కుమార్ నాయుడు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. విశాఖపట్నంలోని కంచరపాలెం ఏరియాకు చెందిన పొట్నూరు వినయ్ కుమార్(35) యల్లబిల్లి దినేష్ (24)లు తమ వ్యాపారంలో భాగంగా బేకరీ ఐటమ్స్ తీసుకుని ఏపీ39డి 2851 నెంబర్ గల వ్యాన్‌లో 27వ తేదీ(శనివారం) సాయంత్రం ఒరిస్సా రాష్ట్రంలోని రాయగడకి వెళ్లారు. అక్కడ బేకరీ ఐటమ్స్ అప్పగించి, తిరిగి ప్రయాణంలో విశాఖపట్నం బయలు దేరారు. ఈ క్రమంలో 28 వ తేదీ (ఆదివారం) తెల్లవారు జాము 4 గంటల ప్రాంతంలో గజపతినగరం రైల్వే స్టేషన్ జంక్షన్ సమీపంలో చింత చెట్టుని బలంగా ఢీకొన్నారు. దీంతో డ్రైవింగ్ చేస్తున్న పొట్నూరు వినయ్ కుమార్, పక్క సీట్లో కూర్చున్న దినేష్ అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు. కారు నుజ్జునుజ్జయింది. సమాచారం తెలుసుకున్న వెంటనే పోలీస్ సిబ్బంది హుటాహుటిన సంఘటనా స్థలికి చేరుకొని, ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. కారులో చిక్కుకున్న ఇద్దరి మృతదేహాలను బయటికి తీసి పోస్ట్ మార్టం నిమిత్తం విజయనగరం పెద్ద ఆస్పత్రికి తరలించారు. మృతులు వినయ్ కుమార్‌కు భార్య, ఇద్దరు పిల్లలు కాగా, దినేష్‌కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఎల్లబిల్లి శంకరమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కిరణ్‌కుమార్ తెలిపారు.

## మట్టి అక్రమార్కుల

# దాష్టీకం

## అడ్డుకునేందుకు వెళ్లిన అధికారులపై ప్రొక్లెయిన్‌తో దాడి... తమిళనాడు కృష్ణగిరి జిల్లాలో ఘటన

కుప్పం, డిసెంబరు 28 ప్రభాతవార్త: జిల్లా కలెక్టరు ఆదేశాలతో చెరువు వద్ద మట్టి అక్రమ రవాణా అడ్డుకునేందుకు వెళ్లిన ఓ తహాశీల్దార్, ఉప తహాశీల్దార్‌లపై ఓ డ్రైవర్ ప్రొక్లెయిన్‌తో దాడి చేసి ఎక్కించబోయి హత్యాయత్నంకు పాల్పడిన సంఘటన తమిళనాడులోని కృష్ణగిరి జిల్లాలో చోటు చేసుకుంది. స్థానికులు అందించిన సమాచారం మేరకు వివరాలిలా.. కృష్ణగిరి జిల్లా పోచంపల్లి సమీపంలోని చెంగంపట్టి గ్రామం వద్ద ఆనందూర్ చెరువు ఉంది. ఆ ప్రాంతంనుంచి భారీగా సారవంతమైన మట్టిని కొందరు స్మగ్లర్లు తరలిస్తున్నారని కృష్ణగిరి జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్‌కు ఫిర్యాదులు అందాయి. ఈ విషయంగా మట్టి అక్రమ రవాణా అరికట్టాలని కలెక్టరు ఊతంగరై తహాశీల్దార్ రజలత్‌సుమి, ఉప తహాశీల్దార్లు సహదేవ, జయపాల్‌లను ఆదేశించారు. దీంతో రెవెన్యూ అధికారులబృందం సంఘటనా స్థలంకు చేరుకోగా అక్కడ మట్టిని ప్రొక్లెయిన్ సాయంతో లారీలో ఎక్కిస్తుండడాన్ని అధికారులు గుర్తించారు. అక్కడున్న కొందరు అధికారులను చూసి పరారు కాగా ప్రొక్లెయిన్ డ్రైవర్ వాహనంతో వేగంగా వచ్చి తహాశీల్దార్, ఉప తహాశీల్దార్లపై ప్రొక్లెయిన్‌తో ఢీకొట్టి వారిపై ఎక్కించాలని హత్యాయత్నంకు పాల్పడ్డాడు. అనంతరం అతను పరారవుతుండగా అధికారులు పట్టుకునే యత్నం చేయగా తప్పించుకున్నాడు. పోచంపల్లి పోలీసులు అధికారుల ఫిర్యాదు మేరకు సంఘటనా స్థలికి చేరుకుని అక్కడున్న లారీని సీజ్ చేసి కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు. ఈసంఘటన కృష్ణగిరి జిల్లాలో కలకలం రేకెత్తించింది.

# కల్తీ విత్తనాలతో నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలి

## - ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్



వరదయ్యపాళెం, డిసెంబరు 28 ప్రభాతవార్త: వరదయ్యపాలెం మండలం సత్యవేడు, సూళ్లూరుపేట నియోజకవర్గంలోని సూళ్లూరుపేట, దొరవారిసత్రం మండలాల్లో సూళ్లూరుపేటలోని పూజిత ఆగ్రో సర్వీస్ సెంటర్‌లో సుమారు రూ.1500లకు కల్తీ విత్తనాలను కొని నారు పోసి నాటగా 15 రోజుల్లోనే ఎన్నులు తీయడం, పైకి ఎదగకపోవడం వల్ల కల్తీ విత్తనాలతో నష్టపోయిన సుమారు 250 మంది రైతులకు ప్రభుత్వం వెంటనే ఎకరాకు రూ.62000 నష్టపరిహారం చెల్లించాలని. ఈ కల్తీ విత్తనాల అమ్మిన సుళ్లూరుపేట పూజిత ఆగ్రో సర్వీస్ సెంటర్ యాజమాని శ్రీధర్ రెడ్డిపై చట్టప్రకారం చర్యలు తీసుకుని అరెస్ట్ చేయాలని తిరుపతి జిల్లా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కన్వీనర్ సుధాకర్ రెడ్డి, భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సత్యవేడు నియోజకవర్గ కార్యదర్శి ఆంబాకం చిన్ని రాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వరదయ్యపాలెం మండలంలోని మావిళ్ళపాడు కలతూరు కొవ్వాకొల్లి మరదవాడ అంగూరు సాతంబేడు తదితర గ్రామాల రైతులు సుమారు 250 మంది విత్తనాలు నారుపోసి నాటి తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఎక్కువ మంది రైతులు భూములను కౌలుకు తీసుకొని ఈ వ్యవసాయ సాగు చేస్తున్నారని, కల్తీ విత్తనాల వల్ల నష్టపోయిన భూమి గల యజమానులకు కవులు డబ్బులు చెల్లించాల్సి వస్తుందని రైతులు తీవ్ర ఆవేదనకు గురి ఆందోళన చెందుతున్నారని తెలిపారు. సుధాకర్‌రెడ్డి చిన్నిరాజ్ నాయకత్వాన వరదయ్యపాలెం మండలంలోని గ్రామాల పొలాలలో క్షేత్రస్థాయిలో వెళ్లి రైతులతో కలిసి పరిశీలించడం జరిగిందని ఆ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గుత్తకు తీసుకుని వ్యవసాయం చేస్తున్న మాకు ఈ కల్తీ విత్తనాలు వల్ల తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని, ప్రభుత్వం వెంటనే క్షేత్రస్థాయిలో పరిశీలించి భూములను సరియైన నిర్వహించి రైతులను గుర్తించి పరిహారం చెల్లించాలని లేకుంటే ఆత్మహత్య చేసుకోవడమే తప్ప వేరే గత్యంతరం లేదని రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ధనుంజయులు శెట్టి చంద్ర, ధనంజయల్ నాయుడు, చలపతి నాయుడు, విజయ ఉప్పరపాటి, మునిరాజా, యువరాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపి నిధులతో కసాపురం దేవస్థానం అభివృద్ధి



## - అనంతపురం ఎంపి అంబికా లక్ష్మీనారాయణ

## - ఎంపిని కలిసిన కసాపురం దేవస్థానం ఇఒ విజయరాజు

అనంతపురం, డిసెంబరు 28 ప్రభాతవార్త బ్యూరో: అనంతపురం పట్టణంలోని ఎంపీ క్యాంప్ కార్యాలయంలో కసాపురం దేవస్థానం (గుంతకల్) కార్యనిర్వాహణ అధికారి విజయరాజు మర్యాదపూర్వకంగా కలుసుకొని, వేద ఆశీర్వాదాలు, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా కసాపురం దేవస్థానం అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై ఆయనతో చర్చించాను. జిల్లా స్థాయిలో దేవస్థానం మరింత మంచి స్థానం సంపాదించుకునేలా అభివృద్ధి చేయాలని, ఎంపీ నిధుల ద్వారా ఆలయ అభివృద్ధికి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. దేవాలయంలో ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి అడిగి తెలుసుకున్నాను. ఇప్పటికే గ్రామం మరియు దేవాలయానికి బస్ షెల్టర్ ఏర్పాటు చేస్తున్నామని, భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ముఖ్యమంత్రి సూచనల మేరకు దేవాలయానికి అవసరమైన అభివృద్ధి పనులను దశలవారీగా చేపడతామని, బస్ షెల్టర్, నక్షత్రవనం, రహదారులు, నీటి వసతి, గది వసతులు, ఆర్చ్, పార్కింగ్, షెడ్స్, ఆధ్యాత్మిక వసతులు వంటి అన్ని అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వామ్యంగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో కసాపురం దేవస్థానం అధికారులు, ప్రధాన అర్చకుల బృందం, ఆలయ సిబ్బంది, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అనంతలో శంబాల నటుల సందడి

## మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు ఆధ్వర్యంలో ఘన సన్మానం



అనంతపురం, డిసెంబరు 28 ప్రభాతవార్త: ఈనెల 24వ తేదీ విడుదలైన శంబాల సినిమా నటులు ఆదివారం అనంతలు సందడి చేసింది. హీరో తండ్రి సాయికుమార్, హీరో ఆది, హీరోయిన్ అర్చన అయ్యర్, మధుసూదన్, ఇంద్రనీల్, అనంతపురం పట్టణానికి చెందిన మరో నటుడు, మటకశిర ఎమ్మెల్యే, శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి జిల్లా అధ్యక్షులు ఎమ్మెస్ రాజు కలిసి మాసినేని గ్రాండ్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆ తర్వాత ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు ఆధ్వర్యంలో త్రివేణి థియేటర్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అక్కడ భారీగా బాణ సంచులు పేలుస్తూ స్వాగతం పలికారు. అక్కడ శంబాల సినిమా ఆడుతున్న త్రివేణి హాల్లోకి వెళ్లి సందడి చేశారు. ప్రేక్షకులు కూడా సినీ నటులను చూసి ఆనందంతో కేకలు వేస్తూ విజిల్స్ వేశారు. శంభాల సినిమా ఈనెల 24వ తేదీ ప్రపంచవ్యాప్తంగా విడుదల అయిందని, ఈ సినిమాని అందరూ ఆదరిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని సినీనటులు తెలియజేశారు. పైరసీను ప్రోత్సహించకుండా థియేటర్లలోనే సినిమాలు చూడాలని కోరారు. అనంతరం గజమాల తో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ కమిషన్ మెంబర్ వెంకటప్ప, టిడిపి నాయకులు రాయల్ మురళి, దేవల మురళి, ఎంఆర్పిఎస్ నాయకులు పెద్దన్న, టిసి నాగేంద్రతో పాటు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బహిరంగ ప్రదేశాల్లో జంతుబలి నేరం

## అటువంటి ఉన్మాదులను ప్రోత్సహించం

## - హోంమంత్రి వంగలపూడి అనిత

విజయవాడ, డిసెంబరు 28 ప్రభాతవార్త ప్రతినిధి: బహిరంగ ప్రదేశాల్లో జంతుబలి చేయడం నేరం అని హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. వైఎస్సార్సీపీ నేతలు అనేకచోట్ల జంతుబలులు చేసి తమ ఉన్మాదాన్ని చాటుకున్నారని .ఆమె మీడియాతో మాట్లాడుతూ తమ పార్టీ నేతలు ఏం చేసినా ఆ పార్టీ నాయకుడు నోరు తెరిచి తప్పని చెప్పలేదు. జగన్ ఫ్లెక్సీలకు రక్తాభిషేకం చేయడం ఉన్మాదం కాదా?. వచ్చే ఎన్నికల్లో గెలిస్తే మీ పరిస్థితి ఇదేనంటూ నినాదాలు ఇవ్వడం దారుణం. రాజకీయాలను అడ్డం పెట్టుకుని రౌడీయిజం చేస్తున్నారు. రాష్ట్రాభివృద్ధికి ఆటంకాలు కలిగించేందుకు కుట్రలు చేస్తున్నారు. చిన్న పిల్లలను కూడా సైకోలు, ఉన్మాదుల్లా తయారుచేస్తున్నారు. టీనేజ్ పిల్లల జీవితాలతో ఆటలు ఆడుకుంటున్నారు. రాజకీయ నేతల ఉద్దేశాలు కూడా పిల్లల తల్లిదండ్రులు ఆలోచించాలి. ఆస్తి గురించి సొంత తల్లి, చెల్లెలిపై కేసులు పెట్టినవారు మీ పిల్లల్ని రక్షి స్తారా?. పిల్లలు రోడ్డుపైకి వచ్చి నరుకుతాం, చంపుతాం అంటున్నారు. తమ పార్టీ నేతలు చేసింది తప్పని చెప్పలేరా జగన్. జగన్ అధికారంలో ఉన్నప్పుడు అనేక దారుణాలు జరిగాయి. అధికారం కోల్పోయినా మరో రకం దారుణాలకు పాల్పడుతున్నారు. ఇలాంటి వాటిని ఖండించలేదంటే జగన్ అసలు మనిషేనా?. నేరాలు ప్రోత్సహించే పరిస్థితి నీది, వాటిని అరికట్టే బాధ్యత మాది. రోడ్లపై ఉన్మాదుల్లా ప్రవర్తిస్తే ఎవరినీ వదిలేది లేదు. ఫ్లెక్సీలపై రక్తం చల్లినవారందరినీ అరెస్టు చేశాం. నేరగాళ్లు, రౌడీ షీటర్లపై ఉక్కుపాదం మోపుతాం. తల్లిదండ్రులు తమ బిడ్డల భవిష్యత్తుపై ఆలోచన చేయాలని మంత్రి సూచించారు. 18 ఏళ్ల లోపు పిల్లలు కత్తులు పట్టుకుని రోడ్డెక్కుతుంటే తప్పు అని చెప్పేందుకు కూడా మనసు రాలేదా? అని నిలదీశారు. జగన్ పుట్టినరోజు నాడు వైఎస్సార్సీపీ వికృత చేష్టలు మానవత్వం ఎటు పోతోందో అనే రీతిలో ఉన్నాయని ఆగ్రహం వ్యక్తంచేశారు. రాజకీయ ముసుగులో వైఎస్సార్సీపీ సైకోలు చేపట్టే చర్యలు రాష్ట్రాభివృద్ధిని అడ్డుకునేలా ఉందని మండిపడ్డారు. జగన్ పుట్టిన రోజు సందర్భంగా వైఎస్సార్సీపీ వికృత చేష్టలు, జంతు బలులపై హోంమంత్రి అనిత వీడియో విడుదల చేశారు. గతంలో మాదిరి నిందితులకు ముసుగు వేయకుండా వారిని అందరి ముందు బహిర్గతం చేస్తామని మంత్రి అనిత వెల్లడించారు. ఆడపిల్లల జోలికి వస్తే రోడ్డుపై నడిపించి స్టేషన్‌కు తీసుకెళ్తామని హెచ్చరించారు. శృతి మించి ప్రవర్తిస్తే రాష్ట్ర బహిష్కరణకు వెనుకాడమని వ్యాఖ్యా నించారు. ఫ్యాక్షన్ సినిమా చూసినట్లుగా వైఎస్సార్సీపీ వికృత చేష్టలు ఉన్నాయని, నేతల్ని ఉన్మాదుల్లా ఆపార్టీ నాయకుడు ఎలా తయారు చేస్తున్నాడో ప్రజలు గమనించాలని సూచించారు. జగన్ ఆదేశాలతోనే ఈ తరహా కార్యక్రమాలు జరిగాయా? అని మంత్రి అనిత ప్రశ్నించారు. గర్భిణీ స్త్రీని కాలుతో తన్నే ఉన్మా దుల్ని ఏమనాలని మండిపడ్డారు. రాజకీయ ముసుగులో రౌడీయిజం అడ్డం పెట్టుకునే చేసే కుట్రలు స్పష్టమవుతున్నాయని తెలిపారు. అధికారంలో ఉండగా గంజాయ్‌ని ప్రోత్సహించిన జగన్ యువత భవిష్యత్తుని నాశనం చేశారని అనిత ఆక్షేపించారు. తాజా వికృత చేష్టలతో 18ఏళ్ల లోపు యువత జీవితాల్ని నాశనం చేయటమే జగన్ పనిగా పెట్టుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

రాజకీయ ముసుగులో యువత భవిష్యత్తును నాశనం చేయాలనుకుంటున్న జగన్ అసలు మనిషేనా అని అనిత ధ్వజమెత్తారు. ఇష్టానుసారం వ్యవహరిస్తే ఇక్కడ ఉంది సీఎం సీబీఎన్ అని జగన్ గుర్తుపెట్టుకోవాలని హెచ్చరించారు. రాష్ట్రాభివృద్ధికి ఆటంకం కలిగించేందుకు వైఎస్సార్సీపీ నేతలు ఎంతకైనా దిగజారుతున్నారని హోంమంత్రి విమర్శించారు. జంతుబలులతో రక్తాభిషేకం చేస్తూ శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. జగన్ జన్మదినం సందర్భంగా రాష్ట్రంలో పలుచోట్ల ఆ పార్టీ నేతలు మూగజీవాల్ని బలి ఇచ్చి చేసిన రక్తాభిషేకంపై మండిపడ్డారు. రోడ్లపైకి వచ్చి కత్తులు పట్టుకుని తిరిగితే కఠిన చర్యలు తప్పవన్నారు. రక్తాభిషేకం చేసిన వాళ్లంతా కటకటాల్లో ఉన్నారని చెప్పారు. చిన్న పిల్లలను కూడా సైకోలు, ఉన్మాదుల్లా తయారు చేస్తున్నారని హోంమంత్రి



ప్లాస్మా జాతీయ సింపోజియంలో మాట్లాడుతున్న డైరెక్టర్ సత్యనారాయణ

## పారిశ్రామిక, బయో మెడికల్ రంగాల్లో

# ప్లాస్మా సైన్స్ కీలకం

## తిరుపతి ఐఐటిలో ప్లాస్మా 40వ జాతీయ సింపోజియం

శ్రీకాళహస్తి, డిసెంబరు 28 ప్రభాతవార్త: ఫ్యూజన్ ఎనర్జీ, స్పేస్, అస్ట్రోఫిజికల్, ప్లాస్మాలు, తక్కువ ఉష్ణోగ్రత ప్లాస్మాలు, ప్లాస్మా డయాగ్నస్టిక్ మెటీరియల్ ప్రాసెసింగ్ వంటి రంగాల్లో నేడు ప్లాస్మా సైన్స్ కీలకంగా మారిందని తిరుపతి ఐఐటిలో జరుగుతున్న ప్లాస్మా 40వ జాతీయ సింపోజియంలో పలువురు వక్తలు ప్రసంగించారు. మూడు రోజుల పాటు జరిగే ఈ సింపోజియంకు తిరుపతి ఐఐటి అతిధ్యం ఇచ్చింది. ఈ నేపథ్యంలో ఆదివారం నిర్వహించిన ఆలోచనాత్మక సమావేశాలకు డైరెక్టర్ ప్రొఫెసర్ కె.ఎన్ సత్యనారాయణ అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి ఉత్కల్ యూనివర్శిటి మాజీ విసి ప్రొఫెసర్ ఎకె దాస్, ఎంటిఆర్‌డిసికి చెందిన డాక్టర్ ఎస్‌కె దత్, కాంచిపురం ఐఐటిడిఎం ప్రొఫెసర్ ఎంవి.కార్తికేయన్, నెట్‌కార్ లిమిటెడ్ డైరెక్టర్ ప్రొఫెసర్ అరుణ్ శర్మ తదితరులు ముఖ్యఅతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డైరెక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ ఇక్కడి భౌతిక శాస్త్రం, సివిల్, పర్యావరణ ఇంజనీరింగ్ విభాగం తిరుపతి ఐసర్, ప్లాస్మాసొసైటీ ఆఫ్ ఇండియా కలసి ఈ సింపోజియంను నిర్వహిస్తున్నట్లు వివరించారు. టెక్నాలజీలో ఇటీవల చోటు చేసుకుంటున్న పురోగతులు ఉద్భవిస్తున్న ధోరణులపై చర్చించటమే సింపోజియం లక్ష్యం అన్నారు. అంతర్ విభాగం పరిశోధనలు, శాస్త్రీయ నైపుణ్యాన్ని ప్రోత్స హించటానికే తిరుపతి ఐఐటి ప్రాధాన్యత ఇస్తుందని వివరించారు. భారత దేశ ప్లాస్మా పరిశోధన పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయటంలో ఇటువంటి సింపోజియంలు ఎంతో దోహదపడుతుందన్నారు. ఈ సింపోజియంలో ఆదివారం పలు అంశాలకు సంబంధించి చర్చలు జరిగాయి. అలాగే ప్యానెల్ చర్చలతో పాటు పలు పోస్టర్స్ ప్రెజంటేషన్ చర్చలు సుదీర్ఘంగా జరిగాయి. ఈ వాతావరణం విద్యాసంస్థలు, జాతీయ ప్రయోగశాలలు పరిశ్రమల మధ్య సహకారాన్ని పెంపొందించుటకు దోహద పడుతుందన్నారు.



చిత్తూరులో కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ ఉత్సవంలో నాయకులు, కార్యకర్తలు

# మరో స్వాతంత్ర్య సమరానికి కాంగ్రెస్ సై

## - చిత్తూరు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పోటుగారి భాస్కర్

చిత్తూరు, డిసెంబర్ 28 ప్రభాతవార్త: దేశంలో కాంగ్రెస్ పార్టీ మరో స్వాతంత్ర్య సమరానికి సిద్ధం అవుతోందని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోటుగారి భాస్కర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావించి 141 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంలో ఆదివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ఆవరణలో డిసిసి అధ్యక్షులు పోటుగారి భాస్కర్ కాంగ్రెస్ పతాకంను ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు ఆయన పంచి పెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యానికి ముందు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దేశం నుండి తెల్ల దొరలను తరిమికొట్టడానికి స్వాతంత్ర్య పోరాటం చేసిందన్నారు. దేశంలో ప్రస్తుతం వున్న ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాలు, ముస్లింలకు అన్యాయం చేసి ఆదానీ, అంబానీలకు ప్రయోజనం కలిగే నిర్ణయాలు తీసుకుని సామాన్య ప్రజలకు తీరని ద్రోహం చేస్తున్నారని ఆరోపించారు. చిత్తూరు నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు టిక్కి రాయల్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే దేశంలో అభివృద్ధి జరిగిందన్నారు. కాంగ్రెస్ బీద ప్రజల వైపు నిలిచి వారి అభివృద్ధికి చిత్తశుద్ధితో పని చేసిందన్నారు. దేశంలో కాంగ్రెస్ పార్టీని మరోసారి అధికారంలోకి తీసుకురావడానికి ప్రతి నాయకుడి నుండి కార్యకర్తల వరకు పోరాటం సాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సత్యవేడులో రేషన్ దందా

## సరిహద్దు దాటుతున్న రేషన్ బియ్యం

సత్యవేడు (చిత్తూరు జిల్లా), డిసెంబరు 28 ప్రభాతవార్త: విజిలెన్స్ దాడులు... మూడు చోట్ల పోలీసుల మెరుపు దాడులు... బియ్యం స్వాధీనం... వాహనాలు సీజ్... ఇది గత కొంత కాలంగా పేదోడికి ఇంటికి చేరాల్సిన ప్రభుత్వ సబ్సిడీ బియ్యం విషయంలో అధికారుల స్పందన. అయినా మళ్లీ బియ్యం అక్రమ రవాణా మాఫియా విజృంభణ సత్యవేడులో మొదలైంది. తమిళనాడుకు సరిహద్దులో సత్యవేడు ఉండడం వల్ల ఇటు తమిళనాడు, ఆంధ్ర రాష్ట్రాల సబ్సిడీ బియ్యాన్ని కొనుగోలు చేసి శ్రీకాళహస్తి, పలమనేరు ప్రాంతాలకు తరలించి అక్కడ బియ్యాన్ని పోలీసు చేసి ఏకంగా 25 కేజీల బస్తా బియ్యం సుమారు 1300 రూపాయలు విక్రయిస్తున్నారు. సత్యవేడులో ఓ నలుగురు ఏకమై పోలీసులు, ఇతర అధికారులను వారు మచ్చిక చేసుకుని ఈ వ్యాపారం మూడు బస్తాలు.. ఆరు రకాల ఆదాయ వనరులుగా మార్చుకుని లబ్ధిపొందుతున్నారు. సత్యవేడు కేంద్రంగా తమిళనాడు రాష్ట్రంలోని ఊత్తుకోట, గుమ్మిడిపూండి, మాధరపాకం, ఎగుమదురె, పాలవాకం, అచ్చిమనాయుడు కండ్రిగ, ఎన్‌ఎం కండ్రిగ ప్రాంతాలు నుంచి అక్కడ తమిళనాడు ప్రభుత్వం పేదలకు ఉచితంగా సరఫరా చేసేప్పుడు బియ్యాన్ని కేజీ 5 నుంచి 10 రూపాయల చొప్పున ఇక్కడికి తీసుకుని వచ్చి నిల్వ చేసుకుంటున్నారు.

### పట్టించుకుంటే ఒట్టు... అక్రమార్కుల కనికట్టు....

సత్యవేడు నియోజకవర్గంలోని సత్యవేడు, నాగలాపురం, పిచ్చాటూరు మండలాల నుంచి మన రాష్ట్ర ప్రభుత్వ సబ్సిడీ బియ్యాన్ని సత్యవేడుకు చేరవేసుకుంటారు. ఇక్కడ ప్రభుత్వం ఇంటి పరిసరాలకే టెంపోల ద్వారా కొన్ని సందర్భాల్లోను, డీలర్లు వద్ద కొన్ని సందర్భాల్లో ఉచిత, కేజీ రూపాయి చొప్పున బియ్యాన్ని అందిస్తున్నారు. రెవెన్యూ అధికారులు పూర్తిగా ప్రజా పంపిణీ వ్యవస్థపై పర్యవేక్షణ మరచిపోవడంతో ఈ అక్రమ రవాణా మాఫియాకు అడ్డు అదుపు లేకుండా పోతుంది. క్షేత్ర స్థాయిలో ఏడాది కాలంగా ఏ ఒక్క తహసీల్దార్ ఏ వీధికి కానీ, గ్రామానికి కాని వెళ్లి బియ్యం అందిందా.. లేదా.... అని ప్రశ్నించిన దాఖలాలు లేవు. దాంతో ఏకంగా డీలర్లు నుంచి 4.6 రూపాయల చొప్పున బియ్యాన్ని కొనుగోలు చేసుకుంటున్నారు. తమిళనాడు, ఆంధ్ర రాష్ట్రాల నుంచి సేకరించిన బియ్యాన్ని సత్యవేడులోని జూనియర్ కళాశాల ఎదురుగా ఉన్న మంచినీటి ట్యాంకు సమీపంలో కొందరి ఇళ్ళలో ఉంచి లారీ మొత్తంలో నిల్వ చేరిన వెంటనే శ్రీకాళహస్తి, పలమనేరు ప్రాంతాలకు తరలించి భారీగా ఆదాయం పొందుతున్నారు. కొందరిపై వరుస కేసులు నమోదు అవుతున్నా ప్రయోజనం లేకపోతుంది. అటు కోర్టుకు వెళ్లామా... బెయిల్‌పై వచ్చి వెంటనే మరో ఇంటికి గోడౌన్‌గా మార్చి తమ కార్యకలాపాలు సాగిస్తున్నారు. మొత్తం మీద పేదోడి సర్కారు సబ్సిడీ బియ్యం అక్రమార్కులకు సిరులు కురిపిస్తున్నా అధికార యంత్రాంగం ప్రేక్ష పాత్ర వహించడం ఆలోచించాల్సి ఉంది.

29-12P▯g7exHMNWJQE.qxd:29-12P▯g7exHMNWJQE.qxd 1/1/02 7:10 AM Page 1



# నరసాపురం లేస్.. ప్రస్తావన గర్వకారణం

## - మన్‌కీ బాత్‌లో కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్




నరసాపురం, డిసెంబరు 28 ప్రభాతవార్త:మన్ కీ బాత్ 129వ ఎపిసోడ్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన నరసాపురం లేస్ పరిశ్రమ, లేస్ పని చేసే మహిళల గురించి గర్వంగా ప్రస్తావించడం మన జిల్లాకు ఎంతో గర్వకారణమని కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, భూపతిరాజు శ్రీనివాస వర్మ, రాష్ట్ర మంత్రులు పయ్యావుల కేశవ్, నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. ప్రధాని మోడీ తన ప్రసంగంలో నరసాపురం మహిళలు తమ చేతివృత్తి ద్వారా తయారు చేసే లేస్ ఉత్పత్తులు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. ఇది లోకల్ ఫర్ వోకల్ అనే నినాదానికి ఒక చక్కని ఉదాహరణ అని కొనియాడారు. 250 గ్రామాలలో లక్షలాది మంది గ్రామీణ మహిళలు ఈ కళ ద్వారా స్వయం ఉపాధి పొందుతూ, ఆర్థికంగా ఎదగడం పట్ల ప్రధాని ప్రశంసలు కురిపించారు. మహిళలు ఇలాంటి పురాతన కళలను కాపాడుకుంటూ వృత్తిలో రాణించడం దేశానికి గర్వకారణమని చెప్పారు. ఇక్కడ తయారైన 500 రకాల క్రోచెట్ లేస్ ఉత్పత్తులు విదేశాలకు కూడా ఎగుమతి అవుతున్నాయని, ఇది భారతీయ సంస్కృతి, నైపుణ్యాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకువెళ్తోందని ప్రధాని పేర్కొన్నారు. నరసాపురం లేస్ పరిశ్రమకు ఇటీవల జిఐ ట్యాగ్ కూడా లభించిన నేపథ్యంలో, ప్రధాని ప్రసంగంలో నరసాపురం లేస్ మహిళల కోసం ప్రస్తావించడం స్థానికలో కొత్త ఉత్సాహాన్ని నింపింది. నరసాపురం లెస్ అభివృద్ధికి గత సంవత్సర కాలంగా పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఎంతో కృషి చేశారు. పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం మండలం పెద్దమైన వానిలంక గ్రామంలో పలు కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేసిన కేంద్ర మంత్రి నిర్మల సీతారామన్ మనకి బాత్ కార్యక్రమాన్ని స్వయంగా వీక్షి ంచారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమ శాఖ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు, పశ్చిమగోదావరి జిల్లా ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు, పాల్గొన్నారు.

# పోలవరం ప్రాజెక్టుకు పొట్టి శ్రీరాములు పేరు సమర్థనీయం

**● ఎమ్మెల్సీ కె.నాగబాబు ● పెనుగొండ సుబ్బారాయుడు ఆధ్వర్యంలో జనసేనలో భారీగా ఆర్యవైశ్యులుచేరిక**



విజయవాడ, డిసెంబరు 28 ప్రభాతవార్త ప్రతినిధి: తెలుగు మాట్లాడే వారిని చులకనగా చూస్తున్న కాలంలో వారి కోసం ప్రత్యేక రాష్ట్రం కావాలి అని ఆమరణ నిరాహార దీక్ష చేసి త్యాగధనుడు ఎమ్మెల్సీ, జనసేన ప్రధాన కార్యదర్శి కె.నాగబాబు అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణకు కీలక భూమిక పోషించిన అమరజీవి పొట్టి శ్రీరాములు జీవితం అనేకమందికి ఆదర్శంగా నిలుస్తుందన్నారు. అలాంటి మహానుభావుడు పేరు పోలవరం ప్రాజెక్టుకు పెట్టి ఆయనను గౌరవించుకోవాలని జనసేన అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చేసిన సూచనను బలంగా సమర్థిస్తున్నట్లు స్పష్టం చేశారు. ఆదివారం, మంగళగిరిలోని సీకే కన్వెన్షన్ సెంటర్ లో జెఎస్పీనేత ప్రముఖ చార్టర్డ్ అకౌంటెంట్ పెనుగొండ సుబ్బారాయుడు ఆధ్వర్యంలో పలువురు ఆర్య వైశ్యులు జనసేన పార్టీలో చేరారు. వారిని శాసన మండలిలో ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్ కలసి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

ఈ సందర్భంగా నాగబాబు మాట్లాడుతూ ఆర్యవైశ్యులు అనగానే ప్రథమంగా గుర్తుకొచ్చేది అమరజీవి పొట్టి శ్రీరాములు, నెల్లూరులో డిగ్రీ విద్యనభ్యసిస్తున్నప్పుడు కళాశాలలో పొట్టి శ్రీరాములు విగ్రహం ఉండేది, ప్రతి రోజూ ఆయనకు నమస్కరించి తరగతి గదిలో అడుగుపెట్టేవాళ్ళం. హిస్టరీ విద్యార్థిగా అమరజీవి గురించి చదివి ఆయన జీవన విధానం గురించి తెలుసుకున్నాం. ఆయన జీవితం అనేకమందికి ఆదర్శంగా నిలుస్తుంది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరవాత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పంచాయతీ రాజ్ వ్యవస్థ బలోపేతం కోసం, గ్రామాల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నారు. గతంలో ప్రభుత్వ పథకాలకు, ప్రాజెక్టులకు రాజకీయ నాయకుల పేర్లుపెట్టే ఆనవాయితీని తోసిపుచ్చి గోదావరి జిల్లాలకు శుద్ధి చేసిన మంచి నీరు అందించే నీటి ప్రాజెక్టుకు అమరజీవి పొట్టి శ్రీరాములు పేరు పెట్టి ఆయన త్యాగాలను భవిష్యత్ తరాలు కూడా చెప్పుకొనేలా చేశారు" అన్నారు.

# జనసేన పార్టీ మూల సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేయాలి

**● శాసన మండలిలో ప్రభుత్వ విప్, జెఎస్పీ నేత పిడుగు హరిప్రసాద్**



విజయవాడ, డిసెంబరు 28 ప్రభాతవార్త ప్రతినిధి: జనసేన ప్రాంతీయ పార్టీ అయినప్పటికి, జాతీయవాదం పనిచేయాలన్నదే పార్టీ అధినేత ఆదేశమని శాసన మండలిలో. ప్రభుత్వ విప్, జెఎస్పీ నేత పిడుగు హరిప్రసాద్ అన్నారు. పార్టీలో పలువురు ఇతర పార్టీల నుంచి ఆర్యవైశ్య సంఘాల నుంచి చేరిన సందర్భంలో హరిప్రసాద్ మాట్లాడుతూ ప్రజా సేవే పరమావధిగా బతికే అతికొద్ది మంది నాయకుల్లో పవన్ కల్యాణ్ ముందు వరుసలో ఉంటారు. మహోన్నత ఆశయాలు కలిగిన పవన్ కళ్యాణ్ జనసేన పార్టీని స్థాపించి 14 ఏళ్లుగా ఎన్నో ఒడిదుడుకులు, ఆటుపోట్లు ఎదుర్కోవడం నేను స్వయంగా చూశాను. కూటమి ఏర్పాటు చేసి పార్టీని ప్రభుత్వంలోకి తీసుకురావడానికి చాలా కష్టపడ్డారు. ఈ ప్రయాణంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నారు. సప్తాశ్వాలు, సప్తరుషులు, సప్తగిరులకు ఎంత విశిష్టత ఉందో జనసేన మూల సిద్ధాంతాలకు అంతటి విశిష్టత ఉంది. ఈ సూత్రాల ఆధారంగా జనసేన ముందుకు వెళ్తుంది. పార్టీలో కొత్తగా చేరిన వారు ఆ మూల సూత్రాలను అర్థం చేసుకుని ముందుకు వెళ్లాలి" అన్నారు. కొత్తగా పార్టీలో చేరుతున్న వారితో పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పని చేస్తామని ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పోరేషన్ ఛైర్మన్ కళ్యాణం శివశ్రీనివాస్, ఆంధ్రప్రదేశ్ మెడికల్ సర్వీసెస్, ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను, మాజీ శాసన సభ్యులు కిలారి రోశయ్య, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ పంచకర్ల సందీప్, శ్రీశైలం ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యులు దేవకీ వెంకటేశ్వర్లు, పార్టీ నాయకులు గంజి చిరంజీవి, కందే రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# దుర్గమ్మవారి ఆలయంలో వేదోక్తంగా సూర్య ఆరాధన



ఇంద్రకీలాద్రి, డిసెంబరు 28 ప్రభాతవార్త: శ్రీ దుర్గమ్మవారి ఆలయంలో ఆదివారం నాడు వేదోక్తంగా సూర్యోపసన సేవను నిర్వహించారు. లోక సంక్షేమార్థం నిర్వహించిన ఈ సేవలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**దుర్గమ్మవారి సేవలో మంత్రి సంధ్యారాణి:**

దుర్గమ్మవారిని మంత్రి సంధ్యారాణి కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం దర్శించుకున్నారు. మంత్రికి ఇఒ శ్రీనా నాయక్ దుర్గమ్మవారి దర్శనం ఏర్పాటు చేసిన అనంతరం మంత్రికి దుర్గమ్మవారి చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రం అందిం చారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

# బీహార్‌లో గూడ్స్‌కు పెను ప్రమాదం



**పాట్నా, డిసెంబరు 28:** బీహార్ రాష్ట్రంలోని జాముయి జిల్లాలో తెల్వా బజార్ హాల్ట్‌వద్ద గూడ్స్ రైలు పట్టాలు తప్పడంతో రైల్వే ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగింది. ఝూఝా జసిధీ రైల్వేసెక్షన్‌లో జరిగిన ఈప్రమాదంలో సుమారు 10 వ్యాగన్లు బ్రిడ్జి సమీపంలో పడిపోయాయి. మొత్తం 34కిపైగా రైళ్లరాకపోకలకు అంతరాయం కలిగింది. ఈ వాగన్లు ట్రాక్‌పైనుంచి పక్కకు ఒరిగిపోయాయి. యుపి, బీహార్ సెక్షన్లలో రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. జసిదీనుంచి ఝూఝాకు గూడ్స్ రైలు ప్రయాణిస్తోంది. భారీ శబ్దంతో ఒక్కసారిగా వ్యాగన్లు పట్టాలు తప్పిపోయాయి. ఈ రైలులో సిమెంట్ బస్తాలు రవాణా అవుతున్నాయి. వంతెనపైనా, పరిసరాల్లో ఈ బస్తాలన్నీ చెల్లాచెదురుగా పడిపోయాయి. ఈ ప్రమాదంతో అనేక ప్యాసింజర్‌రైళ్లు, కియుల్‌జసిద్ధి రైల్వే సెక్షన్ మధ్యలో పలు స్టేషన్లలో నిలిచిపోయాయి. అయితేఎలాంటిప్రాణాపాయం జరిగినట్లు సమాచారం లేదని అధికారులు తెలిపారు. వంతెనపై రైలు బోగీలను తప్పించి ట్రాఫిక్‌పునరుద్ధరణ చేపట్టినట్లు తూర్పురైల్వే అధికారులు తెలిపారు. పనులు పూర్తయ్యేంతవరకూ రైళ్లను ఇతర మార్గాలమీదుగా మళ్లిస్తున్నట్లు తెలిపారు. ఝూఝా స్టేషన్‌నుంచి మాత్రం నిర్ణీత మార్గంలోనే నడుస్తాయని చెప్పారు. అసన్‌సోల్,మధుపూర్, ఝూఝా స్టేషన్లనుంచి రిలీఫ్ రైళ్లను వెంటనే ఆప్రాంతానికి పంపించామన్నారు.

# మహనీయుల పోరాటాలకు వేదిక కాంగ్రెస్ పార్టీ

## వ్యవస్థాపక దినోత్సవంలో ఎఐసిసి అధ్యక్షుడు ఖర్గే



**న్యూఢిల్లీ, డిసెంబరు 28:** అఖిలభారత కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం కేంద్ర కార్యాలయంలో పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి స్వాతంత్ర్య పోరాటంలో అమరులైన నాయకులకు ఘననివాళి అర్పించారు. ఎందరో మహనీయుల త్యాగాలతో మనం స్వాతంత్ర్యం సమకూర్చుకోగలిగామని ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్‌ఖర్గే ఈసందర్భంగా పేర్కొన్నారు. పార్టీ 140వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా పార్టీ సిద్ధాంతాలు, కార్యాచరణను మరింతగా మనం ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య పోరాటంలో అనేకమంది కార్యకర్తలు ప్రాణత్యాగంచేసారని, వందలాదిమంది జైళ్లకు వెళ్లారని గుర్తుచేసారు. 1885లో స్థాపించిన పార్టీ అప్పటినుంచి భారత్‌కు గుండెకాయలా మారిందని అన్నారు. మహాత్మాగాంధీ ఇచ్చిన పిలుపుతోనే స్వాతంత్ర్య పోరాటంలోకి మహిళలు, నిరుపేదలు అన్నివర్గాలప్రజలు పాలుపంచుకున్నారని అన్నారు. ఇదే సంవత్సరం మనం రాజ్యాంగం అమలు 75 ఏళ్లరాజ్యాంగ అమలు దినోత్సవం కూడా జరుపుకున్నామన్నారు. శతాధిక వర్ష పార్టీకి ఆనాడు తొలి మహిళా అధ్యక్షురాలిగా సరోజిని నాయుడు వ్యవహరించిన అంశాన్ని గుర్తుచేసారు. హరిత విప్లవం, శ్వేత విప్లవం, ఆటోమొబైల్, ఐటి రంగాల విస్తరణ, కమ్యూనికేషన్స్ రంగంలో విప్లవం కాంగ్రెస్‌వల్లనే సాధ్యం అయిందన్నారు. యుపిఎ హయాంలో సోనియా గాంధీ నాయకత్వంలో పౌర హక్కులను బలోపేతంచేసామన్నారు. మన్మోహన్‌సింగ్ హయాంలో భారత్‌కు ప్రపంచ గుర్తింపు లభించిన అంశాన్ని గుర్తుచేసారు. కాంగ్రెస్ నిర్మించిన రాజ్యాంగ సంస్థలను 11 ఏళ్లలో ప్రస్తుత మోడీ సర్కారు నిర్వీర్యం చేస్తోందని ఆరోపించారు. దేశంలోని జల్, జంగిల్, జమీన్‌లకు ముప్పు ఏర్పడుతోందని ఆయన హెచ్చరించారు. రాజ్యాంగ విలువలను ఆర్‌ఎస్‌ఎస్ తక్కువచేస్తోందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ కాంగ్రెస్ అనేది ఒక పార్టీ మాత్రమే కాదని, దేశప్రజలకు కార్యకర్తలకు గుండెకాయ వంటిదని పేర్కొన్నారు. అణగారిన, నిరుపేదల వాణిని నిరంతరం వినిపిస్తుందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో సోనియా గాంధీ, ప్రియాంక గాంధీలతోపాటు జైరామ్‌రమేష్, పార్టీ ఎంపిలు కెసి వేణుగోపాల్, శశిథరూర్, దిగ్విజయ్‌సింగ్ వంటి ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# సీనియర్ నేషనల్ బ్యాడ్మింటన్‌లో సూర్య చరిష్మకు స్వర్ణం




**● అసాధారణ ఘనత అంటూ సిఎం చంద్రబాబు ప్రశంసలు**

**● రాష్ట్ర క్రీడాకారుల ప్రతిభకు ఇది నిదర్శనమని వెల్లడి**

**● జట్టు విభాగంలో ఎపి టీమ్‌కు తొలిసారిగా రజతం**

విజయవాడ, డిసెంబరు 28 ప్రభాతవార్త ప్రతినిధి: సీనియర్ నేషనల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో స్వర్ణ పతకం సాధించిన ఆంధ్రప్రదేశ్ షట్లర్ సూర్య చరిష్మపై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశంసల వర్షం కురిపించారు. సూర్య చరిష్మ సాధించిన విజయం అసాధారణమైన ఘనత అని, ఇది రాష్ట్ర క్రీడాకారిణుల ప్రతిభకు గొప్ప నిదర్శనమని ఆయన కొనియాడారు.

విజయవాడలోని చెన్నుపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడియంలో జరిగిన 87వ సీనియర్ నేషనల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్2025 పోటీల్లో ఈ ఘనత నమోదైంది. మహిళల సింగిల్స్ విభాగంలో అద్భుత ప్రదర్శన కనబరిచిన సూర్య చరిష్మ స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకుంది.

ఇదే టోర్నమెంట్‌లో ఆంధ్రప్రదేశ్ జట్టు కూడా చరిత్ర సృష్టించింది. తొలిసారిగా టీమ్ విభాగంలో రజత పతకం సాధించి సత్తా చాటింది. రాష్ట్ర క్రీడాకారులు జాతీయ స్థాయిలో విజయాలతో వెలిగిపోతూ రాష్ట్రానికి కీర్తి ప్రతిష్ఠలు తెస్తున్నారని చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సూర్య చరిష్మ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని సీఎం ఆకాంక్షి ంచారు. ఈ విజయాలు రాష్ట్ర క్రీడారంగానికి కొత్త ఉత్సాహాన్ని ఇస్తాయని, యువ క్రీడాకారులకు స్ఫూర్తిగా నిలుస్తాయని పేర్కొన్నారు.

**సూర్య చరిష్మను చూసి గర్వపడుతున్నా: మంత్రి లోకేష్**

ఆంధ్రప్రదేశ్‌కు ఇది చారిత్రక క్షణమని, 87వ యోనెక్స్ సన్‌రైజ్ సీనియర్ నేషనల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో స్వర్ణం గెలిచిన సూర్య చరిష్మను చూసి గర్వపడుతున్నానని ఏపీ మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. రాష్ట్రానికి మహిళల సింగిల్స్‌లో ఇదే మొట్టమొదటి జాతీయ స్వర్ణ పతకం అని ఆయన కొనియాడారు. ఇదే టోర్నీలో ఏపీ మహిళల జట్టు తొలిసారి రజతం గెలవడం కూడా గర్వకారణమని తెలిపారు. మహిళా శక్తి, పట్టుదల, సమష్టి కృషికి ఇది నిదర్శనమని, ఆంధ్ర ఆడబిడ్డలు సరికొత్త శిఖరాలను అధిరోహిస్తూ భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తున్నారని లోకేశ్ పేర్కొన్నారు.




నేషనల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పోటీలో రజత పతకం గెలుచుకున్న ఆంధ్ర జట్టు

# విజయవాడలో నేషనల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పోటీలు

**● క్రీడాకారిణి తమిరి సూర్య చరిష్మ మహిళల సింగిల్స్ టైటిల్ ● పురుషుల సింగిల్స్‌లో రిత్విక్ సంజీవి టైటిల్**

విజయవాడ. డిసెంబరు 28 ప్రభాతవార్త ప్రతినిధి: విజయవాడ వేదికగా ఆదివారం ముగిసిన సీనియర్ నేషనల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో స్థానిక క్రీడాకారిణి తమిరి సూర్య చరిష్మ మహిళల సింగిల్స్ టైటిల్‌ను గెలుచుకుంది. పురుషుల సింగిల్స్‌లో రిత్విక్ సంజీవి ఛాంపియన్‌గా నిలిచాడు. మహిళల సింగిల్స్ ఫైనల్‌లో 19 ఏళ్ల సూర్య చరిష్మ 1721, 2112, 2114తో తన్వి పత్రిపై అద్భుత విజయం సాధించింది.

తొలి గేమ్‌లో ఓడిపోయినప్పటికీ, స్థానిక క్రీడాకారిణి కావడంతో ప్రేక్షకుల నుంచి లభించిన గట్టి మద్దతుతో పుంజుకుని అద్భుతంగా పునరాగమనం చేసింది.

ఇక పురుషుల సింగిల్స్ ఫైనల్‌లో రిత్విక్ సంజీవి 2116, 2220 తేడాతో భరత్ రాఘవ్‌పై గెలుపొందాడు. ఇతర విభాగాల్లో, మహిళల డబుల్స్‌లో శిఖా గౌతమ్‌అశ్విని భట్ జోడీ, పురుషుల డబుల్స్‌లో హరిహరన్‌రుబన్ కుమార్ జంట విజేతలుగా నిలిచారు. మిక్స్‌డ్ డబుల్స్‌లో సాత్విక్ రెడ్డిరాధిక శర్మ జోడీ టైటిల్‌ను కైవసం చేసుకుంది.

# జనవరి 4న బిసి, ఓబిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం మహాసభ

విజయవాడ, డిసెంబరు 20 ప్రభాతవార్త: జనవరి 4న ఏపీ బీసీ ఓబీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం మహాసభ విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహిస్తున్నట్లు ఆల్ ఏపీ బీసీ ఓబీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుత్తుల. వీర బ్రహ్మం తెలిపారు. ఆదివారం ఆయన విజయవాడలో జరిగిన ప్రెస్మీట్లో మాట్లాడుతూ న్యూఇయర్ డైరీ, కాలండర్‌ను మంత్రి నారా లోకేష్, పలువురు మంత్రులు, పల్లా శ్రీనివాస రావు ఆవిష్కరిస్తారన్నారు. ఏపీలో బీసీ ఓబీసీ జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలని, జ్యోతిరావు పూలే రెండు వందల జయంతిని శెలవు ప్రకటించడంతోపాటు ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని ఆ కార్యక్రమ వేదికపై డిమాండ్ చేస్తామని ఈ కార్యక్రమానికి అటెండర్ స్థాయి ఉద్యోగి నుంచి డిపార్టుమెంట్ హెడ్‌ల వరకు రాష్ట్ర బీసీ ఓబీసీ ఉద్యోగులందరూ పెద్ద సంఖ్యలో హాజరు కావలన్నారు. కార్యక్రమంఒ గౌరవాధ్యక్షులు బత్తుల అప్పారావు, అసోసియేట్ ప్రెసిడెంట్ కేదారేశ్వర రావు, జనరల్ సెక్రెటరీ పక్కిభూషణరావు, కోశాధికారి వై శంకర రావు, మహిళా అధ్యక్షురాలు హేమలత, వివిధ జిల్లాల, వివిధ సంఘాల ప్రముఖ నాయకులు హాజరైనారు.

# గ్యాస్ లీక్... అగ్నికీలలు

## - వృద్ధురాలికి తీవ్ర గాయాలు
## - నెల్లూరు నగరంలో ఘటన

నెల్లూరు క్రైమ్, డిసెంబరు 28 ప్రభాతవార్త: గ్యాస్‌లీకై మంటలు వ్యాపించి వృద్ధురాలికి తీవ్రగాయాలైన ఘటన పెద్దబజారు కుమ్మరవీధిలో ఆదివారం చోటుచేసుకుంది. పోలీసుల సమాచారం మేరకు.... కుమ్మరవీధిలో షేక్ నజీనబేగం తన రెండోకుమారుడు ముత్తాహర్‌తో కలిసి ఉంటోంది. ఆదివారం కుమారుడు బయటకు వెళ్లాడు. ఆమె వంటచేసి గ్యాస్‌ను ఆపడం మర్చిపోవడంతో గ్యాస్‌లీకువుతోంది. ఈవిషయం గమనించని వృద్ధురాలు సాయంత్రం ఆమె టీ పెట్టుకునేందుకు స్టౌవ్‌వెలిగించగా మంటలు ఒక్కసారిగా చెలరేగాయి. దీంతో ఆమె కిందపడిపోయింది. మంటలు ఆమెను చుట్టుముట్టడంతో కాళ్లు, చేతులు, వీపు కాలాయి. ఈవిషయాన్ని గమనించిన స్థానికులు నజీనబేగం కుమారుడికి ఫోన్‌చేసి సమాచారం అందించారు. అనంతరం దుప్పటితో మంటలను ఆర్పి తీవ్రగాయాలైన ఆమెను చికిత్స నిమిత్తం 108సాయంతో జీజీహెచ్‌కు తరలించారు. ఈమేరకు ఆమె చిన్నబజారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# ఇక సినిమాలకు గుడ్‌బై! పూర్తికాలం రాజకీయాలకే..!!

## జననాయకన్ ఆడియో వేడుకలో విజయ్ సంచలన ప్రకటన



కౌలాలంపూర్,డిసెంబరు 28: తమిళ సూపర్‌స్టార్, దళపతి విజయ్ తన సినీ జీవితానికి ముగింపు పలుకుతున్నట్లు అధికారికంగా ప్రకటించారు. పూర్తి స్థాయి రాజకీయాలపై దృష్టి పెట్టేందుకు నటన నుంచి తప్పుకుంటున్నట్లు స్పష్టం చేశారు. మలేషియాలోని కౌలాలంపూర్‌లో ఉన్న బుకిట్ జలీల్ నేషనల్ స్టేడియంలో, దాదాపు 90,000 మంది అభిమానుల మధ్య జరిగిన జన నాయగన్ చిత్ర ఆడియో విడుదల వేడుకలో విజయ్ సంచలన ప్రకటన చేశారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ, ప్రజాసేవ కోసమే తాను ఈ కఠిన నిర్ణయం తీసుకున్నానని తెలిపారు. నా కోసం థియేటర్లలో నిలబడిన అభిమానుల కోసం, రాబోయే ముప్పయి 33 ఏళ్లు నేను నిలబడతాను. ఈ విజయ్ ఫ్యాన్స్ కోసమే నేను సినిమాను వదిలేస్తున్నానని ఆయన భావోద్వేగంగా ప్రసంగించారు. తన మూడు దశాబ్దాల సినీ ప్రయాణంలో అభిమానులు అండగా నిలిచారని, వారి రుణం తీర్చుకుంటానని అన్నారు. నేను ఇసుకతో చిన్న ఇల్లు కట్టుకుందామని సినిమాలోకి వస్తే, మీరంతా నాకు ఒక రాజమహల్ ఇచ్చారు. మీ అందరికీ నా కృతజ్ఞతలని విజయ్ పేర్కొన్నారు. హెచ్. వినోద్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న జన నాయగన్ తన 69వ మరియు చివరి చిత్రమని విజయ్ ఈ వేదికగా తేల్చిచెప్పారు. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్న ఈ సినిమా 2026 జనవరి 9న విడుదల కానుంది. విజయ్ ఈ ఏడాది ఫిబ్రవరి 2న తమిళగ వెట్రి కళగం (టివికె) పేరుతో రాజకీయ పార్టీని స్థాపించిన విషయం తెలిసిందే. 2026లో జరగబోయే తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయడమే లక్ష్యంగా ఆయన పార్టీ కార్యకలాపాలను ముమ్మరం చేశారు. ఈ ప్రకటనతో ఆయన పూర్తి సమయం రాజకీయ నేతగా మారనుండటం తమిళనాడు రాజకీయాల్లో ఆసక్తిని రేపుతోంది.

29-12pg10.qxd:29-12pg10.qxd 1/1/02 7:22 AM Page 1



# టెన్నిస్ టోర్నమెంట్‌లో వైదేహికి టైటిల్

## అంకిత-వైష్ణవి జోడీకి డబుల్స్ టైటిల్

**న్యూఢిల్లీ:** డబ్ల్యూ35 షోలాపూర్ 2025 టెన్నిస్ టోర్నమెంట్‌లో వైదేహి చౌదరి మహిళల సింగిల్స్ టైటిల్‌ను గెలుచుకుంది. అలాగూ మహిళల డబుల్స్ విభాగంఒలో అంకిత-వైష్ణవి జోడీ డబుల్స్ టైటిల్‌ను సాధించింది. ఆదివారం మహారాష్ట్రలో జరిగిన ఈ టెన్నిస్ టోర్నీలో భారత స్టార్ టెన్నిస్ క్రీడాకారిణి వైదేహిచౌదరి మహిళల సింగిల్స్ టైటిల్‌ను గెలుచుకుంది.






టోర్నమెంట్‌లో ఆరో సీడ్‌లో ఉన్న 25 ఏళ్ల ఈ క్రీడాకారిణి, మూడు సెట్ల హోరాహోరీ పోరు తర్వాత ఫైనల్‌లో జపాన్‌కు చెందిన దిగువ ర్యాంక్‌లో ఉన్న మిచికా ఒజెకిని 3-6, 6-3, 6-4 తేడాతో ఓడించింది. ఇది వైదేహి కెరీర్‌లో నాల్గవ ఐటీఎఫ్ సింగిల్స్ టైటిల్. అంతకు ముందు, ఆమె సెమీఫైనల్స్‌లో జాతీయ ఛాంపియన్ వైష్ణవి అడ్కర్‌ను ఓడించి ఫైనల్‌లో స్థానం సంపాదించుకుంది, ఓజెకి తన సెమీస్‌లో రెండవ సీడ్ శ్రీవల్లి భమిడిపాటిని ఓడించింది. గత ఏడాది జూన్ లో చైనీస్ తైపీలో జరిగిన జూ35 తైపీ ఫార్మోసా కప్ టైటిల్‌ను ఆమె గెలుచుకున్న తర్వాత మొదటిది. మరోపక్క సెమీఫైనల్స్ లో ఓడిపోయిన వైష్ణవి డబుల్స్ లో బలంగా పుంజుకుంది. అనుభవజ్ఞురాలైన అంకితా రైనాతో కలిసి మహిళల డబుల్స్ టైటిల్ ను గెలుచుకుంది. సూపర్‌టైబ్రేక్‌ల తర్వాత ఫైనల్‌లో ఇండోరష్యన్ జంట జీల్ దేశాయ్-ఎలినా నెప్లీని 4-6, 7-5, 10-6 తేడాతో ఓడించి టైటిల్‌ను సాధించింది. 21 ఏళ్ల వైష్ణవికి ఇది తొలి సీనియర్ అంతర్జాతీయ టైటిల్ కాగా, 32 ఏళ్ల అంకిత తన 33వ డబుల్స్ టైటిల్‌ను (2025లో నాల్గవది) గెలుచుకుంది.

## దక్షిణాఫ్రికా టి20 లీగ్‌లో..

# సన్‌రైజర్స్ ఘన విజయం

## 42 రన్స్‌కే కుప్పకూలిన రాయల్స్

**న్యూఢిల్లీ:** దక్షిణాఫ్రికా టీ20 లీగ్ 2025-26 సీజన్‌ను సన్‌రైజర్స్ హైదరాబాద్ అనుబంధ సంస్థ సన్‌రైజర్స్ ఈస్టర్న్ కేప్ ఘనంగా ప్రారంభించింది. ఈ టోర్నీలో భాగంగా బోలాండ్ పార్క్ వేదికగా పార్ల్ యారల్స్‌లో జరిగిన మ్యాచ్‌లో సన్‌రైజర్స్ 137 పరుగుల భారీ తేడాతో ఘన విజయం సాధించింది. 187 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన పార్ల్ రాయల్స్ 11.5 ఓవర్లలో కేవలం 42 పరుగులకే కుప్పకూలింది.



ఒక్కరంటే ఒక్కరు కూడా పట్టుమని పది నిముషాల కూడా క్రీజులో నిలవలేకపోయారు. మొత్తం తొమ్మిది మంది బ్యాటర్లు సింగిల్ డిజిట్ స్కోర్‌కే పరిమితమయ్యారు. కెప్టెన్ మిల్లర్ (7) కూడా ఏ మాత్రం ప్రభావం చూపలేకపోయాడు. సన్‌రైజర్స్ స్పీడ్ స్టార్ అన్రిచ్ నోర్జే 4 వికెట్లు పడగొట్టి ప్రత్యర్థి పతనాన్ని శాసించాడు. అతడితో పాటు, ఆడమ్ మిల్నే, తరించు రత్నాయకే తలా రెండు వికెట్లు సాధించారు. అంతకు ముందు టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన సన్ రైజర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లు నష్టానిక 186 పరుగుల భారీ స్కోర్ సాధించింది. జోర్డాన్ హెర్మన్ (5 ఫోర్లు, 4 సిక్స్‌లతో 62) టాప్ స్కోరర్‌గా నిలవగా, క్వింటన్ డికాక్ (42) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. కాగా ఈ మ్యాచ్‌లో 49 పరుగులకే ఆలౌట్ అయిన పార్ల్ రాయల్స్ అత్యంత చెత్త రికార్డును తమ పేరిట లిచంచుకుంది. సౌతాఫ్రికా టీ20 లీగ్ చరిత్రలోనే అత్యల్ప స్కోరు నమోదు చేసిన జట్టుగా లిచంచుకుంది. ఇంతకు ముందు ఈ రికార్డు ప్రిటోరియా క్యాపిటల్స్ (520 పేరిట ఉండేది. తాజా మ్యాచ్‌తో ప్రిటోరియాను రాయల్స్ అధిగమించింది.




## షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో

# తిలోత్తమకు స్వర్ణం

**న్యూఢిల్లీ:** జాతీయ షూటింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలలో మహిళల 50 మీటర్ల రైఫిల్ 3 పొజిషన్స్ ఫైనల్‌లో తిలోత్తమ సేన్ అద్భుతమైన ప్రదర్శనతో బంగారు పతకాన్ని గెలుచుకుంది. ఆమె 466.9 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచింది. కర్ణాటక షూటర్ ఫైనల్ పోటీలో ముందంజలో నిలిచింది. కేరళకు చెందిన విదర్స్ కె. వినోద్ 462.9 పాయింట్లతో రజతాన్ని సాధించగా, రైల్వేస్‌కు చెందిన అయోనికా పాల్ 451.8 పాయింట్లతో కాంస్య పతకం సాధించింది. అంతకుముందు, తిలోత్తమ 591-29+తో అర్హత రౌండ్‌లో అగ్రస్థానంలో నిలువగా, విదర్స 589-29+తో రెండవ స్థానంలో, కర్ణాటకకు చెందిన అనుష్క హెచ్ థోకూర్ 588-33+తో అర్హత రౌండ్‌లో మూడవ స్థానంలో నిలిచింది. ఫైనల్లో, అనుష్క 441.2 పాయింట్లతో నాల్గవ స్థానంలో నిలిచి పతకాన్ని తృటిలో కోల్పోయింది. జూనియర్ మహిళల 50 మీటర్ల రైఫిల్ 3పి టీమ్ ఈవెంట్‌లో ఆర్మీకి చెందిన రీతుపర్ణ సతీష్ దేశ్‌ముఖ్ ఫైనల్‌లో 458.6తో బంగారు పతకాన్ని గెలుచుకుంది. క్వాలిఫికేషన్‌లో నాల్గవ స్థానం నుండి రీతుపర్ణ 584-31+తో ఎగబాకి, ఫైనల్‌లో గరిష్ట స్థాయికి చేరుకుంది. హర్యానాకు చెందిన నిశ్చల్ బలమైన సవాలును ఎదుర్కొన్నప్పటికీ 0.5 పాయింట్లు వెనుకబడి 458.1తో రజతాన్ని, కర్ణాటకకు చెందిన అనుష్క హెచ్ థోకూర్ 447.6తో కాంస్యం సాధించింది. సీనియర్ మహిళల 50 మీటర్ల రైఫిల్ 3పి టీమ్ ఈవెంట్‌లో రాజస్థాన్ జట్టు మణిని కౌశిక్, స్వీటీ చౌదరి, మోనికా జఖర్ 1751 పాయింట్లతో బంగారు పతకాన్ని గెలుచుకుంది. ఆశి చౌక్సే, శ్రీవల్లి శ్రీవాస్తవ, నూపుర్ కుమ్రావత్ సంయుక్తంగా రాణించడంతో మధ్యప్రదేశ్ 1750 పాయింట్లతో రజత పతకాన్ని గెలుచుకుంది. హర్యానా జట్టు స్వాతి, ఆకృతి దహియా, నిశ్చల్ లు ప్రాతినిధ్యం వహించిన మొత్తం 1750 పాయింట్లతో కాంస్య పతకాన్ని గెలుచుకుంది.

# వన్డేల్లో టాప్ 5 ఇన్నింగ్స్

## భారత్ బ్యాట్స్‌మన్ల అద్భుత ప్రదర్శన




**న్యూఢిల్లీ:** 2025లో టీమ్ ఇండియా వన్డేల్లో అద్భుతాలను సృష్టించింది. మెన్ ఇన్ బ్లూ 14 మ్యాచ్‌లు ఆడి 11 మ్యాచ్‌లు గెలిచి మూడింటిలో మాత్రమే ఓడిపోయింది. దీనితో వారికి 78.57 విజయ శాతం లభించింది. ఈ ఏడాదిని ఇంగ్లాండ్‌పై 3-0 తేడాతో స్వదేశంలో సిరీస్ విజయంతో భారత్ ప్రారంభించింది. ఆ తర్వాత యుఎఇలో జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీలో వారు అజేయంగా నిలిచారు. తర్వాత ఆస్ట్రేలియాలో జరిగిన మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌ను భారత్ 2-1 తేడాతో కోల్పోయింది. అయితే, దక్షి ణాఫ్రికాపై 2-1 తేడాతో స్వదేశంలో సిరీస్ విజయంతో వారు 2025ను అత్యున్నత స్థాయిలో ముగించారు. ఈ నేపథ్యంలో ఈ ఏడాది టీం ఇండియా బ్యాట్స్‌మెన్ ఆడిన టాప్ ఐదు వన్డే ఇన్నింగ్స్‌లు తీపి గుర్తులుగా ఉండిపోయతాయి. రాంచీలో దక్షి ణాఫ్రికాతో జరిగిన వన్డేలో విరాట్ కోహ్లీ తన అద్భుతమైన ప్రతిభను ప్రదర్శించాడు. సిరీస్‌లోని మొదటి వన్డే మ్యాచ్‌లో కోహ్లీ 120 బంతుల్లో 135 పరుగులు చేశాడు. 173 నిమిషాల ఆటలో అతను 11 ఫోర్లు, 7 సిక్సర్లు బాదాడు. అలాగే సిడ్నీలో ఆస్ట్రేలియాతో జరిగిన చివరి వన్డేలో భారత్ మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ అద్భుతమైన సెంచరీతో సంవత్సరాలను వెనక్కి తిప్పాడు. లక్ష్య ఛేదనలో రోహిత్ 125 బంతుల్లో 121 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. అతను 13 ఫోర్లు, మూడు సిక్సర్లు కొట్టాడు. ఇక దక్షి ణాఫ్రికాతో జరిగిన సిరీస్‌లో యశస్వి జైస్వాల్ తన తొలి వన్డే సెంచరీని కూడా సాధించాడు. గాయపడిన శుభ్‌మాన్ గిల్ లేకపోవడంతో ఇన్నింగ్స్‌ను ప్రారంభించిన జైస్వాల్, విశాఖపట్నంలో జరిగిన నిర్ణయాత్మక మ్యాచ్‌లో మ్యాచ్ గెలిచే ఇన్నింగ్స్‌ను అందించాడు. 271 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో జైస్వాల్ 121 బంతుల్లో 116 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. అతని ఇన్నింగ్స్‌లో 12 ఫోర్లు, రెండు సిక్సర్లు ఉన్నాయి. శుభ్‌మాన్ గిల్ భారత్ తరపున 11 వన్డే మ్యాచ్‌లు ఆడాడు. 11 ఇన్నింగ్స్‌లలో, అతను 49 సగటు మరియు 88.76 స్ట్రైక్ రేట్‌తో 490 పరుగులు చేశాడు. ఈ సమయంలో 2 సెంచరీలు, మరో 2 హాఫ్ సెంచరీలు సాధించాడు. అహ్మదాబాద్‌లో జరిగిన మూడవ మరియు చివరి వన్డేలో గిల్ 102 బంతుల్లో 112 పరుగులు చేసి అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. అతని ఇన్నింగ్స్‌లో 14 ఫోర్లు, మూడు సిక్సర్లు ఉన్నాయి. కాగా రాయ్‌పూర్‌లో దక్షి ణాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో రుతురాజ్ గైక్వాడ్ తన తొలి వన్డే సెంచరీ సాధించాడు. శ్రేయాస్ అయ్యర్ గాయం కారణంగా అవుట్ కావడంతో అతను ఈ మ్యాచ్‌లో నాలుగో స్థానంలో బ్యాటింగ్ చేశాడు.
దక్షి ణాఫ్రికా టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకున్న తర్వాత, భారత్ మొదటి 10 ఓవర్లలోనే ఇద్దరు ఓపెనర్లను కోల్పోయింది. ఆ తర్వాత గైక్వాడ్ బలమైన ఎదురుదాడిని ప్రారంభించి కేవలం 83 బంతుల్లో 105 పరుగులు చేసి 12 ఫోర్లు, 2 సిక్సర్లతో రాణించాడు.

## వరల్డ్ రాపిడ్ ఛాంపియన్‌షిప్..

# అగ్రస్థానానికి హంపి

## అర్జున్, గుకేష్ తొలి ఓటమి

**న్యూఢిల్లీ:** వరల్డ్ రాపిడ్ ఛాంపియన్‌షిప్ 2025లో వరుసగా మూడు విజయాలు సాధించిన తర్వాత భారత్ గ్రాండ్ మాస్టర్ కోనేరు హంపి అగ్రస్థానానికి చేరుకుంది. ఇదే సమయంలో భారత్ గ్రాండ్ మాస్టర్లు ఎరిగైసి అర్జున్, దొమ్మరాజు గుకేష్‌లు తొలి ఓటమిని ఎదుర్కొన్నారు. దోహాలో జరిగిన ఛాంపియన్‌షిప్ టోర్నీ మహిళల విభాగంలో డిఫెండింగ్ ఛాంపియన్ హంపి మొదటి రోజు నెమ్మదిగా ఆడిన హంపి తర్వాత వరుసగా మూడు విజయాలను నమోదు చేసింది. ఆ తర్వాత అలెగ్జాంద్రా గోరియాచ్కినాతో జరిగిన నాల్గవ గేమ్‌లో డ్రాగా ఆడింది. ఈ ప్రదర్శనతో ఆమె 8 ఆటల్లో 6.5 పాయింట్లతో అగ్రస్థానంలో ఉన్న ఝు జినర్‌తో చేరింది. అలాగే ద్రోణవల్లి హారిక



(6/8) 2వ రోజు తర్వాత అజేయంగా నిలిచింది. అయితే దివ్య దేశ్‌ముఖ్ (5.5/8) 8వ రౌండ్‌లో తన మొదటి ఓటమిని ఎదుర్కొంది. ఇక ఓపెన్ విభాగంలో అర్జున్-గుకేష్ వరుసగా ఆరవ, తొమ్మిదవ రౌండ్లలో తమ తొలి ఓటమిని ఎదుర్కొన్నారు. అర్జున్ రష్యాకు చెందిన వ్లాడిస్లావ్ ఆర్టెమియేవ్ చేతిలో తెల్లటి పావులతో ఓడిపోయాడు. గుకేష్ ఉజ్బెకిస్తాన్‌కు చెందిన నోడిర్బెక్ అబ్దుసత్తోరోవ్ చేతిలో తలవంచాడు. వారిద్దరూ ఇప్పుడు 9 ఆటల్లో 6.5 పాయింట్లను కలిగి ఉన్నారు. అలాగే భారత్‌కు చెందిన గ్రాండ్ మాస్టర్లు నిహాల్ సరిన్, రమేష్‌బాబు ప్రజ్ఞానంద, ప్రణవ్ ఆనంద్ 9 ఆటల్లో 6 పాయింట్లు సాధించారు.

# వాణిజ్యం




## టాప్ ఏడు కంపెనీల్లో రూ.35,439.56 కోట్లు పతనం

### మార్కెట్ విలువల్లో టాప్ హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్

**ముంబయి, డిసెంబరు 28:** భారత్‌లోని టాప్ పది కంపెనీల్లో ఏడు కంపెనీల మార్కెట్ విలువలు రూ.35,439.56 కోట్లు క్షీణించాయి. వీటిలో బజాజ్ ఫైనాన్స్ సింహ భాగంలో ఉంది. మార్కెట్ విలువలు బజాజ్‌ఫైనాన్స్‌పరంగా రూ.5102.43 కోట్లు క్షీణించి రూ.6,22,124.01 కోట్లకు చేరింది. టాప్ పది జాబితాలో భారతీయ స్టేట్‌బ్యాంకు భారీ నష్టం చవిచూసింది. మార్కెట్ విలువలు రూ.12,692.1 కోటు క్షీణించి రూ.8,92,046.88 కోట్లకు చేరింది. ఇతర సంస్థలు లార్సెన్ అండ్ టూబ్రో మార్కెట్ విలువలు రూ.4002.94 కోట్లు క్షీణించి రూ.5,56,436.22కోట్లకు చేరితే ఐసిఐసిఐబ్యాంకు రూ.2571.39 కోట్లుక్షీణించి రూ.9,65,669.15కోట్లకు చేరినట్లు తేలింది.జీవితబీమా సంస్థ కూడా రూ.1802.62 కోట్లు క్షీణించి రూ.5,37,403.43కోట్లకు చేరితే టిసిఎస్ రూ.1013.07 కోట్లు క్షీణించి 11,86,660.34కోట్లకు చేరుకుంది. ఇక హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు మాత్రం మార్కెట్ విలువలు పెంచుకోగలిగింది. రూ.10,126.81 కోట్లు పెరిగి రూ.15,26,765.44కోట్లకు చేరింది. ఇన్ఫోసిస్ రూ.6,626.62 కోట్లుపెరిగి మార్కెట్ విలువలు రూ.6,87,818.84కోట్లకు చేరినట్లుమార్కెట్ గణాంకాలు చెపుతున్నాయి. అలాగే భారతీ ఎయిర్‌టెల్ కూడా 5359.98కోట్లు పెంచుకోగలిగింది. మొత్తం మార్కెట్ విలువలు 12,00,692.32 కోట్లకు చేరాయి. వారంరోజుల్లో హెచ్చుతగ్గులు నెలకొన్నా హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, భారతి ఎయిర్‌టెల్, టిసిఎస్, ఐసిఐసిఐ బ్యాంకు, భారతీయ స్టేట్‌బ్యాంకు, ఇన్ఫోసిస్, బజాజ్ ఫైనాన్స్, ఎల్‌అండ్‌టి, ఎల్‌ఐసి సంస్థలు వరుసస్థానాల్లో నిలిచాయి.

# రియాల్టీ రంగానికి 3.5 బిలియన్ డాలర్ల పెట్టుబడులు

## నైట్‌ఫ్రాంక్ సర్వే నివేదిక వెల్లడి

**ముంబయి, డిసెంబరు 28:** భారత రియల్‌ఎస్టేట్‌రంగంలో ప్రైవేటు ఈక్విటీ పెట్టుబడులు ఈ ఏడాది ఇప్పటివరకూ 3.5 బిలియన్ డాలర్లుగా ఉన్నట్లు నైట్‌ఫ్రాంక్ నివేదిక స్పష్టంచేసింది. దీనితో రియల్ ఎస్టేట్‌రంగంపై ఇన్వెస్టర్ల ఆసక్తి స్థిరంగా ఉందని, తక్కువ రిస్క్, స్థిరమైన రాబడులు వస్తుండటంతో ఇన్వెస్టర్లు రియాల్టీవైపు మొగ్గుచూపిస్తున్నట్లు నైట్‌ఫ్రాంక్ విశ్లేషించింది. ప్రైవేటు ఈక్విటీ ఇన్వెస్ట్‌మెంట్స్ ఇన్ ఇండియా హెచ్2 2025 అన్న శీర్షికన పొందుపరిచిన నివేదికలో ప్రైవేటు పెట్టుబడులు భారీగా పెరుగుతున్నట్లు అంచనావేసింది. మొత్తం పెట్టుబడుల్లో 58శాతం ఆఫీస్ రియల్ ఎస్టేట్ వాటాగా ఉంది. మొత్తం 200 కోట్ల డాలర్లుగా ఉన్నట్లు అంచనావేసింది.రియాల్టీరంగంలో ఇన్వెస్టర్లకు నమ్మకం మరింతపెరుగుతున్నట్లు సంస్థాగత డిమాండ్‌తోపాటు లీజు స్థిరత్వం కూడా పెరుగుతూ వస్తోంది. మూడేళ్ల సగటున చూస్తే ఆఫీస్ రియాల్టీలో మరింత విస్తృతం అవుతున్నాయి. ఇక రెసిడెన్షియల్ రియల్‌ఎస్టేట్ రంగంలో రెండో అతిపెద్ద వాటాతో ఉంది. ప్రైవేటు ఈక్విటీ పెట్టుబడులు 17శాతంగా ఉన్నట్లు తేల్చింది. ఇన్వెస్టర్లు ఎక్కువగా నిర్మాణం పూర్తిచేసిన, రుణ ఆధారిత డీల్స్‌వైపు ఆసక్తి పెంచుతున్నారు. ఇన్వెస్టర్ల ఫోకస్ కూడా రిటర్నులు, పెట్టుబడులకు రక్షణ ఉండేటట్లు చూసుకుంటున్నారు. తక్కువ రిస్క్ ఉన్న ప్రాజెక్టులవైపు ఫోకస్ పెడుతున్నారు. జిడిపి వృద్ధి, ద్రవ్యోల్బణం, వడ్డీరేట్లు వంటివి కొంత మెరుగుదలను నమోదుచేసినా పెట్టుబడులను పెంచలేకుండా ఉన్నాయి. దీనివల్ల ఇన్వెస్టర్లు ఎంపికచేసిన రంగాల్లో అప్రమత్తంగా ఉంటున్నారు. గోదాములరంగంమూడో స్థానంలో ఉంది. 15శాతం మొత్తంప్రైవేటు ఈక్విటీపెట్టుబడులు వచ్చినట్లు తెలుస్తోంది. ఇక లాజిస్టిక్స్ రంగంపరంగా కూడా స్థిరంగా ఉన్నాయి. ఈకామర్స్, ఉత్పత్తిరంగం, సరఫరా రంగాల్లో వృద్ధి ప్రైవేటు ఈక్విటీ పెట్టుబడులకు ఆసరా ఇస్తున్నాయి. మొత్తంప్రైవేటు ఈక్విటీ పెట్టుబడుల్లోనే రియాల్టీరంగం 11శాతం పెట్టుబడులను ఆకర్షించింది. హైక్వాలిటీ రిటైల్ ఆస్తులు, పటిష్టమైన పనితీరు ఉండటంతో వాటిపైనే ఎక్కువ దృష్టిసారిస్తున్నట్లు నైట్‌ఫ్రాంక్ వెల్లడించారు.







## 'శ్రేయా' రుణాల్లో బకాయిలపై

# ఆర్బీఐకి పిఎన్బీ నివేదిక

**ముంబయి, డిసెంబరు 28:** ప్రభుత్వరంగంలోనిపంజాబ్‌నేషనల్‌బ్యాంకు తమ పరంగా శ్రేయా ఎక్విప్‌మెంట్ ఫైనాన్స్, శ్రేయి ఇన్‌ఫ్రా ఫైనాన్స్‌లకు ఇచ్చిన రుణాల్లో మోసం జరిగిందని రిజర్వుబ్యాంకుకు తెలిపింది. మొత్తం రూ.2434 కోట్ల మేర మోసం జరిగినట్లు పీఎన్బీ ఆర్‌బిఐకి నివేదించింది. పంజాబ్ సింధ్‌బ్యాంకు, బ్యాంక్ ఆఫ్ బరోడా, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలు కూడా గతంలో ఈ మోసంపై ఆర్బీఐకి నివేదికలు ఇచ్చాయి. అలాగే పీఎన్బీ స్టాక్ ఎక్స్ఛేంజిల ఫైలింగ్‌లోకూడా ఈసమాచారం తెలిపింది. శ్రేయి ఎక్విప్‌మెంట్ ఫైనాన్స్‌లో రూ.1240.94 కోట్లమేర ఉన్నాయని, మిగిలిన మొత్తం 1193.06 కోట్లు శ్రేయి ఇన్‌ఫ్రా ఫైనాన్స్‌పరంగా ఉన్నట్లు వెల్లడించింది. ఈరుణాలకోసమేప్రభుత్వరంగంలో మూడో అతిపెద్ద బ్యాంకు పిఎన్బీ 100శాతం కేటాయింపులు జరిపింది.
ఈ రెండుఖాతాలు మోసాలతో ఉన్న ఖాతాలని కెపిఎంజి ఫోరెన్సిక్ ఆడిటినివేదిక కూడా ఇచ్చిందని వెల్లడించింది. అయితే కెపిఎంజినివేదికను శ్రేయి వ్యవస్థాపకుడు హేమంత్ కనోరియా సవాల్‌చేసారు. శ్రేయిగ్రూప్‌ప్రస్తుతం దివాలా ప్రక్రియలో ఉంది. 2021నుంచి కొనసాగుతున్నది. జాతీయ కంపెనీ లాట్రిబ్యునల్ కంపెనీ దివాలా ప్రక్రియ ప్లాన్‌ను ఆమోదించింది. నేషనల్ అసెట్ రికన్‌స్ట్రక్షన్ కంపెనీ అందించిన దివాలాప్రక్రియకు ఎన్సీఎల్టీ ఆమోదం తెలిపింది. శ్రేయా కంపెనీలు కొనుగోలుకు ఎన్ఎఆర్‌సిఎల్ బిడ్లువేసింది. రూ.32,750 కోట్లు రుణాలు చెల్లించాల్సి ఉంటుందని కూడా తేల్చారు. 2023 ఫిబ్రవరిలో కంపెనీ బిడ్ ఆమోదం లభించింది. 2024 జనవరికల్లా సమీకరణపూర్తిచేసుకోవాలి. సుమారు రూ.14,301 కోట్లు చెల్లించింది. బాసయంకర్లకు రూ.3180 కోట్లు అప్‌ఫ్రంట్‌గా చెల్లించింది. డిబెంచర్లరూపంలో రూ.8వేల కోట్లు చెల్లింపులకు కూడా కంపెనీ ముందుకువచ్చింది.




## ఫెడ్‌రిజర్వు, డాలర్ రూపీ

# కదలికలే కీలకం!

## ఈ వారంలో బిఎస్ఇ సెన్సెక్స్‌లపై ఇన్వెస్టర్ల అంచనాలు

**ముంబయి, డిసెంబరు 28:** మార్కెట్లు ఆసాంతం ఈ వారంలో కొంతమేర నీరసిస్తే వచ్చేవారంలో మాత్రం గ్లోబల్ మార్కెట్ల తీరుతెన్నులు, దేశీయ గణాంకాలు కీలకం కానున్నాయి. వీటికితోడు అమెరికా ఫెడ్ రిజర్వు సమీక్ష నిర్ణయాలు, డాలర్ రూపాయి కరెన్సీ కదలికలు, విదేశీ పెట్టుబడుల లావాదేవీలు కూడా మార్కెట్లకు దిశా నిర్దేశంచేస్తాయి. వారాంతంలో మార్కెట్లు నష్టాల్లోనే ముగిసాయి. గ్లోబల్ మార్కెట్ల పరిస్థితులు మిశ్రమంగా కనిపించడం, ఇన్వెస్టర్ల అప్రమత్తత ఒత్తిడిని మరింతపెంచాయి. వచ్చే వారంలో భారత పారిశ్రామిక ఉత్పత్తి గణాంకాలు కీలకం అవుతాయి. ఇన్వెస్టర్లు ఎక్కువగా నవంబరునెల పారిశ్రామిక ఉత్పత్తి డేటాపై దృష్టిసారిస్తారు. సోమవారం ఈ డేటా విడుదలవుతుంది. అలాగే అమెరికా ఫెడ్ రిజర్వు గణాంకాలుకూడా మార్కెట్లను ప్రభావితంచేస్తాయి. ఈనెల 31వ తేదీ ఫెడరల్ ఓపెన్ మార్కెట్ కమిటీ పాలసీ నిర్ణయాలు ఛైర్మన్‌జెరోమ్‌పావెల్ వెల్లడిస్తారు. ఫెడ్‌రిజర్వు తన వడ్డీరేట్లను 25 బేసిస్ పాయింట్లు తగ్గించి 3.75శాతానికి తీసుకువస్తుందన్న అంచనాలున్నాయి. ఫెడ్ రిజర్వు నిర్ణయాలు మెరుగుపడితే మార్కెట్లనుంచి పెట్టుబడులన్నీ అటువైపు మళ్లుతాయి. ఇక డాలర్ రూపాయి మారకం విలువలు కూడా కీలకం అవుతున్నాయి. వారాంతంలో 19 పైసలు క్షీణించి 89.90 రూపాయలకు చేరుకుంది. మార్కెట్‌లపరంగా దేశీయంగా ప్రభుత్వపరమైన విధాన నిర్ణయాలేమీ లేకపోవడంతో ట్రేడింగ్‌లో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా ఉంటారని తెలుస్తోంది. ఆర్థిక గణాంకాలు, గ్లోబల్ సంకేతాలు, విదేశీ ఫండ్‌ల రాక వంటివే ఈ వారం మార్కెట్లలో కీలకం అవుతాయి.

# భారత్ విదేశీ కరెన్సీ ఖజానా కళకళ!

## 693.32 బిలియన్ డాలర్లకు పెరిగిన నిల్వలు

**న్యూఢిల్లీ, డిసెంబరు 28:** రిజర్వుబ్యాంకులో ఉన్న భారత విదేశీ కరెన్సీ నిల్వలు 4.37 బిలియన్ డాలర్లుపెరిగి 693.32 బిలియన్ డాలర్లమేర రికార్డుస్థాయికి పెరిగాయి. అంతకుముందు వారంలో 688.95 బిలియన్ డాలర్లతోపోలిస్తే 4.37 బిలియన్ డాలర్లుపెరిగినట్లు వెల్లడించింది. గత ఏడాది సెప్టెంబరులో ఒకపర్యాయం 704.89 బిలియన్ డాలర్లమేర నిల్వలు పెరిగాయి. విదేశీ కరెన్సీ ఆస్తులపరంగాచూస్తే బంగారం, స్పెషల్‌డ్రాయింగ్ రైట్స్, ఐఎంఎఫ్ వద్ద భారత్ రిజర్వుస్థాయి వంటివి కీలకంగా పరిగణిస్తారు. ఆర్‌బిఐ విదేశీ కరెన్సీ ఆస్తులు 1.65 బిలియన్ డాలర్లుపెరిగి 559.43 బిలియన్ డాలర్లకు చేరాయి.
అదే అంతకుముందు వారంలో 557.78 బిలియన్ డాలర్లు మాత్రమే ఉన్నాయి. ఇక బంగారం పరంగాచూస్తే ఆర్బీఐ వద్ద పసిడి నిల్వలు 2.62 బిలియన్ డాలర్లు పెరిగి 110.36 బిలియన్ డాలర్లకు చేరాయి. ఇక ఐఎంఎఫ్‌వద్ద ఆర్బీఐ స్పెషల్‌డ్రాయింగ్‌రైట్స్ స్థాయి 10 మిలియన్ డాలర్లుపెరిగి 18.74 బిలియన్ డాలర్లుగా ఉంది. అదే అంతకుముందు వారంలో అయితే 18.73 బిలియన్ డాలర్లుగా ఉన్నట్లు ఆర్బీఐ



వెల్లడించింది. ఐఎంఎఫ్ వద్ద భారత్ రిజర్వుస్థాయి కూడా 96 మిలియన్ డాలర్లుపెరిగి 4.782 బిలియన్ డాలర్లుగా ఉంది. అంతకుముందు వారంలో అంటే డిసెంబరు 12తోముగిసిన వారంలో 4.686 బిలియన్ డాలర్లుగా నిలిచింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
సోమవారం 29, డిసెంబర్ 2025




గంభీరం శ్రీశరణ్య వేంకటేశ్వర స్వామి ఆలయంలో

# వైకుంఠ ఏకాదశికి ఏర్పాట్లు

విశాఖపట్నం, డిసెంబర్ 28, ప్రభాతవార్త

నగరంలోని గంభీరం వద్ద వున్న పైడా కాలేజ్ ఆవరణలో 17 సంవత్సరాలుగా భక్తులను అనుగ్రహిస్తున్న శ్రీశరణ్య వేంకటేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం అత్యంత పవిత్రమైన వైకుంఠ ఏకాదశి మహా పర్వదినం సందర్భంగా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ధర్మకర్త పైడా కృష్ణ ప్రసాద్ వివరించారు.

ఉదయం 5 గంటల నుంచి తిరుప్పావై సేవాకాలం, 7గంటల నుంచి నిరంతరంగా సంపూర్ణ స్వర్ణ కవచంలో స్వామి దర్శనం అనంతరం ఆరు రకముల ప్రసాదం వితరణ జరుగుతుందన్నారు. భక్తులు విశేషంగా పాల్గొని శ్రీ గోదా సమేత శ్రీ శరణ్య వేంకటేశ్వర స్వామి ఆశీర్వాదం పొందవలసిందిగా ఆలయ ధర్మకర్త పైడా కృష్ణ ప్రసాద్ తెలియజేశారు.

# ఏజెన్సీలో పెరిగిన చలి తీవ్రత

## సింగిల్ డిజిట్‌కు పడిపోయిన ఏజెన్సీలో ఉష్ణోగ్రత -మినుములురులో కనిష్ట ఉష్ణోగ్రత 5 డిగ్రీలు నమోదు వణుకుతున్న మన్యం ప్రజలు



పాడేరు, డిసెంబర్ 29 ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లాపాడేరు ఏజెన్సీలో అత్యల్ప ఉష్ణోగ్రతతో చలిగాలులు చలితో ప్రజలను గజగజ వణుకుతున్నారు. ఏజెన్సీలో ఎన్నడు లేని విధంగా ఉష్ణోగ్రత తగ్గిపోతూ చలి తీవ్రత ఎక్కువ కావడంతో ఏజెన్సీలో నివసిస్తున్న ప్రజలు చలికి తట్టుకోలేకపోతు న్నారు. ఈ ఏడాది ఉష్ణోగ్రత దారుణంగా పడిపోతూ సింగిల్ డిజిట్ కు అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి.ఉదయం పది గంటల వరకూ మంచు వీడకుండా చలి వేస్తూ ఉంది.మధ్యాహ్నం మూడు గంటలు నుంచే చలిగాలులు వీస్తూ చలి ప్రారంభం కావడంతో ప్రజలు జర్కీనీలు, స్వెట్టర్లు ధరిస్తూ రోజువారీ పనులు నిర్వహించుకున్నారు. పాడేరు ఏజెన్సీలో రాత్రి 11గంటల నుండి పొగ మంచు కురుస్తుండటంతో రహదారులు మంచు పొగ కమ్మేస్తుంది. దీంతో వాహన చోదకులు రోడ్డు క్లియరెన్స్ లేక ఎల్లో లైట్లు వేసు కుంటూ అప్రమత్తంగా వాహనాలు నడుపుతున్నారు. ఈ మాత్రం అజాగ్రత్తగా వాహనాలు నడిపినా ప్రమాదాలకు గురికావలసి పరిస్థి తులు ఈ సీజన్‌లో నెలకొని ఉంది.మన్యంలో చలి పెరగటంతో ఊలు బట్టలకు రగ్గులు, స్వెట్టర్లు, జర్కెనీలకు గిరాకీ పెరిగింది. ఉష్ణోగ్రత దారుణంగా పడిపోవడంతో మన్యం లో ఎక్కడ చూసినా చలి మంటలు వేసుకుంటూ ప్రజలు..పర్యాటకులు ఉపశమనం పొం దుతున్నారు. చలి తీవ్రత తో మన్యంలో సింగిల్ డిజిట్ ఉష్ణోగ్రత పడిపోవడంతో పాటు మంచు నీరు గడ్డ కట్టి ఐస్ లా మారుతు న్నాయి. ఏజెన్సీలో ఆదివారం నమోదు అయిన అత్యల్ప ఉష్ణోగ్రత వివరాలు ఈ విధంగా ఉన్నాయి. పాడేరు మండలం మినుములూరులో కన్నిష్ట 5 డిగ్రీలు ఉష్ణోగ్రత నమోదు కాగా, చింతపల్లి 8 డిగ్రీలు ఉష్ణోగ్రత నమోదు కాగా జి.మాడుగుల 7.5 డిగ్రీలు ఉష్ణోగ్రత నమోదు కాగా, ముంచంగి పుట్టు 8.1 ఉష్ణోగ్రత నమోదు కాగా పాడేరు 9.2 డిగ్రీలు ఉష్ణోగ్రత నమోదు కాగా, పెదబయలు 9.6 డిగ్రీలు ఉష్ణోగ్రత నమోదు కాగా అరకు వ్యాలీ 10.4,హుకుంపేట 10డిగ్రీలు ఉష్ణోగ్రత నమోదు కాగా కొయ్యూరు 13 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కాగాఅడ్డతీగల 15 డిగ్రీలు ఉష్ణోగ్రత నమోదు కాగా, చింతూరు 15.3 డిగ్రీలు ఉష్ణోగ్రత నమోదు కాగా మారేడిమిల్లి 11.1 డిగ్రీలు ఉష్ణోగ్రత నమోదు కాగా రాజవొమ్మంగి 13.8 డిగ్రీలు ఉష్ణోగ్రత నమోదు కాగా ఏటపాక 14.8 డిగ్రీల 10వ పేజిలో




# వైకుంఠ ఏకాదశికి ముస్తాబైన సింహగిరి





గోపాలపట్నం, డిసెంబర్ 28, ప్రభాతవార్త

30న జరగనున్న అత్యంత పవిత్రమైన 'వైకుంఠ ఏకాదశి' పర్వదినాన్ని పురస్కరించుకుని, దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవాలయం ఆధ్యా త్మిక శోభతో విరాజిల్లుతోంది. స్వామి వారి ఉత్తర ద్వార దర్శనం కోసం ఆలయ యంత్రాంగం కళ్ళు మిరుమిట్లు గొలిపేలా భారీ ఏర్పాట్లు చేస్తోంది. వైకుంఠ ఏకాదశి వేడుకల్లో భాగంగా సింహగిరిపైన అద్భుతమైన ద్వీపాలంకరణలు చేపట్టారు. భక్తులను కనువిందు చేసే విధంగా రంగురంగుల విద్యుత్ దీపాలంకరణలతో ఆలయ రాజగోపురం, ప్రాకారాలు మరియు గాలిగోపురాలు విభిన్న రంగుల విద్యుత్ కాంతులతో ధగధగలాడుతున్నాయి. రాత్రి వేళల్లో కొండపైన వెలిగిపోతున్న ఆలయం సాక్షాత్ వైకుంఠాన్ని తలపిస్తోంది. గర్భాలయం, ఉత్తర ద్వార మార్గాలను సువాసనలు వెదజల్లే స్వదేశీ పుష్పాలతో అద్భుతంగా అలంకరిస్తున్నారు. వైభవంగా ఉత్తర ద్వార దర్శనం30వ తేదీ తెల్లవారుజాము నుంచే స్వామి వారు ఉత్తర ద్వారం గుండా భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఈ అరుదైన దృశ్యాన్ని తిలకించేందుకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా క్యూ లైన్ల పొడవునా ప్రత్యేక అలంకరణలు చేశారు. ముక్కోటి ఏకాదశి నాడు స్వామి వారిని దర్శించుకోవడం వల్ల మోక్షం లభిస్తుందని భక్తుల నమ్మకం. ఈ పవిత్ర ఘడియల్లో భక్తులు క్రమశిక్షణతో స్వామి వారిని దర్శించుకుని, ఆలయ పవిత్రతను కాపాడవలసిందిగా కోరడమైనది. పెరిగిన రద్దీ దృష్ట్యా సామాన్య భక్తులకు పెద్దపీట వేస్తూ ప్రత్యేక క్యూ లైన్ల ఏర్పాటు చేశారు.

# మర్యాద పూర్వక కలయిక




10లో

## యారాడ బీచ్‌లో వస్సివా ఇండస్ట్రియల్ ఫ్యామిలీస్ పిక్నిక్

10లో

# కళాకారుల శిక్షణ కోసం భీమిలిలో భవనం

## భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు



10లో

# కిక్ బాక్సింగ్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ




10లో

# నిహారికకు ఫరెవర్ మిస్ ఇండియా 2025 కిరీటం



విశాఖపట్నం, డిసెంబర్ 28, ప్రభాతవార్త

గ్రాండ్ ఫినాలే ఫరెవర్ స్టార్ ఇండియా అవార్డ్స్ (ఎఫ్ఎస్ఐఏ) వేడుకలో నిహారిక బేతనపల్లి ఫరెవర్ మిస్ ఇండియా కిరీటం కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూఎఫ్ ఎస్ఐఏ నేషనల్ ఫినాలేలో ఫరెవర్ మిస్ టీన్, ఫరెవర్ మిస్ యూనివర్స్, ఫరెవర్ మిస్ ఇండియా ఫరెవర్ మిస్సెస్ వంటి ప్రముఖ విభాగాలలో పాల్గొనడం జరిగిందని ఫరెవర్ స్టార్ ఇండియా సీఈఓ రాజేష్ అగర్వాల్, డైరెక్టర్ జయ చౌహాన్ సారథ్యంలో ఫరెవర్ స్టార్ ఇండియా అవార్డ్స్ జీ స్టూడియోస్‌లో 21 డిసెంబర్ 2025న బ్రహ్మాండంగా నిర్వహించారన్నారు. జాతీయ స్థాయిలో నిర్వహించే ఒక అందాల పోటీ. ఈ పోటీ కొరకు సుమారు 10,000 నామినేషన్లు రావటం జరిగినది. వాటిలో 105 మంది ఫినాలేలు ఎంపిక చేయబడ్డారన్నారు. ఫరెవర్ స్టార్ ఇండియా దేశంలో శరవేగంగా అభివృద్ధి చెందుతూ, ప్రతి ఒక్కరు ఈ 10వ పేజిలో

# నేడు కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

## అర్జీలను మీ కోసం వెబ్ సైట్‌లో కూడా నమోదు చేయవచ్చు : జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్



అనకాపల్లి (కలెక్టరేట్), డిసెంబర్ 28, ప్రభాతవార్త

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని (పిజిఆర్ఎస్) సోమవారం ఉదయం 10 గంటలకు కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని కలెక్టరేట్‌తో పాటు జిల్లాలో అన్ని మండల, డివిజన్ స్థాయి కార్యాలయాల్లో సోమవారం ఉదయం 10 గంటలకు పిజిఆర్ ఎస్ కార్యక్రమం నిర్వహించి అర్జీదారుల నుండి అర్జీలు స్వీకరించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. పిజిఆర్ఎస్‌కు హాజరు కాని అర్జీదారులు మీ కోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్ వెబ్సైట్ ద్వారా అర్జీలు నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. పి.జి.ఆర్.ఎస్‌లో సమర్పించిన అర్జీల సమాచారం కోసం 1100 టోల్ ఫ్రీ నెంబర్‌కు నేరుగా కాల్ చేసి తెలుసుకోవాలని అర్జీదారులకు కలెక్టర్ సూచించారు.

# హైందవ ధర్మంతోనే గ్రామాల్లో ఆధ్యాత్మికత

## ఘనంగా సాగిన మండల హిందూ సమ్మేళనం



కొయ్యూరు, డిసెంబర్ 28, ప్రభాతవార్త

హైందవ ధర్మంతోనే గ్రామాలలో ఆధ్యాత్మికత పెంపొందించ బడు తుందని, ప్రతి ఒక్కరు సనాతన ధర్మాన్ని పాటించాలని వారాహి మాత ఉపాసకులు శ్రీ అమరానంద స్వామీజీ అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన రాజేంద్రపాలెం అల్లూరి సీతారామరాజు కళామందిరంలో మండల హిందూ సమ్మేళనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు 10వ పేజిలో

# వెలమలంతా ఒక్కటే

## ఉత్తరాంధ్ర వెలమ సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు రొంగలి





మాధవధార, డిసెంబర్ 28, ప్రభాతవార్త

మురళీనగర్, మాధవధార వెలమ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం నగరంలోని ఓ హోటల్‌లో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఉత్తరాంధ్ర వెలమ సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు రొంగలి జగన్నాథం మాట్లాడుతూ, మన వెలమలంతా ఒక్కటే అని చెప్పారు. ఈ సంఘం ద్వారా బాగా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు సహాయ సహకారాలు అందించాలని కోరారు. సంఘానికి పక్కా భవనాన్ని ఏర్పాటు చేసుకోవాలన్నారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన చొక్కాకుల వెంకటరావు మాట్లాడుతూ, మన వెలమల అందరూ ఏకతాటిపై ఉండాలని, మన మధ్య వైరుధ్యాలు ఉండకూడదన్నారు. సంఘం అభివృద్ధికు ప్రతి ఒక్కరు తోడ్పడాలని కోరారు. ఈ సమావేశానికి ఉత్తరాంధ్ర వెలమ సంక్షేమ సంఘం పూర్వ చైర్మన్ చలుమూరి అప్పల సూర్య నారాయణ, 49వ వార్డు కార్పొరేటర్ అల్లు శంకర్రావు, రొంగళి లక్ష్మీ పాల్గొ న్నారు. నూతన కార్యవర్గం.. నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. సంఘం సలహా దారులుగా చొక్కాకుల వెంకటరావు, సిహెచ్ అప్పల సూర్యనారాయణ, బోకం దేముడు, సన్యాసిరావు, 10వ పేజిలో

# గీతం పూర్వ విద్యార్థుల సమ్మేళనం

## హోమ్ కమింగ్‌లో విద్యార్థుల సందడి



విశాఖపట్నం, డిసెంబర్ 28, ప్రభాతవార్త

'హోమ్ కమింగ్' పేరిట గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఏటా నిర్వహిస్తున్న పూర్వవిద్యార్థుల సమ్మేళనం రెండు రోజులపాటు గీతం ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. దేశ విదేశాలలో నివాసం ఉంటున్న గీతం పూర్వ విద్యార్థులు ఈ ఉత్సవాలకు తరలి వచ్చారు. ఈ సమ్మేళనంలో భాగంగా విద్యార్థుల సాంకేతిక ఉత్పత్తుల ప్రదర్శన, క్రీడా సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. గీతం పూర్వ విద్యార్థుల రాకతో ఇంజనీరింగ్, ఫార్మశీ, సైన్స్, మేనేజ్‌మెంట్, దంత వైద్య విభాగాలలో అధ్యాపకులతో ముఖాముఖి కార్యక్రమాలను నిర్వహించారు. పూర్వ విద్యార్థులు తమ కుటుంబ సభ్యులతో సహ హాజరు కావడంతో గీతం ప్రాంగణంలో వినోదాన్ని పంచే స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. ఆదివారం నాడు పలు క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలతో గీతం ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా హాజరైన గీతం అధ్యక్షుడు, విశాఖ పార్లమెంట్ సభ్యుడు ఎం.శ్రీభరత్ గీతం ప్రగతిని, భవిష్య ప్రణాళికలను వివరించారు. గీతం విశ్వవిద్యాలయాన్ని ప్రపంచ శ్రేణి విద్యా సంస్థగా తీర్చిదిద్దడానికి బోధనతో పాటు 10వ పేజిలో

## నిష్పక్ష పాతంగా ప్రచురించే వార్తలకు గుర్తింపు ఆరిలోవ సీఐ మల్లేశ్వరరావు

(విశాఖ క్రైమ్- ప్రభాతవార్త)



వార్తలను ప్రతిబింబించేలా ప్రచురించే వార్తలు వలన సమాజానికి ఎంతో మేలు చేకూరుతుందని ఆరిలోవ సర్కిల్ ఇన్స్పెక్టర్ మల్లేశ్వరరావు అన్నారు. ఆదివారం ఆరిలోవ ప్రెస్ క్లబ్ లో స్మార్ట్ సిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ముద్రించిన డైరీ 2026ని ఆవిష్కరించి ఆరిలోవలో వర్కింగ్ జర్నలిస్టులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో నాలుగవ స్తంభంగా గుర్తింపు తెచ్చుకున్న పత్రికలు సమాజ హితానికి దోహదపడేలా వార్తలు ప్రచురించాలని కోరారు. స్మార్ట్ సిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బంగారు అశోక్ కుమార్ మాట్లాడుతూ విశాఖలో జర్నలిస్టులు కేవలం తమ వృత్తికే అంకితం కాకుండా సామాజిక సేవా కార్యక్రమాల్లో కూడా చురుగ్గా పాల్గొంటున్నారని అన్నారు. విలేకరుల ఆరోగ్య సంక్షేమానికి ప్రత్యేకమైన కార్యక్రమాలను తమ అసోసియేషన్ చేపట్టనున్నట్లు ఈ సమావేశంలో ప్రకటించారు. త్వరలో జర్నలిస్టులకు శిక్షణ తరగతులు, ట్రెక్కింగ్ కార్యక్రమాలను నిర్వహించడానికి ప్రణాళికలు సిద్ధం చేశామని తెలిపారు. ఆరిలోవ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పి రామారావు మాట్లాడుతూ నూతనముగా ఏర్పాటు అయిన ఆరిలోవ వర్కింగ్ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ సమాజంలో గుర్తింపు తెచ్చుకునే విధంగా సేవలు అందించాలని లక్ష్యంతో ఏర్పాటు అయ్యిందన్నారు. సీనియర్ జర్నలిస్ట్ కోటేశ్వరరావు మాట్లాడుతూ జర్నలిస్టులు వార్తల రాయడంలో మెలకువలు నేర్చుకొని మంచి వార్తా కథనాలను ప్రచురించాలని సూచించారు విశాలమైన ఆరిలోవ ప్రెస్ క్లబ్ భవంతిలో వినోదానికి, క్రీడలకు కూడా ప్రాధాన్యత కల్పిస్తే ఎంతో గుర్తింపు లభిస్తుందని సూచించారు. అనంతరం ముఖ్యఅతిథి ఆరిలోవ సర్కిల్ ఇన్స్పెక్టర్ హెచ్ మల్లేశ్వరరావును స్మార్ట్ సిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు ఆరిలోవ ప్రెస్ క్లబ్ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆరిలోవ ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు ఆర్.ఏ.పాత్రో, గౌరవ సలహాదారులు కె.కృష్ణ పాత్రో, ఆరిలోవ ప్రెస్ క్లబ్ జనరల్ సెక్రెటరీ కోట రాంబాబు, ట్రెజరర్ పి.శ్యాంసుందర్, ఉపాధ్యక్షులు కంచుమూర్తి శ్రీనివాస్, ప్రెస్ క్లబ్ సభ్యులు, స్థానిక జర్నలిస్టులు మిత్రులు పాల్గొన్నారు.

## సామాజిక సేవలో డా.కమల్ బైద్‌కు ఐకానిక్ అశోక అవార్డు!

(విశాఖపట్నం, ప్రభాతవార్త)



సామాజిక సేవా రంగంలో ఐదు దశాబ్దాలకు పైగా విశేష కృషి చేస్తున్న డా.కమల్ బైద్, ఏసీఎస్ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్‌కి ప్రతిష్ఠాత్మక ఐకానిక్ అశోక అవార్డు లభించింది. శనివారం న్యూఢిల్లీలో జరిగిన ప్రముఖ అవార్డుల కార్యక్రమంలో ఐకానిక్ పీస్ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఐకానిక్ అశోక అవార్డును విశాఖపట్నంకి చెందిన ప్రముఖ సంఘ సేవకుడు డా.కమల్ బయిద్‌కి అందజేసి ఘనంగా సత్కరించి గౌరవించారు. సభ వేదికపై వక్తలు ప్రసంగిస్తూ రోటరీ క్లబ్, వాకర్స్ ఇంటర్నేషనల్, మహావీర్ ఇంటర్నేషనల్, జైన్ శ్వేతాంబర్ తెరా పంథి సభ వంటి అనేక సేవా సంస్థల ద్వారా ప్రజారోగ్యం, విద్య, సీనియర్ సిటిజన్ సంక్షేమం, క్రీడలను ప్రోత్సహించడం, పోలియో నిర్మూలన, కోవిడ్-19 సహాయ కార్యక్రమాల్లో ఆయన సేవలు అపారం. రోటరీ క్లబ్ విశాఖ పోర్ట్ సిటీ అధ్యక్షుడిగా, రోటరీ ఇంటర్నేషనల్ జిల్లా 3020 అసిస్టెంట్ గవర్నర్‌గా వివిధ సేవలందించారు. ప్రస్తుతం వెటరన్ అథ్లెటిక్స్ అసోసియేషన్ (విశాఖపట్నం) చీఫ్ ప్యాట్రన్‌గా కొనసాగుతూ జిల్లా స్థాయి ను అంతర్జాతీయ వరకూ క్రీడాకారులుగా ఎదగడానికి వెటరన్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ట్రస్ట్ ఫర్ ఆక్స్ చెయ్యడం గర్వించదగ్గదియమన్నారు. విశాఖలో అంధ బాలికల పాఠశాల విద్యార్థుల సంక్షేమానికి లక్షలాది రూపాయలను విరాళంగా ఇస్తున్నారన్నారు. వాకర్స్ ఇంటర్నేషనల్ ట్రస్ట్‌గా కొనసాగుతూ నిస్వార్థ సేవలందిస్తున్న డా.కమల్ బైద్ కు ఈ అవార్డు లభించడం విశేషమని పలువురు కొనియాడారు. ఈ సందర్భంగా వెటరన్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ట్రస్టీలు నందూరి రామకృష్ణ, సుభోద్ కుమార్ రాజేష్, కపిల్ అగర్వాల్, డా.మంగ వరప్రసాద్, సిహెచ్.శ్రీనివాసరాజు, వాచ్ పీఠర్, వంటి పలువురు కమల్ బయిద్‌కి శుభాభినందనలు తెలిపారు.

## ట్రాఫిక్ ఎస్సైపై నేవీ అధికారి దాడి

**కేసు నమోదు చేసి...అరెస్ట్ చేసిన మల్కాపురం పోలీసులు**

గాజువాక,డిసెంబర్ 28,ప్రభాతవార్త



దేశ భద్రత బాధ్యతలు మోసే నేవీ అధికారి మద్యం మత్తులో రెచ్చిపోయి, విధుల్లో ఉన్న ట్రాఫిక్ ఎస్సైపై దాడికి పాల్పడటం విశాఖలో తీవ్ర కలకలం రేపింది. చట్టాన్ని కాపాడాల్సిన వర్గానికి చెందిన వ్యక్తే చట్టాన్ని కాలరాసిన ఘటనకు పాల్పడటం తీవ్ర విమర్శలకు దారి తీసింది. పోర్టు సబ్ డివిజన్ మల్కాపురం పోలీస్‌స్టేషన్ పరిధి షిప్ లైన్ ప్రాంతం వద్ద జీవీఎంసీ పైప్‌లైన్ పనులు కొనసాగుతుండటంతో పోలీసులు ముందస్తుగా రాకపోకలను నిలిపివేశారు. ఈ సమయంలో శనివారం తెల్లవారుజామున నేవీ లెఫ్టినెంట్ కమాండర్ రాహుల్ కృష్ణ మద్యం మత్తులో అదే మార్గం గుండా వెళ్లేందుకు ప్రయత్నించాడు. విధుల్లో ఉన్న మల్కాపురం ట్రాఫిక్ ఎస్సై శ్రీనివాస రావు అతనిని అడ్డుకుని ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా వాహనాన్ని నిలిపివేయాలని సూచించారు. అయితే మద్యం మత్తులో ఉన్న రాహుల్ పోలీసు అధికారితో దుర్భాషలాడుతూ వాగ్వాదానికి దిగాడు. మాటల దాడితో ఆగకుండా, విధుల్లో ఉన్న ఎస్సైపై భౌతిక దాడికి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. ఈ దాడిలో ఎస్సైకి స్వల్ప గాయాలైనట్లు సమాచారం. ఘటన సమాచారం అందుకున్న మల్కాపురం పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసిన పోలీసులు నేవీ అధికారిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. బాధ్యతాయుతమైన హోదాలో ఉండి మద్యం మత్తులో పోలీసులపై చేయి చేసుకోవడం క్రమశిక్షణా రాహిత్యమని పోలీసులు స్పష్టం చేశారు. ఈ ఘటనపై నగరంలో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. చట్టానికి ఎవరూ అతీతులు కాదని, హోదా ఉన్నా శిక్ష తప్పదని మల్కాపురం పోలీసులు తేల్చిచెప్పారు.

## రాజానగరంలో భోగి..సంక్రాంతి విశిష్టతపై త్రైత సిద్ధాంత ప్రచారం

గాజువాక,డిసెంబర్ 28,ప్రభాతవార్త



రాబోయే ఉత్తరాయణం, భోగి, సంక్రాంతి పండుగల ఆధ్యాత్మిక విశిష్టతను ప్రజలకు తెలియజేసే కార్యక్రమం ఆదివారం రాజానగరంలో నిర్వహించారు. త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి,ఇందూ జ్ఞాన వేదిక విశాఖపట్నం కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు రచించిన గ్రంథాల ఆధారంగా ప్రసంగించారు. భూగోళ జ్ఞానం ప్రకారం సంక్రాంతి అంటే మనిషిలోని దుర్గుణాలపై తిరుగుబాటు అని పేర్కొంటూ, భోగి మంటలు కోరికలు, కర్మబంధాలను దహనం చేయడానికి ప్రతీక అని వివరించారు. కోరికలు, కర్మలు తొలగినప్పుడే ఉత్తరాయణంలో మోక్షం, విముక్తి లభిస్తుందని తెలిపారు.కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్ దేవి, వద్ద, నాగమణి, సత్యవతి, మహాలక్ష్మి, కామేశ్వరరావు, మంగ, అప్పారావు, సరిత, మల్లేష్ పాల్గొన్నారు.

## పద్మనాభం మండలంలో జోరుగా రోడ్లకి మరమ్మత్తులు

పద్మనాభం, డిసెంబరు 28, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు మేరకు పద్మనాభం మండలం పలు గ్రామాలలో గత వర్షాలకి దెబ్బతిన్న రోడ్లకి రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు మేరకు అధికారులు జోరుగా మరమ్మత్తులు చేపడుతున్నారు. సింహాచలం, విజయనగరం రోడ్డు, పద్మనాభం, తగరపువలస రోడ్డు, కోరాడ, రెడ్డిపల్లి రోడ్లు, చిన్నాపురం రోడ్లకి జోరుగా మరమ్మత్తులు జరుగుతున్నాయి. రెండు రోజులలో ఈ మరమ్మత్తుల పనులు పూర్తి కానున్నాయని మండల అధికారులు తెలిపారు.

## పద్మనాభం మండలంలో రబీ సీజన్ పంటలకు యూరియా కొరత

పద్మనాభం, డిసెంబరు 28, ప్రభాతవార్త

మండలంలో పలు గ్రామాలలో ప్రస్తుతం రబీ సీజన్ లో వేస్తున్న పలు రకాల పంటలకు యూరియా కొరత ఏర్పడింది. దీంతో రైతులు యూరియా కోసం ఎదురు చూస్తున్నారు. గ్రామాలలో వరి, మొక్కజొన్న, చోడి పంటలతో పాటు పలు రకాల కూరగాయల పంటలు వేసారు. అయితే ఈ పంటలకి యూరియా అవసరముం దని రైతులు చెప్పారు.గత వారం రోజుల నుండి యూరియా కోసం పల్లెల నుండి పట్టణాలకు వెళ్లాల్సి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమయంలో యూరియా చెయ్యకపోతే పంటకి ఎదుగుదల ఉండదని, దీంతో తాము నష్టపోవాల్సి వస్తుందని రైతులు తెలిపారు.ఇప్పటికైనా అధికారులు,ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు స్పందించి యూరియా సరఫరాకి చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

## గాజువాకలో టూ వీలర్లపై స్పెషల్ డ్రైవ్ 25 వాహనాల సీజ్

**నిబంధనలు పాటించని వారిపై కేసులు...జరిమానాలు ట్రాఫిక్ సిఐ షేక్ హుస్సేన్**

గాజువాక,డిసెంబర్28,ప్రభాతవార్త



గాజువాక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో టూ వీలర్లపై ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నారు. నగరంలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువగా టూ వీలర్ రైడర్లు, పిలియన్ రైడర్లే ప్రాణాలు కోల్పోతుండటంతో వాటిని నియంత్రించేందుకు ఈ స్పెషల్ డ్రైవ్ చేపట్టినట్లు గాజువాక ట్రాఫిక్ సిఐ షేక్ హుస్సేన్ తెలిపారు. సిఐ షేక్ హుస్సేన్ మాట్లాడుతూ ఈ డ్రైవ్‌లో భాగంగా లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేయడం, ట్రిపుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్, సెల్‌ఫోన్‌తో వాహనం నడపడం వంటి కేసుల్లో రోడ్డుపై పట్టుబడిన టూ వీలర్లను సీజ్ చేస్తున్నట్లు వెల్లడించారు. శనివారం, ఆదివారం కలిపి మొత్తం 25కు పైగా టూ వీలర్లను సీజ్ చేసినట్లు తెలిపారు. లైసెన్స్ లేకుండా పట్టుబడిన రైడర్లు రవాణాశాఖ నుండి లెర్నర్ లైసెన్స్ తీసుకుని వచ్చి చూపించేవరకు వాహనాలను విడుదల చేయబోమని పోలీసులు స్పష్టం చేశారు. కనీసం మీ సేవ కేంద్రంలో ఎల్‌ఎల్‌ఆర్ కోసం దరఖాస్తు చేసినట్లు ఆధారం చూపించాల్సి ఉంటుందని తెలిపారు.సంవత్సరం చివరలో రోడ్డు ప్రమాదాలు పెరిగే అవకాశమున్న నేపథ్యంలో గాజువాక పరిధిలో ఈ ప్రత్యేక డ్రైవ్ కొనసాగుతుందని గాజువాక ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ షేక్ హుస్సేన్ తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు వాహనదారులు తప్పనిసరిగా పాటించాలనిలేని యెడల వారిపై కేసులు, జరిమానాలు తప్పవని సిఐ షేక్ హుస్సేన్ హెచ్చరించారు.



## ఇంపల్స్ కళాశాలలో విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

విశాఖపట్నం, డిసెంబర్ 28, ప్రభాతవార్త

ఆశీలమెట్ట దరి ఇంపల్స్ కళాశాలలో ఆదివారం విద్యార్థులకు టాలెంట్ పరీక్షల్లో విజేతలైన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ ఉదయ్ భాస్కర్ ప్రతిభా పురస్కారాలు అందజేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న డిజిఎం వైజాగ్ ఎడ్ఎం కిషోర్ పాల్గొన్నారు ఆయన మాట్లాడుతూ ముందుగా విజేతలైన విద్యార్థులకు మొదటి బహుమతి బి.విహారిక గెలుచుకున్నారు. ఆమెకు నగదు బహుమతి రూ.30 వేల అందించి ఉచితంగా భవిష్యత్తులో ఆమె చదువుకోవడానికి ఇన్స్టిట్యూట్ తరఫున అవకాశం కల్పిస్తామని తెలియజేశారు రెండవ బహుమతి బి.సందీప్‌కు 20వేల రూపాయలు అందజేశారు. మూడవ బహుమతిగా ఆర్.భవ్యశ్రీకి 10వేల రూపాయలు అందజేశారు.ఆయన స్పెషల్ బహుమతులు గెలుచుకున్న విద్యార్థులను ఘనంగా సత్కరించారు. ఇంపల్స్ ఇన్స్టిట్యూషన్స్ యాజ మాన్యం సభ్యులు నీరజ, అక్కు నాయుడు, చాందిని, విజయ్, నారాయణ, చిన్నబాబు, రవితేజ పాల్గొన్నారు.

## దివ్యాంగులు, వృద్ధులకు ప్రాధాన్యత ఇవ్వాలి..

గాజువాక,డిసెంబర్ 28,ప్రభాతవార్త



సమాజంలోని దివ్యాంగులు, వృద్ధులకు ప్రభుత్వాలు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని ఎన్ఎస్ఎస్ జిల్లా నోడల్ అధికారి ఈ.పి.ఎస్. భాగ్యలక్ష్మి అన్నారు. 61వ వార్డులోని పల్లివీధి, ప్రియదర్శిని కాలనీ, వెంకన్నపాలెంలో సెయింట్ ఆన్స్ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక సేవా శిబిరాల్లో ఆమె పాల్గొని మాట్లాడారు. పల్లివీధిలో దివ్యాంగుల సమస్యలపై సమావేశం, ప్రకాష్‌నగర్ గ్రంథాలయంలో వినియోగదారుల హక్కులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వెంకన్నపాలెంలో సామాజిక సమస్యలపై ర్యాలీ, మానవహారం, స్వచ్ఛభారత్ కార్యక్రమాలు చేపట్టారు. సెయింట్ ఆన్స్ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్లు జవహర్‌నగర్‌లో ఎయిడ్స్‌పై ర్యాలీ, ఇంటింటి ప్రచారం నిర్వహించగా, ఇందిరా కాలనీలో యోగ శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. ప్రోగ్రాం అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సృజనాత్మకతను చాటిన సాంస్కృతిక పోటీలు

విశాఖపట్నం, డిసెంబర్ 28 ప్రభాతవార్త



నగరంలోని సీతమ్మధార ఎస్ఎఫ్ఎస్ స్కూల్ ప్రాంగణంలో ఆదివారం నిర్వహించిన సాంస్కృతిక పోటీలు విద్యార్థుల సృజనాత్మకతను చాటి చెప్పాయి. త్రియంఫోరియా 2025 పేరిట నిర్వహించిన ద్వి రాష్ట్ర నృత్య, ఏకపాత్రాభినయం పోటీలు ఆద్యాంతం గ్రామీణ ఉత్సవాలు, సామాజిక పరిస్థితులకు అద్దం పట్టాయి. ప్రధానంగా విద్యార్థులు వరకట్న వేధింపులు,, రైతుల ఆత్మ హత్యలు, సెల్ ఫోన్ వాడకం విపరీత ధోరణులు, అత్యాచారాలు వంటి అనేక సాంఘిక, సామాజిక స్థితి గతులను ఏకపాత్రాభినయం ద్వారా తెలియజేశారు. సోలో, గ్రూప్ డాన్స్ విభాగంలో పోటా పోటీగా పోటీలు జరిగాయి. 11వ ఎం.ఎస్.ఎఫ్.ఎస్. క్రీడా, సాంస్కృతిక పోటీల నిర్వాహకులు రెవరెండ్ ఫాదర్ మనోజ్ పోటీలను పర్యవేక్షించగా ఎస్ఎఫ్ఎస్ సీతమ్మధార సిబిఎస్ఈ విభాగా ప్రిన్సిపల్ రెవరెండ్ ఫాదర్ విజయ్ విజేతలకు బహుమతులు అందించారు. డాన్స్ పోటీలకు న్యాయ నిర్ణయితలుగా డాక్టర్ పక్కి సాయికుమార్, కళారాధన పీఠం తాళ్లపాక సందీప్ కుమార్, నాట్యకళారత్న భాగవతుల శిరీష రాణిలు వ్యవహరించగా, ఏకపాత్రాభినయ పోటీలకు ఎం.శివ జ్యోతి, ఎం.నాగేశ్వరరావు (ఎన్ఎన్ఆర్) కె..వినయ్ ప్రకాష్‌లు వ్యవహరించారు. సోలో డాన్స్ విభాగంలో ఎస్ ఎఫ్ ఎస్ సీతమ్మధార ప్రధమ బహుమతి గెలుచుకోగా గాజువాక ఎస్ఎఫ్ ఎస్ స్కూల్ ద్వితీయ బహుమతి, కోటక్ స్కూల్ తృతీయ బహుమతి పొందారు.గ్రూప్ విభాగంలో గాజువాక ఎస్ఎఫ్ఎస్ స్కూల్ ప్రధమ స్థానం పొందగా, సీతమ్మధార ఎస్ఎఫ్ఎస్ స్కూల్ ద్వితీయ బహుమతి గెలుచుకున్నారు. ఏక పాత్రభినయం విభాగంలో గాజువాక ఎస్ఎఫ్ఎస్ స్కూల్ ప్రధమ బహుమతి, సీతమ్మధార సిబిఎస్ఈ ఎస్ఎఫ్ఎస్ స్కూల్, ఎస్ఎస్‌సి సీతమ్మధార విభాగం ద్వితీయ తృతీయ బహుమతులు గెలుచుకున్నారు.



## స్వచ్ఛ భారత్ ద్వారా పరిశుభ్రతపై అవగాహన

**ఏపీ బీజేపీ మీడియా కో-ఆర్డినేటర్ వెన్నా శ్రీరామమూర్తి**

గాజువాక,డిసెంబర్ 28,ప్రభాతవార్త

కూర్మన్నపాలెం రాయల్ చెరువు వాకింగ్ గ్రౌండ్ పరిసర ప్రాంతాల్లో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించేందుకు వనసేన ఆధ్వర్యంలో ఆదివారం స్వచ్ఛత కార్యక్రమం నిర్వహించారు. ఏపీ రాష్ట్ర బీజేపీ మీడియా కోఆర్డినేటర్ వెన్నా శ్రీరామమూర్తి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించిన స్వచ్ఛ భారత్ కార్యక్రమం దేశవ్యాప్తంగా పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన పెంచిందన్నారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాక ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని తెలిపారు. వనసేన కార్యకర్తలు, స్థానిక నాయకులు, యువత ఉత్సాహంగా పాల్గొని వాకింగ్ గ్రౌండ్ పరిసరాలను శుభ్రపరిచారు. ధర్మేంద్ర, నగేష్, నర్సింగ్, వెంకటేష్, చందు, రాజశేఖర్, గణేష్, రాజేష్, సంతోష్ సాయి, విజయ్, మంజునాథ్, మురళి, పాల్గొన్నారు.

## యారాడ బీచ్‌లో వస్సివా ఇండస్ట్రియల్ ఫ్యామిలీస్ పిక్నిక్

విశాఖపట్నం, డిసెంబర్ 28, ప్రభాతవార్త



యారాడ బీచ్‌లో వస్సివా ఇండస్ట్రియల్ ఫ్యామిలీస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పిక్నిక్ కార్యక్రమానికి విఎంఆర్డీఏ చైర్మన్ ఎం.వి. ప్రణవ్ గోపాల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. చైర్మన్ ఎం.వి.ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలనలో ఆంధ్రప్రదేశ్ శరవేగంగా అభివృద్ధి దిశగా సాగుతోందని అన్నారు. ఇందులో భాగంగానే విశాఖకు గూగుల్ డేటా సెంటర్ వంటి ప్రతిష్టాత్మక సంస్థలు రావడం, రాష్ట్రంలో పెట్టుబడులు పెరుగుతున్నా యనడానికి నిదర్శనమని పేర్కొన్నారు. విఎంఆర్డీఏ పరిధిలో విశాఖ మహానగరం వేగంగా అభివృద్ధి చెందుతోందని, మాస్టర్ ప్లాన్ రోడ్లు, మౌలిక వసతుల అభివృద్ధితో పాటు విశాఖను అంతర్జాతీయ స్థాయి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. యారాడ బీచ్ వంటి ప్రకృతి సౌందర్యంతో నిండిన ప్రాంతాలను మరింత అభివృద్ధి చేసి, పర్యాటకులకు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు విఎంఆర్డీఏ కృషి చేస్తుందని వెల్లడించారు. వస్సివా ఇండస్ట్రియల్ ఫ్యామిలీస్ సభ్యులు, నిర్వాహకులు,పాల్గొన్నారు.



## ఘనంగా వెంకటేశ్వర స్వామికి ధనుర్మాస ఉత్సవాలు

అగనంపూడి, డిసెంబర్ 28, ప్రభాతవార్త

శ్రీశ్రీశ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాల సందర్భంగా గోదాదేవికి 13వ పాశురం చదివివినిపించడం స్వామివారికి నక్షత్ర హారతి సమర్పించి భక్తులకు తీర్థప్రసాదాలు ఇచ్చితిరి. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొనిరి రాబోయే 30న మంగళవారం వైకుంఠ ఏకాదశి పర్వదినమున ఉత్తర ద్వార దర్శకులకు అన్ని ఏర్పాట్లు ఆలయ ధర్మకర్త ఏకే చార్యులు, ఆలయ కమిటీ వారు నిర్వహిస్తున్నారు. భక్తుల పాల్గొనాలని క్యూలైన్‌లో ఎటువంటి అసౌకర్యాలు గురవకుండా క్షేమంగా స్వామివారి దర్శనం చేసుకోవాలని తెలియజేయడమైనది.

## ఆంటోని నగర్‌లో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్

**సరైన పత్రాలు లేని 12 వాహనాలు స్వాధీనం - ప్రజల భద్రత మొదటి కర్తవ్యం -మహారాణిపేట పోలీస్ స్టేషన్ సిఐ దివాకర్ యాదవ్**

(విశాఖ క్రైమ్ – ప్రభాతవార్త)



మహారాణిపేట పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షప్రజల ఆస్తుల రక్షణ అసాంఘిక కార్యకలాపాలకుఅడ్డుకట్ట వేసేందుకే కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించామని ఎమ్మార్పేట సీఐ దివాకర్ యాదవ్అన్నారు. నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు ఈస్ట్ ఏసిపి లక్ష్మణమూర్తి పర్యవేక్షణలో ఆదివారం ఉదయం ఎమ్మార్ పేట పీఎస్ పరిధిలో ఆంటోనీనగర్ ఏరియాలో కమ్యూనిటీ పోలీసింగ్లో భాగంగా విస్తృతంగా కార్డన్‌సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఇళ్లనుసోదాలు చేసి సరైన పత్రాలులేని 12 వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. కాలనీలో నివాసంఉంటున్న సందేహాస్పద వ్యక్తులపై విచారచేపట్టారు. కొన్ని ఇళ్లలో అసాధారణ కదలికలుగమనించి, మౌలిక సమాచారం సేకరించారు. సిఐ దివాకర్ యాదవ్ కాలనీవాసులను ఉద్దేశించి మాట్లాడుతూ అక్రమ వాహనాలుచట్టాలు గుర్తించి నివారించడం, శాంతి భద్రతపరిరక్షణకు అనుమానాస్పద వ్యక్తుల వివరాలు సేకరించడం, రౌడీలు, డ్రగ్స్, మత్తు పదార్థాల సరఫరా వంటి నేరాలపై కట్టుదిట్టమైన నిఘాఉంచడం, ప్రజల్లోప్రజల్లో పోలీసులపై విశ్వాసం పెంపొందించి, భద్రతా వాతావరణం నెలకొల్పడంకార్డెన్ సెర్చ్ ప్రధాన ఉద్దేశం అని అన్నారు. ప్రజల భద్రత మా మొదటి కర్తవ్యం అన్నారు. కార్డన్ సెర్చ్‌ద్వారా అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలను గుర్తించి తీసుకుంటామని ప్రజలు తమ పరిసరాల్లో అనుమానాస్పద కదలికలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి ప్రజలకు సూచించారు. సరైన పత్రాలు లేని వాహనాలను నడపరాదు అన్నారు. కొత్త అద్దెదారుల వివరాలను స్థానిపోలీస్ స్టేషన్లో నమోదు చేయాలని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకుపాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలుతీసుకుంటామని ఏదైనా అనుమానాస్పద ఘటనలుగమనించిన వెంటనే 100 నంబర్‌కు లేదా స్థానిపోలీసులకు సమాచారంనేరాలను అరికట్టేందుకు చర్యలు అందించాలని సూచించారు. పోలీసులు ప్రజభద్రతకు కట్టుబడి శాంతి భద్రతల పరిరక్షణ కోసంఇటువంటి తనిఖీలు తరచుగా కొనసాగుతాయిఅన్నారు. మహారాణిపేట పోలీస్ స్టేషన్ ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు



## 'మనకీబాత్'పై వివరణాత్మక విశ్లేషణ

విశాఖపట్నం, డిసెంబరు 28, ప్రభాతవార్త

ప్రధాని నరేంద్ర మోడీ ఆదివారం నిర్వహించిన 129వ మనకీబాత్ కార్యక్రమాన్ని బూత్ నంబర్ 183 మహారాణిపేట బీచ్‌రోడ్డులోని నేచర్ క్యూర్ ఆస్పత్రిలో బీజేపీ ఏపీ వైద్య విభాగం కన్వీనర్ రూపాకుల రవికుమార్ ప్రత్యక్షంగా వీక్షించడమే కాకుండా దీని గురించి వివరణాత్మకంగా విశ్లేషించారు. కార్యక్రమంలో ఎం.శ్రీనివాస్, క్షీరాబ్ధి దుతి, ఎస్ పూజిత,ఆముక్త, ఎస్.మహేష్ పాల్గొన్నారు.

## జీవీఎంసీలో నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక

విశాఖపట్నం, డిసెంబర్ 28, ప్రభాతవార్త

మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోను, అన్ని జోనల్ కార్యాలయాలలోనూ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక ( పబ్లిక్ గ్రీవన్స్ రెడ్రెస్సల్ సిస్టం పీజీఆర్ఎస్) సోమవారం నిర్వహిస్తున్నట్టు విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్‌లు తెలిపారు. సోమవారం ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు నిర్వహిస్తామని, ప్రజలు వివిధ సమస్యలపై తమ ఆర్జీలను అందజేయాలని వారు కోరారు.

## ఘనంగా ద్రోణంరాజు సత్యనారాయణ వర్ధంతి వేడుకలు



విశాఖపట్నం, డిసెంబర్ 28, ప్రభాతవార్త

వివేకానంద సంస్థ ఆధ్వర్యంలో ఉత్తరాంధ్ర టైగర్ ద్రోణంరాజు సత్యనారాయణ వర్ధంతి సందర్భంగా ఆదివారం 39వ వార్డులో వున్న వాడ వీధి ప్రాంతంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా మాజీ ఎమ్మెల్యే ద్రోణం రాజు శ్రీనివాసరావు తనయుడు ద్రోణంరాజు శ్రీవత్సవ్ పాల్గొని, తన తాత స్వర్గీయ సత్యనారాయణ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వృద్ధులకు దుప్పట్లను పంపిణీ చేసి, అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు అప్పారావు, వుడా మాజీ చైర్మన్ రవి, కోటవీధి ప్రధాన కుల పెద్ద కదిరి ప్రభాకర్, వాడమొదల వెంకటరావు, ముత్తు శ్రీను, కృష్ణ, నల్లబాబు తదితరులు పాల్గొన్నారు.

## గీతం పూర్వ విద్యార్థుల సమ్మేళనం

9వ పేజీ తరువాయి

పరిశోధనలపై ప్రధానంగా దృష్టి సారించామని తెలిపారు. కాలానుగుణంగా కోర్సులను మార్పుచేయడంతో పాటు అధ్యాపకులకు నిరంతర శిక్షణా కార్యక్రమాలతో బలోపేతం చేస్తున్నామని తెలిపారు. నూతన విభాగాలను ఏర్పాటు చేయడం, విద్యార్థులకు అవకాశాలు పెరిగేలా శ్రద్ధ తీసుకుంటున్నామని వెల్లడిరచారు. పూర్వ విద్యార్థులు గీతం ప్రగతిలో పాలు పంచుకోవాలని పిలుపునిచ్చారు. గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎరోల్ డిసౌజా మాట్లాడుతూ కృత్రిమ మేధ వంటి అధునాతన సాంకేతిక పరిజ్ఞానం ప్రస్తుత కాలంలో విద్యారంగాన్ని సహితం ప్రభావితం చేస్తుందని అందుకు తగిన విధంగా నూతన విద్యావిధానాన్ని అనుసరిస్తూ గీతం ప్రణాళికలు రూపొందిస్తోందని తెలిపారు. గీతం ప్రో!!వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు, గీతం స్టూడెంట్‌లైఫ్ సహయ డీన్ అరుణ్ కార్తిక్, గీతం పూర్వవిద్యార్థుల సంబంధాల విభాగం డిప్యూటీ డైరెక్టర్ పి.నవీన్, వివిధ కళాశాలల డీన్‌లు పాల్గొన్నారు. ఈ ఏడాది పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో ప్రముఖ సంస్థలలో ప్రతిభను చాటుతూ కీలక స్థానాలకు ఎదిగిన పలువురు గీతం పూర్వ విద్యార్థులను అవార్డులతో సన్మానించారు. పారిశ్రామిక వేత్తగా ఎదిగిన గీతం పూర్వవిద్యార్థి డిజివృద్ధి సంస్థ వ్యవస్థాపకుడు రాఘవన్ వెంకటేషన్, నారీకేర్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకురాలు కనుమూరి గాయత్రి, ప్రముఖ ఐటి సంస్థ (టిసిఎస్) యూరప్ వ్యవహారాల అధిపతి సి.సప్తగిరి, వి.ఎఫ్.ఎక్స్. నిపుణుడుగా పలు జాతీయ చలన చిత్రాలకు పని చేసిన జయకర్ ఆరుద్రలకు విశిష్ట పురస్కారాలను అందజేశారు. గీతంలో విద్యాభ్యాసం తాము ఉన్నత స్థానాలకు చేరడానికి ఎంతో దోహద పడిరదని వారు తమ అభిప్రాయాలను వెల్లడిరచారు. ఈ సందర్భంగా గీతం పూర్వ విద్యార్థుల అసోసియేషన్ విశాఖ శాఖ నూతన సభ్యులను శ్రీభరత్ అభినందించారు. ఈ హోమ్‌కమింగ్‌లో విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

## మర్యాద పూర్వక కలయిక

విశాఖపట్నం, డిసెంబర్ 28, ప్రభాతవార్త

రాష్ట్ర కళింగ వైశ్య కార్పొరేషన్ చైర్మన్, డైరెక్టర్లు ఆదివారం ఉదయం వీఎంఆర్డీఏ చైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్‌ని మర్యాద పూర్వకం కలిసారు. రాష్ట్ర ప్రభుత్వం కళింగ వైశ్య కార్పొరేషన్ చైర్మన్‌గా నియ మించిన బోయిన గోవిందా రాజుల నేతృత్వంలో పలువురు డైరెక్టర్లు ఆయన్ని కలిసి, పుష్ప గుచ్ఛం అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా వీఎంఆర్డీఏ చైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సామాన్య కార్యకర్తలను గుర్తించి, వారికి సముచిత స్థానం కల్పిస్తుందన్నారు. అన్ని అంశాల్ని పరిగణనలోకి తీసుకొని, నామినేటెడ్ పోస్టులు భర్తీ చేస్తుందని పేర్కొన్నారు. కళింగ వైశ్య కార్పొరేషన్ డైరెక్టర్లు సంతోష్ కుమార్, అప్పారావు, శ్రీనివాస్, జామి వెంకట్రావు, డోకి రాజేష్, కళింగ వైశ్య ప్రాంతీయ అధ్యక్షులు, కార్యదర్శులు, కుల పెద్దలు పాల్గొన్నారు.

## ఏజెన్సీలో పెరిగిన చలి తీవ్రత

9వ పేజీ తరువాయి

ఉష్ణోగ్రత నమోదు కాగా రంపచోడవరం15.7 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కాగా వై.రామవరం 11.4 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కాగా ఏజెన్సీ వ్యాప్తంగా చలి తీవ్రత పెరిగి ఉష్ణోగ్రత పడిపోవడంతో మన్య ప్రజలు చలికి తొడుకుపోతున్నారు. ఏజెన్సీలో చలి తీవ్రత రానున్న వారం రోజుల్లో మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయని అనుభవజ్ఞులు పేర్కొంటున్నారు.

## హైందవ ధర్మంతోనే గ్రామాల్లో ఆధ్యాత్మికత

9వ పేజీ తరువాయి

మాట్లాడుతూ గ్రామాలలో ఆధ్యాత్మికత పెంపొం దించబడినప్పుడే ఆ గ్రామాలు ప్రశాంత వాతావరణంలో, పాడిపంటలతో తులతూగుతాయన్నారు. ప్రతి ఒక్కరు దైవభక్తి కలిగి ఉండాలని సూచిం చారు. అంతకుముందు సింగవరం శ్రీకృష్ణుని గుడి నుండి రాజేంద్రపాలెం వారపు సంత వరకు భారీ ఆధ్యాత్మిక ర్యాలీ నిర్వహించారు. వేదిక వద్ద భక్తి గీతాలతో మహిళలు చేసిన నృత్యాలు, కోలాటలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఆర్‌ఎస్ఎస్ విశాఖ విభాగ్ కార్యవాహక్ మాన్యశ్రీ ప్రసాద్ నాయుడు ప్రధాన కర్తగా వ్యవహరించగా ఎస్ఎస్ఎఫ్ మండల మహిళా ప్రముఖ్ కుమారి లీలావతి, కొయ్యూరు సీఐ శ్రీనివాసరావు, ఎస్సై కిషోర్ వర్మ, సర్పంచులు పీటా సింహాచలం, జనుమూరి వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీ అంబటి నూకాలమ్మ, పాడేరు ఎఎంసి చైర్మన్ మచ్చల మంగ తల్లి, హిందూ సమ్మేళన సహాయకులు, పూర్తి బాధ్యులు ఈరే మల్లిబాబు, ఎం.శ్రీను, కె.వీర్రాజు, సిహెచ్. వెంకటేశ్వర్లు, బి.పెద్ద సోమరాజు, డి.కృష్ణ, పొత్తూరు దేముడు, పొట్టిక జోగిరాజు, డివిడి ప్రసాద్, లోకుల కిరణ్ మాస్టారు, వరలక్ష్మి పాల్గొన్నారు. కాగా ఈ హిందూ సమ్మేళన కార్యక్రమంతో ఆదివారం మండల కేంద్రం హిందుత్వ నినాదాలతో మారుమోగిపోయింది.

## నిహారికకు ఫరెవర్ మిస్ ఇండియా 2025 కిరీటం

9వ పేజీ తరువాయి

పోటీలలో పాల్గొనేందు రాణించుటకు ప్రోత్సాహం అందిస్తున్నాదన్నారు. ఈ వేదిక ద్వారా మహిళలకు ఆత్మ విశ్వాసం వ్యక్తిత్వ వికాసం లక్ష్యంగా వారు ఈ పోటీలలో టైటిల్స్, కిరీటాలు గెలుపొందే అవకాశాలు కలిగిస్తుందన్నారు. ఫరెవర్ స్టార్ ఇండియా అవార్డ్స్ (ఎఫ్ఎస్ఐఏ) గ్రాండ్ ఫినాలేలో నీహారిక బెతనపల్లి ఫరెవర్ మిస్ ఇండియా 2025 కిరీటాన్ని గెలుచుకుందని చెప్పారు.

## కళాకారుల శిక్షణ కోసం భీమిలిలో భవనం

విశాఖపట్నం, డిసెంబర్ 28, ప్రభాతవార్త

కళాకారుల శిక్షణకు ప్రభుత్వ స్థలాన్ని కేటాయించి అందులో భవనాన్ని నిర్మిస్తామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు హామీ ఇచ్చారు. ముడసర్లోవ పార్కులో ఆదివారం జరిగిన ఉత్తరాంధ్ర నవచైతన్య కళా నాట్యసంక్షేమ సంఘం ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. 2014-19లో టీడీపీ హయాంలో శిక్షణ కేంద్రం కోసం భీమిలిలో ప్రభుత్వ భూమిని గుర్తించడం జరిగిందన్నారు. కళాకారులకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక పెన్షన్లు సహా ప్రోత్సాహకాలను అందిస్తోందని పేర్కొన్నారు. వాన చినుకు కోసం తాపత్రయ పడే రైతు కుటుంబం వేదనను కళ్లకు కట్టినట్టు ప్రదర్శించిన కళా బృందాన్ని గంటా అభినందించారు. కళాకారుల సమస్యలను తన దృష్టికి తీసుకు వస్తే పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కొత్తగా ఎన్నికైన కార్యవర్గాన్ని సత్కరించారు.

## కిక్ బాక్సింగ్ పోటీలను ప్రారంభించిన..

విశాఖపట్నం, డిసెంబర్ 28, ప్రభాతవార్త



వంగవీటి రంగా మెమోరియల్ కిక్ బాక్సింగ్, ర్యాంబో సంస్థ సంయుక్తంగా ఆదివారం ఇందిరా ప్రియదర్శిని మున్సిపల్ స్టేడియంలో ఏర్పాటు చేసిన కిక్ బాక్సింగ్ పోటీలను విశాఖ దక్షిణం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ప్రారంభించారు. ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ, నగరంలో క్రీడలు అభివృద్ధికి, యువ క్రీడాకారుల ప్రోత్సాహనికి తాను నిరంతరం ముందుంటానని వివరించారు. నిర్వాహకులు కనకరాజు, నూకరాజు తదితరులతో కూటమి శ్రేణులు కొల్లి సింహాచలం, పిల్లి రమణ, కార్పొరేటర్ సాదిక్ పాల్గొన్నారు.

## వెలమలంతా ఒక్కటే

9వ పేజీ తరువాయి

రొంగలి లక్ష్మి, సూర్యనారాయణలను ఎన్నికయ్యారు. సలహాదారుల సూచన మేరకు మన సంఘానికి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. ఈ సంఘానికి గౌరవ అధ్యక్షులుగా బొకం శ్రీనివాస్, అధ్యక్షులుగా పాచిల సూర్యనారాయణ, సెక్రటరీగా వెన్నల సూర్యనారాయణ, జాయింట్ సెక్రెటరీగా లెక్కల నాయుడు బాబుతో పాటు మరో 17 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. మహిళా విభాగం చైర్మన్‌గా రొంగలి లక్ష్మి, కార్యవర్గ సభ్యులు ఏడుగురు సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. ఈ నూతన కార్యవర్గ సభ్యులచే బోకం దేముడు ప్రమాణ స్వీకారం చేయించారు.


వార్త VAARTHA CLASSIFIEDS | CLASSIFIEDS | వార్త VAARTHA CLASSIFIEDS

LOST AND FOUND

★ అలుగోలు కామేశ్వరరావు, S/o వెంకటరమణ, డోర్ నెంబర్ 3-6-6, బొజ్జన్న కొండ, గాజువాక, విశాఖపట్నం-530026. అను నా యొక్క ఒరిజినల్ పాస్ పోర్ట్ నెంబర్ M1108982 గాజువాక నుండి విశాఖపట్నం ప్రయాణిస్తున్న మార్గమధ్యలో పోయినది. దొరికిన వారు ఈ క్రింది నెంబర్ కి తెలియజేయగలరు. 9160169551.
(Ro.No.36351)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## బీజేపీ గిరిజన మోర్చా అల్లూరి జిల్లా అధ్యక్షులుగా లకే అబ్బాయి దొర నియామకం

పాడేరు,డిసెంబరు28(ప్రభాతవార్త



బీజేపీ గిరిజన మోర్చా అల్లూరి జిల్లా అధ్యక్షుడు లకే అబ్బాయి దొర, (పాడేరు మండలం లగిసపల్లి గ్రామ పంచాయతీ) భగత సామాజిక వర్గానికి చెందిన నియామకం చేసినట్టు బీజేపీ జిల్లా అధ్యక్షురాలు మతం శాంతకుమారి శనివారం పేర్కొన్నారు. ఈ సంద ర్భంగా లకే అబ్బాయి దొర మాట్లాడుతూ తనను గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడుగా నియామకం చేసిన బీజేపీ జిల్లా అధ్యక్షురాలు మతం శాంతకుమారికి, రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు పివిఎన్ మాధవ్ కి,రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్‌జీకి, రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షుడు పాంగి రాజారావుకి జిల్లా రాష్ట్ర నాయకులుకు కార్యకర్తలుకు కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. నాకు ఇచ్చిన బాధ్యతతో బీజేపీ ని గిరిజన ప్రాంతాల్లో బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని లకే అబ్బాయి దొర, రిటైర్డ్ ఆర్మీ ఇంజనీరు అన్నారు, ఈ సందర్భంగాబీజేపీ నూతన గిరిజన మోర్చా అధ్యక్షుడు లకే అబ్బాయి దొర ఎంపికైన సందర్భంగా ఆయనకి బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి రవికుమార్ పెనుమాక, జిల్లా ఉపాధ్యక్షుడు కె వెంకట రమణ, జిల్లా మైనారిటీ అధ్యక్షుడు పాపిటి రాజు,హర్షం వ్యక్తం చేస్తూ ఆయన ను దుశ్శాలువతో సన్మానించారు.

## ఎమ్మెల్యేని భయభ్రాంతులకు గురిచేస్తున్న వ్యక్తిపై చర్యలు తీసుకోండి

వి.ఆర్.పురం,డిసెంబర్ 28,ప్రభాతవార్త



రంపచోడవరం నియోజక వర్గ గిరిజన మహిళా ఎమ్మెల్యే మిరియాల.శిరీషదేవిని, భయభ్రాంతుల కు గురిచేస్తున్న ఎమ్మెల్సీ అనంతబాబు పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, తెలుగుదేశం పార్టీ నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో అనంత బాబుపై లిఖిత పూర్వక ఫిర్యాదును ఎస్.ఐ.సంతోష్ కుమార్‌కు వారు అందజేశారు. ఫిర్యాదు చేసిన వారిలో ఎంపిటిసి వాళ్ళ.వెంకటేశ్వర రెడ్డి, కో.ఆపరేటివ్ సొసైటి అధ్యక్షులు గొంది.చంద్రయ్య, ఐ.టి.డి.పి మండల కన్వీనర్ సవలం. రాజేంద్రప్రసాద్, టిడిపి మండల అధ్యక్ష, కార్యాదర్శులు బొర్రా.నరేష్ కుమార్, పాయం రామారావు, మాజీ జడ్.పి.టి.సి ముత్యాల రామారావు, ఆ పార్టీ నాయకులు బీరకా సూర్యప్రకాష్ రావు, జంగాల.మల్లికార్జున రావు, ముత్యాల సిద్దార్థ, రేవు.సింహాచలం, కొట్ల శ్రీను తదితరులు ఉన్నారు.

## రూ.4.63 లక్షలు అటవీ ఫలసాయం కొనుగోలు: మేనేజర్ గౌరమ్మ

రాజవొమ్మంగి, డిసెంబరు 28, ప్రభాతవార్త



రాజవొమ్మంగి జి సీసీ బ్రాంచ్ పరిధిలో రూ. 4లక్షల 63 వేల 140 లు విలువైన అటవీ ఫలసాయాన్ని కొనుగోలు చేయడం జరిగిందని బ్రాంచ్ మేనేజర్ గౌరమ్మ తెలిపారు. ముసిడి పిక్కలు కిలో రూ 10 ధర వంతున 2,229 కిలోలు రూ. 2,22,900లు, నల్లజీడి పిక్కలు కిలో రూ.35 వంతున 3,514 కిలోలు రూ.1, 22,990లు, కుంకుడుకాయలు కిలో రూ.35లు ధర ప్రకారం 3,550 కిలోలు రూ. 1,17,250లు కలిపి రూ. 4,63,140లు కొనుగోలు చేసామ న్నారు. అటవీ ఫలసాయ కొనుగోలు ధరలను వెల్లడించారు. తిప్పతీగ కిలో రూ.11లు, కరక్కాయలు కిలో రూ. 20 లు, సీకాయ కిలో రూ.40లు, నరమామిడి చెక్క రూ. 18లు, పిక్కతో చింతపండు కిలో రూ.36లు, పిక్కతీసిన చింతపండు కిలో రూ.67లు, తానికాయలు రూ.18లు ధర వంతున కొనుగోలు చేస్తున్నట్లు గౌరమ్మ అన్నారు. గ్రామాల్లో తమ జి.సి.సి సేల్స్ మెన్లు, కాంట్రాక్ట్ సేల్స్ మెన్లు, డీలర్లు అటవీ ఫలసాయ కొనుగోలుకు అందుబాటు లో ఉన్నారని అన్నారు. ఈకార్యక్రమంలో అకౌండెంట్ ధలే మాతయ్యమ్మ, జూనియర్ అసిస్టెంట్ ప్రమీలారాణి, సేల్స్ మెన్లు కె.వెంకటరమణ, పి.అబ్బాయిరెడ్డి, లోసుల లక్షీ ్మ, ఎల్. చిన్నయ్య, సుభాషిణి, డి.ఇ.ఓ. శ్రీహరి, డీలర్లు పాల్గొన్నారు.

## స్వయంపాలన రాజ్యాధికారంతోనే ఆదివాసీల సమస్యలు పరిష్కారం

### 31వ డి.ఎల్.ఓ ఆవిర్భావ దినోత్సవంలో నేతలు స్పష్టీకరణ

అరకు రూరల్, డిసెంబర్ 28, ప్రభాతవార్త



స్వయం పాలన రాజ్యాధికారంతోనే ఆదివాసీల సమస్యలు పరిష్కారం మవుతాయని దండకారణ్య విమోచన సమితి సలహాదారుడు, దండకారణ్య ఉద్యోగ సమితి జాతీయ కార్యదర్శి సమరెడ్డి మాణిక్యం అన్నారు. స్థానికంలో జెడ్పి అతిథి గృహం ప్రాంగణంలో జరుగుతున్న జరుగుతున్న డి. ఎల్.ఓ 31వ ఆవిర్భావ దినోత్సవం సమావేశాల్లో పాల్గొని మాట్లాడారు. ఆదివాసీలు దశాబ్దాల స్వాతంత్ర భారతావనిలో ఏమాత్రం అభివృద్ధికి నోచుకోలేదని చెప్పారు. అలాగే డి.ఎల్.ఓ ఏర్పాటు ఆవశ్యకత గురించి మాట్లాడారు. డి.ఎల్.ఓ చేస్తున్న పోరాటంలో ఆదివాసి ప్రజా సంఘాలు, ఆదివాసేతర రాజకీయ పార్టీలో ఉన్నటువంటి ఆదివాసి ప్రజా ప్రతినిధులు భాగస్వాములు కావాలని అన్నారు. స్వయం పాలన స్వతంత్ర పోరాటంలో ఎందరో ఆదివాసి వీరులు అసువులు బాసారన్నారు. భారతదేశ ఆదివాసీలకు ప్రత్యేక న్యాయస్థానం ఏర్పాటు చేయాలని డి.ఎల్.ఓ డిమాండ్ చేస్తున్నట్లు చెప్పారు. ఫారెస్ట్ కన్జర్వేషన్ యాక్ట్ ను కేంద్ర ప్రభుత్వం ఉప సహకరించాలన్నారు. ఆదివాసులు ఎదుర్కొంటున్న సకల సమస్య లు పరిష్కరించబడాలంటే ఆదివాసీలకు స్వయం పాలన రాజ్యాధికారం తప్పనిసరి అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డిఎల్ఓ సలహాదారులు డాక్టర్ చెండా కేశవరావు, దండకారణ్య ఉద్యోగ సమితి సలహాదారులు గుజ్జలి కొండబాబు, బోనంగి సత్యనారాయణ పడాల్, డి.ఎల్ఓ రాష్ట్ర అధ్యక్షులు కొర్ర మార్క్ రాజ్, రాష్ట్ర కార్యదర్శి కే కాసులమ్మ,, డిఎల్ ఓ జిల్లా అధ్యక్షులు కిముడు కొత్తయ్య, ఉద్యోగ సమితి జిల్లా అధ్యక్షులు ధనుంజయ, విద్యార్థి సమితి నాయకులు ప్రసాద్, జాన్ తదితరులు పాల్గొని డి.ఎల్.ఓ ఆవిర్భావ దినోత్సవం ఆవశ్యకత గురించి మాట్లాడారు. ఆదివాసీలకు స్వయం పాలన రాజ్యాధికారంతోనే అభివృద్ధి సాధిస్తారని చెప్పారు. 1994లో డిఎల్ఓ ను స్థాపించారు అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎల్ ఓ నేతలు పాల్గొన్నారు.

## హిందూ ధర్మం దేశానికి రక్షగా ఉండాలి: భావన్నారాయణ

రాజవొమ్మంగి, డిసెంబరు 28, ప్రభాతవార్త



హిందూ ధర్మం దేశానికి రక్షగా ఉండాలని విశ్వాహిందూ పరిషత్ బావన్నారాయణ అన్నారు.కింద్ర గ్రామ గంగాలమ్మ తల్లి ఆలయం వద్ద ఆదివారం హిందూ సమ్మేళన కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన విశ్వ హిందూ పరిషత్ బావన్నారాయణ ముందుగా భరతమాత చిత్రపటానికి పూజలను చేసారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందువులు అందరూ కలిసి ఉండాలని అన్నారు. మన సాంప్రదాయాలు ఆదర్శనీయమని అన్నారు. ఈకార్యక్రమంలో భావన్నారాయణ, ప్రాంత కార్యకారి సభ్యులు పాల్ బాబు( సిద్దాంతి), ఎంపిపి గోము వెంకటలక్షీ ్మ, గుప్త,(రాజవొమ్మంగి), పూసం మల్లుదొర, బిడిజన రామారావు, తాము సూరిబాబు, నాగుల చిన్నబ్బాయి, చోడి శివకృష్ణ, సమరసత డివిజన్ ధర్మ ప్రచారక్ చలుమర్తి విశ్వనాద్ రెడ్డి, గ్రామ పూజారి బూసరి గంగరాజు, మహిళా కార్యకర్త నల్లబెల్లి లక్షీ ్మ, ఆరు పంచాయితీలు నుండి హిందూ బంధువులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ ఇరువురు ఆరోపణలుపై పోలీసులకు ఫిర్యాదులు

రాజవొమ్మంగి, డిసెంబరు 28, ప్రభాతవార్త

రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఎమ్మెల్సీ అనంత సత్య ఉదయ్ భాస్కర్ వివిధ ప్రాంతాల్లో జరిగిన పాత్రికేయులు సమావేశాల్లో ఒకరిపై మరొకరు చేసిన ఆరోపణలపై ఆదివారం రాజవొమ్మంగి, జడ్డంగి పోలీస్ స్టేషన్లల్లో ఇరుపార్టీల నేతలు పోలీసులకు పిర్యాదులు ఇచ్చారు.

## టీడీపీ ఆత్మీయ సమావేశానికి బైకులపై వాడ నరసాపురం కార్యకర్తలు

రాంబిల్లి,డిసెంబర్ 28 ప్రభాతవార్త



మండలంలో తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుల ఆత్మీయ సమావేశం మాజీ మండల పార్టీ అధ్యక్షులు వసంతవాడ వెంకటేశ్వరరావు (దిన్ బాబు) ఆధ్వర్యంలో స్థానిక కొబ్బరి తోటలో జరిగింది, ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు లాలం భరత్ మరియు యువ నాయకులు గొంతిన హరీష్ హాజరయ్యారు, ఈ సందర్భంగా దినబాబు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అందరూ ఏకతాటిపై ఉండి రానున్న పంచాయతీ ఎన్నికల్లో ఘన విజయం సాధించడానికి కృషి చేయాలని అన్నారు, కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు తప్పకుండా గుర్తింపును తీసుకు వస్తానని ప్రతిపక్షంతో పోరాడిన ప్రతి కార్యకర్తకు పదవులు వచ్చేలా కృషి చేస్తానని చెప్పారు, మండల పార్టీ అధ్యక్షులు లాలం భరత్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులను పార్టీ గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్కరికి గుర్తింపు వచ్చేలా చూస్తానని అన్నారు, గొంతున హరీష్ మాట్లాడుతూ మనదంతా ఒకే కుటుంబం అని కలిసికట్టుగా పార్టీ కోసం పనివేస్తే రానున్న 15 సంవత్సరాలు అధికారం మనదే అవుతుందని దానికి అనుగుణంగా కార్యకర్తలందరూ కలిసికట్టుగా పని చేయాలని ఎవరికీ ఎటువంటి అవసరం ఉన్న నేను అందుబాటులో ఉంటానని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కలిదిండి రఘు రాజు, క్లస్టర్ ఇంచార్జ్ చోడిపిల్లి సత్యనారాయణ, జల్లి ఆదిరెడ్డి, చిన్నా,యూనిట్ ఇంచార్జ్ అందుకూరి ప్రసాద్, వాడ నరసాపురం గ్రామ యూనిట్ ఇంచార్జ్ కోడ శ్రీనివాసరావు, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు, కార్యదర్శులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వంజంగి మేఘాల కొండకు పోటెత్తిన పర్యాటకులు

### కొత్తపల్లి జలపాతం వద్ద అదే సందడి : ఏజెన్సీ రోడ్లన్నీ కిక్కిరిసిన వాహనాలు

పాడేరు,డిసెంబర్28,ప్రభాతవార్త




ప్రముఖ పర్యాటక కేంద్రం వంజంగి మేఘాల కొండను సందర్శించడానికి తెలుగు రాష్ట్రాలు మూలాల నుంచి వేలాది మంది పర్యాటకులు ఆదివారం రావడంతోమేఘాల కొండ పర్యాటకుల తో కిక్కిరిసిపోయింది. మేఘాల కొండ సందర్శించ డానికి వేలాది సంఖ్యలో పర్యాటకులు రావడంతో రహదారి మార్గం రద్దీగా మారింది.దీంతో మేఘాల కొండ అంతా పర్యాటక జనాలతో నిండిపోయింది. ఆదివారం తెల్లవారు జామునుంచి మేఘాలను చీల్చుకుంటూ వస్తున్న సూర్యుని ప్రకృతి అందాలను స్వయంగా తిలకించడానికి పర్యాటకులు కొండ ఎక్కి సందడి చేసారు.అలాగే కొండల మధ్య నుంచి దీవులను తలపించే అందాలు..కొండల మధ్య నుంచి పాల సముద్రంలా ప్రవహించే మంచు మేఘాలు పర్యాటకులు తిలకిస్తూ తన్మయం చెందు తున్నారు. పర్యాటకులు మేఘాల కొండ ప్రకృతి అందాలను తిలకిస్తూ సెల్ఫీలు తీసుకుంటూ ఎంజాయ్ చేస్తున్నారు.అలాగే ప్రముఖ పర్యాటక కేంద్రం కొత్తపల్లి జలపాతాన్ని తిలకించడానికి వేలాదిగా పర్యాటకులు తరలి వచ్చారు.జలపాతాన్ని తిలకిస్తూ పర్యాటకులు పారే జలపాతంలో స్నానాలు చేస్తూ ఎంజాయ్ చేస్తున్నారు.పర్యాటకులు జలపాతం వ్యూ వద్ద సెల్ఫీలు తీసుకుంటూ సరదాగా గడిపారు. దీంతో పాడేరు జి.మాడుగుల,చింతపల్లి రహదారి అంతా వాహనాలతో రద్దీగా మారాయి.ఎన్నడు లేని విధంగా రాష్ట్రం నలుమూలల నుండి పాడేరు ఏజెన్సీలో ఉన్న అరకు,చాపరాయి,మాదగడ,వంజంగి మేఘాల కొండ,కొత్తపల్లి జలపాతం,తాజంగి తదితర పర్యాటక ప్రదేశాలను సందర్శించడానికి వచ్చిన పర్యాటకుల వాహనాలతో ఏజెన్సీ రోడ్లన్నీ కిక్కిరిసి పోయాయి.విశాఖ నుంచి అరకు వెళ్లడానికి అనుమతించిన పోలీసులు వాహనాలు రద్దీ దృష్టిలో పెట్టుకొని అరకు నుంచి విశాఖ వెళ్లే వాహనాలను అరకు ఘాట్‌లో అనుమతి ఇవ్వకుండా అరకు నుంచి పాడేరు మీదుగా విశాఖ వెళ్ళడానికి అనుమతులు ఇవ్వడంతో అరకు ఘాట్,పాడేరు ఘాట్,చింతపల్లి ఘాటే రోడ్లు అన్నీ వాహనాలతో కిక్కిరిసి పోయాయి

## హిందూ ధర్మాన్ని, సంస్కృతిని, సాంప్రదాయాలను పరిరక్షించుకొనేందుకు హిందువులందరూ సంఘటితం కావాలి

### రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) విశాఖపట్నం విభాగ్ ప్రచారక్ వెంకటరమణ

ముంచంగిపుట్టు డిసెంబర్ 28, ప్రభాతవార్త



హిందూ ధర్మాన్ని, సంస్కృతిని, సంప్రదాయాలను పరిరక్షించుకునేందుకు హిందువులందరూ సంఘ టితం కావాలని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) విశాఖపట్నం విభాగ్ ప్రచారక్ వెంకట రమణ పిలుపునిచ్చారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండల కేంద్రంలో హోలీ క్రీడ మైదానంలో ఆదివారం నిర్వహించిన హిందూ సమ్మేళన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. హిందూ సంస్కృతి సంప్రదాయా లపై వివరించారు. ఆయన మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు కోసం.. సనాతన ధర్మం కోసం హిందువులు ఏకతాటిపై నడవాలని, హిందువులు ఐకమ త్యంగా ముందుకు సాగాలన్నారు. స్వామి వివేకానంద హిందే ధర్మం కోసం అప్పట్లోనే విదేశీయులతో పోరాడారనీ, పురానాలు, ఇతిహాసాలు, సాంప్రదాయాల ప్రారంభంతో సనాతన ధర్మం ప్రారంభమైం దని, ఈ ధర్మం ప్రతిరూపమే హిందూ సమ్మేళనమని అన్నారు. ముఖ్యంగా సనాతన ధర్మం పాటించి నప్పుడే ధర్మం నడుస్తుందన్నారు. ప్రతి మనిషి వారి విధానాలు అలవర్చుకోవాలని, అప్పుడే సంప్రదా యం ఉంటుందని అన్నారు. ఆనంతరం బాలికలు చేసిన దింసా నృత్య ప్రదర్శనలు అలరించాయి.

## కోడిపుంజును ఈతకు తీసుకువెళ్లి ప్రమాదవశాత్తు చెరువులో పడి తండ్రి కొడుకుల మృతి..!

కూనవరం, డిసెంబర్ 28, ప్రభాతవార్త



పందెపు కోడిపుంజును ఈతకు తీసుకువెళ్లి ప్రమాదవశాత్తు చెరువులో పడి తండ్రి కొడుకులు మృతి చెందిన విషాద సంఘటన ఇది. ఇందుకు సంబంధించి గ్రామస్తులు తెలిపిన సమాచారం ఈ విధంగా ఉంది. కూనవరం మండలం నర్సింగపేట గ్రామానికి చెందిన సింహాద్రి అప్పారావు (40) తన కుమారుడు జశ్వంత్ (13)లు కలిసి సమీపంలో నున్న చెరువు (నీటి గుంట)కు కోడిపుంజును ఈతకు తీసుకు వెళ్లడం జరిగింది. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు కాలు జారిపడి ఇరువురు పడిపోవడంతో మృతి చెందారు. తండ్రి కొడుకులు ఎంతసేపటికి ఇంటికి రాకపోవడంతో భార్య విచారించగా చెరువు దగ్గర వారి చెప్పులు కనిపించడంతో ఈతగాళ్లతో గాలించగా వారి మృతదేహాలు లభ్యమయ్యాయి. ఈ సంఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. మృతి చెందిన అప్పారావు వ్యవసాయం చేస్తుండే వాడని, అతని కుమారుడు జస్వంత్ 9వ తరగతి చదువుతున్నాడని గ్రామస్తులు తెలిపారు. స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సీలేరు ఆశ్రమ పాఠశాల విద్యార్థిని ఆకస్మిక మృతి

గూడెం కొత్త వీధి డిసెంబర్ 28 (ప్రభాతవార్త) :



జీకే వీధి మండలం సీలేరు బాలికల ఆశ్రమ పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్న పాంగి నందిని(11) ఆదివారం ఉదయం ఆకస్మికంగా మృతి చెందినట్లు హాస్టల్ వెల్ఫేర్ అధికారిని నాగ శకుంతల తెలిపారు. నందినికి శనివారం జ్వరంగా ఉండటంతో సీలేరు పాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకు వెళ్లామని,జ్వరం లేకపోయినప్పటికీ హిమోగ్లోబిన్ 4.5 శాతం ఉండటంతో రక్తం ఎక్కించాలని వైద్య సిబ్బంది సూచించారన్నారు. ఆదివారం ఉదయం పాఠశాలలో ఒక్కసారిగా నందిని కళ్ళు తిరిగి పడిపోవడంతో వెంటనే ఆసుపత్రికి తీసుకువెళ్లగా వైద్యాధికారి నారాయణరావు పరీక్షించి మృతి చెందినట్లు నిర్ధారించారన్నారు.ఆదివారం 12 గంటలకు నందిని తన తండ్రి గాలికొండ పంచాయతీ గేజింగ్ గ్రామము నుంచి వచ్చేసరికి నందిని మృతి చెందినట్టు వెల్లడించారు. కుమార్తె మృతదేహాన్ని చూసి తండ్రి సుబ్బారావు కన్నీటి పర్యవంతమ య్యారు. అంబులెన్స్ ఏర్పాటు చేసి వారి స్వగ్రామం గేజింగ్ కు మృతదేహాన్ని తరలించారు.

## ఆపదహర శ్రీనివాస క్షేత్రంలో ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు

చోడవరం, డిసెంబరు 28, ప్రభాతవార్త



ధనుర్మాస ఉత్సవాలలో ప్రధానమైన ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు చోడవరంలో వేంచేసి ఉన్న శ్రీ ఆపదహర శ్రీనివాస క్షేత్రంలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఈనెల 16 నుంచి ఇక్కడ ధనుర్మాస ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. జనవరి 14వ తేదీ వరకు ఈ ఉత్సవాలు కొనసాగిస్తారు. దానిలో భాగంగా ఈనెల 30న ముక్కోటి ఏకాదశి పర్వదిన వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్టు ఆలయ కమిటీ చైర్మన్ వింజమూరు శంకర్, ఈవో ఎస్‌విఎస్ఎన్ మూర్తి, ప్రధాన అర్చకులు శాంతారామాచార్యులు, గుంటూరు వాసు ఆదివారం తెలిపారు. ఆరోజు ఉదయం 5 గంటల నుంచి ఆలయంలో ఉత్తర ద్వారా దర్శనం కల్పిస్తున్నట్టు చెప్పారు. పట్టు వస్త్రాలు సమర్పణ, పూజలు తిరువీధి ఉత్స వాలు, సంకీర్తనలు వంటి వివిధ కార్యక్రమాలు డా.ఇందిరా కుమారి సహకారంతో నిర్వహిస్తు న్నట్టు తెలిపారు. అలాగే కేశవ స్వామి వారి ఆలయంలో ముక్కోటి ఏకాదశి రోజున ఉత్తర ద్వార దర్శనం ఏర్పాట్లు ఘనంగా నిర్వహిస్తున్నామని ఆలయ ప్రధాన అర్చకులు సుదర్శనం సీతారామా చార్యులు తెలియజేశారు. కాబట్టి భక్త జనులు హాజరై ఈ ఉత్సవాన్ని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## అనాథ పిల్లలకు దుస్తులు పంపిణీ చేసిన జనసేన ఇంచార్జ్ సూర్యచంద్ర

నర్సీపట్నం,డిసెంబర్ 28,ప్రభాతవార్త



నర్సీపట్నం చుట్టు పక్కల ప్రాంతంలోని సుమారు 50 మంది అనాథ పిల్లలకు అవసరమైన దుస్తులను జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్, బీసీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రాజాన వీర సూర్యచంద్ర ఆదివారం పంపిణీ చేశారు. పిల్లలకు కొత్త దుస్తులు అందజేయడంతో పాటు, వారితో మమేకమై వారి చదువు, ఆరోగ్యం, భవిష్యత్ పై ఆరా తీశారు. వారి సమస్యలను శ్రద్ధగా విని, ఎప్పటికప్పుడు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. సూర్యచంద్ర మాట్లాడుతూ సేవాభావమే జనసేన పార్టీ మూల సిద్ధాంతమని, సమాజంలో ప్రతి ఒక్కరూ తన స్థాయికి తగ్గట్టుగా అవసరమైనవారికి సహాయం చేయాలి. అనాథ పిల్లలు కూడా సమాజంలో గౌరవంగా బ్రతికే హక్కు కలిగి ఉన్నారని, వారి అభివఅద్ధి కోసం రాజకీయాలకు అతీతంగా అందరం కలిసి ముందుకు రావాలని కోరారు. ప్రజాసేవే లక్ష్యంగా నిరంతరం కార్యక్రమాలు చేపడుతున్న సూర్యచంద్ర చర్యలు నియోజకవర్గ ప్రజల్లో మంచి స్పందనను రాబట్టాయి. నాయకుడిగా మాత్రమే కాకుండా, ఒక సేవకుడిగా ప్రజల మధ్య ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని స్థానికులు ప్రశంసలు కురిపించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు మాకిరెడ్డి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## రంపచోడవరం ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలంటూ ఫిర్యాదు

అడ్డతీగల, డిసెంబర్ 28 ప్రభాతవార్త



రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారంటూ ఎమ్మెల్సీ అనంత ఉదయ భాస్కర్ పై తెలుగుదేశం పార్టీ నేతలు అడ్డతీగల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. టీడీపీ మండల అధ్యక్షులు జర్తా వెంకట రమణారెడ్డి ఆధ్వర్యంలో ఎస్సై వినోద్‌కు ఫిర్యాదు అంద జేశారు. ఎమ్మెల్యేపై లంచాల ఆరోపణలు చేస్తూ ఉద్దేశ పూర్వకంగా వ్యాఖ్యలు చేయడం వల్ల నియోజకవర్గంలో అలజడి నెలకొందని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## అ'పూర్వ' ఆనంద సమ్మేళనం

(నక్కపల్లి, ప్రభాతవార్త)





మండల కేంద్రమై నక్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1983 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థులు కుటుంబ సభ్యులతో పాఠశాల ఆవరణ లో ఆదివారం సమావేశం అయ్యారు. తెలుగు రాష్ట్రా ల్లో వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన వీరు ఉద యమే నక్కపల్లిలో తాము చదువుకున్న స్కూలుకు చేరుకు న్నారు. ఆనాటి చదువులు, ఉపాధ్యాయుల తీరు, ఆటపాటలను, సరదాగా గడిపిన రోజులను గుర్తు చేసుకున్నారు. తమ భార్యా పిల్లలకు ఆనాటి తరగతి గదులను చూపించారు. తమకు పాఠాలు చెప్పిన టీచర్లను, వారు నేర్పిన క్రమశిక్షణను. ఉపాధ్యాయుల బెత్తం దెబ్బలను నెమరు వేసుకున్నారు. అప్పటికి, ఇప్పటికీ బోధనలో, విద్యార్థులలోనూ వచ్చిన మార్పులను మననం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఇద్దరు తెలుగు టీచర్లు, ఇద్దరు సైన్స్ టీచర్లను వీరు శాలువాలు కప్పి సన్మానించారు. ఆనాటితో పోల్చుకుంటే నేడు తెలుగు మాధ్యమానికి ప్రాధాన్యత తగ్గడంపై ఆవేదన వ్యక్తం చేశారు. పూర్వ విద్యార్థి లలో ఒకరైన సిఆర్‌పి ఎఫ్ రిటైర్డ్ కటికారెడ్డి వెంకటేష్ తెలుగు పద్యాలను శ్రావ్యంగా ఆలపించారు. మరో పూర్వ విద్యార్థి స్టీల్ ప్లాంట్ ఉద్యోగి దాడి రామారావు నాటి రోజుల్లో విద్యార్థులు, ఉపాధ్యాయుల మధ్య ఉన్న అనుబంధాని వివరించారు. అనంతరం ఈ హైస్కూల్ పిల్లల కోసం మంచినీటి ప్యూరిఫైడ్‌ను పూర్వ విద్యార్థులు ప్రస్తుత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు అందజేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సీనియర్ పాత్రికేయులు బొల్లం కోటేశ్వరరావు, మాజీ ఎంపిటిసి గెట్టం గణేష్, కర్రి వెంకట సత్యనారాయణ (కేవి), దాసం వెంకటాద్రి ,ఉపమాక శ్రీనివాసరావులతోపాటు పలువురు పూర్వ విద్యార్థులు ఉన్నారు.

### నూతనంగా ఏర్పాటు కానున్న రెవెన్యూ డివిజన్లో భాగంగా

## అడ్డరోడ్డులో తహశీల్దార్ రమేష్ బాబు భవనాలు పరిశీలన

ఎస్.రాయవరం, ప్రభాతవార్త



నూతనంగా ఏర్పాటు కానున్న రెవిన్యూ రెవిన్యూ డివిజన్ భాగంగా ఆదివారం అడ్డరోడ్డులో భవనాలను తహశీల్దార్ రమేష్ బాబు పరిశీలించారు. రైతు భరోసా కేంద్రం. వెలుగు శిక్షణ కేంద్రం ఆరోగ్య కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బొలిశెట్టి గోవిందరావు. సర్పంచ్ సత్యనారాయణ. రెవెన్యూ సిబ్బంది పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## తలరాతను మార్చేది భగవద్గీత శ్రీకృష్ణ చరణానంద భారతీ స్వామీ

నక్కపల్లి, డిసెంబరు 27, ప్రభాతవార్త



ఈ సువిశాల ప్రపంచంలో భగవద్గీతను మించిన గ్రంథం మరొకటి లేదని, ప్రతీ ఒక్కరి తలరాతను మార్చే శక్తి భగవద్గీతకు మాత్రమే వుందని భారతీయ ధర్మ పరిషత్ జాతీయ అధ్యక్షుడు శ్రీకృష్ణ చరణానంద భారతీ స్వామి చెప్పారు. మండలంలోని ఉపమాక వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద శనివారం హిందూ సమ్మేళనం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన శ్రీకృష్ణ చరణానంద భారతీ స్వామి భక్తులనుద్దేశించి అనుగ్రహ భాషణం చేశారు. ప్రతీ ఒక్కరూ కర్మను చేయాలని శ్రీకృష్ణ పర మాత్మ భగవద్గీత ద్వారా ఉపదేశించారని చెప్పారు. ఈ క్రమంలో ఇతరులకు ఉపయోగపడే మంచి పనులు చేసినప్పుడు ప్రతీ ఒక్కరూ హర్షిస్తారని చెప్పారు. భగవంతుడే భక్తుల వద్దకు రావాలంటే అందుకు ఏకైక మార్గం అరిషడ్వార్గాలను విడిచిపెట్టాలని అలా వాటిని విడిచిపెట్టిన వారే గొప్ప జ్ఞానవంతులన్నారు. ఈ కార్యక్రమంలో ఆధ్యాత్మికవేత్తలు పేకేటి రాజారావు, వీవీకే ప్రసాద్ నాయుడు. ఆర్ఎస్ఎస్. ఎస్ఎస్ఎఫ్ ప్రతి నిధులు వాసిపిల్లి నూకరాజు, ఈగల వెంకటేశ్వరరావు, కె.లలిత, రామాల శివ నాగేశ్వరరావు, మహాలక్ష్మి పరిమళ తదితరులు పాల్గొన్నారు.

## తరలి వచ్చిన కళింగ సోదరులు.. కలిసి వచ్చిన ఆత్మీయ కలయిక

మాధవధార, డిసెంబర్ 28ప్రభాతవార్త



కళింగ ఆత్మీయ సద్దస్సు శ్రీకాకుళం వేదికగా ఆదివారం జరిగింది. ఈ సదస్సుకు రాష్ట్రం నలుమూలల నుంచి వేల సంఖ్యలో కళింగ సభ్యులు తరలి వెళ్లారు. ఈ ఆత్మీయ సద్దస్సులో ఎమ్మెల్యే కూన రవి కుమార్, దువ్వాడ శ్రీనివాస్, దివ్వెల మాధురి,మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం, మాజీ కేంద్ర మంత్రి కిల్లి కృపారాణి పాల్గొన్నారు. ఆత్మీయ కలయికలు బంధాలు, బంధు త్వాలు పెంచుతాయని పలువురు వ్యక్తం చేశారు. చట్ట సభలలో కళింగ కులస్తులకు ప్రాముఖ్యత కల్పించాలని, నామినేటెడ్ పదవులలో కళింగులకు అవకాశం కల్పిం చాలని పలువురు వ్యక్త పరిచారు. అపార విజ్ఞానం, అనుభవం కలిగిన కళింగ కుటుంబ సభ్యులు అన్ని రంగాలలో ఆరి తేరి ఉన్నారని, ముఖ్యంగా ఉత్తరాంధ్రలో కళింగ కుటుంబాలు అధికంగా ఉన్నారని ప్రతి ఏడాది రాష్టంలో ఏదో ఒక జిల్లాలో ఈ ఆత్మీయ సద్దస్సు నిర్వహించడం జరుగుతుందని ఈ ఏడాది శ్రీకాకుళం వేదికగా నిర్వహించిన ఈ సద్దస్సు అదరహో అనిపించిందని పలువురు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సంస్కృతిక కార్యక్రమాలు, తేనేటి విందు ఆకర్షణగా నిలిచాయి.మాజీ కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్,విశాఖ జిల్లా కళింగ ఖరవేళ అధ్యక్షులు పేడాడ నర్సింగరావు, పేడాడ రమణి కుమారి,మాజీ విఎంఆర్డిఏ చైర్మన్ సనపల చంద్రమోళి, కళింగ నాయకులు సనపల కీర్తి, మూల వెంకట్రావు,పప్పల లక్షణ,సనపల వరప్రసాద్,ప్రముఖులు పాల్గొన్నారు.

## సభ్యుల సంక్షేమం, సమస్యల పరిష్కారమే లక్ష్యం

### విశాఖపట్నం స్టీల్ అండ్ సిమెంట్ డీలర్స్ అసోసియేషన్ (వి.ఎస్.సి.డి.ఏ) అధ్యక్షులు గ్రంధి రాంజీ

విశాఖపట్నం, డిశంబర్ 28, ప్రభాతవార్త




సభ్యుల సంక్షేమానికి, వారి సమస్యల పరిష్కా రానికి రాజీపడకుండా చిత్తశుద్ధితో కృషి చేస్తామని విశాఖపట్నం స్టీల్ అండ్ సిమెంట్ డీలర్స్ అసోసియేషన్ (వి.ఎస్.సి. డి.ఏ) అధ్యక్షులు గ్రంధి రాంజీ తెలిపారు. అసోసియేషన్‌కు సభ్యులు నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నగరంలోని ఓ స్టార్ హోటల్‌లో జరిగిన కార్యక్రమంలో నూతన కార్యవర్గం పదవీ బాధ్యతలను స్వీక రించింది. అసోసియేషన్ అధ్యక్షులు గ్రంధి రాంజీ, కార్యదర్శి ఎంఆర్ ప్రసాద్ రాజు పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తమ పట్ల ఎంతో విశ్వాసంతో ఎన్నుకున్న సభ్యుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా పని చేస్తామన్నారు. సభ్యుల సంక్షేమమే తమ తొలి ప్రాధాన్యతని చెప్పారు. అసోసి యేషన్‌లో ఏ సభ్యుడికైనా వ్యాపారపరమైన సమస్యలు ఉంటే వాటి పరిష్కారానికి కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. సభ్యులకు అండదండగా ఉంటూ వారి వ్యాపార అభివృద్ధికి చేయూత అందిస్తామ న్నారు. 25సం.లుగా తమ అసోసియేషన్ విజయవంతంగా పనిచేస్తుందని తెలిపారు. ప్రభుత్వం తమకు ప్రత్యేకంగా యార్డును కేటాయించాలని రాంజీ కోరారు. ప్రభుత్వం యార్డ్ కేటాయిస్తే డీలర్స్ అందరికీ ఎంతో ప్రయోజనం చేకూర్తుందని రాంజీ అన్నారు. యార్డు కోసం అసోసియేషన్ తరపున కృషి చేస్తామని తెలిపారు. అసోసియేషన్ కార్యదర్శి ఎంఆర్ ప్రసాద్ రాజు మాట్లాడుతూ సభ్యులందరికీ 24 గంటలు అందుబాటులో ఉంటామన్నారు. వ్యాపార రంగంలో సభ్యుల ఎదుగుదల లక్ష ్యంగా వారికి ప్రోత్సాహాన్ని అందిస్తామన్నారు. తమకు ప్రభుత్వం స్థలాన్ని కేటాయిస్తే కమ్యూనిటీ హాలును నిర్మించు కుంటామని తెలిపారు.అసోసియేషన్ చైర్మన్ ఎం.త్రినాధరావు అధ్యక్షతన అసోసియేషన్ సర్వసభ్య సమావేశం జరిగింది. అసోసియేషన్ కోశాధికారి వి.గిరీష్ నాయుడు, సభ్యులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ కిక్‌బాక్సింగ్ పోటీలకు రాష్ట్ర స్థాయి ఎంపికలు

గాజువాక,డిసెంబర్ 28,ప్రభాతవార్త




ఆంధ్రా యూనివర్సిటీ బాక్సింగ్ హాల్‌లో రాష్ట్ర స్థాయి కిక్ బాక్సింగ్ పోటీలు అంతర్జాతీయ పోటీలకు ఆదివారం ఎంపిక కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా బిజేపి రాష్ట్ర మీడియా పేనలిస్ట్, రాష్ట్ర కిక్ భాక్సింగ్ సంఘం గౌరవ అధ్యక్షులు డా.కరణంరెడ్డి నరసింగరావు బౌట్ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా కేఎన్ఆర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా తొమ్మిది జిల్లాల నుండి రెండు వందల మంది కిక్ బాక్సింగ్ క్రీడాకారులు పాల్గొన్నారని అన్నారు. గెలుపొం దిన వారు ఫిబ్రవరిలో న్యూఢిల్లీలో జరుగబోయే అంతర్జాతీయ స్థాయి ఓపెన్ కిక్ బాక్సింగ్ పోటీ ల్లో పాల్గొంటారని అన్నారు. అదేవిధంగా మార్చిలో బెంగుళూరులో జరగనున్న కేలో ఇండియా సౌత్ ఇండియా మహిళా కిక్ బాక్సింగ్ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. అనంతరం ఇటీవల జాతీయ స్థాయి రిఫరీలుగా ఎంపికైన వారిని సత్కరించి జ్ఞాపికలను అందజేసారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్ష,ప్రధాన కార్యదర్శిలు ఆనంద్ బాలు, జోగారావు కోచ్లు సునీల్, శరత్, అనీల్, నర్సింహారావు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## తిరుప్పావై

### 14వ పాశురము



ఉజ్జళ్ కపులైక్కడై
తోట్టత్తువావియుళ్
శెజ్జకునీర్ వాయ్నెకిళున్దు అమ్బుల్
వాయ్ కూమినకాణ్,
శెంగల్ పొడిక్కూటై వెణ్ణల్
తవత్తవర్
తంగళ్ తిరుక్కోయిల్ శంగిడువాన్
పోకిన్దార్,
ఎంగళై మున్నమ్ ఎళుప్పువాన్
వాయ్ పేశుమ్,
నంగాయ్ ! ఎళున్దిరాయ్ !
నాణాదాయ్ !
నావుడైయాయ్! శంగొడు శక్కర
మేన్దుమ్ తడక్కైయన్,
పంగయక్కణ్ణానై ప్పాడేలో
రెమ్బావాయ్.

ఎర్రతామరలు వికసించినవి. నల్లకలువలు ముడుచుకొన్నవి. జేగురురాళ్ళ పొడితో రంగు అద్దిన వస్త్రమలతో తెల్లని పలువరుస కలిగిన సన్యాసులు తమ దేవాల యమునకు ఆరాధన చేయుటకు పోవుచున్నారు. ఓ పరిపూర్ణురాలా, ఓ సిగ్గులేనిదానా, ఓ మాట నేర్పు గలదానా మధురముగా మాటలాడుదానా శంఖ చక్రముల ధరించిన పొడవైన బాహువులగల పుండరీకాక్షుని భజించుటకు రావమ్మా అని వెలుపలి గోపికలు లోపలి గోపికను మేల్కొ లుపుతున్నారు.

**ఫలం:** "జ్ఞానము కలుగుతుంది"

**చెలిచిట్కా:** ✦ వావింలాకు పావుతులం, మిరియాలు పావు తులం నూరి మూడు రోజులు రెండుపూటలా పుచ్చుకొన్న పచ్చకామెర్లు తగ్గును. చప్పిడి పత్యం. ✦ నూనె తెలగపిండి బెల్లం, జిల్లేడుపాలు సమపాళ్ళుకలిపి యిచ్చిన పిచ్చికుక్క కాటుతగ్గి విషము హరించును.

## అలవాట్లు-అభివృద్ధి

ప్రతి మనిషిలోను కొన్ని మంచి అలవాట్లు, కొన్ని చెడు అలవాట్లు ఉంటాయి. ఈ అలవాట్లు ఇప్పటి జీవన విధానం వలన మారుతూ ఉన్నాయి. మనలో ఒక నానుడి ఉంది ,అదేమిటంటే అలవాటులో పొరపాటు ,ఈ నానుడి దాదాపు ప్రతి ఒక్కరి నోటా మనం తరచూ వింటూనే ఉంటాము. అలవాట్లు ఉన్నప్పుడే పొరపాట్లు జరుగుతూ ఉంటాయి. అలవాట్లు లేని వారు అంటూ ఎవరూ ఉండరు. వాటిని బట్టి నిర్ధారించ వచ్చు మనిషి ఎలాంటి వాడో.అంటే మంచి వాడా ,చెడ్డవాడా అనే విభజన చేయవచ్చు. అయితే ఈ విభజన చేసే దెవరు?దీనికి ప్రామాణిక మేమిటి? అనే ప్రశ్నలు తలెత్తుత్తాయి.మన అలవాట్లు సాటివారికి ఇబ్బంది కలిగించకూడదు.అలాగే ఆ వ్యక్తి శారీరక ,మానసిక ఆరోగ్యాన్ని అవి దెబ్బతీయకూడదు. ఇలాంటి వాటినే మంచి అలవాట్లు అని నిర్వచించుకోవచ్చు. ఆలాగే మన అలవాట్లు సమాజానికి, లోక కల్యాణానికి ఉపయోగపడేలా ఉంటే అవి ఇంకా ఉత్తమమైనవి. మనం ఇప్పుడు ఎంతో అభివృద్ధి చెందామని గొప్పలు చెప్పుకుంటున్నా మానవతా విలువలకు ఆచారాలు,సంప్రదాయాలకు బాగా దూరంగా జరిగి పోవడంతో మన అలవాట్లు కూడా మారిపోతున్నాయి.మనిషి దైనందిన జీవితంలో వేగం పెరిగిన మాట నిజమే కానీ ఆ వేగం ఆచార వ్యవహారాలను సంప్రదాయాలను భంగ పరచకూడదు. కానీ ప్రస్తుతం జరుగుతున్నది అదే. ఉదాహరణకు దైవ ప్రార్థన అనేది మనకు బాల్యం నుంచి అలవాటు.ప్రాతః కాలానికి ముందే కాలకృత్యాలు తీర్చుకొని స్నానమాచరించి దైవ ప్రార్థన చేయడం తరతరాలుగా వస్తున్న ఆచారం. అయితే ఆధునిక కాలంలో రాత్రి బాగా పొద్దు పోయేంతవరకు మెలకువగా ఉండటం వల్ల తెల్లవారుజామున లేచే అలవాటు పోయింది. నిద్ర నుంచి లేస్తూనే దేవుని స్మరించుకోవడం అనే అలవాటుకు కూడా దూరం అవుతున్నాం. దీనికి కూడా ఆధునిక జీవనంలో పెరిగిన వేగమే కారణం.ఎన్ని పనులు ఉన్నా ఇతర అలవాట్లను ఆచారాలనూ మాత్రం దూరం చేసుకోము. ఎన్ని ఒత్తిడులు ఉన్నా, ఎంత బలమైన పనులు ఉన్నా మన పెద్దలు తమ అలవాట్లను ఆచారాలను ఇప్పటికీ పాటిస్తూ ఉంటారు. ఆధునిక సమాజంలో శరీరాన్ని, సంసారాన్ని గుల్ల చేసే అలవాట్లను మాత్రం వదిలేందుకు ఏ మనిషి ఇష్టపడడు. మనిషి వృద్ధికి దోహదం చేసేవే మంచి అలవాట్లు.పెద్దలు చేసే పనులు చూసి పెరిగే పిల్లలు, వాళ్లనే అనుకరిస్తారు.మన మంచి అలవాట్లను పాటిస్తూ, వారికి చెప్తూ ఉంటే వారు కూడా ఆ అలవాట్లనే అనుకరిస్తారు.



**- పాలపర్తి సంధ్యారాణి**

## వీల్‌చైర్ నుండి ఛార్టర్డ్ అకౌంటెంట్‌గా..

సంకల్ప బలం ఉండాలే కానీ... శారీరక వైకల్యం విజయాల్ని ఆపలేదు... అందుకు నేహా బన్సల్ ఓ గొప్ప ఉదాహరణ... పదమూడేళ్ల వయసులో చక్రాల కుర్చీకే పరిమితమైనా... ఆమె కలలు కనడం ఆపలేదు. సీఏ ఫైనల్స్‌లో జాతీయ స్థాయిలో పదో స్థానం అగ్రశ్రేణి ఛార్టర్డ్ అకౌంటెంట్‌గా ఎదిగారు. ఆపై లెన్స్‌కార్ట్ కో ఫౌండర్‌గా మారి ఆ సంస్థలో కీలక పాత్ర పోషించారు. తాజాగా హురూన్ ఇండియా జాబితాలోనూ స్థానం సంపాదించుకున్నారు. గత ఏడాది నేహా బన్సల్ తన అన్నయ్య పీయూష్ బన్సల్‌తో కలిసి లెన్స్‌కార్ట్‌లో 160 కోట్ల రూపాయల పెట్టుబడి పెట్టి వార్తల్లో నిలిచారు. ఆ సంస్థ ఐపీఓకి వెళ్లడానికి ముందు తీసుకున్న ఈ సాహసోపేతమైన నిర్ణయం అందరినీ ఆశ్చర్యపరిచింది. అయితే, అది సంస్థ భవిష్యత్తుపై తనకున్న నమ్మకమేనంటారామె. నేహా వ్యూహాత్మక ఆలోచనల్ని అమలు చేయడంలో దిట్ట. ప్రస్తుతం ఈ సంస్థలో వర్తకం, లీగల్ సంస్థల బాధ్యతల్ని చూస్తున్నారు. ఢిల్లీలో పుట్టి పెరిగారీమె. 13 ఏళ్ల వయసులో వెన్ను సంబంధిత సమస్య కారణంగా నేహా శరీరం కింది భాగమంతా అచేతనంగా మారింది. దీంతో చక్రాల కుర్చీకే పరిమిత మయ్యారు. ఆడిపాడాల్సిన వయసులో కదల్లేక జపోవడం ఆమెను ఎంతో బాధించింది. కానీ, కుటుంబం అండగా నిలవడంతో తనని తాను అంగీకరించడం మొదలు పెట్టారు. దృష్టినంతా చదువు మీదకు మళ్లించారు. బీకామ్ ఆనర్స్ చదివిన నేహా కళాశాల టాపర్ కూడా. అయితే, వైకల్యం ఉందన్న కారణంతో నేహాను క్యాంపస్ ఇంటర్వ్యూకి అనుమతి లేదట. దీనికోసం మొదట ఎంతో బాధపడినా... నిరాశపడకుండా తన లక్ష్యాన్ని మార్చుకుని సీఏ చేయాలనుకున్నారు. అనుకున్నట్లుగా చదివి సిఏ ఫైనల్స్‌లో ఆఖిల భారత స్థాయిలో పదో ర్యాంకు సాధించారు. ఛార్టర్డ్ అకౌంటెంట్ అ వ్వాలనే కలను నెరవేర్చుకున్నారు. తాను నిరూపించు కున్నారు. పరిపూర్ణ సామర్థ్యం ఉన్నప్పటికీ జీవితం మీద ప్రతికూలతతో ఉండటమే నిజమైన వైకల్యం' అంటారామె.




**అన్నతో కలిసి...** తన సీఏ చదువు...జాగ్రత్తనూ, ముందు చూపుతో ఆలోచించే తత్వాన్నీ నేర్పిందంటారు నేహా. చార్టర్డ్ అకౌంటెంట్గా కెరియర్ ఆరంభించి... ప్రొఫెషనల్ ఫైనాన్స్, అధికారి అడ్వైజరీగా పనిచేశారు. 2008లో అన్న పీయూష్ బన్సల్‌తోకలిసి లెన్స్‌కార్ట్. కామ్‌ను కలిగి. ఇంటిదగ్గరే కంటి పరీక్షలు, పర్సనలైజ్డ్ సర్వీసులు అందిస్తూ, మధ్యవర్తిత్వం లేకుండానే తక్కువ ధరలో, స్టైల్ ఐవేర్ డిజైన్లను రిటైల్‌గా వినియోగదారుడికి అందించడమే లక్ష్యంగా ముందుకు నడిపించారు. 2500లకి పైగా స్టోర్లలతో... వినియోగ దారుల ముందు కనిపించే బాండ్ ఫేస్ పీయుష్ అయితే, నేహా కంపెనీకి వెన్నెముక. హైస్టేక్ నిధుల సేకరణ. ఈ కామర్స్ వేదికగా మొదలైన ఈ వ్యాపారాన్ని ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా 2500లకి పైగా స్టోర్లతో... వినియోగదారుల ముందు కనిపించే బ్రాండ్ ఫేస్ పీయుష్ అయితే, నేహా కంపెనీకి వెన్నెముక హైస్టేక్ నిధులు సేకరణ, రెగ్యులేటరీ డిస్‌క్లోజర్స్, అంతర్జాతీయ కనుగోళ్లు వంటి నిర్ణయాల్లో నేహా చురుగ్గా వ్యవహరించారు. టెక్నాలజీపై దృష్టిపెట్టి ఎఐ పవర్డ్ ఐ టెస్ట్ నుంచి డేటా ఆధారిత నిర్ణయాలతో ధైర్యంగా ముందడుగు వేయబట్టే.. ప్రస్తుతం ఈ సంస్థ అంతర్జాతీయ స్థాయిలో తనదైన ముద్ర వేస్తోంది.


## రంగవల్లి



హసిత ఉన్నవ
హైద్రాబాద్



21 చుక్కలు, 11 వరకు మధ్య చుక్కలు



**ముగ్గులకు ఆహ్వానం** మా చిరునామా
ఎడిటర్, 'చెలి' వార్త, నం.396, లోయర్‌ట్యాంక్ బండ్, డిబిర్ మిల్స్ పక్కన, హైదరాబాద్-80.Gmail: cheli@vaartha.com
కృత్రిమ మేధతో రూపొందించిన ముగ్గులు పంపవద్దు

## అవసరం నేర్పిస్తుంది ..



ఎంత చెప్పినా బాబుకి లెక్కలు అర్థం కావడం లేదు. 14 ఏళ్లు వచ్చినా పాప గడియారం చూసి సమయం చెప్పలేక పోతోంది. పిజ్జా, బర్గర్లు అలవాటై ఇంట్లో చేసినవేమీ తినడం లేదు. ఇలా చెప్పుకొంటూ పోవాలె కానీ పిల్లల మీద తల్లులకు ఎన్ని ఫిర్యాదులో. చూడటానికి చిన్నగా కనిపించినా... ఇలాంటివన్నీ నైపుణ్యం లోపాల జాబితాలోకే వస్తాయి. అయితే ఇవి సంపాదించుకోవడానికి ఓ అవసరం, అవకాశం రావాలి. దాన్ని తల్లులే సృష్టించాలి. అవసరమే పాఠాలు నేర్పిస్తుంది అంటున్నారు నిపుణులు. లెక్కలు అర్థం కానప్పుడు రూ.50 ఇచ్చి దుకాణానికి పంపండి. రూ.35 సరకులే తెమ్మనండి. అలానే పాకెట్ మనీ ఇచ్చి లెక్క చెప్పమనండి. అంతా ఓ చోట రాసి, ఇవ్వమనండి. ఇలా అన్నా లెక్కలు నేర్చుకుంటారు. స్మార్ట్ వాచ్లు, ఫోన్లు దగ్గరుంటే గడియారం చూసి సమయం చెప్పడం ఎలా వస్తుంది పిల్లలకి. అవన్నీ లేనప్పుడే కదా దీని అవసరం పడేది. వాటిని దూరం చేసి చూడండి. దీన్ని తప్పకుండా నేర్చుకుంటారు. అలానే బయటి వంటకాలను పూర్తిగా బ్యాన్ చేస్తే... ఇంటివంట తినడం తప్ప వారిదగ్గర పరిష్కారం ఏముంటుంది. ఇలా మంచి అలవాట్లనీ, నైపుణ్యాన్ని నేర్చుకునే మీరు కల్పించాలే తప్ప... పిర్యాదులు చేస్తే, వారిని దండిస్తే వాళ్లకి ఏదీ నేర్పలేరు. సమస్య ఉంటే దానికి పరిష్కారం కూడా ఉంటుంది. మన ఆలోచనలకు కాస్త పదును పెడితే... పిల్లలకు మనం నేర్పలేనిది, వాళ్ల నేర్చుకోలేనిదంటూ ఏది ఉండదు. పాటిస్తారుగా మరి!

## కోకోనట్ కేక్ ..

**కావలసినవి:**
కొబ్బరి తురుము, ఉప్మారవ్వ, మైదాపిండి, ఆరెంజ్ జ్యూస్ కప్పు చొప్పున, పంచదార కప్పున్నర, వెజిటబుల్ ఆయిల్ పావు కప్పు, ఉప్పు చిటికెడు, కోడిగుడ్లు 4, బేకింగ్ పౌడర్ చెంచా, వెన్న, నిమ్మరసం టేబుల్ స్పూన్ చొప్పున

**తయారీ:** మిక్సింగ్ బౌల్లో కొబ్బరి తురుము, మైదా, ఉప్మారవ్వ, ఉప్పు, బేకింగ్ పౌడర్లను బాగా కలిపి పక్కనుంచాలి. ఆరెంజ్ జ్యూస్లో పచ్చ సొన, వెజిటబుల్ ఆయిల్ వేసి బీట్ చేసి.. కొబ్బరి మిశ్రమంలో కలపాలి. మరో పాత్రలో తెల్లసొన, పంచదారలను ఎలక్ట్రిక్ మిక్సర్తో కలపాలి. మెత్తటి పేస్టులా అయ్యాక.. దీన్ని కూడా కొబ్బరి మిశ్రమానికి జతచేసి కలియబెట్టాలి. అందులో నిమ్మరసం జోడించి ఇంకోసారి కలిపి.. వెన్న రాసిన ప్యాన్‌లో సమంగా సర్దాలి. అవెన్లో 180 డిగ్రీ సెల్సియస్ వద్ద 30 నిమిషాలు బేక్ చేయాలి. బయటకు తీసి.. కాస్త కొబ్బరి తురుము చల్లాలి. అంతే.. కోనట్ కేక్ తిని ఆనందించడమే తరువాయి.




# తెర

## '45 ది మూవీ' అందరినీ ఆకట్టుకుంటుంది



శివరాజ్ కుమార్. తెలుగు వాళ్లు మంచి చిత్రాల్ని ఎప్పుడూ ఆదరిస్తారు. '45 ది మూవీ' ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో రియల్ స్టార్ ఉపేంద్ర.. కరుణాడ చక్రవర్తి శివ రాజ్ కుమార్, రియల్ స్టార్ ఉపేంద్ర, రాజ్ బి శెట్టి వంటి స్టార్‌లతో అర్జున్ జన్య తెరకెక్కించిన చిత్రం '45 ది మూవీ'. ఈ చిత్రాన్ని సూరజ్ ప్రొడక్షన్స్ బ్యానర్ మీద ఉమా రమేష్ రెడ్డి, ఎం రమేష్ రెడ్డి భారీ ఎత్తున నిర్మించారు. మైత్రి ద్వారా తెలుగులో జనవరి 1న ఈ సినిమాను గ్రాండ్‌గా రిలీజ్ చేయబోతోన్నారు. ఈ క్రమంలో నాడు ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. శివరాజ్‌కుమార్ మాట్లాడుతూ,వేద తరువాత మళ్లీ '45 ది మూవీ' కోసం హైదరాబాద్‌కు వచ్చాను. నాలుగైదు నిమిషాల్లోనే అర్జున్‌జన్య అద్భుతంగా స్టోరీని నెరేట్ చేశారు.ఇంటర్వెల్, క్లైమాక్స్ అద్భుతంగా అనిపించింది. ఉపేంద్ర మాట్లాడుతూ, అర్జున్ కథను నెరేట్ చేసిన విధానం నాకు చాలా నచ్చింది. మ్యూజిక్ డైరెక్టర్‌గా ఆయన ఎంత సక్సెస్ అయ్యారో నాకు తెలుసు.దర్శకుడు అర్జున్ జన్యా మాట్లాడుతూ,'45 ది మూవీ'లో ఓ కొత్త ప్రపంచాన్ని చూడబోతోన్నారు. మూడున్నరేళ్లుగా ఈ మూవీ కోసం కష్టపడ్డాను. నాకు ఈ అవకాశం ఇచ్చిన శివన్నకి, ఉపేంద్రకి థాంక్స్. నిర్మాత రమేష్ రెడ్డి మాట్లాడుతూ,45 మూవీ గురించి ఎంత చెప్పినా తక్కువే. ఈ సినిమాని చూస్తే దీని విలువ తెలుస్తుంది. గరుడ పురాణం గురించి చాలా గొప్పగా చెప్పే చిత్రమిది. మైత్రి శశి మాట్లాడుతూ,మాకు '45 ది మూవీ రిలీజ్ చేసేందుకు అవకాశం ఇచ్చిన టీంకు థాంక్స్. ఇంటర్వెల్ వరకు ఒకలా ఉంటుంది.

## ప్రియాంక మోహన్. ఫస్ట్ లుక్ పోస్టర్స్ విడుదల



వెర్సటైల్ స్టార్ ధనంజయ ప్రధాన పాత్రలో నటిస్తోన్న '666: ఆపరేషన్ డ్రీమ్ థియేటర్' సినిమా ప్రారంభమైనప్పటి నుంచి ఎన్నో అప్డేట్స్‌తో ఆకట్టుకుంటోంది. ఇప్పటికే పలువురు స్టార్స్‌తో నిండిన ఈ సినిమాలోకి ఇప్పుడు పాపులర్ హీరోయిన్ ప్రియాంక మోహన్ జాయిన్ అయ్యారు. తాజాగా ఈ సినిమాలో ఆమె ఫస్ట్ లుక్ పోస్టర్స్‌ను మేకర్స్ విడుదల చేసింది.ధనంజయ ప్రధాన పాత్రలో నటిస్తున '666: ఆపరేషన్ డ్రీమ్ థియేటర్' సినిమాలో డా. శివరాజ్‌కుమార్ కూడా కీలక పాత్రలో కనిపించనున్నారు. సినిమా మూడు షెడ్యూల్స్ షూటింగ్‌ను పూర్తి చేసుకుంది. ఈ చిత్రాన్ని తెలుగు, కన్నడ భాషల్లో విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.

## 'రాజా సాబ్' బ్లాక్ బస్టర్ కావాలి




**రెబల్ స్టార్ ప్రభాస్**

రెబల్ స్టార్ ప్రభాస్ నటిస్తున్న ప్రెస్టీజియస్ మూవీ"రాజా సాబ్" ఈ చిత్రాన్ని హారర్ కామెడీ జానర్‌లో ఎవర్ గ్రీన్ మూవీగా నిలిచిపోయేలా తెరకెక్కిస్తున్నారు దర్శకుడు మారుతి. 'రాజా సాబ్' సినిమాను భారీ ప్రొడక్షన్ వ్యాల్యూస్‌తో అన్ కాంప్రమైజ్డ్‌గా నిర్మిస్తున్నారు నిర్మాతలు టీజీ విశ్వప్రసాద్, కృతి ప్రసాద్. మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ ఈ చిత్రంలో హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. సంక్రాంతి సందడిని రెట్టింపు చేసేందుకు జనవరి 9న "రాజా సాబ్" సినిమా వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ రోజు హైదరాబాద్‌లో "రాజా సాబ్" ప్రీ రిలీజ్ ఈవెంట్ ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హీరోయిన్ రిద్ధి కుమార్ మాట్లాడుతూ, రాజాసాబ్ పర్ఫెక్ట్ ఎంటర్ టైనర్ మూవీ. ప్రభాస్ మనందరికీ డార్లింగ్. హీరోయిన్ మాళవిక మోహనన్‌మాట్లాడుతూ, నాకు తెలుగు సినిమా ఇండస్ట్రీ అంటే ఇష్టం, గౌరవం. ప్రభాస్ లాంటి పాన్ ఇండియా స్టార్ సరసన నటిస్తూ,అడుగుపెడతానని ఊహించలేదు. హీరోయిన్ నిధి అగర్వాల్ మాట్లాడుతూ,ఇండియా బిగ్గెస్ట్ సూపర్ స్టార్ ప్రభాస్‌తో కలిసి సినిమా చేయడం కల నిజమైన అనుభూతి కలిగిస్తోంది. డైరెక్టర్ మారుతి మాట్లాడుతూ, అది మీరు ఇస్తున్న సపోర్ట్ వల్లే. రాజా సాబ్ వెనక బలంగా నిలబడింది ఇద్దరు. ఒకరు ప్రభాస్, మరొకరు విశ్వప్రసాద్. రెబల్ స్టార్ ప్రభాస్ మాట్లాడుతూ, నాఫ్యాన్స్ అందరికీ హాయ్, ఈమధ్యే జపాన్ ఫ్యాన్స్‌ను కలిసినప్పుడు ఇలాగే హ్యాపీగా ఫీలయ్యా. మీ అందరి కోసం కొత్త హెయిర్ స్టైల్‌లో వచ్చా. అనిల్ తడానీ నా బ్రదర్ లాంటి వారు. ఆయన నా సినిమాలకు నార్త్ లో సపోర్ట్ చేస్తుంటారు. సంజయ్ దత్ గారు క్లోజ్ షాట్ పెడితే సీన్ మొత్తం తినేస్తారు, షాకై పోతారు. ఈ సినిమాకు అనుకున్న బడ్జెట్ పెరిగింది. అయినా ఎంతో ధైర్యంగా విశ్వప్రసాద్ సినిమా నిర్మించారు.

## 'ఈషా' విజయం క్రెడిట్ ప్రేక్షకులదే..

**వంశీ నందిపాటి**

. కంటెంట్ ఈజ్ కింగ్ అని మరోసారి ప్రూవ్ చేశారని వంశీ నందిపాటి

రాంబాయి వంటి బ్లాక్‌బస్టర్స్ అందించిన బన్నీవాస్, వంశీ నందిపాటిల సక్సెస్‌ఫుల్ ద్వయం తాజాగా నందిపాటి ఎంటర్ టైన్ మెంట్స్, బన్నీ వాస్ వర్క్స్ బ్యానర్స్ పై 'ఈషా'అనే హారర్ థ్రిల్లర్‌ను అందించారు. ఈ క్రిస్మస్‌కు విడుదలైన ఈ చిత్రం ఈ క్రిస్మస్ విజేతగా నిలిచింది. అఖిల్‌రాజ్ త్రిగుణ్ హీరోలుగా నటిస్తున్న ఈ చిత్రంలో హెబ్బాపటేల్ కథానాయిక. సిరి హనుమంతు, బబ్లూ, పృథ్వీరాజ్ ఇతర ముఖ్యపాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రాన్ని హెచ్‌వీఆర్ ప్రొడక్షన్స్ పతాకంపై ప్రముఖ నిర్మాత కేఎల్ దామోదర ప్రసాద్ సమర్పణలో హేమ వెంకటేశ్వరరావు ఈ చిత్రాన్ని నిర్మించారు. శ్రీనివాస్ మన్నె దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం బ్లాక్‌బస్టర్ దిశగా దూసుకెళుతోంది. ఈనేపథ్యంలో చిత్ర టీమ్ బ్లాక్‌బస్టర్ మీట్‌ను నిర్వహించారు.




## 'పతంగ్ 'బ్యూటిఫుల్ సినిమా



ఎస్‌కేఎన్ ప్రముఖ నిర్మాత డి.సురేష్ బాబు సమర్పణలో రూపొందిన చిత్రం 'పతంగ్' ఈ చిత్రం సినిమాటిక్ ఎలిమెంట్స్, రిషన్ సినిమాస్, మాన్‌సూన్ టేల్స్ సంస్థలు ప్రతిష్టాత్మకంగా నిర్మించాయి. ఈ స్పోర్ట్స్ డ్రామా ఈ చిత్రానికి విజయ్ శేఖర్ అన్నే, సంపత్ మకా , సురేష్ కొత్తింటి, నాని బండ్రెడ్డి నిర్మాతలు. ప్రణీత్ పత్తిపాటి దర్శకుడు. పాపులర్ దర్శకుడు నటుడు గౌతమ్ వాసుదేవ మీనన్, ప్రముఖ సింగర్, నటుడు ఎస్పీ చరణ్ ఈ చిత్రంలో కీలకమైన పాత్రల్లో కనిపించబోతున్నారు. క్రిస్మస్ కానుకగా విడుదలైన ఈ చిత్రం యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌గా మంచి రెస్పాన్స్‌ను రాబట్టుకుంది. కాగా ఈ చిత్రం సక్సెస్ మీట్ హైదరాబాద్‌లో జరిగింది. ఈ టీమ్‌ను అభినందించడానికి కల్ట్ ప్రొడ్యూసర్ ఎస్‌కేఎన్, హీరో సందీప్‌కిషన్‌లు ఈ ప్రెస్‌మీట్‌లో పాల్గొన్నారు. ఎస్‌కేఎన్ మాట్లాడుతూ, సినిమా చూశాను. చూడగానే ఈ మధ్య కాలంలో వన్‌ఆఫ్ ది బ్యూటిఫుల్ ఫిలిం. బ్యూటిఫుల్ ఎమోషన్స్. సినిమా చాలా జెన్యూన్‌గా అనిపించింది. సందీప్ కిషన్ మాట్లాడుతూ పతంగ్ సినిమాను నేను గమనిస్తున్నాను.ప్రతి ప్రమోషనల్ కంటెంట్ బాగుంది. నిర్మాతలు మాట్లాడుతూ, మంచి సినిమాను అందరూ సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను. అసోసియేట్ ప్రొడ్యూసర్ రమ్యఇలాంటి కొత్త సినిమాకు ఏమైనా చేయాలని అనిపించింది. దర్శకుడు ప్రణీత్ మాట్లాడుతూ, సినిమాకు వస్తున్న రెస్పాన్స్ బాగుంది. దొరకలేదు. కానీ మీకు దగ్గర్లో ఉన్న థియేటర్‌కు వెళ్లి సినిమా చూస్తే మీరు డిజప్పాయింట్ అవ్వరు అన్నారు.

## జనవరి 2న 'ఓ అందాల రాక్షసి ' విడుదల

దర్శకుడిగా, హీరోగా, సంగీత దర్శకుడిగా, కథకుడిగా షెరాజ్ మెహదీ అందరినీ ఆకట్టుకుంటూ ఉన్నారు. ప్రస్తుతం ఆయన 'ఓ అందాల రాక్షసి'అనే చిత్రంతో హీరోగా, దర్శకుడిగా మరోసారి ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఈ చిత్రంలో విహాన్షి హెగ్డే, కృతి వర్మలు హీరోయిన్లుగా నటించారు. స్కై ఈజ్ ది లిమిట్ బ్యానర్ మీద సురేందర్ కౌర్ నిర్మాతగా 'ఓ అందాల రాక్షసి' అనే చిత్రం జనవరి 2న రాబోతోంది. ఈ క్రమంలో చిత్రయూనిట్ ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించింది. ఈ కార్యక్రమంలో..కృతి వర్మ మాట్లాడుతూ, 'ఓ అందాల రాక్షసి' మూవీలో నాకు అవకాశం ఇచ్చిన షెరాజ్‌కి థాంక్స్. జనవరి 2న మేం ఆడియెన్స్ ముందుకు రాబోతోన్నాం. విహాన్షి హెగ్డే మాట్లాడుతూ,అమ్మాయిల్ని మోసం చేస్తే.. ఆ అందం రాక్షసిగా మారుతుంది. అదే మా'ఓ అందాల రాక్షసి'. ఈ చిత్రం, కథ నాకు చాలా నచ్చింది. అని అన్నారు.



విజయనగరం పార్వతీపురం మన్యం
25 Glorious years
వార్త

## తోటపల్లి దేవస్థానంలో ముక్కోటి ఏకాదశి ముస్తాబు



గరుగుబిల్లి డిసెంబర్ 28 ప్రభాతవార్త

మంగళవారం ముక్కోటి (వైకుంఠ) ఏకాదశి పర్వదినం సందర్భంగా శ్రీ కోదండ రామాలయం నందు ఉత్తర ( వైకుంఠ) ద్వారం ద్వారా భక్తులకు శ్రీ స్వామి వారి దర్శనం కల్పించబడును. ఈ సందర్భంగా శ్రీ కోదండ రామాలయం నందు అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుచున్నవి. అదేవిధముగా ముక్కోటి ఏకాదశి పర్వదినం నాడు ఉదయం 8గం.లకు శ్రీ కోదండ రామాలయం నుండి శ్రీ స్వామి వారి ఉత్సవ మూర్తులు తిరువీధి మహోత్సవ కార్యక్రమం నిర్వహించబడును. కావున అత్యంత పవిత్రమైన ఈ ముక్కోటి (వైకుంఠ) ఏకాదశి పర్వదినం నాడు ఉత్తర (వైకుంఠ) ద్వారం ద్వారా స్వామి వారి దర్శనం చేసుకొని స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని కార్య నిర్వహణ అధికారి బి శ్రీనివాసరావు తెలిపారు.

## ఘనముగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

గజపతినగరం, డిసెంబర్ 28 (ప్రభాతవార్త)



కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవ ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయం వద్ద నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ దుర్గాప్రసాద్ ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయ ఆవరణంలో కాంగ్రెస్ పార్టీ జెండాను డాక్టర్ దుర్గాప్రసాద్ ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎంతో చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ దేశ భవిష్యత్తు కోసం నిరంతరం పోరాటాలు చేస్తుందన్నారు. స్వాతంత్రోద్యమ కాలంలో కాంగ్రెస్ పార్టీ ఎంతో క్రియాశీలక పాత్ర పోషించిందన్నారు. రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో దేశంలో కాంగ్రెస్ పార్టీ సమర్థవంతంగా పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు భూమి రవితేజ, రాంబాబు, మురళి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## రాములమ్మ మృతికి శ్రద్ధాంజలి ఘటించిన మాజీ ఎంపీ బెల్లాన



గరివిడి డిసెంబర్,28 ప్రభాతవార్త

కొండపాలెం(గరివిడి) మేజర్ పంచాయతీ సీనియర్ వైకాపా నాయకుడు పి.కుమార్ మాతృమూర్తి పచ్చిపిల్లి రాములమ్మ (83) మృతికి విజయనగరం మాజీ ఎంపీ బెల్లాన చంద్ర శేఖర్ శ్రద్ధాంజలి ఘటించారు. ఆమె భౌతిక ఖాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాములమ్మ శనివారం రాత్రి గరివిడిలో మృతి చెందారు. ఆమె కుటుంబానికి బెల్లాన శనివారం కలసి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కాగా రాములమ్మ కు శ్రద్ధాంజలి ఘటించిన వారిలో జెడ్పిటిసి సభ్యులు వాకాడ శ్రీను, వైకాపా నాయకులు బమ్మిడి అప్పల స్వామి, ముల్లు రాంబాబు, బొంపల్లి వెంకట రావు, వలిరెడ్డి లక్ష్మణరావు,సాగి భాస్కరరాజు,జగదీష్, బుజ్జి, టిడిపి నాయకులు తూట శ్రీను, శీరపు శ్రీను, రెడ్డి గోవింద్, ఫేకర్ జి ఎం.రామకృష్ణ, పర్సనల్ అధికారి వై ఆర్ వి సూర్యనారాయణ ,కొండపాలెం పంచాయతీ అధికారులు, సిబ్బంది వివిధ వర్గాల ప్రజానీకం ఉన్నారు.

## రాష్ట్ర స్థాయి కౌశిల్ ప్రతిభ పోటీల్లో సూర్య ప్రకాష్‌కు ద్వితీయ బహుమతి

గరివిడి, డిసెంబర్,28 ప్రభాతవార్త



త్తిరుపతి సాంస్కృతిక విశ్వవిద్యాలయంలో జరిగిన రాష్ట్ర స్థాయి కౌశల్ ప్రతిభా పరీక్ష రీల్స్ ప్రెజంటేషన్‌లో గరివిడి ఉన్నత పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థి చెబోలు సూర్య ప్రకాష్‌కు ద్వితీయ బహుమతి లభించింది.ఈ మేరకు సూర్య ప్రకాష్‌కు మంత్రి అనగాని సత్య ప్రసాద్ అభినందించి బహుమతి ప్రదానం చేశారు.కాగా తమ పాఠశాలకు చెందిన విద్యార్థికి రాష్ట్ర స్థాయి కౌశిల్ పోటీల్లో ద్వితీయ బహుమతి లభించడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఎం.నిర్మల ప్రశంసలు అందిం చారు. అలాగే కోచ్ గణిత ఉపాధ్యాయులు బాల మురళికృష్ణకు హెచ్ఎం నిర్మల, ఉపాధ్యాయులు ఏ సత్య శ్రీనివాస్ తదితరులు అభినందించారు.

## మన జాతి అభివృద్ధి కోసం కలిసి పని చేద్దాం..

బొబ్బిలి, డిసెంబర్ 28, ప్రభాతవార్త

మన జాతి అభివృద్ధి కోసం ఐక్యతతో పని చేద్దామని విజయవాడ కు చెందిన వంగవీటి మోహనరంగా కుమార్తె వంగవీటి ఆషాకిరణ్ అన్నారు. బొబ్బిలిలో నియోజకవర్గస్థాయి తెల్లగా కమ్యూనిటీ ఆత్మీయ కలియక రాష్ట్ర రిజర్వేషన్ పోరాట సమితి చనమల్ల ప్రసాదరావు ఏర్పాటుచేసిన ఈ ఆత్మీయ కలియక ముఖ్య కు అతిథిగా విచ్చేసిన ఆమె మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి బొబ్బిలి విచ్చేయడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు భవిష్యత్తులో మన కులం యొక్క ఔన్నత్యానికి రాజకీయాల్లోకి రావాలన్న కొంత కార్యచరణ రూపొందించబోతున్నామని భవిష్యత్తులో అందరి ఆమోదంతో రాజకీయాల్లోకి వచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నానని అన్నారు అన్ని కులాలతో సమానంగా తెలగ కులాన్ని అందరూ వాడుకుంటున్నారు తప్ప రాజ్యాధికారం రాలేదని అన్నారు. చనమల్ల ప్రసాద్ రావు మాట్లాడుతూ దివంగత నేత స్వర్గీయ వంగవీటి మోహన రంగా కుటుంబం నుంచి ఒకరు రాజకీయాలకు వస్తే మనమంతా ఏకతాటిపై సపోర్ట్ చేస్తామని ఆయన హామీ ఇచ్చారు అందరు ముఖ్యమంత్రులు అన్ని కులాలకు కమిషన్లు వేస్తున్నారు మన కులానికి కమిషన్ వేసి అభివృద్ధికి సహకరిస్తే రానున్న రోజుల్లో మనమంతా అదే పార్టీకి చేయి చేయి కలుపుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గుర్రం శ్రీనివాసరావు ఉత్తరాంధ్ర కాపు సంఘం నాయకులు మాట్లాడారు అనంతరం వంగవీటి చంద్రకుమార్ రాయలసీమ ఈశ్వర్ తదితరులు తదితరులు మాటాడారు ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నడిపిన పెద్దలందరికీ నా యొక్క ధన్యవాదములు అని జనమును మనమంతా ఐక్యతతో పోరాడి మన కులాన్ని రాజ్యాధికారం వచ్చే విధంగా పనిచేద్దామని ప్రసాదరావు పిలుపునిచ్చారు.

## గరివిడిలో ఘనంగా రతన్ టాటా జయంతి వేడుకలు




గరివిడి, డిసెంబర్ 28, ప్రభాతవార్త

గరివిడిలో భారత రత్న రతన్ టాటా జయంతి వేడుకలు సహాయ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. స్థానిక వి కన్వెన్షన్ ప్రాంగణంలో గల రతన్ టాటా విగ్రహానికి గరివిడి మండల జెడ్పిటిసి సభ్యులు వాకాడ శ్రీనివాసరావు సహాయ్ స్వచ్ఛంద సంస్థ కోశాధికారి బడిగంటి సీతారాం, కొండపాలెం మేజర్ పంచాయతీ ఉప సర్పంచ్ బమ్మిడి కార్తీక్, మాజీ డీసీసీబీ డైరెక్టర్ శివుకు కాంతా రావు, తెలుగు ఉపన్యాసకులు రాంబట్ల సుబ్బారావు, ప్రభుత్వ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. దేశానికి రతన్ టాటా అందించిన సేవలను వక్తలు కొనియాడారు. కేకు కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. కార్యక్రమంలోసహాయ్ సభ్యులు బొద్దూరు శంకర రావు, బొంది శంకర్,మండల చిన్న అప్పల నాయుడు, జవ్వాది రామారావు, రెడ్డి రమణ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల వనరుల కేంద్రానికి బీరువా వితరణ

రామభద్రపురం,డిసెంబర్ 28, ప్రభాతవార్త



బాడంగి మండలం కేంద్రంలో గల పిఎంశ్రీ జడ్పీ పాఠశాలలో ఉన్న సెకండరీ దివ్యాంగుల వనరుల కేంద్రానికి రామభద్రపురం మండల కేంద్రానికి చెందిన ఉపాధ్యాయుడు కర్రి శ్రీనివాసరావు మానవతా దృక్పథంతో ముందుకొచ్చారు. సొంత ఖర్చుతో రూ.15 వేల విలువైన బీరువాను ప్రత్యేక ఉపాధ్యాయుడు కొల్లి ఈశ్వరరావుకు అందజేసి శ్రీనివాసరావు తన సేవా మనసును చాటుకున్నారు. ప్రత్యేక ఉపాధ్యాయుడు మాట్లాడుతూ దివ్యాంగుల విద్యా,పునరావాస కార్యక్రమాల నిర్వహణకు ఇటువంటి సహకారం ఎంతో అవసరమని మనసున్న దాతలు పాఠశాల అభివృద్ధికి, దివ్యాంగ విద్యార్థుల సమాజంలో ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగేందుకు అందరూ తమ వంతు సహాయం చేయాలని కోరారు.శ్రీనివాసరావు చేసిన సేవ ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందని హెచ్ఎం దత్తి సత్యనారాయణ ఉపాధ్యాయ సిబ్బంది కృతజ్ఞతలు తెలియజేశారు.

## జిల్లా అర్చక పురోహిత సమైక్య ఉపాధ్యక్షులుగా దొంతుకుర్తి



శృంగవరపుకోట, డిసెంబర్28, ప్రభాతవార్త

జిల్లా అర్చక పురోహిత సమైక్య ఉపాధ్యక్షులుగా మండలంలోని తాటి పూడి గ్రామానికి చెందిన దొంతుకుర్తి సాయి కుమార్ శర్మ నియమితులు య్యారు.ఆదివారం అనకాపల్లి జిల్లా కె.కోటపాడులో జరిగిన కార్యక్రమం లో రాష్ట్ర అర్చక పురోహిత సమైక్య అధ్యక్షులు దుర్వాసుల రామకృష్ణ శాస్త్రి చేతుల మీదుగా సాయి కుమార్ శర్మకు నియమక పత్రాలను అందజేశారు. రాష్ట్ర మాజీ అర్చక పురోహిత సమైక్య అధ్యక్షులు వేమూరి ఆనంద్ సూర్య పాల్గొన్నారు.

## సిఐటియు మహాసభలు జయప్రదం చెయ్యాలని బైక్ ర్యాలీ

సాలూరు డిసెంబర్ 28 ప్రభాతవార్త



డిసెంబర్ 31 నుండి జనవరి 4 వరకు విశాఖలో జరిగే 18వ సిఐటియు అఖిల భారత మహాసభలు జయప్రదం కావాలి కోరుతు సాలూరు నియోజక వర్గం కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఆదివారం ఉదయం యూనియన్ బ్యాంక్ జంక్షన్ వద్ద బైక్ ర్యాలీని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్.వై.నాయుడు ఆధ్వర్యంలో జెండా ఊపి ప్రారంభిం చారు. కార్మికుల ఉద్దేశించి మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో అఖిలభారత మహాసభలు మొదటిసారి జరుగు తున్నాయన్నారు. దేశంలో కార్మిక వర్గంపై జరుగుతున్న దాడులు ఎలా ఎదుర్కోవాలి అనే విధంగా భవిష్యత్తు పోరాటాలను నిర్ణయించే వేదికగా విశాఖలో జరిగే సభలు నిలుస్తా యన్నారు.అంతేకాకుండా ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి పెద్ద ఎత్తున 4వ తేదీన జరిగే బహిరంగ సభకు శ్రామిక వర్గాలు కదలి రావాలని, మహాసభలు జయప్రదం చేసే ఈ ప్రాంత ప్రజలంతా సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. నాయకులు టి.శంకర్, వెంకట్రావు, రవి, పార్వతి, లక్ష్మీ ..., పోలరాజు, వెంకన్న, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## సతివాడలో ఆహ్వాన క్రికెట్ పోటీలు ప్రారంభం



నెల్లిమర్ల డిసెంబర్ 28 ప్రభాతవార్త

మండలంలోని సతివాడలో సతివాడ ప్రీమియర్ లీగ్ 5 క్రికెట్ పోటీలు స్థానిక హనుమాన్ గ్రౌండ్‌లో ఆదివారం ప్రారంభమయ్యాయి. గ్రామ పెద్దలు మాట్లాడారు. క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని పెంపొందించాలని సూచించారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి శారీరక దారుల అభివృద్ధికి దోహదపడతాయని అన్నారు. వివాదాలకు తావు లేకుండా నిర్వాహకులకు సహకరించాలని వారు సూచించారు. సతివాడ ఎంపీటీసీ రెడ్డి సత్యనారాయణ, బిజెపి అధ్యకులు అల్తి రమణ (నల్లిబాబు),. టీడీపీ అధ్యకులు కోరాడ శ్రీను. జనసేన అధ్యకులు మీసాల చిన్న.చింతపల్లి శ్రీను .గ్రామ ఆయకట్టుదారుల సంఘం చైర్మన్ సిహెచ్.నరసింహులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## బట్రాజుల సంక్షేమ కార్యక్రమాల అమలుకు నిర్ణయం

విజయనగరం, డిసెంబర్ 28, ప్రభాతవార్త



ఎన్ సొల్యూషన్స్ అధినేత, భట్రాజుల సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు సిహెచ్ సిఎస్ వి.సతీష్ రాజు ఆధ్వర్యంలో సంఘ సభ్యుల సమావేశం ఆదివారంలో విజయనగరం జరిగింది. సంఘం ఉపాధ్యక్షులు సతీష్ రాజు మాట్లాడుతూ ఉత్తరాంధ్రలో భట్రాజు కులస్తులను అన్ని విధాలుగా ఆదుకునేందుకు ఈ సమావేశంలో ఒక ఎజెండా ప్రతిపాదించడం జరిగిందని అన్నారు. భట్రాజుల కులస్తులకు ప్రమాద బీమా, సంఘంలో ఎవరైనా మరణించిన తక్షణ సాయం కింద 10,000, వివాహ ఖర్చులు నిమిత్తం 10,000, వితంతు పెన్షన్లు, విద్యార్థులకు కొంత మొత్తంలో స్టేషనరీ, ఖర్చులు, బాలికలకు సైకిళ్ల వైద్యం, న్యాయ సేవలు అందించేందుకు నిర్ణయించామన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు హరినాథరాజు, శివ తదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్రతతోనే వ్యాధులు దూరం



చీపురుపల్లి డిసెంబర్ 28 ప్రభాతవార్త

పరిసరాల పరిశుభ్రతతోనే వ్యాధులు దూరమ వుతాయని చీపురుపల్లి మేజర్ పంచాయతీ పాలకవర్గం అధికారులు ముమ్మరంగా పారిశుధ్య పనులను పంచాయతీ పరిధిలో చేపట్టారు. ఈ మేరకు ఆదివారం గ్రామపంచాయతీ ఏరియాలో ప్రత్యేక పారిశుధ్య పనులు నిర్వహించారు. కార్యక్రమాల్లో భాగంగా చీపురుపల్లి గ్రామపంచాయతీ జూనియర్ సహాయకులు నాసక రామ మోహన్‌రావు పర్యవేక్షణలో జి.అగ్రహారం, కొత్త గవిడివీధి, లెక్చరర్స్ కాలనీ, కొత్త అగ్రహారం, ఆంజనేయపురం, లావేరు రోడ్డు, వంగపల్లి పేట తదితర ప్రాంతాలలో కాలువ పూడికలు తొలగించడం చేశారు. అదేవిధంగా రోడ్ల ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలు తొలగించడం వీధులలో ఉన్న పెంట కుప్పలను తరలించడం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. అంతేకాకుండా పైపులైన్లు త్రాగునీరు బోర్లు రిపేర్లు చేయించడంతో పాటు వీధి దీపాలు పోయిన దగ్గర కొత్త దీపాలు ఏర్పాటు చేశారు. వ్యాధులు ప్రబలకుండా బ్లీచింగ్యి ఫినాల్ వంటివి వీధి కాలువల్లో జల్లి పారిశుధ్య పనులను చేపట్టారు.

## బోధనతో పాటు పౌష్టిక ఆహారం ఇవ్వాలి..

చీపురుపల్లి, డిసెంబర్ 28, ప్రభాతవార్త



ప్రాథమిక విద్యా దశ నుండి 10వ తరగతి వరకు చదువుకునే ప్రతి విద్యార్థికి బోధనతో పాటు పౌష్టిక ఆహారాన్ని అందజేయాలని గాయత్రీ జూనియర్ కళాశాల చైర్మన్ దాసరి శివప్రసాద్ అన్నారు. ఆదివారం 10వ తరగతి విద్యార్థులకు సంబంధించిన ప్రత్యేక తరగతులకు అవసరమైన సూచనలను తల్లిదండ్రులకు వివరించారు. రాష్ట్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలన్నింటిలోనూ బోధన సమయంలో స్నాక్స్‌తో పాటు ఆదివారం పూట ప్రత్యేక భోజన సదుపాయాన్ని విద్యార్థులకు కలగజేయడం వలన ఉత్తమ ఫలితాలను సాధించగలరని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ మేరకు ఇటీవల విజయనగరంలో జరిగిన వేదికలో ప్రభుత్వ విప్ శాసనమండలి సభ్యులకు వినతి పత్రాన్ని అందజేశామన్నారు.. అదేవిధంగా ఆరువ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థులకు అవసరమైన పుస్తక పరిజ్ఞానం అందజేయాలని కోరారు.

## ఉత్తమ బ్యాట్స్‌మాన్‌గా విఘ్నేష్ విజేత..

### అండర్ 14 క్రికెట్ టోర్నమెంట్‌లో మంత్రుల సమక్షంలో అభినందనల వెల్లువ



తెర్లాం, డిసెంబర్ 28, ప్రభాతవార్త

ఇటీవల విశాఖపట్నంలో నిర్వహించిన అండర్ 14 అంతర్ జిల్లా క్రికెట్ టోర్నమెంట్లో భాగంగా విజయనగరం జిల్లా జట్టు నుంచి పైల విగ్నేష్ అత్యంత ప్రతిభ కనబరచి ఉత్తమ బ్యాట్స్మెన్ గా ఎంపికయ్యాడు. విగ్నేష్ పైల ప్రతిభను గుర్తించిన ఎంఎస్ ఎం ఈ సర్ఫ్ ఎన్ఆర్ఐ సాధికారత మరియు సంబంధాలు శాఖా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అదేవిధంగా విజయనగరం జిల్లా పార్లమెంటు సభ్యులు కలిసెట్టి అప్పలనాయుడు పైలా విఘ్నేష్ ప్రతిభను గుర్తించి ఆ చిరంజీవికి ఆశీస్సులు అందించారు. అదేవిధంగా జిల్లా ఎమ్మెల్యే పూసపాటి అతిథి విజయలక్ష్మి ్మ ఆమె కూడా ఆ చిరంజీవిని ఆశీర్వదిస్తూ అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాకు మంచి పేరు తీసుకువచ్చిన చిరంజీవి పైలా విగ్నేష్ జాతిస్థాయిలో క్రికెట్ టోర్నమెంట్‌లో ఆడి ఉత్తమ బ్యాట్స్మెన్‌గా ఎదగాలని వారు ఆకాంక్షి ం చారు. పైలా విగ్నేష్ విజయం పట్ల తెర్లా మండల ప్రజా ప్రతినిధులు అధికారులు సర్వత్ర హర్ష వ్యక్తం చేసి ఆ చిరంజీవిని ఆశీర్వదించారు. ముఖ్యంగా ఆ చిరంజీవి తల్లిదండ్రులను మండల ప్రజలు అభినం దనలు తెలిపి మరింత ప్రోత్సాహాన్ని ఇచ్చి జాతీయస్థాయికి పంపించేలా వారికా శక్తిని భగవంతుడు ఇవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు.

## నవోదయ స్కూల్ ప్రహరీ నిర్మాణానికి 48లక్షలు మంజూరు

### క్రీడా మైదానానికి 33లక్షలు మంజూరు..

శృంగవరపుకోట, డిసెంబర్28,ప్రభాతవార్త




మండలంలోని కిల్తంపాలెం జవహర్ నవోదయ విద్యాలయం స్కూల్ ప్రహరీ నిర్మాణానికి సంభందించి సర్వ శిక్షా అభియాన్ (ఎస్ఎస్ఏ)కింద 48లక్షల రూపాయలు మంజూరైందని స్కూల్ ప్రిన్సిపాల్ దుర్గాప్రసాద్ తెలిపారు.అలాగే ఐసీఐసీఐ బ్యాంకు సహకారంతో కోకో,కబడ్డీ,వాలీబాల్ తదితర కోర్టులు అభివృద్ధి కోసం సుమారు 33లక్షల రూపాయల మంజూరైందని ఆయన తెలిపారు. త్వరలోనే పూర్తి స్థాయిలో పనులు జరగనున్నాయని ప్రిన్సిపాల్ దుర్గాప్రసాద్ తెలిపారు.

## గిరిజన సంస్కృతికి నిలువుటద్దం కందికొత్తలు పండుగ

### వేడుకలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

కురుపాం, డిసెంబర్28,ప్రభాతవార్త

ప్రకృతిని దైవంగా భావించి, తాము పండించిన మొదటి పంటను ప్రకృతికి అర్పించే గొప్ప సంప్రదాయానికి పార్వతీపురం మన్యం జిల్లా వేదిక అని జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి అన్నారు. జిల్లాలోని గుమ్మలక్ష్మీ ్మ పురం మండల కేంద్రంలో గిరిజన ఆచారాల ప్రతీకగా నిలిచే 'కందికొత్తలు' పండుగలో ఆదివారం జిల్లా కలెక్టర్ పాల్గొని భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలలో మమేకమైయారు. వేడుకలో గిరిజనులలో ఉత్సా హాన్ని నింపారు. సంప్రదాయం, ప్రకృతి, సంస్కృతి మేళవింపుగా సాగిన ఈ పూజల్లో కలెక్టర్ పాల్గొ ని, ఆదివాసీల ఆచార వ్యవహారాలను అడిగి తెలుసుకున్నారు. గిరిజనుల జీవన విధానం ప్రకృతితో ఎంతగా ముడిపడి ఉందో ఆయన కొనియాడారు. అనంతరం, గిరిజన మహిళలు, పురుషులతో కలిసి కలెక్టర్ కాసేపు సంప్రదాయ నృత్యాల్లో పాలుపంచుకోవడం విశేషం. సంక్రాంతి పండుగకు ముందుగా వచ్చే ఈ వేడుకలో గిరిజనులు సమూహంగా చేరి సంప్రదాయ ఆచారాలను పాటించారు. తాము సాగు చేసిన పంట చేతికి వచ్చే తరుణంలో, భూమికి, ప్రకృతికి కృతజ్ఞతలు తెలుపుతూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంప్రదాయం, ప్రకృతి, సంస్కృతి, దైవం కలగలిసిన ఈ వేడుక గిరిజన జీవన విధానానికి అద్దం పడుతుందన్నారు. తరతరాలుగా వస్తున్న ఈ సంప్రదాయం ఐక్యతను, ప్రకృతితో ఉన్న అనుబంధాన్ని చాటుతోందని గ్రామ పెద్దలు తెలిపారు. గిరిజన సంస్కృతిలో దాగి ఉన్న విలువలను నేటి తరానికి అందించడమే లక్ష ్యంగా ఈ పండుగను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొనగా, గిరిజన సంప్రదాయ నృత్యాలు మరియు వేడుకలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రకృతితో మమేకమై సాగే ఈ జీవన విధానం మన సంస్కృతికి ఒక అపూర్వమైన సంపద అని వేడుకను వీక్షి ంచిన జిల్లా కలెక్టర్ కొనియాడారు.జిల్లా కలెక్టర్ తమ మధ్యకు వచ్చి సామాన్యుడిలా వేడుకల్లో భాగస్వామ్యం కావడంపై గిరిజనులు హర్షం వ్యక్తం చేశారు.



## మండలంలో 141వ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమం



రామభద్రపురం, డిసెంబర్ 28, ప్రభాతవార్త

స్థానిక మండల కేంద్రం బైపాస్ రోడ్డు ఆవరణలో141వ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమంలో భాగంగా ఆదివారం జిల్లా అధికార ప్రతినిధి బొబ్బిలి నియోజకవర్గ ఇన్చార్జి ముచ్చల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేసి గతంలో కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలు గురించి తెలియజేశారు. 1920లో ఆవిర్భవించినటువంటి కాంగ్రెస్ పార్టీ ఆ రోజు నుంచి ఈరోజు వరకు మొట్టమొదటి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ, మొన్నటి వరకు ప్రధానమంత్రిగా చేసిన మన్మోహన్ సింగ్ వరకు దాదాపు ఏడుగురు ప్రధాన మంత్రులుగా చేశారని మరి అలాగే దాదాపు 54 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ పరిపాలన సాగించిందని ఈ పరిపాలనలో అనేకమైనటువంటి అభివృద్ధి కార్యక్రమాలు భారతదేశానికి సేవలు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీ జయంతి అన్నారు. అలాగే ఈరోజు భారతీయ జనతా పార్టీ అధికారం చేపట్టిన తర్వాత అనేక మాసాలు అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చి ఆరోజు కాంగ్రెస్ పార్టీ ఏదైతే అభివృద్ధి చేసిందో ఆ అభివృద్ధిని వాళ్ళ అనుచరులైనటువంటి ప్రధాని అంబానీలకు కారు చౌక ధారాధత్వం చేసిన ఘనత ఈ భారతీయ జనతా పార్టీ అలాగే కాంగ్రెస్ పార్టీ ఈరోజు మన పక్కన ఉన్న విశాఖపట్నంలో ఉన్న స్టీల్ ప్లాంట్ ఏదైతే ఉందో అది ఆరోజు భారతదేశానికి జాతికి అంకితం చేసినటువంటి ఘనత కాంగ్రెస్ పార్టీ అటువంటి స్టీల్ ప్లాంట్ ఈరోజు మొక్కలుగా చేసి అమ్ముకునే పరిస్థితి భారతీయ జనతా పార్టీ తీసుకొచ్చింది. మరి ఇటువంటి భారతీయ జనతా పార్టీ చేసిన మాసాలను ప్రజలు ఎండగట్టాలని మరి నిన్నగాక మొన్న మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పేరు మార్చి వాళ్ళ అనుచరులు పేరుమీద మార్చడం చాలా సిగ్గుచేటని ఇది మేము తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమం రామభద్రపురం మండల అధ్యక్షులు రాంబార్ కి రామకృష్ణ మరియు ఉపాధ్యక్షులు మాంతి రామారావు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలోరామబద్రపురం మండల కార్యకర్తలు, రాంబారకి చిరంజీవి మండల రైతు సంఘం అధ్యక్షులు కోట అప్పలనాయుడు మండల యూత్ ప్రెసిడెంట్, రవ్వ కుమారస్వామి సోషల్ మీడియా కన్వీనర్ రాం బార్ కి సూర్యనారాయణ మండల అభివృద్ధి కార్యకర్త, రాంబార్ కి ఆదిలక్ష్మి ్మ మండల మహిళా అధ్యక్షురాలు తదితరులు పాల్గొన్నారు.


## రామభద్రపురం మండలంలో జనసేన శ్రేణుల బలోపేతం

రామభద్రపురం, డిసెంబర్ 28, ప్రభాతవార్త




రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పార్టీ శ్రేణులను గ్రామస్థాయిలో బలోపేతం చేయాలని బొబ్బిలి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ గిరడ అప్పలస్వామి పిలుపునిచ్చారు. ఈ మేరకు రామభద్రపురం మండలంలోని జన్నివలస, తారాపురం గ్రామాల్లో పర్యటించిన అప్పలస్వామి, ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని శ్రేణులను కోరారు. ఈ కార్యక్రమంలో రామభద్రపురం మండల నాయకులు కనకల శ్యామ్, అల్లు రమేష్, ఉల్లి సంతోష్, జన సైనికులు పత్తి గుల్ల శంకర్, చంద్రశేఖర్, తమ్మి నాయుడు, దుంప శివ, ఇతిశ్వరవు తదితరులు పాల్గొన్నారు.

## లారీ ఆటోనీ ఢీకొట్టడంతో ముగ్గురికి గాయాలు



దత్తరాజేరు డిసెంబర్ 28 ప్రభాతవార్త

మండలంలోని కోమటిపల్లి జంక్షన్ జాతీయ రహదారిపై ఆటోనీ అదే మార్గంలో వెనకనుంచిట్యాంకర్ లారీ ఢీకొట్టడంతో ఆటోలో ఉన్న ముగ్గురు కు గాయాలయ్యాయి కొత్త రేగ నుండి గొబ్యా్న వెళ్తుండగా ఆదివారం ఉదయం ఈ సంఘటన చోటుచేసుకుంది ఆటోలో ప్రయాణిస్తున్న చొక్కాపు అప్పలనాయుడు అల్లు గౌరమ్మకు స్వల్ప గాయాలుఆటో డ్రైవర్ మామిడి నాగరాజుకు తీవ్ర గాయాలు తగలడంతో వెంటనే 108 కి ఫోన్ చేసి గజపతినగరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు ఆటో డ్రైవర్ నీ మెరుగైన వైద్యం కోసం విజయనగరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించమన్నారు పెదమాపురం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## ఘనంగా హిందూ సమ్మేళనం

కురుపాం,డిసెంబర్ 28 ప్రభాతవార్త

హిందూ సమ్మేళనం ను కురుపాంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్రీయ స్వయం సహాయక సంఘ్ ఏర్పాటై వందేళ్లు పూర్తైన సందర్భంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న హిందూ ప్రచార పరిషత్ సభల్లో భాగంగా ఆదివారం కురుపాంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక కోటదుర్గా ఆలయం నుంచి ధూళికేశ్వర ఆలయం వరకూ ర్యాలీ చేపట్టారు. అనంతరం సమావేశంలో ఉమ్మడి జిల్లా విభాగ ప్రచారకర్త రాజశేఖర్ హిందూ ధర్మం ,భారతీయ సంస్కృతి సంప్రదాయం, సనాతన ధర్మాన్ని, కుటుంబ విలువలు వివరించారు. గడప లోపల ఇతర కులం... గడపదాటితే అందరూ హిందువులం నినాదంతో ముందు కుసాగాలని పిలుపు ఇచ్చారు. ఈకార్యక్రమంలో బివికె ప్రిన్సిపాల్ టి.పాండురంగ ,వర్తక సంఘం అధ్యక్షుడు బరాటం గుంపసోమేశ్వరరావు, తెలుగు యువత అధికార ప్రతినిధి కోలా రంజిత్ కుమార్ ,నిర్వహక కమిటీ సభ్యులు గుడ్ల నగేష్, మాజీ జడ్పీ కో ఆప్షన్ సభ్యులు రమేష్ చంద్ర పండా,చంద్ర శేఖర్ ,బలగ రామకృష్ణ, ఎన్ వంశీ, కర్రి ఉమా ,ఎస్.గౌరీశంకర్ , తదితరులు పాల్గొన్నారు .అనంతరం సహపంక్తి భోజనాలు చేశారు.

## ముక్కోటి ఏకాదశి ఏర్పాట్లపై సిఐ రామకృష్ణ సమీక్ష

నెల్లిమర్ల డిసెంబరు 28 ప్రభాతవార్త



ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థం రామస్వామి వారి దేవస్థానం వద్ద ఈనెల 30వ తేదీన జరగనున్న ముక్కోటి ఏకాదశి, గిరి ప్రదక్షణ కార్యక్రమాల ఏర్పాట్లపై భోగాపురం రూరల్ సర్కిల్ సిఐ జి.రామకృష్ణ సమీక్ష చేశారు. దేవస్థానం ఈవో వై.శ్రీనివాసరావు తోను, ఆలయ అర్చకులతోనూ ముఖాముఖిగా మాట్లాడారు. దర్శన ఏర్పాట్లు, క్యూలైన్ల గురించి ఆరా తీశారు. గిరి ప్రదక్షి ణ జరిగే మార్గం, కార్యక్రమానికి వచ్చే భక్తుల అంచనా, వారికి జరుగుతున్న భోజనం ఏర్పాట్లు కార్యక్రమాల స్థలాలను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు. సుమారుగా 60 మంది పోలీసులతో భద్రత ఏర్పాట్లు చేస్తున్నామని తెలియజేశారు. ఈవో శ్రీనివాసరావు, ఎస్సై బి.గణేష్, కార్యాలయ ఉద్యోగి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## నేటితో ప్రారంభమైన పోలమాంబ జాతర



మక్కువ డిసెంబర్ 28 ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర గిరిజన ఆరాధ్య దేవత రాష్ట్ర ప్రభుత్వ జాతరగా గుర్తింపు పొందిన పోలమాంబ అమ్మవారి జాతర మహోత్సవంలో భాగంగా సోమవారం సాయంత్రం 5 గంటలుకు ఆలయ ఆశాదీలు, రివున్నాయులు, ఆలయ కార్య నిర్వహణఅధికారి, చైర్మన్, సర్పంచ్, మాజీ చైర్మన్లు, ధర్మకర్తల మండలి సభ్యులు గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, సేవకులు, ఆధ్వర్యంలో పెద్దమ్మవారిని గ్రామంలోనికి కొనితెచ్చుట కార్యక్రమం అత్యంత వైభవంగా జరుగునని ఆలయ కార్య నిర్వాహకధికారి బి.శ్రీనివాసరావు తెలిపారు.

## ఎల్ కోటలో నియోజకవర్గ స్థాయి జనసేన ఆత్మీయ సభ

లక్కవరపుకోట డిసెంబర్ 28 ప్రభాతవార్త



లక్కవరపుకోట మండలంలో శ్రావణి ఫంక్షన్ హాల్లో ఆదివారం ఐదు మండలాల ఆత్మీయ సమావేశం మండల పార్టీ అధ్యక్షులు షేక్ ఫిరోజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా నియోజవర్గ నాయకులు శృంగవరపుకోట సమన్వయకర్త వబ్బిన సత్య నారాయణ జనసేన సీనియర్ నాయకులు కొండలరావు వబ్బిన సన్యాసినాయుడు గారు ఐదు మండలాల జనసేన పార్టీ అధ్యక్షులు ఈ కార్యక్రమము లో పాల్గొన్నారు ఈ సందర్భంగా నియోజకవర్గంలో జనసేన పార్టీ బలోపేతం అలాగే స్థానిక సంస్థల ఎన్నికల పై చర్చించి ఏ విదంగా ముందుకు వెళ్ళాలి అనే దిశా నిర్దేశం ముఖ్య నాయకులు జనసైనికులకు చేయడం జరిగింది జన సైనికులకు స్థానిక సంస్థల ఎన్నికల్లో అవకాశం వచ్చిన చోట శక్తి వంచన లేకుండా కృషి చేసి విజయం సాదించాలి తద్వారా ప్రజల్లోకి పార్టీ ని తీసుకొని వెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేయాలి అని నియోజకవర్గం నాయకులు ఒబ్బిన సత్యనారాయణ అలాగే సీనియర్ నాయకులు సూచించారు ఈ కార్యక్రమంలో, వీర మహిళలు ఇతర జనసేన నాయకులు కార్యకర్తలుఅభిమానులు పాల్గొన్నారు

## మున్సిపాలిటీ కమిషనర్ సేవలు భేష్.. స్థానికుల నుంచి మంచి స్పందన



రాజాం, డిసెంబర్ 28, ప్రభాతవార్త

రాజాం నూతన కమిషనర్‌గా ఆకురాతి రామచంద్రరావు బాధ్యతలు చేపట్టిన అనంతరం మున్సిపాలిటీ అభివృద్ధి పథంలో ముందుండి నడిపిస్తున్న అధికారిగా గుర్తింపు పొందుతున్నారు.ముఖ్యంగా పట్టణంలో పశువులను నియంత్రించే విషయంలో మాత్రం చాలావరకు తన ముద్రను చాటుకున్నారు. గతంలో ఏ మున్సిపల్ కమిషనర్ చేయలేని పనులను కూడా ఈయన చేసి చూపించడంలో సక్సెస్ సాధించి రాజాం పట్టణాన్ని అభివృద్ధి పథంగా ముందుకు నడిపించే ప్రయత్నం చేస్తున్నారు. అలాగే పందులు, కుక్కలు, విషయంలో వాటిని నియంత్రించే విధంగా చర్యలు చేపట్టే ప్రయత్నాలు చేస్తున్నారు. ముఖ్యంగా ప్రతి రోజు మున్సిపాలిటీలో పలు వీధుల్లో పర్యటిస్తూ పారిశుధ్యంపై ప్రత్యేకంగా శ్రద్ధ వహిస్తున్నారు. ఈ మధ్యకాలంలో కమిషనర్ చేస్తున్న సేవలను గూర్చి కూడా స్థానిక ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ ఆయనను అభినందించారు. అదేవిధంగా స్థానికులు కూడా ఆయన చేసిన సేవలు పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా మున్సిపాలిటీలో పారిశుధ్యం, లైట్లు, మంచినీటి సరఫరా, ఈ మూడింటి విషయంలో మాత్రం ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సిబ్బందికి తగు సూచనలు చేస్తున్నారు.

## కృష్ణ గోశాల నిర్మాణంనకు రూ.15,680ల విరాళం



కంచిలి, డిసెంబర్ 28 ప్రభాతవార్త:

శ్రీకాకుళంనకు చెందిన 'మంచి ఆలోచన ఫ్రెండ్స్ గ్రూప్ ఫౌండేషన్' సభ్యులు సీతయ్య ఫౌండేషన్ వృద్ధాశ్రమంలో నిర్మితమవుతున్న 'కృష్ణ గోశాల' నిర్మాణంలో భాగస్వామ్యం పంచుకోవాలనే సదుద్దేశ్యంతో ఆదివారం సహచర సభ్యులు వృద్ధాశ్రమంనకు విచ్చేసి ఆశ్రమ వృద్ధులకు 'అన్నదానం, వస్త్రదానం' సేవలను అందించారు. ఆశ్రమ ప్రాంగణంలో సేద తీరుతున్న గోమాతల సేవార్థం నిర్మిస్తున్న కృష్ణ గోశాల నిర్మాణంనకు 15,680 రూపాయల విరాళంను అందజేశారు. గోశాల నిర్మాణంలో భాగస్వామ్యం పంచుకున్న 'మంచి ఆలోచన ఫ్రెండ్స్ గ్రూప్ ఫౌండేషన్' సభ్యుల ధాతృత్వ సహాయానికి సీతయ్య ఫౌండేషన్ తరుపున నిర్వాహకులు గుల్ల రమేష్, మోహన్‌లు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.

## పది నెలలుగా నిలిచిపోయిన ఉపాధి బిల్లులు చెల్లింపులు

### -పండగ పూట కాంట్రాక్టర్లు పస్తులేనా -అర్ధాంతరంగా నిలిచిపోయిన రహదారులు



సీతంపేట, డిసెంబర్ 28 ప్రభాతవార్త

సీతంపేట మండలంలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టే వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి గడిచిన పది నెలలుగా బిల్లులు చెల్లించకపోవడంతో కాంట్రాక్టర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరో పది రోజుల్లో సంక్రాంతి పండుగ వస్తుండడం ఇప్పటి వరకు బిల్లులు చెల్లింపులు జరగకపోవడంతో పండగ పూట పస్తులు ఉండవలసిన పరిస్థితి నెలకొంది. పంచాయతీరాజ్ గిరిజన ఇంజనీరింగ్ శాఖ సంబంధించి ఐదు కోట్ల రూపాయల వరకు బిల్లులు చెల్లింపులు జరగని పరిస్థితి నెలకొంది. దీంతో చాలా గ్రామాలలో రహదారులు పనులు అర్థాం తరంగా నిలిచిపోయాయి. రహదారి సౌకర్యం లేక గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు మాత్రం పనులు పురోగతి లేకపోవడంతో నిలిచిపోయిన పనులు పూర్తి చేయాలని ఒత్తిడి తీసుకు వస్తున్నారని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం దృష్టి సారించి ఉపాధి హామీ బిల్లులు చెల్లింపులు జరపాలని నిలిచిపోయిన పనులు పూర్తి చేసే విధంగా దృష్టి సారించాలని కోరుతున్నారు.

## గిన్నిస్ వరల్డ్ రికార్డ్‌లో శ్రేయ మిశ్రా



పాతపట్నం, డిసెంబర్ 28 ప్రభాతవార్త:

హైదరాబాద్‌లో నిర్వహించిన గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ కార్యక్రమంలో పాతపట్నం జర్నలిస్ట్ కాలనీకి చెందిన శ్రేయ మిశ్రా చోటు దక్కించుకుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరియు భరత్ ఆర్ట్స్ అకాడమీ నిర్వహించిన కూచిపూడి కళా వైభవం కార్యక్రమానికి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డును ప్రకటించారు. ఈ కార్యక్రమంలో శ్రేయ పాల్గొని ప్రదర్శించిన కేదార గౌళ తిల్లానా నృత్యానికి దేశ నలుమూలల నుంచి విచ్చేసిన నాట్యాచార్యులు ప్రశంసించి ఆశీర్వదించారు. హైదరాబాద్‌లోని గచ్చిబౌలి బాలయోగి క్రీడా మైదానంలో జరిగిన ఈ కార్యక్రమంలో సుమారు 7000 మంది కూచిపూడి నర్తకీమణులు పాల్గొన్నారు. అమెరికా, ఆస్ట్రేలియా, యూఏఈ, అమెరికా, యూకే విదేశాల నుండి కూడా కళాకారులు పాల్గొన్నారు. కూచిపూడి నృత్యం తెలుగు వారి శాస్త్రీయ నృత్యంగా ప్రపంచంలో కొనియాడే సమయం ఆసన్నమైందని వక్తలు పేర్కొన్నారు. పలువురు శ్రేయాకి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివ సేనరెడ్డి, కార్యక్రమ నిర్వాహకులు కె.వి.రమణ, లలిత పాల్గొన్నారు.

## పీఆర్‌టియు ఆధ్వర్యంలో ఆత్మీయ కలయిక



వీరఘట్టం, డిసెంబర్ 28 ప్రభాతవార్త

మండల పి.అర్.టి.యు. ఆధ్వర్యంలోని తూడి తోట సమీపంలో ఆదివారం ఆత్మీయ కలయిక జరిగింది. పిఆర్‌టియు సంఘ సభ్యులందరూ ఒకే చోట చేరి వారి బాగోగులు కలసి పంచుకుంటూ సంఘం అభివృద్ధికి కలిసికట్టుగా కృషి చేయాలని తీర్మానించుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు తమ తమ బేధాలను పక్కన పెట్టుకొని అందరూ ఆలజడి చేసే తమ సంతోషాన్ని వెళ్లబుచ్చుకున్నారు.

### పిఆర్‌టియు కార్యవర్గం ఇదే..

మండలంలో పి.ఆర్.టి.యు ఆత్మీయ కలయిక సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి పాలకొండ డిప్యూటీ డీఈఓ పక్రి కృష్ణమూర్తి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఎన్నికల పరిశీలకులుగా జిల్లా నాయకులు అమనాన సూర్యనారాయణ, కాగాన విజయ కుమార్, వాలతి తమిటి నాయుడులు వ్యవహరించారు. నూతన అధ్యక్షులుగా బంకురు అప్పల నాయుడు, ప్రధాన కార్యదర్శిగా ఎన్.విజయభాస్కర్, అసోసియేటివ్ అధ్యక్షులుగా ఏ.నాయుడు, జిల్లా అసోసియేటివ్ అధ్యక్షులుగా కె.టి.వి.పోలినాయుడు, జిల్లా కౌన్సిలర్స్‌గా గర్సన శ్రీనివాసరావు, ముంజేటి ఈశ్వరరావు, పత్రి అనిల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## టైపు రైటింగ్ పరీక్షల్లో జ్యోతిక ప్రథమ స్థానం



ఇచ్ఛాపురం, డిసెంబరు 28 ప్రభాతవార్త:

ఆంధ్రప్రదేశ్ స్టేట్ బోర్డు ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ ఆధ్వర్యంలో 2024 సంవత్సరానికి నిర్వహించిన టైప్ రైటింగ్ పరీక్ష లో జూనియర్ విభాగంలో పట్టణానికి చెందిన పాలెపు జ్యోతిక స్టేట్ ఫస్ట్‌గా నిలిచి గోల్డ్ మెడల్ సాధించింది. కుటుంబ బాయిచే స్థాపించిన ప్రభుత్వ గుర్తింపు పొందిన పద్మావతి కమర్షియల్ టైప్ ఇన్స్టిట్యూట్‌కు మంచి అభినందించారు. ఇందులో స్టేట్ ఫస్ట్‌గా నిలిచిన జ్యోతికతో పాటు హయ్యర్ విభాగంలో రెండవ ర్యాంక్ సాధించిన రాంప్రసాద్ బెహరా, మూడవ ర్యాంక్ సాధించిన శివమహారాణను ఏపీ టైపింగ్ అండ్ షార్ట్‌హ్యాండ్ ఇన్స్టిట్యూట్ అసోసియేషన్ పంపించిన మెడల్స్, షీల్డ్స్‌ను సీనియర్ టైపు ఇన్స్ట్రక్టర్ మోహన్ కృష్ణ అందజేశారు. ఈ కార్యక్రమంలో టైప్ ఇన్స్టిట్యూట్ ప్రిన్సిపాల్ బైరాగి వంశీధర్, ఇన్స్ట్రక్టర్ మాధుర్, పాలెపు చిన్నా, నీలాపు శ్రీను. రాము, కోటి, టైపింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.


## హైందవ ధర్మాన్ని పరిరక్షించుకోవాలి



ఇచ్ఛాపురం, డిసెంబర్ 28, ప్రభాతవార్త:

ఎంతో చరిత్ర కలిగిన గొప్ప సంస్కృతి సంప్రదాయాలు ఉన్న హైందవ ధర్మాన్ని పరిరక్షించుకోవాలని శ్రీకాకుళం జిల్లా మానవీయ సంఘచాలకులు పీవీ రమణమూర్తి అన్నారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆదివారం సన్యాసిపుట్టుగ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయం ఎదురుగా ఆర్ఎస్ఎస్ మండల ప్రముఖ్ పైడిపల్లి మోహనరావు ఆధ్వర్యంలో హిందూ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజ చేసి గోపూజతో కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య వక్తగా పాల్గొన్న ఆర్ఎస్ఎస్ శ్రీకాకుళం జిల్లా మానవీయ సంఘ చాలకులు పీవీ రమణమూర్తి మాట్లాడుతూ ప్రపంచంలోనే ఎక్కడా లేని విధంగా ఆదర్శ సంప్రదాయాలు గౌరవాలు భారతదేశంలో ఉన్నాయని అదే హిందూ ధర్మ ప్రత్యేకత అని అన్నారు. ఆదర్శ హిందూ మహిళా కోసం మరియు సమాజ పరివర్తన కోసం ఆర్ఎస్ఎస్ 100 సంవత్సరాల ప్రయాణం కోసం మాట్లాడుతూ అలాగే హిందువుల గొప్పతనాన్ని వివరించారు. హిందూ మత ప్రాశస్త్యాన్ని ప్రతి ఒక్కరూ కాపాడాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా చిన్నారులచే ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు హిందూ బంధువులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఎస్పీ శ్యాంసుందర్ సిద్ధాంతి, ఉపాధ్యక్షులు బాగ జయపతి మాస్టర్, ముఖ్య అతిథి మానుపల్లి వీరస్వామి రెడ్డి, విశిష్ట అతిథి వెంకటేశ్వర స్వామి, మాజీ ఎంపీపీ దక్షత ఢిల్లీరావు, సర్పంచ్ ఢిల్లీరావు, పిట్ట పురుషోత్తం రెడ్డి మట్టుపక్కల గ్రామాల నుంచి మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సొండి కుల నూతన కార్యవర్గం ఎన్నిక



కంచిలి, డిసెంబర్ 28 ప్రభాతవార్త:

కంచిలి గ్రామం సొండి కుల నూతనంగా కార్యవర్గం అధ్యక్షులుగా పావుకారి రామారావు, ఉపాధ్యక్షులుగా లాభాల ఢిల్లీరావు కార్యదర్శిగా నల్లాన జోగేశ్వర రావు, జాయింట్ సెక్రెటరీగా పావుకారు అనిల్, కోశాధికారిగా రత్నాల ఉపేంద్ర, సేనాపతి ఋషి కన్వీనర్లుగా రత్నాల ప్రవీణ్, రత్నాల వెంకట్రావు, నల్లాన రవి మాస్టారు ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు.

## అందరినీ కూడ గట్టేదే ఆత్మీయ కలయిక



కోటబొమ్మాళి, డిసెంబర్ 28 ప్రభాతవార్త

కులంలో అందరిని కూడ గట్టేది ఆత్మీయ కలయిక అని పలువురు తెలగ సంఘం నేతలు అన్నారు. ఆదివారం కోటబొమ్మాళిలో తెలగ సంక్షేమ సంఘం వనసమారాధన (ఆత్మీయ సమ్మేళనం) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాల ద్వారా తెలగ కులస్తుల అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి పునాదులు వేసుకోవచ్చని అన్నారు. వెనకబడిన కులాన్ని ముందుకు నడిపించేందుకు ప్రతి ఒక్కరం కృషి చేద్దామని రాజకీయంగా, సామాజికంగా బలపడే విధంగా ప్రణాళికలు రూపొందించుకుందామని వారు తెలిపారు. కార్యక్రమంలో కులం నేతలు పల్లంట్ల వెంకట రామారావు, రొక్కం మధుబాబు, నాళ్ల ఆదినారాయణ(చిన్ని), దాసరి మోహన్ రావు, రొక్కం రమేష్, దాసరి లక్ష్మణరావు, లాలిసెట్టి గోవిందరావు, ఎర్నాగుల వాసుదేవరావు, మండపాక నర్సింగరావు, గొంటి నాగభూషణరావు, నాల్ల ప్రకాశరావు, రొక్కం నీలకంఠేశ్వరరావు పాల్గొన్నారు.

## సంతబొమ్మాళిలో పద్మశాలి కుల ఆత్మీయ సమ్మేళనం

### -హాజరైన ఉత్తరాంధ్ర పద్మశాలి నాయకులు

సంతబొమ్మాళి, డిసెంబర్ 28 ప్రభాతవార్త



మండల కేంద్రం సంతబొమ్మాళిలో మేజర్ కమ్యూనిటీగా పిలవబడిన పద్మశాలి కులస్తులు ఆత్మీయ సమ్మేళనం ఆదివారం జరిగింది. ఈ సమ్మేళనంలో నియోజకవర్గం స్థాయి పద్మశాలి కులస్తులు అంతా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఉత్తరాంధ్ర పద్మశాలి నాయకులు కూడా హాజరై సంఘీభావం తెలిపారు. ఇదే కులంకు చెందిన వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందిస్తున్న వారికి ఈ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ఘనంగా సన్మానించారు. వైద్య వృత్తిలో సేవలు అందిస్తున్న డాక్టర్ రేఖల మల్లేశ్వరరావు కుల పెద్దలు నాయకులు ఘనంగా సన్మానించారు. అలాగే ఉపాధ్యాయ వృత్తిలో పదవి విరమణ పొంది రాజకీయాలలో కొనసాగుతూ ఇటీవల సంతబొమ్మాళి మండలం పిఎసియస్ అధ్యక్షులు కూచెట్టి కాంతారావును కూడా కుల పెద్దలు, యువత ఘనంగా సన్మానించారు. ఇదే విదంగా పలువురు ప్రముఖులను సన్మానించుకున్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలిల కుల ఐక్యత,అభివృద్ధి కోసం చర్చలు జరిపారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలుతో పాటు విందు భోజనం ఏర్పాటు చేసుకున్నారు. కార్యక్రమంలో సుమారు 3వేలమంది పద్మశాలి కులస్తులు కుటుంబ సభ్యులతో పాల్గొనడం విశేషం. ఈ కార్యక్రమంలో స్థానిక పద్మశాలి సంఘం నాయకులు పప్పు కృష్ణారావు, కూచెట్టి భానుప్రకాష్, కానూరు ఆనందరావు, దూబ శంకర్, మొండి రాము, దూబ భాస్కరరావు, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ గోకవలస రాజేశ్వరరావుకి ఘన సన్మానం



పాతపట్నం, డిసెంబర్ 28 ప్రభాతవార్త:

దేశవ్యాప్తంగా విద్యార్థుల భవిష్యత్తును గంజాయి కాల రాస్తోందని సీనియర్ ప్రొఫెసర్, ఆంధ్ర యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ మానసిక శాస్త్ర విభాగ అధిపతి డాక్టర్ ఎం.వి.ఆర్ రాజు అన్నారు. పాతపట్నానికి చెందిన ప్రముఖ సైకాలజీ ప్రొఫెసర్ డా.గోకవలస రాజేశ్వరరావు రెండవ పిహెచ్ డి (విశ్వవిద్యాలయ విద్యార్థుల జీవన ప్రమాణ నాణ్యతపై ఒత్తిడి ప్రభావం అనే అంశం పై) సాధించిన సందర్భంగా ఆయన స్నేహితులు ఆదివారం స్థానిక కెఎస్‌ఎం ప్లాజాలో ఏర్పాటు చేసిన సన్మాన సభలో ముఖ్య అతిథిగా డాక్టర్ ఎమ్‌విఆర్ రాజు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. దేశవ్యాప్తంగా అధిక సంఖ్యలో విద్యార్థులు గంజాయి మత్తుకు బానిసలై జీవితాలను నాశనం చేసుకోవటం దేశ భవిష్యత్తుపై ఆందోళన కలిగించే అంశమన్నారు. గ్రామీణ ప్రాంతం నుంచి ఎలాంటి సౌకర్యాలు లేకపోయినా, పేదరికం సమస్యలు వెంటాడినా డాక్టర్ రాజేశ్వరరావు వాటిని అధికమించి ఇవాళ సాధించిన విజయం చిన్నది కాదని, సైకాలజీ విభాగంలో ఆయన ఒక మంచి ప్రొఫెసర్‌గా పేరు తెచ్చుకోవడం సామాన్యమైన విషయం కాదని కొనియాడారు. అనంతరం సన్మాన గ్రహీత డాక్టర్ జి.రాజేశ్వరరావు మాట్లాడుతూ పేదరికం అనుభవిస్తే శాపమని, అధిగమిస్తే అద్భుతమైన వరమని అన్నారు. పేదరికంలో వచ్చే సమస్యలు మన భవిష్యత్తుకు సోపానాలుగా మలుచుకోవాలని విద్యార్థులకు సూచించారు. యవ్వన వికారాలను అధిగమించినప్పుడే జీవితంలో నిజమైన విజయాలు అందుతాయని తెలిపారు. తనను ఇంతగా అభిమానించే, ప్రేమించే స్నేహితులు ఉండడం దేవుడు ఇచ్చిన గొప్ప వరమన్నారు. అనంతరం రాజేశ్వరరావుకు ఆయన మిత్ర బృందం ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు.

## రోడ్డు ప్రమాదంలో గురుకుల విద్యార్థి మృతి

### పాత్రకొండలో విషాదఛాయలు -కన్నీరు మున్నీరవుతున్న తల్లి సరస్వతి



కంచిలి, డిసెంబర్ 28 ప్రభాతవార్త:

మరో 5 నిమిషాల్లో పాఠశాలకు చేరుకొని తోటి విద్యార్థులతో కలిసి చదువుకు సన్నద్ధమవుతామంటే అందులోనే ఘోర ప్రమాదం జరిగింది. కుమారుడు మృతి చెందగా తండ్రికి తీవ్ర గాయాలయ్యాయి. కుటుంబ సభ్యులు కథనం మేరకు సోంపేట మండలం పాత్రకొండ గ్రామానికి చెందిన మట్ట హేమంత్ సరస్వతిల కుమారుడు ప్రణీత్ కుమార్ (14) కంచిలి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 10వ తరగతి చదువుకున్నాడు. ఇటీవల క్రిస్మస్ సెలవులు సందర్భంగా స్వగ్రామం పాత్రకొండ ఇంటికి వెళ్లాడు. సెలవులు ముగియడంతో ఆదివారం తిరిగి పాఠశాలకు తండ్రి మట్ట హేమంత్‌తో కలిసి ద్విచక్ర వాహనంపై వస్తుండగా జలంత్రకోట జంక్షన్ వద్ద ట్రాక్టర్‌ను తప్పించబోతుండగా వెనుక నుండి లారీ బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ప్రణీత్ తలపై నుండి లారీ వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. తండ్రి హేమంత్‌కు తలపై, చేయిపైన బలమైన గాయాలయ్యాయి. వెంటనే తండ్రిని సోంపేట సామాజిక ఆసుపత్రికి తరలించి చికిత్సలు చేశారు. మెరుగైన చికిత్సల కోసం శ్రీకాకుళం తరలించినట్లు తెలిపారు. కొడుకు మృతి చెందడం భర్త తీవ్ర గాయాల పాలవడంతో తల్లి సరస్వతి రోధిస్తున్న తీరు అందరిని కలచి వేస్తుంది. అలాగే ప్రణీత్ మృతి చెందడంతో స్వగ్రామంలో కాకుండా గురుకుల పాఠశాలలో తోటి విద్యార్థులు ఉపాధ్యాయ సిబ్బంది కన్నీటి పర్యంతమయ్యారు.

## హిందువులపై దాడులను ఖండిస్తూ బీజేపీ నాయకులు నిరసన



సంతబొమ్మాళి, డిసెంబర్ 28 ప్రభాతవార్త

బాంగ్లాదేశ్‌లో హిందువులపై జరిగిన దాడులను ఖండిస్తూ సంతబొమ్మాళి మండలంలో బీజేపి నాయకులు కొవ్వొత్తులతో నిరసన తెలిపారు. బీజేపీ పార్టీ, జిల్లా అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరావు ఆదేశాల మేరకు మండల అధ్యక్షులు దేపల్లి కామయ్య దేపల్లి వానిపేట నిరసన కార్యక్రమం చేపట్టారు. బంగ్లాదేశ్‌లో మైనారిటీలైన హిందువులపై జరుగుతున్న దాడులు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని కామయ్య ఈ సందర్భంగా అన్నారు. హిందూవులపై జరుగుతున్న హిందూ సమాజం సంఘటితంగా నిలబడితే మనుగడ సాధ్యమని అందరూ ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి ఒడియా మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్

ఇచ్ఛాపురం, డిసెంబరు 28 ప్రభాతవార్త :



ఆంధ్రప్రదేశ్ ఒడియా టీచర్స్ అసోషియేషన్ (అపోటా) అద్వర్యంలో ఒడియా మాద్యమంలో నిర్వహించిన మ్యాథ్స్ టాలెంట్ పరీక్ష నిర్వహించారు. ఆదివారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో 8, 9, 10వ తరగతి విద్యార్థులకు నిర్వహించిన మ్యాథ్స్ టాలెంట్ పరీక్షకు నాలుగు మండలాల నుండి 106 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పరీక్షలలో 8వ తరగతి విభాగంలో డిల్లేశ్వర బెహర (జడ్పీహెచ్‌ఎస్ ఈదుపురం ఒడియా) 9వ తరగతి విభాగంలో అశ్విని బెహర (జడ్పీహెచ్‌ఎస్ ఈదుపురం(ఒడియా). 10వ తరగతి విభాగంలో మిక్కి బెహర (జడ్పీహెచ్‌ఎస్ కొళిగాం) విద్యార్థులు మొదటి స్థానాలు సాధించారు. ఈ పరీక్షలకు జిల్లా పరిశీలకులుగా ప్రశాంత్ పాడీ, కోఆర్డినేటర్ ప్రశాంత్ లిమ్మాయిలు వ్యవహరించారు. ముఖ్య అతిధులుగా మండల విద్యాశాఖాధికారి2 ఎస్.విశ్వనాదం, రఘునాద్ గౌడో (విశ్రాంత హెచ్‌ఎం), ఒడియా గణిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మండలంలో రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే మామిడి గోవిందరావు హామీ

కొత్తూరు, డిసెంబర్ 28 ప్రభాతవార్త:



మండలంలోని లబ్బ గ్రామం మరియు నివగాం-పాతపాడు గ్రామాల మధ్య రోడ్డు లేక స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఎమ్మెల్యే మామిడి గోవిందరావుకి కోయిలాపు సంజీవరావు, బిల్లింగి సంజీవరావు ఆదివారం వినతిపత్రం అందజేశారు. లబ్బ పంచాయతీకి ఎప్పటినుంచో రోడ్డు సౌకర్యం లేకపోవడం వల్ల గ్రామ ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని కోయిలాపు సంజీవరావు, లోతుగెడ్డ తులసీ వరప్రసాద రావుతో కలిసి ఎమ్మెల్యేకి వివరించారు. అదే విధంగా నివగాం-పాతపాడు గ్రామాల మధ్య రోడ్డు నిర్మాణ అవసరాన్ని కూడా బిల్లింగి సంజీవరావు వివరించారు. ఈ విషయంపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ, వెంటనే ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్‌తో టెలిఫోన్ ద్వారా మాట్లాడి, రోడ్డు పనులు త్వరితగతిన చేపట్టేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోయిలాపు శ్రీనివాసరావు, యడ్ల గోపి, చోడవరపు జ్ఞానేశ్వరరావు, బూరాడ కమలహాసన్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాకుళం వార్త



## సైకిల్ ఆయనకు జీవనాధారం



రాజాం, డిసెంబర్ 28 ప్రభాతవార్త

రాజాం పట్టణానికి చెందిన బడిత సత్యారావు (65) చిన్నప్పుడు నుంచి సైకిల్ తొక్కుతూ జీవనం సాగిస్తున్నారు. భార్య మరణించడంతో ఆయన ఒక్కడే అన్ని పనులు చేసుకుంటూ ప్రొద్దున్నే సైకిల్ తొక్కుతూ పేపరు బాయ్‌గా పనిచేస్తూ, కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. ఆయన ఒక పత్రికలో జర్నలిస్టుగా పని చేస్తున్నారు. ఈ మధ్యకాలంలో తన జీవనాధారమైన సైకిలు దొంగతనానికి గురైతే, ఈ విషయం పోలీసులకు తెలియపరిచిన ఎటువంటి ప్రయోజనం లేకుండా పోయిందని ఆవేదన చెందారు. పోలీసులు తమపై చొరవ చూపినా దొంగల పాలైన సైకిల్ వచ్చేటట్లుగా చేయాలని కోరుతున్నారు.

## మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

### శాసనపురి కామేశ్వరరావు మాష్టారు చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం : ఎమ్మెల్యే ఎంజీఆర్

పాతపట్నం, డిసెంబర్ 27 ప్రభాతవార్త:



స్థానిక మహేంద్ర జూనియర్ కళాశాలలో ఆదివారం శాసనపురి కామేశ్వరరావు మాస్టారు చారిటబుల్ ట్రస్ట్ మరియు జెమ్స్ (రాగోలు), కిమ్స్ (శ్రీకాకుళం) హాస్పిటల్స్ వారి సంయుక్త నిర్వహణలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు (ఎంజీఆర్) ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు ఆరోగ్యం అత్యంత ముఖ్యమని, ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు పేద ప్రజలకు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ప్రజారోగ్యమే పరమావధిగా ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన శాసనపురి కామేశ్వరరావు మాష్టారుకు, కిమ్స్ మరియు జెమ్స్ వైద్యులకు ఆయన అభినందనలు తెలిపారు. జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, ఆప్తమాలజీ (కంటి వైద్యం), డివిఎల్ (చర్మ వ్యాధులు), ఆర్థోపెడిక్, కార్డియాలజీ, పల్మనాలజీ సహా మొత్తం 14 విభాగాలకు చెందిన నిపుణులైన వైద్యులు 536 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు చేసి, అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారని నిర్వాహకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కళింగ వైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ శాసనపురి మధుబాబు, కళాశాల ప్రిన్సిపాల్ ఎం.ఆంజనేయులు, మండల తెదేపా అధ్యక్షులు పైల బాబ్జీ, పట్టణ అధ్యక్షుడు సైలాడ సతీష్, అక్కాంధ్ర సన్యాసిరావు, మద్దు రామారావు, బోను వెంకటరమణ, కలమట భుజంగరావు, డాక్టర్ మల్లిఖార్జున, సర్పంచ్ ప్రతినిధి సిర్ల జోగారావు, సిర్ల ప్రభాకరరావు, కళింగ వైశ్య ప్రతినిధులు, అధ్యాపకులు, విద్యార్థులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## ఎంప్లాయిస్ ప్రీమియర్ లీగ్ విజేతగా అగ్రికల్చర్ టీమ్

కొత్తూరు, డిసెంబర్ 28 ప్రభాతవార్త



కొత్తూరు మండల జీఎస్‌డబ్ల్యుఎస్ ఉద్యోగుల ఆధ్వర్యంలో జరిగిన కొత్తూరు ఎంప్లాయిస్ ప్రీమియర్ లీగ్ 3 క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా ముగిసింది. ఈసారి పోటీల్లో తొమ్మిది విభాగాల ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొని క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించారు. ఉత్కంఠ భరితంగా సాగిన ఫైనల్లో అగ్రికల్చర్ టీమ్ అద్భుత ప్రదర్శన కనబరచి విజేతగా నిలిచింది. రెవెన్యూ టీమ్ రన్నరప్‌గా నిలిచింది. ఫైనల్ మ్యాచ్ హోరాహోరీగా సాగి, చివరి వరకు సస్పెన్స్‌ను నిలిపింది. విధుల్లో నిత్యం బిజీగా ఉండే ఉద్యోగులు మైదానంలో ఆటగాళ్లుగా మారి తమ ప్రతిభను చాటారు.తదనంతరం జరిగిన బహుమతుల ప్రదాన కార్యక్రమంలో తహశీల్దార్ కే.బాలకృష్ణ మరియు ఎఎస్ఓ పి.బాలరాజు విజేత, రన్నరప్ జట్లకు ట్రోఫీలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగ ఒత్తిడిని తగ్గించుకునేందుకు క్రీడలు ఎంతో దోహదపడతాయి. ఉద్యోగులు ఐక్యంగా ఇలాంటి క్రీడా కార్యక్రమాల్లో పాల్గొనడం అభినందనీయం. క్రీడా స్ఫూర్తిని పనిలో కూడా కొనసాగించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన అధికారులు, సచివాలయ సిబ్బంది, క్రీడాభిమానులు పాల్గొని జట్లను ఉత్సాహపరిచారు.

## యువత క్రికెట్‌లో రాణించాలి : ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అశోక్ బాబు



కంచిలి, డిసెంబర్ 28 ప్రభాతవార్త:

క్రీడల్లో యువత రాణించి ఉన్నత స్థానంలో నిలవాలని ప్రభుత్వ విప్ ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్ బాబు అన్నారు. ఆదివారం కంచిలి మండలం మఖరాంపురం గ్రామం వద్ద విశాఖపట్నంకు చెందిన ఫిజిక్స్ వాలా విద్యాసంస్థల నిర్వహణలో విశ్వశాంతి యువజన సంఘం ఆధ్వర్యంలో టి20 అంతర్రాష్ట్ర క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ముందుగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి అనంతరం క్రీడాకారులతో పరిచయం చేసుకొని బ్యాటింగ్ ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు పోకుండా క్రీడల్లో విద్యలో బాగా రాణించి జాతీయస్థాయిలో ఎంతో ఉన్నత స్థానంలో నిలవాలని కోరారు. విశ్వశాంతి యువజన సంఘం ఏర్పడి 30 సంవత్సరాల అయినప్పటికీ గ్రామానికి చెందిన యువకులు క్రీడలు పట్ల ఆసక్తి చూపించి సంఘ అభివృద్ధికి పాల్పడుతున్నారని ఇది ఎంతో శుభ పరిణామం చెప్పారు. ఈ క్రీడ మైదానంలో క్రీడాకారులు ఇప్పటికే రాష్ట్ర, జాతీయ స్థాయిలో నిలిచారని అన్నారు. గ్రామానికి చెందిన వజ్ర మృత్యుంజయం, తమరాల శోభన్ బాబు ఈ క్రీడ మైదానం అభివృద్ధికి ఎంతో పాటుపడ్డారని అన్నారు. క్రీడా మైదానం ఏర్పాటుకు రాజమండ్రిలో డిఆర్ఓగా విధులు నిర్వహిస్తున్న గ్రామానికి చెందిన తమరాల సీతారామమూర్తి ఎంతో కృషి చేశారని చెప్పారు. సర్పంచ్ తమరాల శోభన్ బాబు ఈ క్రీడ మైదానం అభివృద్ధికి అలాగే క్రీడా మైదానం అన్యాక్రాంతం కాకుండా ప్రహరీ గోడ నిర్మించేందుకు నిధులు అందించాలని ఎమ్మెల్యే అశోక్ బాబును కోరారు. ఈ క్రీడా మైదానంలో వైఎస్ఆర్‌పి మండల అధ్యక్షులు వజ్జ మృత్యుంజయం కూడా క్రీడాకారిగా క్రికెట్ ఆటలు ఆడారని అన్నారు. మొదటి రోజు సందర్భంగా ఒరిస్సా మరియు పాలకొండ జట్ల మధ్య పోటీలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఎంటిఎస్ ఉపాధ్యాయ సంఘం నాయకులు బుడ్డపు కామేశ్వర్ రెడ్డి, క్రికెట్ క్రీడాకారుడు టివి రమణ, ఫిజిక్స్ వాళ్ళ శ్రీ ఒక్క విద్యాసంస్థల అధినేతలు జిల్లా క్రికెట్ అసోసియేషన్ ప్రతినిధులు, క్రీడాకారులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



రాజాంలో ఉన్న 42 ఎకరాల మల్లమ్మ చెరువు ఆక్రమణకు గురవుతోంది. ఈ చెరువులు ఆక్రమణపై రెవెన్యూ అధికారులు ఎటువంటి చర్యలు చేపట్టకపోవడంతో ఆక్రమణదారులు కబ్జాలకు పాల్పడుతున్నారు. (ప్రభాతవార్త - రాజాం )

# ఉపాధి నిర్వీర్యం చేయకుండా పోరాడుదాం



**మహాత్మాగాంధీ పేరు తొలగించడాన్ని నిరసిస్తూ గ్రామసభల్లో తీర్మానం చేయండి**

**రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

**ఎఫ్ఆర్‌బిఎం పరిమితి పెంచాలి : మంత్రి వివేక్ వెంకటస్వామి**

**ప్రపంచం గాంధీని కొనియాడుతోంది.. బిజెపికి అది నచ్చడంలేదు : మంత్రి అజారుద్దీన్**

**హైదరాబాద్, డిసెంబరు 28, ప్రభాతవార్త:** ఉపాధి హామి పథకం నిర్వీర్యం చేయ కుండా కేంద్రంపై పోరాటం చేద్దామని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. ఆదివారం గాంధీభవన్‌లో మంత్రులు వివేక్ వెంకట్ స్వామి,అజారుద్దీన్‌తో కలిసి విలేఖరులతో మాట్లాడుతూ 2004లో సోనియా గాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఆనాడు అనేక మంది మేధావులతో సంప్రదించి గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక వ్యవస్థ పెంచడానికి మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకాన్ని తీసుకొచ్చిందని గుర్తుచేశారు. ప్రజలు తిండి లేకుండా పస్తులు ఉండే పరిస్థితి ఉండకుండా ఉపాధి హామీ పథకాన్ని తీసుకొచ్చారని అన్నారు. గ్రామాలలో పనిలేని రోజుల వందరోజులు పని కల్పించడంతో ప్రజల ఆర్థిక వ్యవస్థ రూపు మారిందని చెప్పారు.2014 ఎన్నికల ఎజెండాలో బిజెపి గ్రామీణ ప్రాంతాలకు మాత్రమే కాకుండా పట్టణ ప్రాంతాలకు విస్తరిస్తామని చెప్పిందని ,దానిని విస్తరించకుండా మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని అన్నారు. మళ్ళీగ్రామీణులు వలసలు మొదలైనా, ఆకలిచావులు మొదలైనా దీనికి పూర్తిగా బిజెపి కేంద్రప్రభుత్వం బాధ్యత వహించాలని అన్నారు. కేంద్రం తీసుకొచ్చిన ఈ చట్టంలో రాష్ట్రాల పై భారం మోపేలా 60:40 శాతం నిధులు ఉండేలా చేస్తుందని ఇప్పటికే రాష్ట్రాలపై తీవ్ర ఆర్థిక భారాన్ని మోపిందని ఆయన ఆవేదన చెందారు. మహాత్మా గాంధీ పేరు తొలగించి జీరాంజీ పేరు పెట్టాడంలోనే కుట్ర దాగుందని అన్నారు. మహాత్మా గాంధీ,నెహ్రూ ,ఇందిరా గాంధీ,రాజీవ్ గాంధీ ల పేర్లు చరిత్రలో లేకుండా చేయాలని బిజెపి మోడీ సర్కార్ చేస్తుందని ఆయన అన్నారు. దానికి నిరసనగా ప్రతి గ్రామంలో గాంధీ ఫోటో లతో ప్రతి ఒక్కరు నిరసనలు తెలపాలనీ కోరారు. తెలంగాణలోని అన్ని గ్రామ సభల్లో మొదటి గ్రామ సభలో మహాత్మా గాంధీ పేరు తొలగించడాన్ని నిరసిస్తూ తీర్మానం చేయాలని ఆ తీర్మానం కాపీని మోదీ కి పంపించాలని పిలుపునిచ్చారు. దీనికి అధికారులు సహకరించాలనీ సూచించారు..ఉపాధి హామీ పథకాన్ని దెబ్బతీసేలా చేసిన ఈ బిల్లు పై వెనక్కి తీసుకోవాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ జాతీయోద్యమంలో స్వాతంత్ర్యాన్ని సాధించడంలో కీలక పాత్ర పోషించిందని 141పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులకు శుభాకాంక్షలు తెలుపుతూ అన్నారు. దేశ అభివృద్ధి లో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుందనీ అన్నారు. నెహ్రూ ,ఇందిరా గాంధీ,రాజీవ్ గాంధీ, యుపిఎ ప్రభుత్వాలు చేసిన సంస్కరణలతోనే ప్రపంచంలో భారత్ ముందుందని అన్నారు.

**కాంగ్రెస్ ప్రధానుల దార్శనికతతోనే దేశాభివృద్ధి : మంత్రి వివేక్**

నెహ్రూ నుంచి మొదలు కొని మన్మోహన్ వరకు కాంగ్రెస్ ప్రధానులు తీసుకొన్న అనే సాహసోపేతమై విధానాల కారణంగానే దేశాభివృద్ధి జరుగుతోందని మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు.ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు,పథకాలు తీసుకు వచ్చింది కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని ఆయన అన్నారు.నెహ్రూ,ఇందిరా గాంధీ,రాజీవ్ గాంధీ మన్మోహన్ సింగ్, పివి నరసింహారావు దేశ వ్యాప్తంగా ఎన్నో సంస్కరణలు తీసుకు వచ్చారని కొనియాడారు.ఉపాధి హామీ పథకంకు ఉన్న మహాత్మా గాంధీ పేరు తొలగించడం కుట్ర పూరితమైన నిర్ణయమని ఆరోపించారు.రాష్ట్రాన్ని చెప్పుచేతల్లో పెట్టుకోవడానికి కేంద్రం మన రాష్ట్రానికి నిధులు ఇవ్వడం లేదని ఆవేదన చెందారు.ఎఫ్ఆర్‌బిఎం పరిమితిని పెంచడం లేదని ఆరోపించారు.ఉపాధి హామీ పథకం కు 90 శాతం నిధులు కేంద్రం కేటాయించాలని డిమాండ్ చేశారు. కెసిఆర్ నాయకత్వంలో అన్ని ఎన్నికలు ఓడిపోయారని కవిత అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పాలని అన్నారు.

ప్రపంచం గాంధీని కొనియాడుతోందని కేవలం బిజెపి మాత్రమే గాంధీనితిరస్కరిస్తుందని మంత్రి అజారుద్దీన్ అన్నారు. బిఆర్ఎస్ కేవలం సోషల్ మీడియాల్లో మాత్రమే బ్రతికి ఉందని ప్రజల్లో లేదని అన్నారు.

# పంచాయతీ నిధులకు పైరవీ అవసరంలేదు

**కేంద్రం నుంచి నేరుగా వస్తాయి**

**కెసిఆర్‌లో చాదస్తం, వైరాగ్యం తప్ప ఏమీ కనపడటం లేదు**

**నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్**

**హైదరాబాద్, డిసెంబరు 28, ప్రభాతవార్త:**గ్రామపంచాయతీలను పరిపుష్ఠిచేసి పరిపాలన వికేంద్రీకరణచేయలనేదే ప్రధానమంత్రి నరేంద్రమోడీ లక్ష్య మని ఆర్థిక నిధుల కోసం రేవంత్ రెడ్డి ఎక్కడికీ పోవాల్సి న పని లేదని పంచాయతీ ఖాతాల్లో కేంద్రం నేరుగా నిధులు జమ చేస్తుందని నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్ అన్నారు. నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్లు, ఉప సర్పంచ్లు, వార్డు సభ్యుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం నిజామాబాద్ లో జరిగింది. ఈకార్యక్రమంలో మాట్లాడిన అర్వింద్.సర్పంచ్ లకు సీఎంతో ఏం పని లేదన్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పీఠం ఎక్కి రెండేళ్లు పూర్తయిందని ఈ రెండేళ్లు సర్పంచ్ ఎన్నికలు నిర్వహించకపోవడం వల్లే కేంద్ర నుంచి నిధులు రాలేకపోయాయని ఇప్పుడు సర్పంచ్ ఎన్నికలు జరగడంతో కేంద్ర ప్రభుత్వం నేరుగా పంచాయతీ ఖాతాల్లోకి నిధులు జమ చేస్తుందన్నారు. రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లడం, ఆ సంచులు మోయడం ఏమీ చేయాల్సి న పనిలేదని ఎకసెక్కాలు చేశారు. రెబల్స్ ను కూడా సిఎం రేవంత్ రెడ్డి తన ఖాతాల్లో వేసుకుంటున్నారని 2023 అసెంబ్లీ ఎన్నికల వరకు కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్లు లేవని దుబ్బాక, హుజూరాబాద్, మునుగోడు ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్లు దక్కలేదన్నారు. మా ఖర్మ కొద్ది బిజెపి టైమింగ్ సరిగా లేకపోవడం వల్ల తెలంగాణలో మీరు అధికారంలోకి వచ్చారన్నారు. నూతన పాలక వర్గాలు పార్టీలకు అతీతంగా గ్రామాల అభివృద్ధికి పాటుపడాలన్నారు. కెసిఆర్ ప్రెస్ మీట్ లో చాదస్తం, వైరాగ్యం తప్ప తనకేమి కనిపించలేదని అర్వింద్ విమర్శించారు. రెండేళ్ల కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను చెప్పమంటే పాత రామాయణం అంతా వినిపించారన్నారు. ఇక్కడున్న చాలా మందితో పాటు తాను కూడా గతంలో కేసీఆర్ అభిమానులమేనని చెప్పారు. నీటి అంశంలో మంచి సబ్జెక్ట్ నేర్చుకున్నప్పటికీ ఆ జ్ఞానమంతా ఆయన కుటుంబానికి రూ40-50 వేల కోట్లు సంపాదించుకోవడానికి ఉపయోగించారు. కెసిఆర్ అంతా పాపాత్ముడు సబూతో న భవిష్యత్ అని అన్నారు. కెసిఆర్, కెటిఆర్, హరీశ్‌రావు సంగతి కవిత చెప్పుకుంటూ రాష్ట్రమంతా తిరుగుతోందన్నారు. రాష్ట్రాన్ని అన్ని విధాలుగా బిఆర్ఎస్ నాశనం చేసి ఇవాళ సూక్తులు చెబుతున్నారని ధ్వజమెత్తారు.

## రేపు కృష్ణాగోదావరి జలాల్లో న్యాయమైన వాటాపై రౌండ్‌టేబుల్ సమావేశం

**హైదరాబాద్, డిసెంబరు 28, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం అవతరించి 12 యేళ్లు అవుతున్నా కృష్ణాగోదావరి నదులలో న్యాయమైన జలాల వాటా పొందడంలో విఫలం,కారణాలు డిండికి పాలమూరుకు అన్యాయం చేసింది ఎవరు అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం ఈనెల 30న మంగళవారం నిర్వహిస్తున్నట్లు తెలంగాణ ఇంజనీర్స్ ఫోరం కన్వీనర్ దొంతులక్ష్మీనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఉదయం పదిన్నరకు ముఖ్య అతిథి చందన్‌కుమార్,పాశం యాదగిరి అధ్యక్షతన ఈ రౌండ్ టేబుల్ సమావేశం ఉంటుందని ఆయన ఆ ప్రకనటలో పేర్కొన్నారు.



విద్యార్థినులతో కలిసి సహపంక్తి భోజనం చేస్తున్న రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

## ఉన్నత స్థానాల్లో ఉన్నోళ్లంతా సర్కారు బడిలో చదివినోళ్లే..

**కలలు కని సాకారం చేసుకోవాలి**

**రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య**

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు 28, ప్రభాతవార్త :** నేడు ఉన్నత స్థానాల్లో ఉన్నవారు చాలామంది ప్రభుత్వ కళాశాలలు,వసతి గృహాల్లో చదివిన వారేనని, చదువు జీవితాన్ని మార్చుతుందని విద్యార్థినిలు బాగా కష్ట పడి చదివి తమ భవిష్యత్‌కు బంగారు బాట వేసుకొని తల్లి దండ్రుల ఆశయం నెరవేర్చాలని రాష్ట్ర ఎస్‌సి.,ఎస్‌టి కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. ఆదివారం మహబూబ్ నగర్ జిల్లా పర్యటనకు వచ్చిన ఆయన వేముల గ్రామంలో అత్యాచారానికి గురై మరణించిన దళిత యువతి కుటుంబాన్ని పరామర్శించి ఆర్అండ్‌బి అతిథి గృహంలో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి,ఎస్.పి. డి.జానకితో కలిసి చర్చించారు. అనంతరం మహబూబ్ నగర్ తిరుమల హిల్స్ లోని గిరిజన సంక్షేమ మహిళా గురుకుల డిగ్రీ కళాశాలను సందర్శించారు.డిగ్రీ రెండవ,మూడవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులతో సమావేశమై వారితో మాట్లాడారు. బోధన, భోజనం,వసతులు,ఇతరత్రా ఏమైనా సమస్యలు ఉన్నాయా విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు.సమస్యలు ఏమి లేవని విద్యార్థినులు చెప్పారు.

## కేంద్ర బడ్జెట్‌లో అన్నదాతకు బాసట

**సాగుకు అత్యంత ప్రాధాన్యత**

**రాష్ట్రాలకు బలమైన మద్దతు**

**2025-26 కన్నా 2.10 శాతం ఎక్కువ**

**హైదరాబాద్, డిసెంబరు 28, ప్రభాతవార్త:** కొత్త ఏడాది వస్తుండటం, ఏప్రిల్ నుంచి కొత్త ఆర్థిక సంవత్సరం ప్రారంభం కానుండటంతో 2026-27 కేంద్ర వ్యవసాయ బడ్జెట్‌పై కసరత్తు జరుగుతోంది. వేటికి ఎన్ని నిధులు కేటాయించాలనే దానిపై ఇప్పటినుంచే చర్చలు జరుగుతున్నాయి కొత్త బడ్జెట్ లో ఉంది), రైతుల ఆదాయాన్ని పెంచడం, డిజిటల్ వ్యవసాయం (డిజిటల్ వ్యవసాయ మిషన్), ఆహార భద్రత (నూనె గింజలు, ఉద్యానవనాలు) మరియు క్రెడిట్ మద్దతుపై దృష్టి సారించే దిశగా కేటాయింపులు జరుగుతున్నట్లు తెలియవచ్చింది. అలాగే వ్యవసాయంలో రాష్ట్రాలకు బలమైన మద్దతు మరియు రైతులకు పూర్తి చేయూత ఇవ్వడానికి నిరంతర విధాన చర్యలు తీసుకురానుంది. ప్రస్తుత 2025-26 బడ్జెట్ వ్యవసాయ శాఖకు రూ.1.27 లక్షల కోట్లకు పైగా కేటాయించింది. కొత్త బడ్జెట్‌లో దీనికన్నా అదనంగా మరో 2 శాతం 32.5 లక్షల కోట్ల వ్యవసాయ రుణాన్ని లక్ష్యంగా చేసుకుంది. ఈ కొత్త బడ్జెట్‌లో 2.10 శాతం అధికంగా పెంచే యోచనలో ఉన్నట్లు కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ ఉన్నతా ధికారవర్గాల ద్వారా తెలియవచ్చింది. అలాగే డేటా ఆధారిత వ్యవసాయం, ఆహార భద్రత మరియు వాతావరణ స్థితిస్థాపకత కోసం డిజిటల్ వ్యవసాయ మిషన్‌ను విస్తరించనుంది. అలాగే వ్యవసాయ పథకాలకు నిరంతర నిధులు, రైతుల ద్రవ్యతను పెంచడానికి వ్యవసాయ రుణ లక్ష్యాన్ని పెంచనుంది. పంట శాస్త్రం, ఉద్యానవనం, పశువుల ఆరోగ్యం, నూనెగింజలు, పామాయిల్ కోసం మిషన్లకు కేటాయింపులు పెంచుతోంది. అలాగే వ్యవసాయ మౌలిక సదుపాయాల నిధి, వ్యవసాయ యాంత్రీకరణ తదితర పథకాలకు మద్దత ఇచ్చే దిశగా కేటాయింపులు జరపాలని నిర్ణయించింది. నూనెగింజలు, ఉద్యానవన పంటలు, సహజ వ్యవసాయంపై దృష్టి సారించే మిషన్ల ఏర్పాటు, బలోపేతం వంటి చర్యలు చేపట్టనుంది. ఇక కేటాయింపులలో మరింత పెరుగుదల, ముఖ్యంగా సాంకేతికత మరియు వాతావరణ అనుకూలత కోసం నిధులు పెంచే ఆలోచన చేస్తోంది. దీనికి తగినట్లుగా సమర్థవంతమైన వ్యయం, డిజిటల్ వ్యవసాయ మిషకు నిర్దేశించిన లక్ష్యాలను సాధించడంపై ప్రాధాన్యత ఇవ్వనుంది.

202627 సంవత్సరానికి (సాధారణంగా ఫిబ్రవరి 2026 లో) ఆర్థిక మంత్రి పూర్తి కేంద్ర బడ్జెట్‌ను సమర్పించినప్పుడు మీకు ఖచ్చితమైన గణాంకాలు మరియు పథకాలు లభిస్తాయి . రాబోయే 202627 కేంద్ర బడ్జెట్ కోసం, వ్యవసాయ రంగం అంచనాలలో పరిశోధనలకు నిధుల పెంపు, పంటల బీమా వ్యవస్థ యొక్క సమగ్ర మార్పు మరియు విలువజోడింపు మౌలిక సదుపాయాలకు మద్దతు ఉన్నట్లు కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ ఉన్నతాధికారవర్గాలు చెబుతున్నాయి.

## నుమాయిష్-2026 ప్రారంభోత్సవానికి రండి

**మంత్రి పొన్నం ప్రభాకర్‌ను ఆహ్వానించిన ఎగ్జిబిషన్ సొసైటీ ప్రతినిధులు**

**జనవరి 1 నుంచి ఫిబ్రవరి 15 వరకు నుమాయిష్-2026**

**హైదరాబాద్, డిసెంబరు 28, ప్రభాతవార్త:** జనవరి 1 నుంచి ప్రారంభం కానున్న నుమాయిష్-2026 ప్రారంభోత్సవానికి రావాలని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను ఎగ్జిబిషన్ సొసైటీ ప్రతినిధులు ఆహ్వానించారు. జనవరి 1 నుండి ఫిబ్రవరి 15 వరకు నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో జరిగే ఆల్ ఇండియా ఇండస్ట్రియల్‌ఎగ్జిబిషన్(నుమాయిష్) ప్రారంభోత్సవ కార్యక్రమానికి రావాల్సిందిగా మంత్రి పొన్నం ప్రభాకర్‌ని ఎగ్జిబిషన్ సొసైటీ ప్రతినిధులు ఆదివారం ఆహ్వానించారు.

రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో ఏర్పాటు చేయనున్న నుమాయిష్-2026 (85వ అఖిల భారత పారిశ్రామిక వస్తు ప్రదర్శన) జనవరి 1 నుంచి ఫిబ్రవరి 15 వరకు జరగనున్నాయి. నుమాయిష్‌ను జనవరి 1న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రారంభించనున్నారు.

ఎగ్జిబిషన్‌లో చిన్న, మధ్య తరహా పరిశ్రమలు తమ ఉత్పత్తులను ప్రదర్శించేందుకు స్టాళ్లు ఏర్పాటు చేయనున్నాయి.

ప్రతి రోజు సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 10.30 గంటల వరకు, శని, ఆదివారాల్లో రాత్రి 11 గంటల వరకు సందర్శకులకు అందుబాటులో ఉంటుంది. ప్రవేశ రుసుమును రూ.50 ఉండగా ఐదేళ్లలోపు పిల్లలకు ఉచిత ప్రవేశం కల్పించనున్నారు.

## సంక్షేమ పథకాల నుంచి కుట్రపూరితంగా గాంధీ పేరు తొలగింపు

**నాడు బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిందెవరు? నేడు అనాలోచితంగా కీర్తించబడుతున్నదెవరు?**

**సిపిఐ జాతీయ నేత నారాయణ**

**హైదరాబాద్, డిసెంబరు 28, ప్రభాతవార్త:** కేంద్రంలో అధికారంలో ఉన్న బిజేపీ నేతలు జాతి పిత మహాత్మాగాంధీ పేరును సంక్షేమ పథకాల నుంచి కుట్రపూరితంగా తొలగిస్తున్నారని సిపిఐ జాతీయ కంట్రోల్ కమిషన్ అధ్యక్షులు డాక్టర్ కె నారాయణ విమర్శించారు. అహింస, లౌకికత్వం, సామాజిక న్యాయం వంటి గాంధీయ విలువలను బలహీనపరుస్తూ, స్వాతంత్ర్య పోరాటానికి దూరంగా ఉండి, ఆ పోరాటాన్ని వ్యతిరేకించిన శక్తులు నేడు తమకు అనుకూలంగా చరిత్రను వక్రీకరిస్తూ తిరగరాయడం దురదృష్టకరమని, ఇది భారతదేశ ప్రతిష్టకు అవమానకరమన్నారు. నాడు బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిందెవరు? నేడు అనాలోచితంగా కీర్తించబడుతున్నదెవరని ప్రశ్నించారు. భారతదేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం వచ్చింది. అది కోట్లాది మంది స్వాతంత్ర్య సమరయోధులు చేసిన దశాబ్దాల త్యాగపోరాట ఫలితం. ఈ పోరాటానికి నాయకత్వం వహించినవారు జాతిపిత మహాత్మా గాంధీ. కానీ కొందరు చెబుతున్న మాజీ ప్రధాని అటల్ బీహారీ వాజ్‌పేయి 1924 డిసెంబర్ 25న జన్మించారు. స్వాతంత్రం వచ్చినప్పుడు ఆయన వయస్సు 22 సంవత్సరాలు మాత్రమేనని, క్విట్ ఇండియా ఉద్యమం, సహాయ నిరాకరణ ఉద్యమం, ఉప్పు సత్యాగ్రహం వంటి ఏ ప్రధాన బ్రిటిష్ వ్యతిరేక ఉద్యమాల్లోనూ ఆయన పాల్గొన్నట్లు ఎటువంటి చారిత్రక ఆధారాలు లేవన్నారు. అయినప్పటికీ నేడు దేశమంతటా వాజ్ పేయి విగ్రహాలు ఏర్పాటు చేయటం, రహదారులు, పలు సంస్థలు, ప్రజా స్థలాలు, పథకాల పేర్లలో మార్పులు చేయడం వంటి చర్యలను మనం చూస్తున్నామన్నారు. స్వాతంత్రం వచ్చిన తర్వాత నాయకులుగా చలామణి అయిన వారిని స్వాతంత్ర్య సమరయోధులుగా చిత్రీకరించే దుస్థితి దాపురించిందన్నారు. అంతేకాకుండా మహాత్మా గాంధీ పేరును సంక్షేమ పథకాల నుంచి కుట్రపూరితంగా తొలగిస్తున్నారని మండిపడ్డారు. భారత దేశానికి స్వాతంత్రం ఎవరు దానం చేయలేదని, అనేక ప్రాణత్యాగాలతో సాధించ బడిందన్నారు

. ప్రస్తుత రాజకీయ భావజాలాలకు అనుగుణంగా గత చరిత్రను మార్చాలనుకోవటం అవివేకమన్నారు. మహాత్మ గాంధీని కేవలం విగ్రహాలకు మాత్రమే పరిమితం చేసి, ఆయన ఆలోచనలను ఆచరణలో లేకుండా చూడాలన్నదే నేటి పాలకుల అనాలోచిత విధానంగా గోచరిస్తుందన్నారు.

## పేదలను దోచి అదానీ, అంబానీకి కట్టబెడుతున్న బిజెపి పాలకులు

**ఖైరతాబాద్ డిసిసి అధ్యక్షుడు రోహిత్ ప్రమాణస్వీకారంలో మహేష్‌కుమార్‌గౌడ్**

**హైదరాబాద్, డిసెంబరు 28, ప్రభాతవార్త:** పేదలను దోచి ఆధాని, అంబానీలకు బిజెపి పాలకులు సంపదను కట్టబెడుతున్నారని బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్ ఆరోపించారు.గాంధీ భవన్ లో ఆదివారం ఖైరతాబాద్ డిసిసిఅధ్యక్షులు మోతె రోహిత్ పదవీ బాధ్యతలు స్వీకరణ కార్యక్రమానికిముఖ్య అతిథిగా టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి వాకాటి శ్రీహరి, ఎంపి అనిల్ యాదవ్, మాజీ ఎంపి వి. హనుమంతరావు, పూర్వ డిసిసి అధ్యక్షులు రోహిన్ రెడ్డి, ఫిరోజ్ ఖాన్ కార్పొరేషన్ చైర్మన్‌లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీగా గాంధీ భవన్ కు తరలివచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ అమిత్ షా రాజ్యాంగానికి వ్యతిరేకంగా పనిచేస్తున్నారనీవాళ్ళ పదవి కాపాడుకోవడానికి ఎంతవరకైనా దిగజారి పోతారని విమర్శించారు.రాష్ట్ర వాట కేంద్ర వాటా అని క్రమేణా మన్రేగా పథకాన్ని తీసివేయలని బిజెపి చూస్తుందని విమర్శించారు. బిజెపి పెత్తందారు పార్టీ అని బీద వాడి గోడు కేంద్రంలో ని బిజెపి ప్రభుత్వానికి పట్టట్లేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే పేద వాడి పార్టీ అనిస్వోత్కర్షలు చెప్పుకొన్నారు. కాంగ్రెస్ లో మనం ఉండటం మన అదృష్టం అని భాష్యం చెప్పారు. రేవంత్‌రెడ్డి విజన్ ద్వారా రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడానికి తపన పడుతున్నారని అన్నారు. రాహుల్ గాంధీ ఆకాంక్ష మేరకు రేవంత్ రెడ్డి కుల సర్వే చేశారని గుర్తుచేశారు. మోడీ జనగణన చేస్తా అనడానికి ప్రేరణ రేవంత్‌రెడ్డి మాత్రమే అని ఆ ఘనత రేవంత్ రెడ్డిది అని కొనియాడారు. రానున్న రోజుల్లో బిజెపి విధానాలు ఎండగడుతూ రాహుల్ గాంధీని ప్రధానిని చేయడానికి అందరం కష్టపడి పని చేద్దామని పిలుపునిచ్చారు.

# టిడిపి నేత సాయిబాబా ఆకస్మిక మరణం తెలుగుదేశం పార్టీకి తీరనిలోటు

**పార్టీ పోలిట్‌బ్యూరో సభ్యులు ఎం.అరవింద్‌కుమార్‌గౌడ్**

**హైదకాబాద్ (ముషీరాబాద్), డిసెంబరు 28, ప్రభాతవార్త:** టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ కన్వీనర్ పి.సాయిబాబా ఆకస్మిక మరణం తెలుగుదేశం పార్టీకి తీరని లోటని ఆపార్టీ పోలిట్‌బ్యూరో సభ్యులు ఎం.అరవింద్‌కుమార్‌గౌడ్ అన్నారు. ఆదివారం లోయర్‌ట్యాంక్‌బండ్‌లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సాయిబాబా సంతాప కార్యక్రమం ఏర్పాటుచేసి, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా అరవింద్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ తెలుగుదేశంకు విశేష సేవలు అందించిన సాయిబాబా శనివారం అర్ధరాత్రి గుండెపోటుతో హఠాత్తుగా మరణించటం విచారకరమని అన్నారు. తెలుగుదేశం పార్టీలో సాయిబాబా ఒక కీలకమైన వ్యక్తి అని, తెలుగదేశం పార్టీ స్థాపనకు ముందే ఎన్టీఆర్ వీరాభిమానిగా ఉండి, ఎన్టీఆర్ అభిమాన సంఘాలను ఒక సమాఖ్యగా చేసి, తద్వారా ప్రజలకు చేరువయ్యే విధానాలతో ముందుకు నడిపి, ఎన్టీఆర్ దత్తపుత్రుడిగా పేరుతెచ్చుకున్నారని గుర్తు చేశారు. తెలుగుదేశం కార్యకర్తగా, రాజకీయంగా ఆరోజుల్లో నేషనల్ ఫ్రంట్ యూత్ కోఆర్డినేటర్‌గా సేవలు అందించటమే కాకుండా వికలాంగుల సంక్షేమ సంస్థ కార్పోరేషన్ చైర్మన్‌గా రెండు పర్యాయాలు, లేపాక్షి హస్తకళల సంస్థ చైర్మన్‌గా ఒకసారి, రాష్ట్ర గ్రంథాలయాల చైర్మన్‌గా కూడా పనిచేశారని తెలిపారు. పార్టీ కార్యక్రమాలను దూరదృష్టితో యువతలోకి బలంగా తీసుకెళ్లడంలో అద్భుత సామర్థ్యం కలిగిఉన్నారని కొనియాడారు. తెలుగుదేశం ఉమ్మడి రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులుగా అనేక పర్యాయాలు నిర్వహించారని, పార్టీ ఎన్నికల సభలు, సమావేశాలే కాకుండా బూత్ స్థాయిలో నూ పనిచేశారని గుర్తు చేశారు. బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ కృషి చేసేవారని, పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయటానికి, తెలుగుదేశం పథకాలను సమర్ధ వంతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లటానికి సాయి బాబా నిస్వార్థంగా కృషి చేశారని అన్నారు. ఈ సంతాప కార్యక్రమంలో టీడీపీ నేతలు నల్లెల్ల కిషోర్, పి.బాలరాజ్‌గౌడ్, హైదరాబాద్ పార్లమెంట్ కన్వీనర్ నాగు నగేష్, ఎస్.ప్రకాష్, చంద్రమోహన్ గౌడ్, శ్యాంసుందర్, బాలాజీగోస్వామి, సిహెచ్. విజయశ్రీ, భానుప్రకాష్, సత్యనారాయణ, ఎండి సలీం, టి.అనిల్, భవాని, శ్రీనివాస్, శ్రీకాంత్, జోగింధర్‌సింగ్, బి.రాజు, రవి, శక్తిప్రేమ్, సుక్రవేది, జగదీష్‌గౌడ్, సత్తన్న, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీ కార్యాలయంకు సాయిబాబా పార్థీవదేహం: తెలుగుదేశం పార్టీకి నిస్వార్థంగా సేవలు అందించిన సాయిబాబా పార్థీవ దేహాన్ని సోమవారం ఉదయం 9.30 నిమిషాలకు దోమలగూడలోని పార్టీ కార్యాలయంకు తీసుకువస్తారని, పార్టీ నాయకులు, కార్యకర్తలు సాయిబాబా పార్థీవ దేహానికి నివాళులర్పించిన అనంతరం అంబర్‌పేటలోని స్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహిస్తారని టీడీపీ నేతలు తెలిపారు.



సాయిబాబా చిత్రపటానికి నివాళులర్పిస్తున్న టిడిపి నేతలు

## ఎంపిక చేయబడిన డిఇఒలు, ఎంఇఒలు, జెహెచ్‌ఎంలతో టిఇపిపై నేడు మీటింగ్

**హైదరాబాద్, డిసెంబరు 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రత్యేకంగా ఎడ్యుకేషన్ పాలసీని రూపొందించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఎడ్యుకేషన్ పాలసీ-2025 పేరుతో కమిటీని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఆ కమిటీ ఇప్పటికే పలువురు విద్యావేత్తలు, విద్యారంగ నిపుణులతో సమావేశం ఏర్పాటు చేసి వివరాలను సేకరించింది. అందులో భాగంగా త్వరలోనే ఎడ్యుకేషన్ పాలసీని రూపొందించాలని భావిస్తున్న కమిటీ.. నేడు(సోమవారం) మల్టీజోన్-1, 2లో కొందరు ఎంపిక చేయబడిన డీఈవోలు, ఎంఈవోలు, జీహెచ్‌ఎంలు, ఎల్ఎఫ్ఎల్ హెచ్‌ఎంలతోపాటు ఎస్ఏలు, ఎస్జిటిలు, పీఈటీలు, పీడీలతో ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేసి వివరాలు సేకరించాలని భావించింది. అందులో భాగంగా సోమవారం మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల కార్యాలయంలో ఉదయం 10 గంటల నుంచి సమావేశాన్ని నిర్వహించాలని తెలంగాణ ఎడ్యుకేషన్ పాలసీ-2025 కమిటీ చైర్మన్ కె కేశవరావు నిర్ణయించారు. సమావేశంలో మల్టీజోన్-1 నుంచి 12 మందిని, మల్టీజోన్-2 నుంచి 12 మందిని ఎంపిక చేసి వారితో ప్రత్యేకంగా మాట్లాడనున్నారు. వారి నుంచి వివరాలను సేకరించనున్నారు. ఆ తరువాత మరో రెండు, మూడు సమావేశాలను ఇదేమాదిరిగా నిర్వహించిన అనంతరం తెలంగాణ విద్యా విధానాన్ని ఫైనల్ చేసే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.



ఖైరతాబాద్ కూడలిలో పిజెఆర్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న మహేష్‌కుమార్‌గౌడ్, విజయారెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి తదితరులు.

## పిజెఆర్‌కు కాంగ్రెస్ పార్టీ ఘననివాళులు

**హైదరాబాద్ (జూబ్లీహిల్స్), డిసెంబరు 28, ప్రభాతవార్త:** దివంగత సీఎల్పీ నాయకులు పీజేఆర్‌కు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘణ నివాళులు అర్పించారు. పీజేఆర్ 18వ వర్ధంతిని పురస్కరించుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పీజేఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఇక ఖైరతాబాద్ కూడలిలోని పీఆజేఆర్ విగ్రహం వద్ద టీపీసీసీ కార్యదర్శి, ఖైరతాబాద్ డివిజన్ కార్పొరేటర్, పీజేఆర్ కుమార్తె పి. విజయారెడ్డి ఆధ్వర్యంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి, మహమ్మద్ అజారుద్దీన్, మాజీ ఎంపీ అంజన్‌కుమార్‌యాదవ్, రాజ్యసభ సభ్యులు అనీల్‌కుమార్‌యాదవ్, జూబ్లీ హిల్స్ ఎమ్మెల్యే నవీన్‌యాదవ్ వల్లాల, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, మాజీ ఎమ్మెల్సీ రాములునాయక్, పలు సంస్థల చైర్మన్లు నూతి శ్రీకాంత్, కాల్వ సుజాత, కాంగ్రెస్ నేతలు ఫిరోజ్‌ఖాన్, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటస్వామిలతోపాటు కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. - ఖైరతాబాద్ నియోజకవర్గంలోని హిమాయత్‌నగర్‌లోని చందానగర్‌లో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేశారు. ఈ శిబిరాన్ని కార్పొరేటర్ విజయారెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో స్థానిక నేతలు పాల్గొన్నారు. - ఖైరతాబాద్ డివిజన్‌లోని బడా గణేష్ కూడలిలో మాజీ సీఎల్పీ దివంగత పీజేఆర్ విగ్రహానికి జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వల్లాల నవీన్ యాదవ్, కార్పొరేటర్ విజయారెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఇక్కడ నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రయోజనాల కోసం రాజీపడని నేత పిజెఆర్

**గాంధీభవన్‌లో పిసిసి చీఫ్ మహేష్‌కుమార్, మంత్రి వివేక్ నివాళులు**

**హైదరాబాద్, డిసెంబరు 28, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రయోజనాలకోసం రాజీపడని నేత పిజెఆర్ అని పోతిరెడ్డిపాడు నుంచి నీటిని తరలించడాన్ని వ్యతిరేకించారని నేరుగా ఆనాటి ముఖ్యమంత్రివైఎస్ రాజశేఖర్‌రెడ్డితో తెలంగాణ ప్రయోజనాలకోసం విభేదించారని టిపిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్, మంత్రి వివేక్ అన్నారు. గాంధీభవన్‌లో దివంగత నేత పి జనార్ధన్ రెడ్డి వర్ధంతి సందర్భంగా పిజెఆర్ చిత్రపటంకు పూలమాల వేసి మంత్రి వివేక్ వెంకటస్వామి,మహేష్‌కుమార్‌లు నివాళ్ళు అర్పించారు. పిజెఆర్ ప్రజా నాయకుడని, పేదల కోసం నిరంతరం అందుబాటులో ఉండి వారి కోసం పని చేసే గొప్ప నాయకుడని వివేక్ గుర్తు చేసుకున్నారు.

## జనసేన పార్టీలో భారీ చేరికలు..

### జంపపాలెం గ్రామం నుండి 50 కుటుంబాలు చేరిక..



ఎలమంచిలి, డిసెంబర్ 28, ప్రభాతవార్త: పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో జంపపాలెం గ్రామానికి చెందిన వైసిపి నాయకులు సతీష్ ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన 50 కుటుంబాలు జనసేన లోనికి చేరారు. ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ సతీష్ కి జనసేన పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు, వీరితోపాటు 50 కుటుంబాలు జనసేన పార్టీ కండువా కప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని జనసేన పార్టీ అధినేత ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ రాష్ట్ర అభివృద్ధి, నియోజకవర్గం అభివృద్ధి, ప్రజల సంక్షేమం దిశగా పయనించడంతో జనసేన పార్టీలోనికి చేరుతున్నారని అన్నారు.పార్టీలోని చేరుతున్న వారందరికీ సాధనంగా ఆహ్వానం పలుకుతున్నట్లు తెలిపారు.ఎంపీపీ రాజాన శేషు, జనసేన నాయకులు ఊటకూటి రమేష్ నాయుడు, కొటారు శ్రీనివాసరావు, లాలం సోమ నాయుడు జనసేన నాయకులు పాల్గొన్నారు.

## ఎలమంచిలి కేంద్రంగా రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలి..

### నాలుగు మండలాల ప్రజల అభిప్రాయాలను తెలుసుకోవాలి...కరణం ధర్మశ్రీ



ఎలమంచిలి, డిసెంబర్ 28, ప్రభాతవార్త: ఎలమంచిలి కేంద్రంగా రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని గత నెల రోజుల నుంచి నిరసన వ్యక్తం చేస్తున్న ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకుండా అడ్డు రోడ్డు రెవెన్యూ డివిజన్గా ప్రకటిస్తూ, మునగపాక మండలాన్ని అనకాపల్లి డివిజన్లో ఏర్పాటు చేయడాన్ని వైఎస్ఆర్సిపి పార్టీ తరఫున తీవ్రంగా ఖండిస్తున్నామని నియోజకవర్గ సమన్వయకర్త కరణం ధర్మశ్రీ అన్నారు. పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కరణం ధర్మశ్రీ మాట్లాడుతూ కొత్త రెవెన్యూ డివిజన్ ప్రతిపాదన చేసినప్పుడు ఎలమంచిలి నియోజకవర్గ నాలుగు మండలాల ప్రజలకు ఉపయోగపడేలా ఎలమంచిలి కేంద్రముగా రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని ధర్నాలు చేస్తూ ప్రతి మండలం నుండి గ్రామాలకు ప్రజల వద్ద నుండి తీర్మానాలు చేసి కలెక్టర్కు సమర్పించామని, కొద్ది రోజులు క్రితం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ఎమ్మెల్యేలు సమావేశంలో జిల్లా ఇన్చార్జి మంత్రి కొల్లు రవీంద్ర ఎలమంచిలికి సంబంధించిన మండలాలను అనకాపల్లి రెవెన్యూ డివిజన్లో ఉండేటట్లు తీర్మానం చేశామని తెలిపారని, స్థానిక ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ప్రతిపాదించి ఈ తీర్మానాన్ని ఆమోదించామని దీనిని ప్రభుత్వానికి పంపిస్తున్నామని తెలిపారని 4 మండలాల కూటమి నాయకులు పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారని కానీ శనివారం రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ డివిజన్ నక్కపల్లి నుండి అడ్డు రోడ్డుకు మారుస్తూ, ఎలమంచిలి మండలంలో గల మునగపాక మండలాన్ని అనకాపల్లి డివిజన్లో ఉండే విధంగా ప్రతిపాదన చేశారని ఇది ఎంతవరకు సమంజసమని స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వం మీద ఒత్తిడి తేకపోవడం వల్లే ఇంత జరిగిందని ధర్మశ్రీ అన్నారు. ఏది ఏమైనా రానున్న కాలంలో మా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎలమంచిలి కేంద్రంగా రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తామని అవసరమైతే జీవోను సవరణ కూడా చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు బెజవాడ నాగేశ్వరరావు, గుప్తా, మున్సిపల్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొద్దపు ఎర్రయ్య దొర, మున్సిపల్ కౌన్సిలర్లు, వెంకట్, సంతోష్, డాక్టర్ త్రినాథ్, దూది నరసింహమూర్తి, పాల్గొన్నారు.

## ఎలమంచిలి కేంద్రంగా రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలి... గుప్తా..



ఎలమంచిలి ,డిసెంబర్ 28, ప్రభాతవార్త: ఎలమంచిలి కేంద్రంగా రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని మున్సిపల్ వైస్ చైర్మన్ గుప్తా అన్నారు. పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో ఆదివారం పత్రిక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ గుప్తా మాట్లాడుతూ కొద్ది రోజుల కిందట ఎలమంచిలి మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో కౌన్సిలర్లు చైర్ పర్సన్ అందరూ కలిసి ఎలమంచిలి కేంద్రంగా కొత్త రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలంటూ ప్రతిపాదన చేశామని ఆ ప్రతిపాదన పత్రాన్ని కలెక్టర్కు అందజేయడం జరిగిందని అన్నారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వం నక్కపల్లి నుంచి అడ్డరోడ్డు రెవెన్యూ డివిజన్ గా ప్రకటిస్తూ ఎలమంచిలి మండలంలో ఉన్న మునగపాక మండలాన్ని అనకాపల్లి డివిజన్లో ఏర్పాటు చేయడానికి నాలుగు మండలాల ప్రజలు తిరస్కరిస్తున్నారని అన్నారు. ఏది ఏమైనా వైసీపీ పార్టీ ఎలమంచిలి కేంద్రంగా రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేస్తామని, లేనిపక్షంలో రానున్న రోజుల్లో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎలమంచిలి కేంద్రంగా రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు ప్రతిపాదన చేసి అమలు చేసే దిశగా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బెజవాడ నాగేశ్వరరావు, వైసిపి నాయకులు డాక్టర్ త్రినాథ్ పాల్గొన్నారు.

## స్థానిక సంస్థ ఎన్నికలు గెలుపే లక్ష్యంగా పనిచేయాలి : దిన్‌బాబు

ఎలమంచిలి, డిసెంబర్ 28, ప్రభాతవార్త



రాంబిల్లి మండలం తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుల ఆత్మీయ సమావేశం మాజీ మండల పార్టీ అధ్యక్షులు వసంత వాడ దిన్ బాబు ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వసంతవాడ దిన్ బాబు మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో అఖండ విజయం సాధించామని రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో అదే స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని, అన్ని పంచాయతీలను గెలుపే లక్ష ్యంగా కార్యకర్తలు ఇప్పటినుంచి పనిచేయాలని అన్నారు. కార్యకర్తలు నాయకులు అందరూ సమానంగా అని ఉండేటట్లు పనిచేయాలని సూచించారు. తెలుగుదేశం పార్టీలో కార్యకర్తలకు ఎప్పుడు సముచిత స్థానం ఉంటుందని అన్నారు. మండల పార్టీ అధ్యక్షులు లాలం భరత్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులను, పార్టీ గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్కరికి గుర్తింపు వచ్చేలాగా పనిచేస్తానని అన్నారు. గొంతిన హరీష్ మాట్లాడుతూ తెలుగుదేశం కార్యకర్తల పార్టీ అని మన కుటుంబ సభ్యులందరూ కలిసికట్టుగా ఉంటే ఇంకో పదిహేను సంవత్సరాలు అధికారం మనదే అని అందరూ కలిసికట్టుగా పనిచేయాలని ఎవరికీ ఎటువంటి అవసరం ఉన్న నేను అందుబాటులో ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రఘురాజు, క్లస్టర్ ఇంచార్జ్ సత్యనారాయణ, ఆదిరెడ్డి, యూనిట్ ఇంచార్జ్ అందుకూరి ప్రసాద్, గ్రామ శాఖ అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎలమంచిలి మండల కేంద్రంలో అందుబాటులో యూరియా : వ్యవసాయ అధికారి మోహన్‌రావు



ఎలమంచిలి ,డిసెంబర్ 28, ప్రభాతవార్త మండలంలో 24 మెట్రిక్ టన్నులు సుమారుగా 500 యూరియా బస్తాలు మండల కేంద్రం ఎలమంచిలి రైతు సేవా కేంద్రంలో అందుబాటులో ఉంది అని వ్యవసాయ అధికారి తెలిపారు. రైతులు వారి యొక్క ఆధార్ కార్డు , భూమి పాసుబుక్ విస్తీర్ణం బట్టి ప్రధానమైన పంట వరి పంట కోతలు ముగిస్తుండడంతో తదుపరి పాడి పరిశ్రమను దృష్టిలో పెట్టుకొని పశుగ్రాసానికి ఉద్యానవన పంటలకు కూరగాయ పంటలకు చెరకు కార్సి పంటలకు కావలసిన రైతులు విడతల వారీగా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండలంలో ఏ రైతులకు అవసరం ఉన్న ఎలమంచిలి రైతు సేవ కేంద్రంలో మండల పరిధిలో ఉన్న రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

కశింకోట, డిసెంబర్ 28, ప్రభాతవార్త



కసింకోట డిపిఎన్ జెడ్పీ హైస్కూల్ 1992!!93 టెన్త్ బ్యాచ్ పూర్వపు విద్యార్థులు అనకాపల్లి మండలం సత్యనారాయణమూర్తి దేవస్థానం వద్ద ఆదివారం కలిశారు. సుమారు 33 సంవత్సరాల తర్వాత పూర్వపు విద్యార్థులంతా ఒకచోటకు చేరారు. చిన్ననాటి మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. పూర్వక విద్యార్థుల్లో ఆర్థికంగా వెనకబడిన వారికి సహాయం చేయాలని తీర్మానం చేశారు. ఇందుకోసం శాశ్వత నిధి స్వీకరించాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో పూర్వపు విద్యార్థుల కమిటీ సభ్యులు మల్ల రాంబాబు, దాడి ఉదయ్ కుమార్, మేడిశెట్టి నూకరాజు, పే లూరి గణేష్, నంబారు రమణ, భరిని కాన సింహాచలనాయుడు, కోన గంగరాజు, చెల్లిబోయిన బాలేష్, ఆళ్ల వెంకట అప్పారావు, నంబారు సత్యారావు, ఎర్రం శెట్టి శ్రీనివాసరావు, పైలా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు కసింకోటలో ప్రజా దర్బార్

కసింకోట, డిసెంబర్ 28, ప్రభాతవార్త; మండల కేంద్రమైన కసింకోటలో స్థానిక పంచాయతీ కార్యాలయం ఎదురుగా గల అరబిందో ఫార్మసీ వారు నిర్మించిన కళ్యాణ మండపంలో ప్రజాదర్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సిహెచ్ .చంద్రశేఖర్ ఆదివారం తెలిపారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి ఎమ్మెల్యే కొనతాల రామకృష్ణ హాజరవుతారని తెలిపారు.

## నూతనంగా ఎంపికైన జిల్లా టిడిపి కార్యవర్గ సభ్యులకు ఘన సన్మానం



ఎలమంచిలి, డిసెంబర్ 28, ప్రభాతవార్త: పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ కమిటీలో జిల్లా ఉపాధ్యక్షులు కొట్టారు సాంబశివరావు, జిల్లా అధికార ప్రతినిధి దాడి రమేష్, జిల్లా ఉపాధ్యక్షుడి గా ఇత్తంశెట్టి రాజా రమణ రావు కొత్తగా ఎంపికయ్యారు. వీరికి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీ పప్పల చలపతిరావు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పట్టణ పార్టీ అధ్యక్షులు గొర్లె నానాజీ, సెక్రెటరీ ఆడారి ఆదిమూర్తి, సీనియర్ నాయకులు విజయబాబు, ఆర్ఎస్ నాగేశ్వరరావు, కరణం రవికుమార్, దంట్ల వెంకటస్వామి,దాడి కృష్ణ, గొర్లె బాబురావు, ఆడారి రమణబాబు, రాజాన వెంకీ నాయుడు, సూర్య ప్రకాష్, రాజేష్, రాజు, భీముని సత్యనారాయణ పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక



ఎస్. రాయవరం, డిసెంబర్ 28, ప్రభాతవార్త: ఎస్.రాయవరం మండలం లింగరాజుపాలెం వెళ్లే రహదారిలోని బొలిశెట్టి శ్రీనివాసరావు షెడ్డు లో ఆదివారం 1986-87 విద్యా సంవత్సరంలో చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు అలనాటి మధుర జ్ఞాపకాలను తలుచుకుంటూ, ఒకరికి ఒకరు యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. పరస్పర స్నేహాన్ని మరింత బలోపేతం చేసుకుంటూ ఆనందంగా గడిపారు.అనంతరం ప్రధాన కూడలిలో గురజాడ అప్పారావు కాంస్య విగ్రహమునకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల కేంద్రమైన యస్ రాయవరం గురజాడ అప్పారావు గారు జన్మించిన గ్రామంలో మన విద్యాభ్యాసం చేయడం ఎంతో అదృష్టమని అన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఫ్రెండ్స్ అండ్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా బొలిశెట్టి శ్రీనివాసరావు, గౌరవ సలహాదారులుగా బొలిశెట్టి గోవిందరావు, గౌరవ ఉపాధ్యక్షులుగా గోపి రాజు, అధ్యక్షులుగా తుంపాల సత్యనారాయణ, కార్యదర్శిగా శ్రీ కొమ్మోజు వీరబ్రహ్మాచారి ఎన్నికయ్యారు. అలాగే కార్యవర్గ సభ్యులుగా భీమరిశెట్టి రమణ అప్పారావు, వెలగా గోపాలకృష్ణ, కర్రి రవి, నమ్మి శ్రీను, జవ్వాది తాతారావు, పోతు అర్జునరావు, మడుగుల బుజ్జి, షేక్ రెహమాన్, బగ్గు వెంకటలక్ష్మి ్మ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమం స్నేహబంధాలను మరింత బలపరిచిందని పాల్గొన్న పూర్వ విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు.

## ధర్నాలు ర్యాలీలకు అనుమతి లేదు : నక్కపల్లి సిఐ రామకృష్ణ



ఎస్.రాయవరం, ప్రభాతవార్త నర్సీపట్నం సబ్ డివిజన్ పరిధిలో సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉన్నట్లు నక్కపల్లి సీఐ ఎల్.రామకృష్ణ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పోలీసుల అనుమతి లేకుండా ర్యాలీలు, ధర్నాలు, నిరసనలు నిర్వహించడం లేదా వాటిలో పాల్గొనడం చట్టరీత్యా నేరమని ఆయన స్పష్టం చేశారు. నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రత్యేకంగా నక్కపల్లి సర్కిల్ పరిధిలోని ఎస్.రాయవరం, అడ్డురోడ్డు, కోటవురట్ల పరిసర ప్రాంతాల్లో ఎటువంటి ధర్నాలు, నిరసన కార్యక్రమాలకు అనుమతి లేదని సిఐ వెల్లడించారు. ప్రజలు పోలీసు శాఖకు సహకరించి, చట్టసూచనలను పాటించాలని ఆయన కోరారు.

## టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడిగా 'కురందాసు'



(నక్కపల్లి, ప్రభాతవార్త) అనకాపల్లి జిల్లా టిడిపి ఉపాధ్యక్షులుగా మూడోసారి మాజీ జెడ్పిటిసి కురందాసు నూకరాజు ను జిల్లా పార్టీ నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. తన ఎంపిక పట్ల నూకరాజు రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత, జిల్లా పార్టీ అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు నాయుడు, టిడిపి



పాయకరావుపేట నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. నూకరాజు ఎంపిక పట్ల పలువురు సంతోష వ్యక్తం చేస్తూ జానకయ్యపేటలో ఉన్న తన ఇంటి వద్దకు వెళ్లి ఘనంగా సత్కరించారు. సత్కరించిన వారిలో టిడిపి నాయకులు అయినంపూడి అప్పలరాజు, మెరుగు నాగేశ్వరరావు, పళ్ళ రాంబాబు, కుంచె మధు, దారబాల బుజ్జి,పళ్ళ నాగరాజు, మన బాల కొండబాబు, సర్పంచ్ కొలుకులూరి సురేష్ వర్మ లతోపాటు పలువురు ఉన్నారు.

## ఉదారతను చాటుకున్న అరకు నియోజకవర్గం ఎస్టీ సెల్ అధ్యక్షుడు బి.కొమ్ములునాయుడు



డుంబ్రిగూడ, డిసెంబర్ 28, ప్రభాతవార్త మండలంలోని గుంట గన్నెల పంచాయతీ పరిధిలో ఉన్న లక్కా గ్రామంలోని కిల్లో.జమున అనే గిరి మహిళ ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతి చెందారు. మృతురాలి పెద్దకర్మ విషయాన్ని తెలుసుకున్న అరుకు నియోజకవర్గం ఎస్టీ సెల్ అధ్యక్షుడు బి. కొమ్ములు నాయుడు ఆదివారం లక్క గ్రామానికి వెళ్లి కుటుంబ సభ్యులకు కొంతమేర నగదు, 50 కేజీల బియ్యాన్ని అందించి తన మానవత్వాన్ని చాటుకున్నారు. నిరుపేదలకు చేదోడు వాదోడుగా ఇటువంటి ఆర్థిక సహకారం అందించడం ఎంతో సంతోషకరమైన విషయమని ఆ గ్రామస్తులు కొమ్ములు నాయుడుకు అభినందించారు. ఆయన వెంట సూపర్ సర్పంచ్ టీ విశ్వనాథం, సభ్యులు బురిడి.గాసి, పీసా కమిటీ సభ్యులు గోపీ, కిలో అర్జున్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి భక్తులకు అన్నప్రసాదం



పాడేరు,డిసెంబర్28,ప్రభాతవార్త గిరిజన ఆరాధ్య దైవం కోరికలు తీర్చే కలపవల్లి పాడేరు శ్రీ శ్రీ శ్రీ మోదకొండమ్మ అమ్మ వారి ఆలయంలో ఆలయ కమిటీ చైర్మన్, పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు ఆదేశాల మేరకు విజయవాడ వాస్తవ్యులు కూరాకుల రామచంద్రరాజు కూరాకుల వీణ మానస కూరాకుల జస్వంత్ కృష్ణ గనిష్ట నాగరాజు లక్ష్మీ ్మ తులసి వారి ఆర్థిక సాయంతో అన్న సమారాధన కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. అమ్మవారి భక్తులు హాజరై అమ్మవారి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమానికి ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటి బాబు నాయుడు, ఆలయ కమిటీ సభ్యులు చల్ల రామకృష్ణ, బోనంంగి వెంకటరమణ, కొణతాల సతీష్, కిల్లు చంద్రమోహన్ కుమార్ నాయుడు, కారం దేముడు, కలసి రమణమ్మ, చందు, మోద స్వరూప, అనంతయ్య ఆలయ కమిటీ గుమస్తాలు గూడెపు సూర్య ప్రకాష్ ఏ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పర్యాటకులతో పోటెత్తిన చాపురాయి జలవిహారి



డుంబ్రిగూడ, డిసెంబర్: 28, (ప్రభాతవార్త) మండలంలోని చాపు రాయి జలవిహారి ఆదివారం పర్యాటకుల తాకిడితో పోటెత్తింది. ప్రకృతి సహజ సిద్ధ అందాలను దేశ విదేశాల నుండి విచ్చేసే పర్యాటక చూపరులకు కట్టిపడేస్తుంది అనడంలో సందేహం లేదు. అయితే ప్రతిరోజు వేలాది సంఖ్యలో పర్యాటకులు చాపు రాయి జలవిహారిని తిలకించేందుకు విచ్చేస్తున్నప్పటికీ పర్యాటకుల వాహనాలను పార్కింగ్ స్థలం లేకపోవడంతో పర్యాటక వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఐటీడీఏ చాపురాయి నిర్వహణ చేపడుతున్నప్పటికీ వాహనాల పార్కింగ్ స్థలం లేకపోవడంతో రోడ్లపైనే వాహనాలు నిలుపుదల చేసే పరిస్థితి ఏర్పడుతుందని పలువురు పర్యాటకులు చెబుతున్నారు. చాపురాయి ప్రవేశ ద్వారంలో నో పార్కింగ్ బోర్డులు ఉన్నప్పటికీ పార్కింగ్ స్థానం లేకపోవడంతో రోడ్లపైనే వాహనాలు నిలుపుదల చేయడం జరుగుతుందని పర్యాటకులు అంటున్నారు. ఇప్పటికైనా చాపురాయి నిర్వహణ వాళ్లు వాహనాల పార్కింగ్ స్థలాన్ని కేటాయించి పర్యాటకులకు తోడ్పాటు ఇవ్వాలని కోరుతున్నారు. ఈ రోజు చాపు రాయి జలవిహారిలో విచ్చేసిన పర్యాటకులు 3111 మంది సందర్శించారు. ఆదాయం 147810 ఆదాయం వచ్చింది.

## వంతెన రక్షణ గోడను ఢీకొన్న లారీ.. తప్పిన పెను ప్రమాదం



కొయ్యూరు డిసెంబర్ 28 ప్రభాతవార్త ఆదివారం మండలంలోని పెదమాకవరం పంచాయతీ, రామరాజు పాలెం వద్ద పెను ప్రమాదం తప్పింది. పెద మాకవరం నుండి కృష్ణదేవి పేట వైపు వస్తున్న హైవే రోడ్డు నిర్మాణానికి సామాగ్రిని రవాణా చేసే లారీ రామరాజుపాలెం వద్ద గల వంతెన మీద ప్రమాదవశాత్తు రక్షణ గోడను ఢీ కొట్టింది. ఢీ కొట్టి లారీ అక్కడే ఆగిపోయింది. లేదంటే సుమారు 50 అడుగులులోతున గల కాలువలో పడి ఉండేది. ఈ పెను ప్రమాదం తప్పి, ఇటువంటి ప్రాణనష్టం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

## అరకు ఘాట్ రోడ్డులో ట్రాఫిక్ ఆంక్షలు

### ఎస్ కోట మీదుగా వచ్చే వాహనాలకు మాత్రమే అనుమతి ఎస్ఐ గోపాలరావు



అరకులోయ, డిసెంబర్ 28, ప్రభాతవార్త పర్యాటక కేంద్రమైన అరకు లోయకు పర్యాటకుల తాకిడి ఎక్కువగా ఉండడంతో అరకు ఘాట్ రోడ్డు లో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ట్రాఫిక్ ఆంక్షలు విధించినట్లు అరకులోయ సబ్ ఇన్స్పెక్టర్ గోపాలరావు తెలిపారు. ఆదివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ పర్యాటక కేంద్రమైన అరకులోయకు గత కొద్ది రోజులుగా పర్యాటకల తాకిడి ఎక్కువయ్యిందన్నారు. ముఖ్యంగా అరకు ఘాట్ రోడ్‌లో ఉన్న వుడెన్ బ్రిడ్జికి పర్యాటకులు క్యూ కట్టడంతో ఆ ప్రాంతంలో ట్రాఫిక్ జటిలంగా మారిందని చెప్పారు. వాహనదారుల ప్రయాణం ఇబ్బంది గా మారిందని, ఈ నేపథ్యంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అరకు ఘాట్ రోడ్లో వాహన రాకపోకలపై ఆంక్షలు విధించినట్లు తెలియజేశారు. విశాఖ ఎస్.కోట మీదుగా అరకులోయ కు వచ్చే వాహనాలు మాత్రమే అరకు ఘాట్ రోడ్‌లో అనుమతినిస్తున్నట్లు సబ్ ఇన్స్పెక్టర్ తెలియజేశారు. అయితే అరకు నుండి శృంగవరపు కోట, విశాఖపట్నం కు వెళ్లే వాహనాలకు మాత్రం అరకు ఘాట్ రోడ్ లో కొద్ది రోజులపాటు అనుమతి ని నిలిపి వేస్తున్నామని, విశాఖకు వెళ్లే వాహనాలు పాడేరు ఘాట్ రోడ్డు మీదుగా వెళ్లాలని ఎస్ ఐ సూచించారు. వాహనదారులు, పర్యాటకులు ట్రాఫిక్ ఆంక్షలు గమనించి సహకరించాలని కోరారు. కాగా స్థానిక ఐటిఐ వద్ద విశాఖకు వెళ్లే వాహనాలను నిలిపివేయడంతో ట్రాఫిక్ పేరుకుపోయింది. దీంతో ఎస్ఐ గోపాల్ రావు ఆ ప్రాంతానికి వెళ్లి సమస్యను పరిష్కరించారు.

## అరకులోయకు క్యూ కడుతున్న పర్యాటకులు

### కిటకిట లాడుతున్న సందర్శిత ప్రాంతాలు



అరకులోయ, డిసెంబర్ 28, ప్రభాతవార్త ఆంధ్ర ఊటీ అందాల అరకులోయ అందాలను తిలకించేందుకు దేశ, విదేశీ పర్యాటకులు క్యూ కడుతున్నారు. ప్రస్తుత సీజన్‌లో అరకులోయ కొత్త అందాలను సంతరించుకోవడంతో ప్రకృతి ప్రేమికులు వాటిని తిలకించేందుకు వేల సంఖ్య లో అరకలోయకు చేరుకుంటున్నారు. ముఖ్యం గా అరకు ఘాట్ రోడ్డులో ఉన్న ఉడెన్ బ్రిడ్జి సందర్శనకు తాకిడి విపరీతంగా పెరిగింది . దీంతో అరకు ఘాట్ రోడ్డులో ప్రయాణం నరకంగా మారడంతో వాహనదారులు పలు ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. చివరికి అంబులెన్స్ కూడా వెళ్లలేని పరిస్థితులు ఏర్పడడంతో తప్పనిసరి పరిస్థితు లలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పోలీసులు ఘాట్ రోడ్డులో ట్రాఫిక్ ఆంక్షలు అని విధించారు. విశాఖ ఎస్ కోట నుండి అరకులోయ కు వచ్చే వాహనాలను మాత్రమే అరకు ఘాట్ రోడ్డులో అను మతినిస్తూ, అరకు నుండి విశాఖకు వెళ్లే వాహనాలు మాత్రం పాడేరు ఘాట్ రోడ్డు మీదుగా వెళ్లాలని ఆదేశాలు జారీ చేశారు. కాగా అరకులోయలోని ప్రముఖ సందర్శిత ప్రాంతాలైన పద్మావతి గార్డెన్, గిరిజన మ్యూజియం, బొర్రా గుహలు పర్యాటకులతో సందడిగా మారాయి. ఇదిలా ఉండగా పర్యాటకల రద్దీని దృష్టిలో పెట్టుకొని సుంకరమెట్టెన్ బ్రిడ్జి సమయపాలనలో మార్పులు చేపట్టారు. ప్రస్తుతం అరకులోయ లోని అతిథి గృహాలు, రెస్టారెంట్లు, ఆర్టీసీ కాంప్లెక్స్, రైల్వే స్టేషన్, సందర్శిత ప్రాంతాలు పర్యాటకులతో రద్దీగా మారాయి.

## మహిళలకు చట్టాలు, ఆరోగ్యంపై అవగాహన: ఏయూ ప్రతినిధి



గూడెం కొత్త వీధి,డిసెంబర్ 28 (ప్రభాతవార్త) ఆంధ్ర యూనివర్సిటీ దుర్గాబాయి దేశముఖ్ సెంటర్ ఫర్ ఉమెన్స్ స్టడీ సెంటర్‌కు చెందిన రీసెర్చ్ అసిస్టెంట్ చల్లంగి ఉషారాణి గూడెం కొత్త వీధి మండలం మాలిగూడ గ్రామం సందర్శిం చారు. గ్రామ మహిళలు, గ్రామస్తులతో సమావేశం నిర్వహించి పలు అంశాలపై చర్చించారు. మహిళలకు అందుబాటులో ఉన్న వివిధ చట్టాలు, హక్కులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. అలాగే మహిళల ఆరోగ్యం, వ్యక్తిగత పరిశుభ్రత, కుటుంబ ఆరోగ్య సంరక్షణపై సూచనలు చేశారు. ముఖ్యంగా రోజువారీ జీవనశైలిలో పాటించాల్సిన పరిశుభ్రత చర్యలు, ఆరోగ్య సమస్యలు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు ఉత్సాహంగా పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాలు మహిళల సామాజిక, ఆరోగ్య అభివృద్ధికి ఎంతో దోహదపడతాయని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు.

## వేటమామిడి సెంటర్లో ట్రాఫిక్ తనిఖీలు ముమ్మరం..

### నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు ఎస్సై వినోద్

అడ్డతీగల డిసెంబర్ 28 ప్రభాతవార్త



ద్విచక్ర వాహనంపై వెళ్లే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని అడ్డతీగల ఎస్ఐ బి.వినోద్ తెలిపారు. ఆదివారం సాయంత్రం వేటమావిడి జంక్షన్ వద్ద వాహన తనిఖీలు చేపట్టారు. ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ యొక్క ఉపయోగాలు తెలియజేశారు. అలాగే దూర ప్రాంతాల నుండి ఏజెన్సీ ప్రాంతాలకు వచ్చే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని తెలిపారు. వాహనాలు తనిఖీ చేసి ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘించిన. ప్రతి ఒక్కరూ వాహన పత్రాలు సక్రమంగా ఉంచుకోవాలని తెలిపారు. మద్యపానం సేవించి వాహనాలు ఓవర్ స్పీడ్ గా నడిపిన. ముఖ్యముగా యువత త్రిబుల్ రైడింగ్ నడుపుతూ తోటి వాహనదారులను భయభ్రాంతు లకు గురిచేసిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్. పిసి రాంబాబు. బుజ్జిబాబు. నేలపరెడ్డి.పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ఆదివాసి విలేకరుల పరిరక్షణ సంక్షేమ సేవా సంఘం వనభోజన కార్యక్రమం

### ఐకమత్యానికి చిహ్నం వనభోజనం

పాడేరు,డిసెంబర్29,ప్రభాతవార్త:




బంధుమిత్రులతో కలిసి చెట్ల నీడలో (ముఖ్యం గా ఉసిరి చెట్టు కింద) ప్రకృతితో మమేకమై భోజనం చేయడం, సాంస్కృతిక కార్యక్రమా లు, ఆటపాటలతో ఆనందంగా గడపడం. ఇది కార్తీక మాసంలో ఎక్కువ ప్రాచుర్యం పొందింది, ఐకమత్యాన్ని పెంచే వేడుక, దీనిలో భాగంగా పూజలు, వంటలు చేసి, భోజనం చేసి, ఆటలు ఆడుకుంటారని ఆదివాసి విలేకరుల పరిరక్షణ సంక్షేమ సేవా సంఘం గౌరవ అధ్యక్షులు పారిజాతం(గిరి) అధ్యక్షులు మహేష్ కార్యదర్శి కృష్ణ అన్నారు.ఆదివారం ఆ సంఘ సభ్యులు అందరితో కలిసి అల్లూరి జిల్లా ఎస్పీ కార్యాలయం వెనకాల పొలాల మధ్యలో నిర్వహించిన వనభోజన కార్యక్రమానికి వివిధ మండలాల నుంచి విలేకరులు హాజరయ్యారు. వివిధ మండలాల నుండి హాజరైన విలేకరులకు దుస్సాల్వతో సన్మానం చేసి మెమొంటెన్స్ అందించారు. ఈ సందర్భంగా ఏపీ టిఆర్ఏ గౌరవ అధ్యక్షులు సిహెచ్ విరమణ, డుంబ్రిగూడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు శెట్టి సంజీవ్ లు మాట్లాడుతూ సంఘాలు ఎన్ని అయినా ఉండొచ్చు విలేఖరి వృత్తిలో ఉన్న మనమందరం ఒకటేనని కొనియాడారు. విలేఖరి మిత్రులందరికీ ఒక వేదిక చేసినందుకు మీకు అందరికీ ప్రత్యేకమైన కృతజ్ఞతాలోని ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని జరుపుకోవాలని అన్నారు. అలాగే ఆదివాసి విలేకరుల పరిరక్షణ సంక్షేమ సేవా సంఘం గౌరవ అధ్యక్షులు పారిజాతం అధ్యక్షులు మహేష్ కార్యదర్శి కృష్ణ కోశాధికారి రాము లు మాట్లాడుతూ విలేఖరి వృత్తిలో ఉన్న మనమందరం ఒక్కరోజు ఆనందంగా గడపడం కోసమే ఈ వనభోజన కార్యక్రమం అనేది నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్రమానికి మీరందరూ వచ్చినందుకు మీకందరికీ ప్రత్యేకమైనటువంటి ధన్యవాదాలు అని, ఆదివాసి విలేకరుల పరిరక్షణ సంక్షేమ సేవా సంఘం మరింతగా అభివృద్ధి చెందడం కోసం మీరంతా మాకు సహాయ సహకారాలు అందించాలని ఈ సంఘం బలోపేతానికి మేము కృషి చేస్తున్నామని ఈ సంఘం ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతుందని మనమందరం వేరే వేరే సంఘాల్లో ఉన్నప్పటికీ మన వృత్తిలో భాగంగా మనమందరం ఒకటేనని మనమందరం కలిసికట్టుగా ఉంటేనే మనకున్న హక్కులు చట్టాలు మనం కాపాడుకోగలుగుతామని వారన్నారు. విలేఖరి అనేవారికి రక్షణ లేకుండా పోయిందని దానికోసం మనమందరం ఐకమత్యంగా ఉండాలని వారన్నారు. ఈ సందర్భంగా ఆర్బిఐ అధ్యక్షులు వంతల నాగేశ్వరరావు, తెదేపా పాడేరు మండల ప్రధాన కార్యదర్శి దాన్నేటి పలాసి సురేష్ కుమార్ లు మాట్లాడుతూ నేటి సమాజంలో విలేఖరి అనేవాడు చాలా ముఖ్యమని ఆదివాసి ప్రాంతంలో అనేక సమస్యలతో సతమాతమవుతున్నాయని మన హక్కులు చట్టాలు కాపాడడం కోసం మీ వంతు కృషి చేయాలని ఆయన అన్నారు. ఎన్నో సమస్యలు విలేకరులు రాసిన వార్తలు వల్లనే పరిష్కారం అవుతున్నాయని మీ సేవలు ప్రజలకు ఎంతో అవసరమన్నారు. అనంతరం ఆటపాటలతో ఎంతో ఉత్సాహంతో వనభోజన కార్యక్రమం ముగిసింది.ఈ కార్యక్రమంలో ఏపీ టీఆర్ఏ కార్యదర్శి మత్స్యరాజు, కోశాధికారి, సునీల్ కుమార్, ఆనంద్, జై భీమ్ సంఘం అధ్యక్షులు భాస్కర్, అల్లూరి విలేకర్ల సంక్షేమ సేవా సంఘం గౌరవ అధ్యక్షులు డేవిడ్ రాజ్, శ్రీధర్, ఆదివాసి విలేకరుల పరిరక్షణ సంక్షేమ సేవ సంఘం సంఘ సభ్యులు నిన్న నాయక్ (పండు) శంకర్, కోటి, శ్రావణ్, శ్రీరామ్, కేశవ, బాలు, లక్ష్మీ ్మ శ్వరరావు, వివిధ మండలాల నుండి వచ్చిన విలేకరులు తదితరులు పాల్గొన్నారు.